# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

★★★★★


బుధవారము, 6 సెప్టెంబర్, 2000

వాల్యూం –VII నంబరు –1

శకసంవత్సరము – 1922, భాద్రం – 15

WEDNESDAY, THE 6th SEPTEMBER, 2000
VOL --VII, NO. --**1**
15 - BHADRA, 1922 - S.E.


#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

## ( మూడవ సమావేశము : పందొమ్మిదవ రోజు )

**బుధవారము, 6 సెప్టెంబర్, 2000**

**సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

విషయ సూచిక

1. ప్రకటన
   బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

2. సభాకార్యక్రమము

3. నక్షత్రపుగుర్తుగల ప్రశ్నలు – వాగ్రూపసమాధానములు

4. నక్షత్రపుగుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

5. జీరో అవర్

6. అర్జీల సమర్పణ

7. సభాసమక్షంలో ఉంచిన పత్రము

8. ప్రభుత్వరంగ సంస్థల సమితి నివేదికల సమర్పణ

9. 2000–2001 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)
గ్రాంట్లకొరకు అభ్యర్థన

10 . ప్రభుత్వ తీర్మానము
ప్రభుత్వ సెక్యూరిటీలు మరియు తదితర అంశాలను క్రమబద్ధీకరించే అధికారం పార్లమెంటు కలిగి ఉండాలని (కొనసాగింపు)

11. సభాసమక్షంలో పెట్టిన పత్రము

12. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు
    1. రాష్ట్రంలో విద్యుత్ రంగ సంస్కరణలపై ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు చేసిన ప్రకటనను గురించి (కొనసాగింపు)
    2. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధిని గురించి

13. ప్రభుత్వ బిల్లులు

    1. 2000, ఆంధ్రప్రదేశ్ సివిలు న్యాయస్థానముల (సవరణ) బిల్లు
    (ఎల్.ఎ.బిల్లు 29/2000)

    2. 2000, ఆంధ్రప్రదేశ్ వడ్డీ వ్యాపారుల బిల్లు
    (ఎల్.ఎ.బిల్లు 26/2000)

    3. 2000, ఆంధ్రప్రదేశ్ తాకట్టు వ్యాపారుల బిల్లు
    (ఎల్.ఎ.బిల్లు 27/2000)

4. 2000, హైదరాబాద్ నగరపాలక సంస్థల (సవరణ)బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 31/2000)

(ఆమోదించబడినవి)

★★★

<u>ప్రకటన</u>

బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

MADAM SPEAKER: I am to announce to the House that amendements to the Bills listed in the Agenda will be received upto 1-30 PM today - 6th September, 2000.

సభాకార్యక్రమము

K.R.SURESH REDDY (Balakonda): Madam Speaker, yesterday the House was abruptly adjourned. .: Madam, you are well aware that yesterday we were discussing 304 relating to the comments made by the World Bank Chairman which would go against the interests of our State. During the course of discussions, some demands were made by the Leader of the Opposition and also other Floor Leaders. Unfortunately the House got adjourned and subsequently we see through the news papers that certain comments on the subject discussed in the House in connection with 304 were made by the Hon'ble Chief Minister. The demand yesterday made was to place all the relevant documents connected with the Agreements. But instead of replying or instead of assuring and instead

of taking the august House into confidence, we see through the news papers , the Hon'ble Chief Minister has made an announcement outside the House which in our opinion would attract privilege. We are giving the necessary petition also for that. Yesterday the discussion was also inconclusive. I request you to give us an opportunity in respect of our demand.

శ్రీ ఎన్ .నరసింహయ్య: అధ్యక్షా, నిన్న చర్చ అసంపూర్తిగా జరిగింది. అయితే ముఖ్యమంత్రి మాత్రం బయట ప్రెస్‌లో సమాధానం చెప్పారు..

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: మేడమ్ నాదొక చిన్న రిక్వెస్టు . ప్రతి రోజు క్వశ్చన్ అవర్‌లో ఏదొకటి తీసుకొని వస్తున్నారు. సురేష్‌రెడ్డిగారు చెప్పిన దాంట్లో జెన్యూన్ ఉండవచ్చు . కాని క్వశ్చన్ అవర్ అయిన తరువాత , నెక్స్ట్ సబ్జెక్టులోకి వెళ్లే ముందు ఈ ఇష్యూస్ రేయిజ్ చేస్తే, టైమ్ సేవ్ అవుతుంది. క్వశ్చన్ అవర్ టైమ్ సేవ్ చేయాలని చెప్పి నేను పదే పదే కోరుతున్నాను.

MADAM SPEAKER: If you all co-operate, we can save the time of the House.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: తరువాత రేయిజ్ చేయమని మీరు చెపితే, వాళ్లు తరువాతే రేయిజ్ చేస్తారు మేడమ్.

శ్రీ వై.రామకృష్ణుడు: ప్రతి రోజు మన ఎజెండాలోని ఐటెమ్స్ కాకుండా వేరే ఐటెమ్స్ మీద డిస్కస్ చేసుకొంటూ పోతే మంచిది కాదు . మన ఎజెండా ను నడవనీయండి నిన్న అందరూ చర్చించాక నేను సమాధానం కూడ చెప్పడం జరిగింది . ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయం ఏ పాలసీకి చెందనది కాదు . ఈహౌజ్‌లో ప్రభుత్వం తరఫున ఇచ్చిన సమాధానాన్నే ముఖ్యమంత్రిగారు బయట చెప్పారు. That does not attract any type of privilege of the House.

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ నంబర్ 733, మినిస్టర్ ఫర్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్

SRI ASADUDDIN OWAISI: Yesterday the answer was inconclusive. We have demanded that all the documents relating to the Power Sector Re-structuring should be placed in the House.

MADAM SPEAKER: Do you want to say anything?

§

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: మీరు డిస్కషన్‌కు అలౌ చేస్తున్నారా ? క్వశ్చన్‌అవర్ జరుగుతుందా లేదా చెప్పండి.

శ్రీ వై.రామకృష్ణుడు: ఇప్పుడు క్వశ్చన్ అవర్‌ను నడవనీయండి .కావాలంటే వారిని జీరో అవర్‌లో అడగమనండి. నిన్న ప్రభుత్వం క్యాటగారికల్‌గా చెప్పింది. మళ్లీ అదే ఇష్యూని పట్టుకొని ఒక గంట సేపు హౌజ్‌ను స్టాల్ చేయడం మంచిది కాదు . Government is always ready to place the records on the Floor of the House at any time.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి: నిన్న చెప్పలేదు ఈ మాట.

శ్రీ వై.రామకృష్ణుడు: నిన్న చెప్పాను . I went on record. Yesterday I have told categorically that the Government has no objection to place all the records before the House. బహుశా మీరు వినలేదేమో.
ఏ డాక్యుమెంట్ పెట్టడానికైనా అభ్యంతరం లేదని నిన్న ఈ హౌజ్‌లోనే చెప్పడం జరిగింది. చెప్పిన తరువాత కూడా ఈ రోజు మళ్లీ అదే ఇష్యూని పట్టుకొని, హౌజ్‌ను స్టాల్ చేయడం సాంప్రదాయం కాదు. మనకు డిమాండ్స్ ఉన్నాయి, బిల్స్ ఉన్నాయి. వాటన్నింటిని డిస్కస్ చేయాలి. అప్పుడు మీకు అపర్చ్యునిటీ వస్తుంది . ఈ రోజు పవర్ మీద డిమాండ్ వస్తుంది. దాంట్లో మాట్లాడవచ్చు.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్.

SRI N. INDRASENA REDDY: This is purely Question Hour. క్వశ్చన్ అవర్ కాకుండా వేరే సబ్జెక్టును మీరు అలౌ చేశారంటే, it will become a discussion. కాబట్టి ఈ క్వశ్చన అవర్ అయిన తరువాత, you can entertain any discussion. దాని తరువాతే మీరు అలౌ చేయండి.

మేడమ్ స్పీకర్:క్వశన్ నంబర్ 733....

శ్రీ ఎన్.నరసింహయ్య: నిన్న చర్చ అసంపూర్తిగా జరిగింది. ..

మేడమ్ స్పీకర్: ప్రతిరోజు 10,15 నిమిషాలు వృధా అవుతున్నది.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి: అధ్యక్షా, సమస్యల్లా, నిన్న 304కు సంబంధించి డిస్‌కషన్ జరిగితే, our main demand was to place the Agreement and all connected documents including conditionalities on the Table of the House. అది చేయడం లేదు . సమస్యల్లా ఏమిటంటే, మంత్రిగారు ఎప్పుడో ఒకసారి చెప్పారు. ఇంటర్‌నెట్‌లో చూసుకోండి అని అంటే, మా సభ్యులు చెప్పారు ఇంటర్నెట్‌లో లేవని. పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు కాని ఎప్పుడు పెడతారో చెప్పలేదు. దయచేసి ఇప్పుడైనా చెప్పండి ఎప్పుడు పెడుతారు, ఏ అగ్రిమెంట్ పెడతారో చెప్పండి . కండీషనాల్టీసీకి సంబంధించి ఏమేమి పెడతారో చెప్పండి. ఇక్కడేమో పూరిగా చెప్పలేదు. ముఖ్యమంత్రిగారేమో బయట ప్రెస్‌లో చెపుతారు. ఈ హౌజ్ జరుగుతున్నప్పుడు , ఇంత డిమండ్ చేసినా కూడ ఇక్కడ చెప్పకుండా బయట ప్రెస్‌లో చెప్పడంలో ఉద్దేశ్యం ఏమిటి? హౌజ్‌ను అగౌరవపరచడం కాదా అని అడుగుతున్నాను. దయచేసి చెప్పమనండి ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు . ఇన్‌క్లూడింగ్ ఆల్ ది కండిషనాల్టీస్ ఎప్పుడు పెడతారు?అంతేకాకుండా....

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: మీరు రూలింగ్ ఇవ్వండి మేడమ్ ఇప్పుడే డిస్‌కషన్‌కు అలౌ చేస్తున్నారా?

§ MADAM SPEAKER: I don't allow any discussion. It is only a small clarification.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: ఎవరయితే సభ్యులు అడుగుతారో, క్వశ్చన్ అవర్ తరువాత అడగమనండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: ఇంద్రసేనారెడ్డిగారు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. క్వశ్చన్ అవర్‌ను కానివ్వండి . తరువాత జీరో అవర్ ఉంది . అప్పుడు రేయిజ్ చేయమనండి ఏమి చెప్పాలో అపుడు చెపుతాం . అంతేకాని ప్రతిరోజు అసెంబ్లీలో క్వశ్చన్ అవర్ జరగకుండా మొత్తం హౌజ్‌ను స్టాల్ చేయడం కరెక్టు కాదు .

శ్రీ ఎన్.నరసింహయ్య: ఆంధ్రదేశ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచ బ్యాంక్‌కు తాకట్టుపెడుతున్నారు. క్వశ్చన్ అవర్‌ను మేము వ్యతిరేకించడం లేదు . నిన్న చర్చ అర్ధాంతరంగా ముగిసింది. ఏ అగ్రిమెంట్లు సభ ముందు పెడతారో చెప్పమనండి.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, for civilised debate we have these rules. I draw your attention to Rule 38. It says, 'Unless the Speaker otherwise directs, the first Hour of every sitting shall be available for the asking and answering of questions.'

శ్రీ ఎన్.నరసింహయ్య: సభ జరుగుతుండగా బయట ప్రెస్‌లో చెపుతున్నారు . సభా సాంప్రదాయాల్ని వయలేట్ చేస్తున్నారు . సభా మర్యాదలను భంగపరుస్తున్నారు....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మేడమ్ స్పీకర్: మినిస్టర్ ఫర్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్

శ్రీ కె.విజయరామారావు :అధ్యక్షా, ఎ ప్రశ్నకు సమధానం ....

( అంతరాయం)

శ్రీ ఎన్.నరసింహయ్య: ఏ అగ్రిమెంట్ పెడతారో చెప్పమనండి.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: మేడమ్ పాయింట్ ఆఫ్ ఆర్డర్...

మేడమ్ స్పీకర్: ఏమిటో చెప్పండి.

ఉ.8.40

డా.ఎం .వి. మైసూరారెడ్డి ః- అధ్యక్షా, the proviso to rule 30 says, 'Any such business which is under discussion at the end of that day shall be set down for the next day allotted to business of that class and shall have precedence of all other business set down for that day.' మీరు టైము ఫిక్సు చేయండి. నిన్న 304 గురించి డిస్కషన్ చేసేటప్పుడు కొన్ని పాయింటాఫ్ క్లారిఫికేషన్సు కావాలని అడిగేరు. అర్ధాంతరంగా సభ అడ్జర్ను అయిపోయినందువల్ల మాకు పర్మిషను కావాలని మా సభ్యులు అడుగుతున్నారు. మీరు టైము ఫిక్సు చేయండి.

MADAM SPEAKER: Only after Question Hour.

SRI Y. RAMAKRISHNUDU: This rule 30 is pertaining to the Private Members' Business. He is mis-quoting the rule. It is not correct. Yesterday's business was not the business of the Private Members. It was the business of the House. Quoting rule 30 is not correct.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### ఎన్.హెచ్-5 ను 4 లేన్ల రోడ్డుగా వెడల్పు చేయుట

ప్రశ్న నెం . 21(733-ఎన్)

శ్రీ బి. సత్యానందరావు (కొత్తపేట), శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), శ్రీ జి. అప్పలసూర్యనారాయణ (శ్రీకాకుళం) ః గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ. 5వ జాతీయ రహదారిని 4 లేన్ రోడ్డుగా వెడల్పు చేసే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?
బి. అయితే, ప్రస్తుతం ఉన్న వంతెనలకు అదనంగా సిద్ధాంతం, ఆలమూరుల వద్ద కొత్త వంతెనలను నిర్మిస్తారా?
సి. అయితే, సదరు జాతీయ రహదారి పనులను ఒక విదేశీ ఫర్మ్‌కు అప్పగించారా?

**రోడ్లు భవనాల శాఖ మంత్రి (శ్రీ కె. విజయరామారావు):-**

ఎ. అవునండీ.
బి. 5వ జాతీయ రహదారిని 4-లేన్ రోడ్డుగా వెడల్పు చేసే ప్రతిపాదనలో ప్రస్తుతం ఉన్న వంతెనలకు అదనంగా, సిద్ధాంతం, ఆలమూరుల వద్ద కొత్త వంతెనలను నిర్మించవలసి ఉంది.
సి. 5వ జాతీయ రహదారికి ప్రతిపాదించిన రోడ్డు వెడల్పు పనిని అమలు చేసే ఏజెన్సీ అయిన నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు ఈ పనులను అప్పగించేందుకు బాధ్యత వహిస్తారు. లభించిన సమాచారం ప్రకారం, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు ఇంత వరకు ఎటువంటి విదేశీ ఫర్మ్‌కు పనిని అప్పగించలేదు.

శ్రీ శీతంసెట్టి వెంకటేశ్వరరావు ః- అధ్యక్షా, జాతీయ రహదారి ఇచ్ఛాపురం నుంచి తడ వరకు సుమారు 1100 కిలోమీటర్లు ఉంది. ఈ రహదారిలో సుమారు 18వ శతాబ్దంలో కట్టినవి 50 కి పైచిలుకు వంతెన లున్నాయి. అవన్నీ శిధిలావస్థలో ఉన్నాయి. ఒంగోలు సమీపంలో 6 వంతెనల నిర్మాణాన్ని ప్రైవేటు సంస్థతో చేయిస్తున్నారు. అందులో 3 వంతెనలు పూర్తయితే, 3 ఇంకా కాలేదు. వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? అదే విధంగా చిలకలూరిపేట వద్ద హైవే బ్రిడ్జి పూర్తిగా పాడైపోయింది. అందువల్ల అడ్డంకి మీదుగా వాహనాలు పోతున్నాయి. మరి చిలకలూరిపేట వద్ద హైవే బ్రిడ్జిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు. అలాగే

అద్దంకి మీదుగా దారి మళ్లించడం వల్ల ఆ రోడ్డు కూడా పాడైపోయింది. దానిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? అలాగే, నార్కెట్‌పల్లి, అద్దంకి మధ్య ఎక్స్‌ప్రెస్ హైవే పనులు చేపట్టేరు. అవి నత్తనడక నడుస్తున్నాయి. ఆ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? అదే విధంగా తూర్పుగోదావరి జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరు వద్ద ఓపెన్ కల్వర్టు ఉంది. వర్షాలు వచ్చినపుడు దాని వల్ల ఊరు మునిగిపోతోంది. ఆ కల్వర్టును ఎత్తు చేసే పనులు ఎప్పుడు చేపడతారు? అలాగే సిద్ధాంతం, ఆలమూరు బ్రిడ్జి సన్నగా ఉండటం వల్ల వాహనాల రద్దీ ఎక్కువై గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. మరి ఆ విషయమై తగు చర్యలు ఏమి తీసుకుంటారు?

శ్రీ కె. విజయరామారావు :- అధ్యక్షా, గౌరవసభ్యులు వేసిన ప్రశ్న ముఖ్యంగా సిద్ధాంతం, ఆలమూరు బ్రిడ్జి గురించి. అది ముందు చెబుతాను. సిద్ధాంతం, ఆలమూరుల మధ్య ఇప్పుడున్న రెండు బ్రిడ్జిలు కూడా 2 లేన్ రోడ్సు – అనుకూలంగా ఉన్నాయి. నేషనల్ హైవే 5 – మొత్తం 1014 కిలోమీటర్లు గోల్డెన్ క్వాడ్రిలేట్రల్ అనే స్కీము కింద 4 లేన్స్ గా తయారు చేస్తోంది. ఆ పని కొనసాగుతోంది. అందులో ఒక భాగంగా ఇక్కడ 2 వంతెనలు కొత్తగా నిర్మించవలసిన అవసరం ఉంటుందని నేను ఇంతకు ముందు తెలియజేశాను. వారడిగిన చిలకలూరిపేట వద్ద వంతెన నిర్మాణం పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. వచ్చే సంవత్సరం లోపల అది పూర్తవుతుంది. ఆ వంతెన నిర్మాణం పూర్తయ్యే వరకూ రాకపోకలకు అంతరాయం కలగకుండా డైవర్షను చేసినందు వల్ల చుట్టుప్రక్కల ఉన్న రోడ్సు చాలా చోట్ల చెడిపోయిన మాట నిజమే. దానికి కూడా అర్జెంటుగా రిపేర్సు చేపట్టడం జరిగింది. నార్కెట్‌పల్లి రోడ్డు గురించి అడిగేరు. అది నేషనల్ హైవే కాదు. వారు దానిని గురించి వేరే ప్రశ్న వేస్తే పూర్తి జవాబు చెబుతాను. తర్వాత, 50 వంతెనలున్నాయని చెప్పారు. నేను ఇంతకు ముందు చెప్పాను, గోల్డెన్ క్వాడ్రిలేట్రల్ ప్రాజెక్టు కింద 2003 సంవత్సరానికి తడ నుంచి ఇచ్ఛాపురం వరకు 4 లేన్ చేయాలనే ప్రతిపాదన ఉంది. ఇది వేరియస్ స్టేజెస్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌లో ఉంది. పనులు సాగుతున్నాయి. కృష్ణా నదిపై ఇంకో ప్రాజెక్టు పని జరుగుతోంది. నేషనల్ హైవే ఆధ్వర్యంలో ఇవన్నీ జరుగుతున్నాయి.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి (ఆళ్లగడ్డ) :- అధ్యక్షా, ఈ నేషనల్ హైవే రోడ్సు ఎన్ని కిలోమీటర్లు 4 లేన్సుగా తీసుకున్నారు? ఏ ప్రాతిపదిక మీద ఎన్నుకోవడం జరిగింది? ముఖ్యంగా హైదరాబాదు నుంచి మద్రాసు వెళ్లే నేషనల్ హైవే 18లో ఎక్కువ ట్రాఫిక్ ఉండటం వల్ల, ఆ దారిలో యాక్సిడెంట్సు ఎక్కువగా జరుగుతున్నాయి. రాత్రి 7 అయితే ఆ ట్రాఫిక్‌లో ప్రయాణం చేయాలంటేనే చాలా భయంకరమైన పరిస్థితులున్నాయి. హైదరాబాదు నుంచి మద్రాసు పోయే రహదారిని 4 లేన్సుగా తీసుకునే ప్రతిపాదన ఏదైనా ఉందా?

శ్రీ కె. విజయరామారావు :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు వేరే నేషనల్ హైవే గురించి అడిగేరు. ఈ 4 లేనింగ్ అనేది నేషనల్ హైవే అథారిటీ వారి కేంద్రప్రభుత్వం వారి పోలసీగా గోల్డెన్ క్వాడ్రీ లేట్రల్, నార్త్ సౌత్ ఈస్ట్‌వెస్ట్ కారిడార్ అనే 2 ప్రాజెక్టులు. గోల్డెన్ క్వాడ్రీలేట్రల్‌లో చెన్నై నుంచి కలకత్తా వరకూ ఉంటుంది. నేషనల్ హైవే 5ను 4 లేన్‌గా చేపడుతుంది. అదే విధంగా నార్త్‌సౌత్ ఈస్ట్‌వెస్ట్ ప్రాజెక్టు నిజామాబాదు, ఆదిలాబాదు, బెంగుళూరు రహదారి కిందకు వస్తుంది. ప్రస్తుతానికి ఈ రోడ్సు తప్ప మిగతా రోడ్సు నేషనల్ హైవేలు ఏవీ 4 లేన్సుగా వేసే ప్రతిపాదనలు లేవు. గౌరవ సభ్యురాలు అడిగిన నేషనల్ హైవే మద్రాసు పోయేది 2 లేన్స్ గా చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. కొన్ని చోట్ల ఇంటర్ మీడియెట్ లేన్సున్నాయి. రద్దీ ఎక్కువ కావడం వల్ల యాక్సిడెంట్సు అవుతున్న మాట వాస్తవమే. 2 లేన్సుగా దీనిని కూడా చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. త్వరలోనే అది చేపట్టడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర): అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. కేంద్రప్రభుత్వంలో సంబంధిత మంత్రి గారు ఇటీవలనే పార్లమెంటులో 'ఆన్ ద ఫ్లోర్ ఆఫ్ ద హౌస్ ' చెప్పడం జరిగింది . ఈ నేషనల్ హైవేస్ దగ్గర దగ్గరగా ఉన్న వాటిని అనుసంధానం (లింక్) చేసే కార్యక్రమాన్ని అనౌన్సు చేశారు. నేషనల్ హైవే 7 హైదరాబాదు నుంచి

బెంగుళూరు వెళ్లేది మరియు బాంబే నుంచి బెంగుళూరు వెళ్లేది ఈ రెండింటినీ అనుసంధానం చేసే విషయం ఆంధ్రప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రికమెండు చేయడం జరిగింది.

ఉ.8 .50

పెనుగొండ నుండి హిర్యూర్ వరకు మడకసిర మీదుగా లింక్ చేసే కార్యక్రమం ఎంతవరకు వచ్చింది ? ఎప్పటిలోగా మంజూరు అవుతుంది ? రెండవది నేషనల్ హైవేస్ కాకుండా మిగిలినవి మూడు నాలుగు సంవత్సరాలకు ఒకసారి బ్లాక్‌టాప్ అయిన రోడ్లను రెన్యూ చేయాలనే నింబంధన ఉంది . కానీ పది సంవత్సరాలయినా కూడా రెన్యువల్ కావడంలేదు . ఆ రోడ్లలో రెండు మూడు అడుగుల గుంతలు పడ్డాయి . వీటి గురించి ఏమి ఆలోచన చేస్తున్నారు ? వాటి గురించి మానీటర్ చేస్తున్నారా ? ఇటువంటి మీరు మెయిన్‌టెయిన్ చేయని బ్లాక్‌టాప్ రోడ్లు ఎన్ని వున్నాయనేది మీ దృష్టికి వచ్చిందా ? ఇటువంటివి ఎన్ని రోజులలో చేస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను . అప్పుడే మంత్రిగారు నవ్వుతున్నారు ఇది సంబంధిత ప్రశ్న కాదని మంత్రిగారు అన్ని విషయాలు తెలుసుకోవలసిన బాధ్యత వారి మీద వుంది . ఇది ముఖ్యంగా రోడ్లకు సంబంధించిన విషయం కాబట్టి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

**శ్రీ కె . విజయ రామారావు** : అధ్యక్షా, నేషనల్ హైవేస్ గురించి ఇంతకుముందు గౌరవసభ్యులు చెప్పింది కరక్టు . నేషనల్ హైవే 7 హైదరాబాదు నుండి బెంగుళూరు వెళ్లే దానికి వారు చెప్పిన మడకసిర మీదుగా పోవడానికి ప్రపోజల్స్ పంపిన మాట వాస్తవం . దానిని పర్‌స్యూ చేసేదానికి ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను మిగతా రోడ్ల విషయం అడిగారు ఆ రోడ్ల గురించి చెప్పాల్సింది చాలా వుంది మనకు బడ్జెట్ డిమాండ్లు రాబోతున్నాయి . వారు అడిగిన వాటికి అన్నింటికీ తప్పకుండా సరైన సమాధానం అందజేస్తానని తెలియజేస్తున్నాను .

**శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి** (మలక్‌పేట) : అధ్యక్షా, శోభా నాగిరెడ్డిగారు అడిగిన ప్రశ్న హైదరాబాదు – విజయవాడ నాలుగు లేన్లు చేసే ప్రపోజల్ వుందా అంటే మంత్రిగారు లేదన్నారు . మొదటి ఫేజు 50 కిలోమీటర్లకు ఇక్కడ నుండి ప్రపోజల్స్ పంపారు.. కేంద్ర నేషనల్ హైవే అథారిటీ మొదటి ఫేజ్ క్రింద 50 కిలోమీటర్లు అప్రూవ్ అయిందని మా వద్ద ఎం . పి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు మంత్రిగారు లేదంటున్నారు . దీనిని ఆయన కనుక్కొని చెబుతారా ? నాకు నేషనల్ హైవే అథారిటీ నుండి ప్రపోజల్ వుందని లెటరు కూడా వచ్చింది .

**శ్రీ కె విజయ రామారావు** : అధ్యక్షా, మన హైదరాబాదు నుండి కర్నూలు వరకు వెళ్లేది నేషనల్ హైవే 7 . కర్నూలు నుండి మద్రాసు వెళ్లే నేషనల్ హైవే 18 గురించి గౌరవసభ్యులు మెన్షన్ చేశారు . దానికి 4 లేన్ చేసే ప్రపోజల్ లేదని చెప్పాను . దానిని 2 లేన్ చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించారు . దీనిని నేషనల్ హైవే అథారిటీ యాక్టివ్‌గా కన్సిడర్ చేస్తున్నారు . కొన్నిచోట్ల 2 లేన్ లేదు కొన్ని చోట్ల వుంది లేనిచోట్ల మనం చేయవలసి ఉంది . దీనికి ట్రాఫిక్ రద్దీ కూడా జస్టిఫై చేస్తుంది కాబట్టి దీనిపై గట్టిగా రికమండ్ చేయడం జరిగింది . దీనిని 2 లేన్‌గా కన్వర్ట్ చేస్తే కొంత వెసులుబాటు కలుగుతుంది 4 లేన్ ప్రయారిటీ ప్రస్తుతం భారతప్రభుత్వం వారి పరిశీలనలో లేదని చెప్పాను .

**శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి** : అధ్యక్షా, హైదరాబాదు – విజయవాడ 4 లేన్ పనుల గురించి చెప్పమనండి .

**శ్రీ కె . విజయ రామారావు** : వారు అడిగిన అన్ని ప్రశ్నలకు జవాబు చెప్పగలను కానీ ఇందులో ఎన్ . హెచ్ 5 గురించి అడిగారు . హైదరాబాదు – విజయవాడ ఇప్పుడున్నది 2 లేన్ .

దానికి మన ప్రభుత్వం 4 లేన్ ఎక్స్‌ప్రెస్ వేగా చేయాలనే ప్రతిపాదన వుంది . దాని గురించి సర్వే చేస్తున్నారు . కన్సల్టెన్సీ నియామకం జరిగింది రిపోర్టు కూడా వచ్చింది . ఇక్కడ నుండి విజయవాడకు 4 లేన్ , నేషనల్ హైవే అథారిటీ వారితో కలిసి చేయాలనే ప్రతిపాదన వుంది .

శ్రీ కె . **అచ్చన్నాయుడు** (హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, 5 వ నెంబరు జాతీయ రహదారిని 4 లేన్లుగా చేయడం వలన శ్రీకాకుళం జిల్లాలోని అనేక పెద్దపట్టణాలయిన రణస్థలం, ఎచ్చెర్ల, నర్సన్నపేట, కొత్తపేట, టెక్కలి, కాశీబుగ్గ, పలాస వంటి పట్టణాలు పూర్తిగా లేచిపోయే ప్రమాదం ఉంది ఆ పట్టణాలలో బై పాస్ రోడ్లు వేయడానికి మనప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి రికమండ్ చేసే ఆలోచన ఉందా ? అటువంటి పరిస్థితి వుంటే బైపాస్ రోడ్లు వేయాలని మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ కె . **విజయ రామారావు** : అధ్యక్షా, నేషనల్ హైవే 5 విస్తరణ కార్యక్రమంలో బైపాస్ రోడ్లు అంతర్భాగంగా వున్నాయి. అటువంటి ప్రమాదం ఏ పట్టణానికి రానివ్వము . ఎక్కడయితే విస్తరణ కార్యక్రమానికి ఎక్కువ నష్టం జరుగుతుందో, అక్కడ బైపాస్ రోడ్డు వేయడానికి సర్వేలో ఇండికేట్ చేయబడుతుంది . ఆ సర్వే ఇంకా పూర్తి కాలేదు ఇచ్ఛాపురం నుండి విశాఖపట్టణం వరకు వారు అడిగిన సౌకర్యం తప్పకుండా కలుగజేయబడుతుంది .

శ్రీ **జె . సి . దివాకర రెడ్డి** (తాడిపత్రి): అధ్యక్షా, రఘువీరా రెడ్డిగారు చాలా స్పష్టంగా అడిగారు కానీ మంత్రిగారు ఎవాయిడ్ చేశారు . ఆ విధంగా ఎవాయిడ్ చేయకుండా దయచేసి చెప్పండి . పీరియాడికల్‌గా రోడ్లు మెయిన్‌టెయిన్ చేయవలసి ఉంది . చేస్తున్నారా ? రెండవది ఇచ్ఛాపురం రోడ్డు గురించి చెబుతూ బైపాస్ రోడ్డు వారే మెయిన్‌టెయిన్ చేసుకోవాలి అన్నారు కంట్రాక్టరుకు అవార్డు చేసిన తరువాత ఆ రోడ్‌కు రిపేర్ చేయాల్సిన బాధ్యత కంట్రాక్టరుదే . చాలాచోట్ల ఈ వరల్ బ్యాంకు గాని, ఎక్స్‌టర్నల్ నిధుల క్రింద గానీ రోడ్లు వేయడానికి 1,2 సంవత్సరాలు కాలపరిమితి తీసుకొంటున్నారు . ఈ మధ్యలో ఒక్క పైసా కూ ఈ రోడ్ల మీద ఖర్చుచేయడంలేదు . మీరు దీనిని ఇనస్పెక్ట్ చేశారా ? మంత్రిగారు ఇటువంటి రోడ్లు చూశారా ? చూస్తే తాడిపత్రి – గుత్తి రెండు సంవత్సరాల నుండి ఈ రోజువరకు 50 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే కారు వెళ్లడానికి కూడా చాలా ఇబ్బందిగా ఉంది . లారీగానీ, జీపులో గానీ ప్రయాణం చేయాలంటే కనీసం నాలుగు గంటలు పడుతుంది మీరు, సిఇ గారు దానిని ఇనస్పెక్ట్ చేసి అలాంటి దురవస్థ లో వున్న రోడ్ల విషయంలో చర్య తీసుకొంటారా ? దయచేసి చెప్పాల్సిన అవసరం ఉంది .

శ్రీ **ఇ . దయాకర రావు** (వర్ధన్నపేట) : అధ్యక్షా, నేషనల్ హైవే హైదరాబాదు –భూపాల్‌పల్లి వయా వరంగల్ రోడ్ గురించి గతంలో చెప్పడం జరిగింది దాని గురించి మంత్రిగారు వివరాలు చెప్పాలని కోరుతున్నాను వరంగల్ – కోదాడ వయా ఖమ్మం రోడుకు టెండర్లు పిలవడం జరిగింది . వరల్డ్ బ్యాంకు నిధుల నుండి నిర్మించే ఈ రోడ్డుకు సుబ్బరామి రెడ్డిగారు కంట్రాక్టరుగా వున్నారని తెలిసింది . వారు ఇంతవరకు పనులు ప్రారంభించలేదు దాని గురించి కూడా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ **పి. జగన్మోహన రావు** (బొబ్బిలి) : అధ్యక్షా, ఆనందపురం జంక్షన్ నుండి లోవా జంక్షన్ వరకు నెం 4 జాతీయ రహదారిని 4 లేన్ రహదారిగా చేయడానికి అనుమతించారా ? అనేది మొదటి ప్రశ్న . ఎందుకంటే పెందుర్తి నుండి వచ్చినా, విశాఖపట్టణం నుండి వచ్చినా, పద్మనాభం నుండి వచ్చినా ఈ రోడ్ ట్రాఫిక్ ఎక్కువ కావడ ం వలన చాలా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి . అనుమతి ఇస్తే ఎంతలోగా ప్రారంభించుతారు ?
ఉ.9.00

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డి : (సర్వేపల్లి) అధ్యక్షా, ఎన్.హెచ్.5లో, నెల్లూరు మెయిన్ బైపాస్ రోడ్డు లాండ్ అక్విజిషన్ పూర్తయి దాదాపు 10 సంవత్సరాలు కావస్తోంది ఎన్.హెచ్.5 లో వుండే మెయిన్ బైపాస్ రోడ్డు రాకపోతే ఇప్పుడు పెన్నా మీద వున్న వంతెన శిధిలావస్థలో వుంది. దానికి ఏమైనా అవాంతరాలు జరిగితే రోడ్డు ట్రాఫిక్ జామ్ అవుతుంది. రు.80.00 కోట్లతో మలేషియన్ కంపెనీకి బి.ఒ.టి.క్రింద ఇచ్చినట్లుగా కొన్ని సంవత్సరాల నుంచి చెబుతున్నారు. ఇప్పటి వరకు పని ప్రారంభం కాలేదు. ఆ విషయాన్ని మంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో పర్స్యూ చేసే ఆలోచనను పరిశీలిస్తారా? రెండో విషయం ఏమిటంటే, ఎన్.హెచ్.5లో మొత్తం మద్రాసు నుంచి విజయవాడ వరకు 4 లైన్ రోడ్డు కోసం ఏమైనా అంచనాలు వేసారా?

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి : (నిర్మల్) అధ్యక్షా, మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను. ఎన్.హెచ్.7లో గోదావరి నదిపై బ్రిడ్జి నైజాం ప్రభుత్వంలో 50 సంవత్సరాల కొరకు నిర్మాణం చేయబడింది. దాని తరువాత చీఫ్ ఇంజనీర్లు, ఇతర అధికార్లు 25 సంవత్సరాలు దాని లైఫ్‌ను పెంచి, 75 సంవత్సరాలుగా నిర్ధారించడం జరిగింది. ఆ 75 సంవత్సరాల కాలం కూడా పూర్తి కావస్తోంది. దానికి ప్రత్యామ్నాయంగా ఏమైనా ఇంకొక వంతెన నిర్మాణం కోసం ప్రతిపాదనలను చేపడుతున్నారా? అదే విధంగా వాంకిడి బోత్ క్రాస్ రోడ్ అనే లో లెవెల్ బ్రిడ్జ్‌పై వెహికిల్స్ సంఖ్య బాగా పెరిగింది. ఈ లో లెవెల్ బ్రిడ్జ్‌పై చాలా ప్రమాదాలు జరిగాయి. రోజుకు కనీసం 1, 2 యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. మహబూబ్ ఘాట్‌లో రు.12.00 కోట్లు ఖర్చు పెట్టి రోడ్డు ప్రారంభించి 2 సంవత్సరాలైంది, ఇప్పటికీ కూడా వాహనాలు పోవడానికి రహదారులు సక్రమంగా లేకుండా పోయాయి. ఆ రోడ్డును పూర్తి స్థాయిగా తక్షణమే రూపొందించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.విశ్వనాధం : (ఉంగుటూరు) అధ్యక్షా, ఎన్.హెచ్.5 తాడేపల్లిగూడెం పట్టణం లోంచి వెళుతోంది. ఎప్పటినుంచో అక్కడ ఒక బైపాస్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలో వుంది, దానిగురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు నార్కట్‌పల్లి నుంచి అద్దంకి వరకు వున్న రోడ్డుకు సంబంధించి, అది నేషనల్ హైవే గా వున్నదీ లేనిదీ స్పష్టంగా చెప్పినట్లుగా నాకు అర్థం కాలేదు. మరొక విషయం, కిలో మీటర్‌కు రు.1.25 కోట్ల ఖర్చు పెడితే, పని పూర్తి నాసిరకంగా వుంది. అది అగ్రిమెంటు కాలేదు, పని పూర్తి కాలేదు. రోడ్డు వేసినా లేచిపోయే పరిస్థితి వుంది. ఆ మెయిన్టెనెన్స్ పూర్తి అద్వాన్నంగా వుంది. ఇది సందర్భం కాకపోయినా, మంత్రిగారు ఈ విషయాన్ని ఆలోచించి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. విజయ రామారావు : అధ్యక్షా, ఎన్.హెచ్.5 గురించి విశ్వనాధం గారు అడిగారు. తాడేపల్లిగూడెం నుంచి ఒరిజినల్‌గా అలైన్‌మెంట్ వుండేది, దాని గురించి ఏమిటని అడిగారు. నిజమే. ఇదివరకు ఎన్.హెచ్. తాడేపల్లిగూడెం నుంచి కొవ్వూరు మీదుగా వెళ్లేది. గోదావరి బ్రిడ్జి ఆ రోజులలో కట్టడం ఇబ్బంది అనుకుని, తణుకు మీదుగా సిద్ధాంతం, ఆలమూరు బ్రిడ్జిలు కట్టి, రావులపాలెం మీదుగా రాజమండ్రికి మళ్లించడం జరిగింది. ఇప్పుడు వున్న ప్రపోజల్ 4 లైన్ బ్రిడ్జ్ చేయాలని వుంది. అయితే ఇన్‌వెస్టిగేషన్ చేసేటపుడు 40 కి.మీ. దూరం తగ్గుతుంది కాబట్టి తాడేపల్లిగూడెంమీద నుంచి నేరుగా కొవ్వూరుకు ఇదివరకు వున్నదానిని కూడా ఇన్‌వెస్టిగేట్ చేస్తున్నారు. ఆ విధంగా చేసినట్లయితే, కొవ్వూరు మీద రెండవ బ్రిడ్జ్ వచ్చే అవకాశం వుంటుంది. 4 లైన్ బ్రిడ్జ్ వచ్చే అవకాశం వుంటుంది. ఒకవేళ దీని దగ్గర అలైన్‌మెంట్ చేయాలని అనుకున్నట్లయితే ఇప్పుడు వున్న ఎన్.హెచ్. కూడా మిగతా రాష్ట్రాలలో లాగ అది కొనసాగుతుంది. 5-ఎ అవుతుంది. 5 గా మన రోడ్డు అయ్యే అవకాశం వుంది. ఇది కేవలం ఇన్‌వెస్టిగేషన్ స్టేజ్‌లో వుంది. అక్కడ 2 బ్రిడ్జిలు

కొత్తగా కడతారా లేకపోతే గోదావరిలో ఒక బ్రిడ్జి కడతారా అనేది ఇన్వెస్టిగేషన్‌లో వుంది. ఈ స్టేజ్‌లో దాని గురించి నేను ఏమీ చెప్పలేను.

ఇక, నెల్లూరు బైపాస్ రోడ్డు గురించి ప్రపోజల్స్ పంపించడం జరిగింది. దాని కన్‌స్ట్రక్షన్ త్వరలోనే చేపట్టబోతారు. అట్లాగే 4 లైన్ రోడ్ నెల్లూరు నుంచి చిలకలూరిపేట వరకు ఇన్వెస్టిగేషన్ పూర్తయింది. వర్క్స్ కూడా త్వరలోనే ఎన్‌ట్రస్ట్ చేయబోతున్నారు. తరువాత, దివాకర రెడ్డిగారు గుత్తి నుంచి తాడిపత్రి రోడ్డు గురించి అడిగారు. గౌరవ సభ్యులకు నేను చెప్పేది, అది నేషనల్ హైవే కాదు, స్టేట్ హైవే. వారు ఇంకా 2, 3 విషయాలను గురించి చెప్పారు. ఇన్‌స్పెక్షన్ గురించి, ఇంకా మెయిన్టెనెన్స్‌లో పొందుపరచిన కండిషన్స్ సరిగా ఇంప్లిమెంట్ అవుతున్నాయా లేదా అని అడిగారు. తరువాత దానితోపాటు ఈ రోడ్లను రెగ్యులర్‌గా ఇన్‌స్పెక్షన్ చేసి అక్కడ వున్న గుంటలు, సరిగా లేని రోడ్లను పరిశీలన చేసి సరి చేస్తారా అని అడిగారు.

వారు చాలా సీనియర్ సభ్యులు. ఇంతకు ముందు వారికి ఈ డిపార్ట్‌మెంట్ గురించి అన్ని విషయాలూ బాగా తెలుసు. అయినా వారికి ఒకటి మనవి చేస్తున్నాను. ఎన్నో ప్రశ్నలకు ఒకే జవాబు చెప్పడం నాకు చాలా కష్టమైన పని. జవాబు చెప్పలేక కాదు, నేను జవాబు చెప్పగలను. అదే విధంగా ఇంకా కొన్ని ప్రశ్నలు నరసింహయ్య గారు అడిగారు, అద్దంకి రోడ్డు గురించి అడిగారు. అది నేషనల్ హైవే కాదు, స్టేట్ హైవే. దయాకర రావుగారు అడిగారు, హైదరాబాదు నుంచి వరంగల్లు మీదుగా గోపాలపట్నం వెళ్లే నేషనల్ హైవే కొత్తగా డిక్లేర్ చేసారు. అన్నిటి గురించి నేను స్పెసిఫిక్ జవాబు చెప్పడానికి వేరే ప్రశ్న వేస్తే, అన్ని నేషనల్ హైవేల గురించి కరెక్ట్ పొజిషన్ చెప్పగలను. జనరల్‌గా చెప్పాలంటే, ఎన్.హెచ్.ల యొక్క నిర్వహణ బాధ్యత, మెయిన్టెనెన్స్ బాధ్యత ఎన్.హెచ్.ఎ.ఐ. పైన వుంది. వారు ఇచ్చే వనరులు మనకు వచ్చిన తరువాత మన సి.ఇ. ఒకరు మెయిన్టెనెన్స్‌కు వుంటారు. వారు అన్నీ చూస్తూ వుంటారు. మెయిన్టెనెన్స్ అంతా కూడా సక్రమంగా జరుగుతుందని మీ అందరికీ నేను హామీ ఇస్తున్నాను.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి : మేడమ్ స్పీకర్ ఇట్ ఈజ్ మై సజెషన్. It is not a controversial point. Just one small suggestion. నేను అడిగిన దానికి, మంత్రిగారు చెబుతూ వారికి సమాధానం చెప్పడం చాలా కష్టం, వివిధ రకాలైన ప్రశ్నలు వచ్చాయి, ప్రశ్న ఒకటైతే వచ్చేవి చాలా వున్నాయని అన్నారు. కిలోమీటర్‌కు కోటి రూపాయలు ఖర్చు పెట్టి ఈవాళ మన రాష్ట్రంలో రోడ్లు పునర్నిర్మాణం చేస్తున్నారు. మంత్రిగారు ఇన్‌సెక్షన్ చేస్తే వెంటనే యాక్షన్ తీసుకోవచ్చు. నేను చెప్పినట్లుగా దాంట్లో మెయిన్టెనెన్స్ కండిషన్స్ వున్నా కూడా వారు ఏమాత్రం చేయడం లేదు. నేను మనవిచేసేది ఏమిటంటే, భవిష్యత్తులో ఇటువంటి కాస్ట్‌లీ రోడ్స్ అయినా ఇన్‌స్పెక్ట్ చేయాలి.

శ్రీ కె.విజయ రామారావు : నేను ఇన్‌స్పెక్షన్ చేస్తున్నాను. ఆ రోడ్డు కూడా త్వరలోనే ఇన్‌స్పెక్షన్ చేస్తాను.

## తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూల తయారి, కాయగూరల కొనుగోలులో దురాచరణలు

ప్రశ్న నెం . 22 (789)

✓ **సర్వశ్రీ కె.లక్ష్మణ్, ఎం .ఎస్.పార్థసారధి, ఎన్.ఇంద్రసేనా రెడ్డి** : గౌరవనీయులైన దేవాదాయ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూలు తయారు చేయడంలో, కూరగాయలు కొనడంలో కొన్ని అక్రమాలు జరుగుతున్న మాట వాస్తవమేనా?

(బి) అయితే, అక్రమాలను నిరోధించడానికి, అక్రమాలకు బాధ్యులను వ్యక్తిని శిక్షించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తీసుకున్న చర్యలేమిటి?

**దేవాదాయ శాఖా మంత్రి (శ్రీ డి. శివరామరాజు):**

(ఎ) అవునండీ. ఆకస్మిక తనిఖీలప్పుడు గోదాములోని లడ్డులకు సంబంధించి కొన్ని లోపాలను గుర్తించడమైనది. కూరగాయల కొనుగోలు విషయంలో ఎటువంటి అక్రమాలను గుర్తించలేదు.

(బి) లడ్డుల విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం కార్య విధానాన్ని భద్రతా తనిఖీని కట్టుదిట్టం చేసింది. సిసిఎ నియమావళి క్రింద బాధ్యులైన వ్యక్తులపై ఇదివరకే చర్య ప్రారంభించడమైనది.

ఉ. 9.10

డా. కె. లక్ష్మణ్ :- అధ్యక్షా, మంత్రిగారు చాలా నిజాయితీగా లడ్డూల తయారీలో అక్రమాలు జరిగాయని ఒప్పుకున్నారు. దానికి అభినందిస్తున్నాను. భక్తులకు ప్రీతి పాత్రమైన లడ్డుల తయారీ లో అనేక సంవత్సరాలుగా అవకతవకలు జరుగుతున్నాయని వెల్లడికావడం జరిగింది.ఆనాడు, జాయింట్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసరు శ్రీ బాలసుబ్రహ్మణ్యం అకస్మాత్తుగా తనిఖీలను నిర్వహించి కృష్ణారెడ్డి అనే షరాఫ్ గార్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. కృష్ణారెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు విచారణ జరిపించి, ఆ నివేదికని ఏగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌కి పంపించడం జరిగింగదని చెప్పారు. ఆ నివేదికలో ఉన్న విషయాలను ఇంతవరకు బహిరంగ పరచ లేదు. కృష్ణారెడ్డితో సహా ఎంతమంది అధికారులపైన మీరు చర్యలు తీసుకొన్నారో చెప్పాలి.

లడ్డూల తయారీలో అక్రమాలు జరుగుతున్నాయని, లడ్డూల తయారీని ప్రయివేటు పరం చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా ? శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో ప్రత్యేక వంటలలో కూడా లడ్డూలు చేస్తున్న మాట వాస్తవమా? కూరగాయల కొనుగోలు విషయంలో అక్రమాలు జరగడం లేదని అంటున్నారు. గతంలో, వాస్తవంగా, కూరగాయల కొనుగోలు టెండర్ల ద్వారా చేసేవారు. అప్పటి ముఖ్యమంత్రి గారు నిత్యాన్నదాన కార్యక్రమమును ప్రవేశపెట్టడం వల్ల, భక్తులకు రోజుకు దాదాపు 15వేల మందికి అన్నదానం నిమిత్తం 37 రకాల కూరగాయలు కొనుగోలు చేసే విధానానికి ఆరు కోట్ల రూపాయలను దాతల నుంచి విరాళాలు సేకరించి వాటిపై వచ్చే వడ్డీతో అన్నదాన కార్యక్రమాలు చేసేవారు. రోజుకి నాలుగు లక్షల రూపాయల నష్టం వచ్చే రీతిలో కూరగాయల కొనుగోలు సాగుతోందని తెలియజేస్తున్నాను. దాతల నుంచి సేకరించిన సొమ్ము పై వడ్డీతో ఇవి కొనుగోలు చేసే వారు. టెండరు విధానం 1998 మార్చిలో పూర్తైతే, ఆ పిమ్మట మళ్లీ టెండరు విధానం కొనసాగించకుండా నామినేటెడ్ పద్ధతి ద్వారా ఎ.పి. వెజిటెబుల్ గ్రోయర్స్ సొసైటీకి ప్రత్యేకంగా ఇవ్వడం వల్ల రోజుకు నాలుగు లక్షల రూపాయలు నష్టము వచ్చే పరిస్థితి తేటతెల్లమౌతోంది. నామినేటెడ్ పద్ధతిలో కొనుగోలు చేసిన కూరగాయలవల్ల, నాలుగు లక్షల రూపాయలు అదనంగా దేవస్థానం చెల్లించాల్సివస్తోందని, ఆ విధంగా మీరు కొనుగోలు చేస్తుంటే సబ్ కమిటీలో ఉన్న ట్రస్ట్ బోర్డు సభ్యులకు వీరికి సంబంధాలు ఉన్నాయని అంటున్నారు. ఈ విషయమై వెల్లడి చేయాలని కోరుతున్నాను. దీనివల్ల 4 లక్షల రూపాయల తేడా వస్తుంటే నామినేటెడ్ విధానాన్నే ఎందుకు కొనసాగిస్తున్నారు. ఒక మహిళా సంఘం ముందుకు వచ్చి ఎ.పి. వెజిటెబుల్

గ్రోయర్స్ కంటే తక్కువ రేటు కోట్ చేసి సప్లయి చేస్తామని అన్నారు. ఒకటిన్న సంవత్సరం తరువాత వారికి అవకాశం ఇచ్చి తిరుపతిలో మహిళా సంఘానికి అవకాశం ఇచ్చి, తిరుమలలో ఇవ్వలేదు. దీనికి కారణమేమిటి ?

శ్రీ డి. శివరామరాజు :- అధ్యక్షా, 24-2-2000 సంవత్సరం అర్థరాత్రి జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గోడౌన్‌ని తనిఖీ చేయడం జరిగింది. అప్పుడు అందులో ఉండాల్సిన లడ్డూల కంటే 84 పెద్ద లడ్డూలు, 8 చిన్న లడ్డూలు ఎక్సెస్ గా ఉన్నాయి. దీనిపైన ఆయన వెంటనే చర్యతీసుకొన్నారు. ఆ గోడౌన్‌కి సంబంధించి గౌరవ సభ్యులు చెప్పిన ఆ వ్యక్తిని సస్పెండ్ చేయడం జరిగింది. అలాగే దీనికి సంబంధించిన 9మంది అధికారులను వెంటనే అక్కడ నుండి దూర ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్ చేశారు. 'పోటు 'లో పనిచేస్తున్న ఇతర వర్కర్స్‌ని ఒక సూపర్‌వైజర్‌ని బాధ్యతల నుంచి తప్పించి వెంటనే యాక్షన్ తీసుకోవడం జరిగింది. లడ్డూల తయారీ ప్రయివేటు పరం చేస్తారా అని సభ్యులు అడిగారు. ఆ పరిస్థితి లేదు. ఆ ఆలోచన కూడా ప్రభుత్వానికి లేదని తెలియజేస్తున్నాను. గోవిందరాజస్వామి దేవాలయంలో లడ్డూ ప్రసాదములు ఇవ్వడానికి ప్రయత్నం చేశాము. దానికీ విమర్శలు వచ్చాయి. లడ్డూలు తిరుమల పోటు లో చేస్తేనే ప్రసాదమౌతుందనీ మరొక చోట చేస్తే అది ప్రసాదము కాదని మన పండితులు, నిష్ణాతులు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం వల్ల దానిని ఆపు చేయడం జరిగింది.

కూరగాయల విషయంలో కొంత లోపం జరిగింది. మీరన్నట్టుగా మాత్రం కాదని తెలియజేస్తున్నాను. 2-3-2000 తేదీనాడు 7,447 కేజీల బరువు ఉండాల్సినది 16,032 కీజీల బరువున్న మూలంగా ఆ వైటేజీ వచ్చిన తిరకాసుని గమనించి సూపర్‌వైజర్‌ని సస్పెండ్ చేయడం తదుపరి యాక్షన్ నిమిత్తం యింక్వయిరీ ఆఫీసర్ని వేయడం జరిగింది. ఆ ప్రకారంగా దానిని రెక్టిఫై చేయడం కోసం మీరు చెప్పిన నామినేషన్ పద్ధతి లేదు. చిత్తూరు జిల్లా నుంచి ఒక మహిళా కో-పరేటీవ్ సొసైటీ , విజయవాడ నుంచి మరో సొసైటీ వచ్చాయి. ఈ తూకం తేడా విజయవాడ వారి వద్ద జరిగింది. వెంటనే వీరిని తొలగించాము. కూరగాయలు తూచేప్పుడు అవకతవకలు జరగకుం డా ఉండేందుకు గాను, విజిలెన్స్ ఇన్స్‌పెక్టర్ సమక్షములో, ఆఫీస్ సూపరింటెండెంట్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ సమక్షంలో జరిగేట్లు నిర్ణయం తీసుకొన్నాము. ఇప్పుడు పకడ్బందీ ఏర్పాట్ల మధ్య కురాగాయలు తూయడం జరుగుతోందని తెలియజేస్తునాను. లడ్డూలు పోటులో తయారైన పిమ్మట గోడౌన్‌కి పంపిస్తారు. అక్కడ మిస్‌ఛీఫ్ జరిగింది. అందుకని అక్కడ కూడా నిఘా పెట్టాము. విజిలెన్స్ ఆఫీసరు, పోటుకి సబంధించిన సూపరింటెండెంట్, గోడౌన్‌కి సంబంధించిన సూపరింటెండెంట్ ల పర్యవేక్షణలో పోటు నుండి గో డౌన్‌కి లడ్డూలు పంపించడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. లడ్డూల విషయంలో నిఘా ఏర్పాటు చేసే విషయమై తిరుపతిలోని అధికారులు అత్యంత శ్రద్ధ వహించి పనిచేస్తున్నారని తెలియజేస్తునాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, వారు కొంత మంది పైన యాక్షన్ తీసుకొంటున్నామని అంటున్నారు. దీనికి బాధ్యులైన చిన్న, చిన్న అధికారుల పై కాకుండా పెద్ద పెద్ద అధికారులపై ఏ యాక్షన్ తీసుకోవడంలేదు. అక్కడ పనిచేస్తున్న వారిని సస్పెండ్ చేశారు. అవకతవకలకు పాల్పడ్డ వారు అక్కడ ఉన్న సి.ఐ.టి.యు. యూనియన్‌కి సంబంధించిన వారు. ఆ యూనియన్ పేరుతో ప్రెషరైజ్‌చేస్తూ అక్కడ ఉన్న అట్మాస్ఫియర్‌ని చెడగొడుతున్నారు. కాబట్టి వీరిపై ఏమేమి చర్యలు తీసుకొన్నారో చెప్పండి. డైరెక్టుగా చెప్పండి. ఉపన్యాసాలు చెప్పకండి.

ఉ.9.20

శ్రీ డి. శివరామరాజు:- డైరెక్టుగా, ఇన్‌డైరెక్టుగా అని కాదు, నిక్కచ్చి అయిన సమాధానం చెపుతాను. ఇందులో ఇన్‌డైరెక్టుగా సమాధానం చెప్పడం వల్ల వచ్చే లాభం ఏమీలేదు. ఈ ప్రభుత్వానికి అలాంటి అలవాటు లేదు. ప్రస్తుత ప్రభుత్వానికి, చంద్రబాబుగారి నాయకత్వంలో అలాంటి అలవాటులేదు. ' పోటు ' లో పని చేసే వారు, టి.టి.డి వారి ఆధిపత్యంలో

పనిచేయడంలేదు. లోగడ మిరాసీదారుల దగ్గర పని చేసే ప్రైవేట్ వర్కర్స్ వాళ్లు. అయితే 1996లో సుప్రీం కోర్టు ఈ మిరాసీదారులను రద్దు చేస్తూ, ఒక జడ్జిమెంటు యిచ్చింది. అందులో ఈ పనివారికి ఏమీ ప్రొటెక్షను యివ్వలేదు. అయినప్పటికీ మేము మానవతా దృక్పథంతో ఆలోచించి, అక్కడ వున్న 153 మంది వర్కర్స్‌ను 'పోటు'లో కొనసాగిస్తూ, మిరాశీదారులకు యిచ్చే జీతాలను పెంచడం జరిగింది. ఈ 150 మందీ 60 వేల నుంచి 70 వేల లడ్డూలను తయారు చేస్తున్నారు. అయితే వీరు మిరాశీదారుల టైములో లక్షా 20 వేల లడ్డూలను తయారు చేసేవారు. ఒక లక్ష లడ్డూలను తయారు చేసినట్లయితే లడ్డూలను బ్లాకులో కొనే అవకాశం లేదు. ఇకపోతే, ఆఫీసర్ల మీద చర్యలు తీసుకోలేదు, చిన్న ఉద్యోగుల మీద చర్యలు తీసుకున్నారన్నారు. అలాంటిదేమీ లేదు. కూరగాయల అతని మీద, లడ్డూల అతని మీద ఇద్దరి మీదా చర్యలు తీసుకోవడం జరిగింది. వారిని సస్పెండు చేయడం జరిగింది. ఇద్దరు వ్యక్తులను బదిలీ చేయడం జరిగింది. ఎంక్వయిరీ కూడా వేశాము. ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత , సి.సి.ఎ. రూల్స్ ప్రకారం, ఏ విధమైన చర్యలు తీసుకోవాలో, ఆ విధంగా తీసుకుని నిందితులను కఠినంగా శిక్షించడం జరుగుతుందనీ, గౌరవ సభ్యులు ఈ విషయంలో ఎటువంటి అనుమానం పడనవసరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ అల్లు వెంకట సత్యనారాయణః-(పాలకొల్లు) అధ్యక్షా, మంత్రిగారు చాలా ఆవేశంగా చెపుతున్నారు. భూముల విషయంలోగానీ, దేవస్థానాల విషయంలోగానీ బాగానే చేస్తున్నారు కానీ తిరుపతి విషయంలో మాత్రం ఆయన ఎందుకు సరిగా చేయలేకపోతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎస్టిమేట్స్ కమిటీ, పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీలలో లడ్డూలను గురించి మాట్లాడుతున్నారు. వేంకటేశ్వర స్వామి వద్దకు మన రాష్ట్రం నుంచే కాదు, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక తదితర ప్రాంతాల నుండి కూడా భక్తులు వస్తూ వుంటారు. వారంతా కూడా లడ్డూలను పట్టుకెడుతూ వుంటారు, అయితే అవి దారిలోనే కంపు కొట్టే పరిస్థితి వుంది. ఇదివరలో ఒక లడ్డూను ఒక మనిషి తినగలిగేవాడు. ప్రస్తుతం దానిని 100 మందికి పంచుతున్నాడు. కారణం ఆ లడ్డూలో నాణ్యత లోపించి, కంపు రావడమే నని తెలియజేస్తున్నాను. అన్ని పార్టీల వారికీ ఈ విషయమై సదభిప్రాయం లేదు. మంత్రిగారు పంజా విప్పిన పులి మల్లే దెబ్బలాడుతున్నారు. అయినప్పటికీ , ఈ విషయమై ఆయన వల్ల ఏమీ కావడం లేదు. పాపం ఆయనేమి చేయగలరు? లడ్డూల నాణ్యత పెంచి, పరిశుభ్రతగా వుండేట్లు, పరిమాణం పెంచేందుకు, భక్తులకు నమ్మకం కలిగే విధంగా మంత్రిగారు తగు శ్రద్ధ వహించవలసిందిగా సభాముఖంగా కోరుతున్నాను. ఈ విషయమై 2, 3 సంవత్సరాలుగా నేను చెప్పడం జరుగుతోందని కూడా తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః-(మహబూబాబాద్) అధ్యక్షా, తిరుపతి లడ్డూలు అంటే అందరికీ ఎంతో పవిత్ర భావన వుంది. ఆ దైవ ప్రసాదం చాలా పవిత్రమైనది. భారత దేశంలో వున్నటువంటి ప్రతి వ్యక్తీ కూడా దీనిని చాలా పవిత్రంగా భావిస్తాడు. అలాంటి వాటికి, నాణ్యత, పరిమాణంలో లోపాలు వుండటం నిజమేనని మంత్రిగారు అంటున్నారు. కనుక ఇక ముందైనా ఈ లోపాలు లేకుండా చేసి, భక్తులకు భక్తి సడలకుండా చేయాలని మేము కోరుతున్నాము. మంత్రిగారు అలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మరి నాణ్యమైన ప్రసాదాన్ని మాకు, అంటే ఇక్కడ వున్న సభ్యులకు రుచి చూపిస్తారా?

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః- ఇప్పుడు లడ్డూలు సక్రమంగా వున్నాయా లేదా? ఆ విషయం తెలియాలంటే, ఇక్కడ వున్న వారందరికీ తలా ఒక లడ్డూ యిస్తే సరిపోతుంది. వారు చెప్పింది వాస్తవమా కాదా అన్నది అందరికీ తెలుస్తుంది. అందువల్ల వారు సభను తప్పు త్రోవ పట్టిస్తున్నారా, లేక నిజమే చెప్పారా అన్న వాస్తవాలు తెలుస్తాయి.

శ్రీ డి.శివరామ రాజుః- అధ్యక్షా, అల్లు సత్యం గారు నేను చాలా ఆవేశంతో చెప్పేనని, తిరుపతి విషయంలో చెయ్యలేదని అంటున్నారు. అన్ని రకాలుగా మేము ఇన్‌స్పెక్షన్ చేస్తున్నాము. తమరు కూడా చూసే వుంటారు. వ్యవహారాలన్నీ పర్యవేక్షించాము. ఇప్పుడు వచ్చిన ఈ విమర్శలను తట్టుకోవడం కోసం వెస్ట్ జర్మనీ నుండి ఒక మెషీన్‌ను తీసుకు రావడం

జరిగింది. మేము వారిని రిక్వెస్టు చేసి ప్రత్యేకంగా లడ్డూలను తయారుచేసే మెషీన్‌ను తయారు చేయించాము. మా రిక్వెస్టును మన్నించి వారు ఆ మెషీన్‌ను తయారు చేశారు. దాని ఖరీదు రూ. 56 లక్షలు. ఆ మెషీను 12 గంటలు పని చేస్తే 22 వేల లడ్డూలు తయారు అవుతాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ముందు దీని ద్వారా తయారైన లడ్డూలు గోదాములలోకి వెళ్లే సరికి విరిగి పోయేవి. ఇప్పుడు అలాంటి లోపాలు లేకుండా సరిచేయబడిన 4 మెషీన్స్‌ను తీసుకోవడం జరిగింది. దాదాపు 80, 90 వేల లడ్డూలు ప్రతిరోజూ ఇక్కడ తయారు చేయించడం జరుగుతోంది. ట్రయల్ బేసిస్‌లో చేసిన లడ్డూలే ఆ విధంగా విరగడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇప్పుడు లడ్డూలు అద్భుతంగా, ఎటువంటి మాల్ ప్రాక్టీసులు లేకుండా తయారు చేయబడుతున్నాయి. అడిగిన వారికి లడ్డూల కొరత లేకుండా తయారు చేయించడం జరుగుతోందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. బి.జె.పి. వారు లడ్డూలను అందరికీ యివ్వమని అంటున్నారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః– మరి మంత్రిగారు చెప్పేది వాస్తవమో కాదో తెలుసుకోవాలి కదా, అందుకని అడుగుతున్నాము.

శ్రీ డి.శివరామరాజుః– మీరు మేము చెప్పిన డిమాండును పాస్ చేసినట్లయితే , ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము.

డా. కె. లక్ష్మణ్ః– మంత్రిగారు కూరగాయల విషయంలో టెండర్స్‌కు నామినేట్ చేయబడిన దాని కన్నా నాలుగు రూపాయలు కె. జి. కి తేడా వుందని చెప్పారు. అది వాస్తవమా కాదా? మహిళా సంఘాలకు తిరుపతి వారికి సరఫరా చేయమని యిచ్చారు. తిరుమల వారికి యివ్వలేదు.

శ్రీ డి.శివరామరాజుః– కూరగాయల విషయంలో మీరు చెప్పిన విధంగా లోపాలు వున్నట్లయితే తప్పనిసరిగా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః– అధ్యక్షా, వారి డిమాండు పాస్ చేసినట్లయితే లడ్డూలు యిస్తామన్నారు. మరి మేము ఏమి యివ్వాలి?

శ్రీ ఇంద్రసేనారెడ్డిః– ''లాఠీలు పంచుతారా? దెబ్బలు పంచుతారా?''

శ్రీ వై. రామకృష్ణుడుః– వారి డిమాండును పాస్ చేస్తే లడ్డూలు, హోం మంత్రిగారి డిమాండును పాస్ చేస్తే లాఠీలను పంచితే, నేను అప్పులను పంచుతాను. మరి అన్నిటినీ తీసుకోవాలి.

MADAM SPEAKER : Hereafter, single supplementaries.

## రాష్ట్రంలో దానిమ్మ సాగు

ప్రశ్న నెం . 23 (1099)

Sarvasri Palle Raghunatha Reddy, S.Chandramohan Reddy, Gadde Babu Rao, A.V.Suryanarayana Raju, Ramesh Rathod , G.Butchaiah Chowdary, K.Koteswara Rao, Smt.P.Varalaxmi and Sri G.Muthyam Reddy: Will the Minister for Agriculture pleased to state

a) Whether there is any proposal before the Government to promote pomegranate cultivation in the State;

b) Whether it is a fact that while 50,000 hectares in the country are being covered by pomegranate only, 1000 hectares are under its cultivation in the State and

c) Whether steps will be taken to improve the pomegranate cultivation in the State?

**MINISTER FOR AGRICULTURE: ( Sri V.Sobhanadreeswara Rao):**

a) Yes Sir.
b) Yes Sir.
c) Yes Sir.

ఉ.9.30

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో దానిమ్మ సాగుకు ఎక్కువగా అనుకూలమైన ప్రాంతాలు ఏవి? జిల్లాలు ఏవి? దీని వ్యాప్తికి ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకొంటుంది? ఇతర పండ్ల తోటలతో పోలిస్తే దానిమ్మకి ఎక్కువగా వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకొంటుంది? వ్యాధి నివారణకు ఉపయోగించే క్రిమిసంహారక మందులలో 40 శాతం పైగా కల్తీ మందులు బజారులో అమ్ముతున్నట్లు తెలుస్తోంది. వీటిని అరికట్టడానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకొంటుంది? అనంతపురం జిల్లాలో సాగునీటి కొరత చాలా ఎక్కువగా ఉన్నది, అక్కడ ఏమైనా డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని ప్రోత్సహించే అవకాశం ఈ పండ్ల తోటలకు ఉందా? ఈ పండ్లకు చెన్నై, మైసూరు, బెంగుళూరు, కలకత్తాలలో ఎక్కువగా గిరాకి ఉన్నది. రైతులు అంత దూరం తీసుకొని వెళ్లి అమ్ముకోవాలంటే చాలా కష్టం, అనంతపురం జిల్లాలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే అవకాశం ఉందా? మహరాష్ట్రలో మేలు రకమైన మృదుల, గణేష్ అనే అంట్లు దొరుకుతున్నాయి, రైతులకు చౌక ధరకు ప్రభుత్వం ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా? తమరి ద్వారా మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వి. శోభనాదీశ్వరరావు: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా, రాయలసీమ జిల్లాలలో దానిమ్మ పంట పండించడానికి చాలా అనుకూలంగా వుంటుంది. పొడి వాతావరణంలో తేలికపాటి నేలలో దానిమ్మ పండించవచ్చు. మన రాష్ట్రంలో అత్యధికంగా 800 హెక్టార్లలో అనంతపురం జిల్లాలో ఈ పంట వున్నది. మహబూబ్‌నగర్ జిల్లాలో 140 హెక్టార్లు, రంగారెడ్డి జిల్లాలో 50 హెక్టార్లలో ఉన్నది. చిత్తూరు, కడప, ఇతర జిల్లాలలో కొద్దికొద్దిగా ఉన్నది. ఈ పంటను ఇంకా బాగా విస్తరింప చేయాలని ప్రభుత్వం యొక్క ఆలోచనగా ఉన్నది. దానిమ్మలో న్యూట్రిటివ్ వ్యాల్యూ ఎక్కువ. రైతులకు అధికమైన ఆదాయాన్ని సమకూరుస్తుంది. ఈ పంటకు చాలా వ్యాధులు కూడా వస్తాయి. ముఖ్యంగా ఆకు తొలుచు పురుగు, సూక్ష్మరంధ్రాల పురుగు, దాసరి పురుగు, తేనె బంక , సక్కుపార ఆకుపచ్చ, బ్యాక్టీరియా ఆకుపచ్చ -- ఇటువంటి కీటకాలు, వ్యాధులు రావడం వల్లనే సాగు విస్తీర్ణం తగినంతగా పెరగడం లేదు. తెగుళ్ల విషయమై తీసుకోవలసిన చర్యలు గురించి ఆచార్య ఎన్ .జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చక్కని బుక్‌లెట్ వేసి రైతులకు తెలియపర్చేటటువంటి కృషి చేస్తోంది. ఐపిఎంపి కూడా బాగా ప్రచారం చేసి, చర్యలు తీసుకొంటోంది. ఆంధ్రప్రదేశ్‌లో పురుగు మందుల వినియోగం చాలా ఎక్కువగా ఉంటుంది. కల్తీ జరిగితే రైతులు నష్టపోతున్నారు. ముఖ్యమంత్రి గారు ఇన్‌సెక్టిసైడ్ 1968 చట్టంలో ప్రొవిజన్సు మరింత కఠినతరం చేయాలని ఈ నకిలీ మందుల తయారీని వీలైనంతవరకు అరికట్టాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వాన్ని కోరితే వారు అంగీకరించారు. ఇటీవలనే పార్లమెంటు పాస్ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు ఈ పురుగు మందుల దుకాణాల మీద తరచుగా దాడులు చేస్తూ వాటి క్వాలిటి పరిరక్షించే దానికి ప్రయత్నం చేస్తూవస్తున్నారు. అనంతపురం జిల్లాలో చాలా వర్షాభావ పరిస్థితులు ఉంటాయి. భారతదేశంలోనే అతి తక్కువ వర్షపాతం గలది జయస్వా జిల్లా

ఆతరువాత  తక్కువ వర్షపాతం గల జిల్లా అనంపురం జిల్లానే.  అందువల్ల ఈ జిల్లా ప్రత్యేకించి దానిమ్మ సాగుకు బాగా అనుకూలత కలిగి ఉంటుంది. కాబట్టి డ్రిప్ ఇరిగేషన్ బాగా ఎంకరేజ్ చేయడానికి కావలసిన చర్యలు తప్పనిసరిగా తీసుకొంటాము. మృదుల, గణేష్ వెరైటీస్‌కి మార్కెటింగ్ సదుపాయలు కల్పించే  విషయంలో తప్పనిసరిగా ఆలోచిస్తాము. రైతులు నాణ్యత కలిగిన దానిమ్మ పండ్లు పండించుకొనే దానికోసం, వాళ్లలో ఎవేర్‌నెస్ క్రియేట్ చేయడం కోసం  హైద్రాబాదులో  ఏప్రియల్ 18వ తారీఖున  ఒక సెమినార్ నిర్వహించాము. ప్రముఖ శాస్త్రజ్ఞులను బెంగుళూరు, రాజస్థాన్  ఇతర రాష్ట్రాల నుంచి కూడా పిలిపించాము. రైతులతో చక్కని సెమినార్ ఏర్పాటు చేసి ఆ సందర్భంగా దానిమ్మ పండుకు ఎక్కడెక్కడ మార్కెటింగ్ , ఎక్స్‌పోర్టు అవకాశాలు , ఎక్స్‌పోర్టు చేయాలంటే రైతులు అనుసరించ వలసిన పద్ధతులు  ఇవి అన్నీ కూడా  బ్రోచర్‌లో వేసి రైతులకు అంద చేయడం జరుగుతోంది.  అనంతపురం జిల్లాలో  ఈ పంట ఎక్కువగా ఉంది కాబట్టి అక్కడ ప్రజాప్రతినిధులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాము.  దానిమ్మ సాగుకు సంబంధించి రైతులకు తెలియపర్చడం కోసం హార్టీకల్చర్  ఆఫీసర్ని బెంగుళూరులో ఉన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్  ఆఫ్ హార్టీకల్చర్ రీసెర్చికి  పంపించి, ట్రైనింగ్ కూడా ఇప్పించడం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం  తగు విధాలుగా చర్యలు తీసుకొంటుంది  .  ఆయా జిల్లాల్లో  ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు  అక్కడ ఉన్న రైతాంగాన్ని మోటివేట్ చేసి ,  ఈ పంటను విస్తరింప  చేస్తామని మీద్వారా తెలియచేస్తున్నాను.

## కర్నూలు జిల్లాలో ఎస్.సి. లబ్దిదారుల కోసం భూమి కొనుగోలు

ప్ర.నెం .24(200 )

శ్రీ ఎం .మారప్ప (ఆలూరు) :     గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ) కర్నూలు జిల్లాలోని ఎస్.సి. కార్పోరేషను ద్వారా ఎస్.సి.లబ్దిదారుల కోసం భూమిని కొనుగోలు చేసిన విషయం నిజమేనా?

బి)  అయితే, కొనుగోలు చేసిన భూమి ఎంత? సదరు భూమి ఏయే గ్రామాలలో ఉన్నది?

సి) వ్యవసాయానికి పనికి రాని భూములను అధిక రేటుకు కొనుగోలు చేసిన విషయం కూడా నిజమేనా?

డి) భూముల కొనుగోలులో అక్రమాలకు పాల్పడినట్టి సంబంధిత అధికారులపై ఏదైనా చర్య తీసుకున్నారా?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి  ( శ్రీమతి  కె.పుష్పలీల)**

ఎ ) అవునండీ.

బి) 64 గ్రామాలలో, రూ.428.97 లక్షల వ్యయంతో, 1596 మంది లబ్దిదారుల కోసం 2271.07ఎకరాల వ్యవసాయ భూమిని కర్నూలులోని జిల్లా సొసైటీ కొనుగోలు చేసింది.  జాబితా సభా సమక్షములో ఉంచబడినది.(అనుబంధము -1)

సి)  ఈ పథకం  ప్రారంభం నుండి కొనుగోలు చేసిన భూముల భౌతిక తనిఖిని చేపట్టేందుకు మూడు బృందాలను ఏర్పాటు చేయడమయింది.  కొనుగోలు చేసిన భూములలో 94 శాతం  భూములను లబ్దిదారులు అనుభవిస్తూ, సాగుచేస్తున్నారని, ఇప్పటివరకు  జరిపిన భూముల భౌతిక తనిఖీలో తెలియవచ్చింది.  అంతేకాకుండా మిగతా భూముల తనిఖీ పురోగతిలో ఉన్నది.

డి ) తనిఖీ పూర్తి అయిన తరువాత, అక్రమాలకు పాల్పడిన అధికారులపై బాధ్యతను నిర్ణయించి, తగిన క్రమశిక్షణ చర్యను తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం మారప్ప: అధ్యక్షా, కర్నూలు జిల్లాలో భూమి కొనుగోలులో చాలా అవినీతి కార్యక్రమాలు జరిగాయి. ఎస్.సి.లకు పనికిరాని బంజర భూములను వాళ్ల ఇష్టాఇష్టాలతో ప్రమేయం లేకుండా భాగ్యవంతునికి బహుమతి ఇచ్చినట్లుగా పేద వర్గాల బలహీనతలను ఆసరాగా తీసుకొని అవినీతికి పాల్పడ్డారు. నేను మంత్రిగారిని కొన్ని ప్రశ్నలు అడుగుతున్నాను. ఎస్.సి.లకు భూములు కొనుగోలు చేయునప్పుడు సంబందిత వ్యవసాయ అధికారుల అభిప్రాయం తీసుకొన్నారా? లేదా? సదరు భూములలో పి .హెచ్. శాతం ఎంత? పి.హెచ్.శాతం ఎక్కువ వుంటే ఆల్కలైన్ సాల్టు వ్యవసాయానికి పనికి రాదు. పి.హెచ్.శాతం తక్కువ వుంటే అసిడిటీ సాయిల్స్ వ్యవసాయానికి పనికి రావు. సాయిల్ పి .హెచ్ .వాల్యు 1 నుంచి 9 వరకు ఉంటాయి. పి.హెచ్ .శాతం 7 నుంచి నార్మల్ మించి ఉంటే కొనుగోలు చేయవచ్చు. సదరు సాయిల్ 6.5 శాతం నుండి 7.5 శాతం వరకు వుంటే కొనాలి.

ఉ.9.40

లేనిచో సదరు సాయిల్ పనికిరాదు. పొలాలు కొనుగోలుచేసేముందు గ్రౌండ్ వాటర్ టెస్ట్‌చేయించాలి. గ్రౌండ్‌వాటర్ డిపార్ట్‌మెంట్‌వారితో ఈ టెస్ట్ చేయించారా? సదరు పొలాల్లో నీటిని పరీక్షచేశారా, లేదా? సదరు పొలాల్లో వాటర్ వ్యవసాయానికి ఉపయోగించవచ్చా, లేదా? ఈ విషయంలో అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌నుండి సర్టిఫికేట్ తీసుకున్నారా, లేదా? సాయిల్ టెస్టింగ్ విషయంలో సంబంధిత అధికారులనుండి సర్టిఫికేట్ తీసుకున్నారా, లేదా? ఏదైనా ఒక స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేసేప్పుడు బెనిఫట్ కాస్ట్ రేషియో ప్రకారం మంజూరుచేస్తారు. జి.ఓ.ఎమ్ఎస్. నంబర్.504 ప్రకారం వాటర్ సెక్యూర్‌డ్ ఏరియాస్‌లో బెనిఫిట్ కాస్ట్ రేషియో 0.7521. నాన్‌సెక్యూర్‌డ్ ఏరియాస్‌లో 1 నుండి 2 వరకు మంజూరుచేస్తారు. అదేవిధంగా షెడ్యూల్డ్ కులాల ల్యాండ్ పర్చేజ్ స్కీమ్‌లో బెనిఫిట్ కాస్ట్ రేషియో పాటిస్తున్నారా, లేదా? రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని జిల్లాల్లో షెడ్యూల్డ్ కులాలవారికి సంబంధించిన ల్యాండ్ పర్చేజ్ స్కీమ్స్‌లో బెనిఫిట్ కాస్ట్ రేషియో పాటిస్తున్నారో తెలియచెప్పాలి. బెనిఫిట్ కాస్ట్ రేషియో లేని ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్ వేస్ట్. ఎందుకంటే అదే డబ్బు బ్యాంక్‌లో పెట్టినట్లయితే 12% వడ్డీ వచ్చి బెనిఫిషియరీ లబ్దిపొందటానికి అవకాశం ఉంది. 10% ఇంట్రెస్ట్, 2% డిప్రీసియేషన్ ఛార్జ్‌చేస్తే టోటల్‌గా 12% ఇంట్రెస్ట్ క్లెయిమ్‌చేయాలి. ఉదాహరణకు ఒక ఎకరాన్ని ఎగ్జాంపుల్‌గా తీసుకోండి. యూనిట్ కాస్ట్ రూ.20,000గా తీసుకోండి. 2000 X 12 / 100 ప్రకారం లెక్కవేస్తే రూ.2,400 ఇన్‌కం రావాలి. అధ్యక్షా, ఇరవై వేలుగాని, ముప్ఫై వేలుగాని, నలభై వేలుగాని మనం ఇచ్చిన భూమి వేల్యూ X పర్సంటేజ్ / 100 వేస్తే ఆదాయం రావాలి. అయితే ఇప్పుడు పెట్టిన దానిమీద అంత వడ్డీ కూడా రావటంలేదు.

మేడమ్ స్పీకర్: ముగించండి.

శ్రీ ఎమ్. మారప్ప: అధ్యక్షా, ఒక్క కర్నూలు జిల్లాలోనే కాదు అంధ్రరాష్ట్రంలో ఉన్న ఎస్.సి.లు అందరికీ అన్యాయం జరుగుతోంది. భూముల కొనుగోలులో చాలా అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయి. వారి ఇష్టానుసారంగా పనికిరాని భూములన్నీ కొనుగోలుచేసి వారి నెత్తిన రుద్దుతున్నారు. కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి. అదే యూనిట్ కాస్ట్‌కు అయ్యే మొత్తం రూ.30,000 వారికి ఇచ్చినట్లయితే వారు ఏదో ఒక స్కీమ్ పెట్టుకుని అభివృద్ధిచెందుతారు. అలాకాకుండా ఇష్టం వచ్చినట్లు భుములు కొనుగోలుచేయటంవల్ల పేదవారికి ఎటువంటి లాభం అందటంలేదు. ఇందులో చాలా అవినీతి, అన్యాయం జరుగుతున్నాయి. దీని మీద ఒక సభాసంఘాన్ని ఏర్పాటుచేయండి, పేదవర్గాలకు న్యాయంచేయండి. ఆలేరు నియోజకవర్గంలో రూ.60 లక్షలు ఖర్చుపెట్టి పనికిరాని భూములను కొనుగోలుచేశారు.

శ్రీమతి కె. పుష్పలీల: అధ్యక్షా, గౌరవసభ్యులు ఈ ప్రశ్నకు సంబంధించినవి కాకుండా వేరే విషయాలు కూడా అడిగారు. సపరేట్‌గా ప్రశ్న వేస్తే సమాధానం చెబుతాము. ఈ ప్రశ్నలో కర్నూలు జిల్లాకు సంబంధించి అడగటం జరిగింది. వారు అన్యాయం జరుగుతుందని చెప్పటం జరిగింది. షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర ఆర్థిక సహకార సంస్థ భూమిలేని కార్మికుల ప్రయోజనం కోసం 1982 నుండి భుమిని కొనుగోలుచేయటం మొదలుపెట్టింది. వ్యవసాయ కార్మికులకు అవకాశం కల్పించటంతోపాటు గ్రామాలలోవారికి ఉపాధికల్పించటానికి ఈ బిల్లు ఉద్దేశించబడినది. ఈ బిల్లు అతి ముఖ్యమైనది. దీని ప్రకారం ఒక కుటుంబానికి రూ.40,000తో భూమిని కొనుగోలుచేసి గృహిణి పేరుమీద రిజిస్టర్‌చేయబడుతుండటం విశేషం. గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌వారికి చూపించి భూమిని కొనుగోలు చేస్తున్నారా అని అంటున్నారు. తప్పకుండా ఆవిధంగానే చేస్తున్నాము. అగ్రికల్చరల్ ఆఫీసర్స్‌కు చూపించిన తరువాతే, గ్రౌండ్‌వాటర్ టెస్ట్ చేయించిన తరువాత ఈ భూములు తీసుకోవటం జరుగుతోంది. ప్రత్యేకంగా అవకతవకలు జరిగినట్లు ఏవైనా నిదర్శనాలు గౌరవసభ్యుల దృష్టికి వస్తే అవి గౌరవసభ్యులు మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో ఏ కార్యక్రమం చేపట్టనివిధంగా ఎస్.టి. కార్పొరేషన్ ద్వారా బలహీన వర్గాలకు సాంఘిక హోదా కల్పించే ప్రత్యేకమైన పథకం ఇది. దీనిలో ఎక్కడైనా చిన్న పొరపాటు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. గౌరవసభ్యులు చెప్పిన విషయాలను పరిశీలిస్తాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ప్రతి జిల్లాలో ఇటువంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్‌లో భూమిలేనివారి పేర్లు చెప్పి ఉన్నవారు, భూస్వాములు భూములు స్వాహాచేసే విధంగా ఈ పథకం చాలాచోట్ల అమలవుతోంది. మంత్రిగారు ఇచ్చిన సమాధానం కూడా చూశాను. 94 శాతంలో ఎటువంటి అవకతవకలు జరగలేదని, మిగిలిన వాటి విషయంలో ఎంక్వయిరీ చేపిస్తున్నామని అంటున్నారు. ఇది కాసే కాదు. బెనిఫిషరీస్‌కు ఫలానా ల్యాండ్ సూట్ అవుతుందా, లేదా అనే విషయంలో బెనిఫిషరీస్ అభిప్రాయం తీసుకోవటంలేదు. దీనిపై డీటెయిల్డ్ ఎంక్వయిరీ చేపించాలి. హౌస్ కమిటి లేక సీనియర్ ఆఫీసర్స్‌తో ఒక కమిటి వేసి ఎంక్వయిరి చేపించండి. షెడ్యూల్డ్ కులాలవారి పేరు చెప్పి మరలా కోట్లాది రూపాయల కుంభకోణాలు, పెద్దపెద్ద వారు మేలు పొందేవిధంగా ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డబ్బు ఎవరికి చేరాలో వారికి చేరకుండా ఉంది. ఎవరికి మేలు చేకూరాలో వారికి చేకూరటంలేదు. దయచేసి దీనిపై ఒక ఎంక్వయిరీ వేయవలసిన అవసరం ఉంది.

శ్రీమతి కె. పుష్పలీల: గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా ఎక్కడైనా అవకతవకలు జరిగినట్లయితే మా శాఖాపరంగా తప్పకుండా వారిపై చర్య తీసుకుంటాము. దీంట్లో ఏవిధమైన రిలాక్సేషన్ లేకుండా కఠినచర్యలు తీసుకునేవిధంగా మేము ప్రయత్నంచేస్తున్నాము. తప్పకుండా ఇటువంటి వాటిపై చర్యలు తీసుకుంటామని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మేడమ్, ఎంక్వయిరీగురించి చెప్పకుండా ఏమిటి ఇది?

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: మేడమ్, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ స్పష్టంగా అడిగారు. సీనియర్ ఆఫీసర్‌చేత ఎంక్వయిరీ చేపిస్తారో లేదా హౌస్ కమిటీ వేస్తారో చెప్పండి.

SRI N. RAGHUVEERA REDDY: Please direct the government Madam.

MADAM SPEAKER: Please take your seat.

శ్రీమతి కె. పుష్పలీల: ఎక్కడ అవకతవకలు జరిగాయో మా దృష్టికి తీసుకువస్తే వారిపైన తగుచర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మేడమ్, మీ అధికారాలను ఉపయోగించి మంత్రిగారిని మీరు డైరెక్ట్‌చేయండి. హౌస్ కమిటిగాని, సీనియర్ ఆఫీసర్స్‌తో ఎంక్వయిరీగాని ఏదో ఒకటి వేయమని చెప్పండి.

**ఉ 9.50**

శ్రీమతి కె. పుష్పలీల: అధ్యక్షా, శాసనసభ్యులు మారప్పగారు కర్నూలుకు సంబంధించి దానిమీద స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వేశారు. అవికాకుండా ఇంకా డీటెయిల్స్ కావాలంటే మీరు మరొక్కసారి క్వశ్చన్ వేస్తే తప్పకుండా దానికి సమాధానం చెబుతాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: హౌస్ కమిటి వేయండి.

శ్రీమతి కె. పుష్పలీల: కర్నూలు జిల్లాకు సంబంధించి అడిగారు కాబట్టి ఆ జిల్లాకు సంబంధించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటాము. అక్కడ విచారణ జరిపించిన తరువాత ఏ అధికారైనా అన్యాయాలకు, అక్రమాలకు, అవినీతికి పాల్పడినట్లయితే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. తప్పకుండా వారిపైన కఠిన చర్యలు తీసుకుంటాము.

SRI N. RAGHUVEERA REDDY: This is happening in the entire State.

శ్రీమతి కె. పుష్పలీల: కొన్ని మార్పులు కూడా చేయటం జరుగుతోంది. భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు జరగకుండా చూడటం కోసం బెనిఫిషరీస్ అంగీకారంతో ఈ భూమిని కొనుగోలు చేయటం జరుగుతుంది. ఒక స్వచ్ఛంధ సంస్థతో వెరిఫికేషన్ చేపిస్తాము. భవిష్యత్తులో ఈ మార్పు చేపట్టబోతున్నాము. తప్పకుండా ఇది మంచి ఫలితాన్ని ఇస్తుందని నేను నమ్ముతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: కర్నూలుకు సంబంధించి మాత్రమే మేము మాట్లాడటంలేదు, మొత్తం స్టేట్‌లో ఈ విధంగా జరుగుతోంది. కాబట్టి ఒక సీనియర్ ఆఫీసర్‌తోనో లేక హౌస్ కమిటీ ద్వారానో ఎంక్వయిరీ జరిపించండి.

(ఈదశలో కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎం .మారెప్ప వెల్‌లోకి వచ్చి కొంతసేపు బైఠాయింపు చేసి, తిరిగి తన స్థానానికి వెళ్లి కూర్చున్నారు.)

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి :- స్పీకర్‌గారూ, మేము అడుగుతున్నదేమంటే, షెడ్యూల్డ్ కులాల పేరు చెప్పి ధనికులు దోచుకుంటున్నారు, ఈవిధంగా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో జరుగుతోంది కాబట్టి దీనిపై విచారణ చేయడానికి సభాసంఘం కావాలని అడిగాము. సభాసంఘం వద్దనుకుంటే ఒక సీనియర్ ఆనెస్ట్ ఐఏఎస్ ఆఫీసర్‌చే ఎంక్వైరీ చేయించండి. ఆయన రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తిరిగి, ఆయా ప్రాంతాల్లో జరిగిన ఇర్రెగ్యులారిటీస్‌పై ప్రజలు యిచ్చిన రిపోర్టులను, ఫిర్యాదులను పరిశీలించి ఎంక్వైరీ చేస్తారు. ఇంతవరకు కొన్న భూముల విషయంలో కూడా ఎంక్వైరీ చేద్దాం, దయచేసి ఒప్పుకోండి, ఒప్పుకోకపోతే ఇదెక్కడి న్యాయం? Please, come forward.

శ్రీమతి కె.పుష్పలీల:- అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుంటాం, ఈ విషయంపై ఎంక్వైరీ చేయడానికి ఒక సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్‌ను వేసి తప్పకుండా చర్యలు తీసుకుంటామని మీద్వారా తెలియజేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ క్వశ్చన్ నెం. 25 (248)

శ్రీ ఎ.వి.సూర్యనారాయణ రాజు:-(రాజోలు) అధ్యక్షా, ఈ పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో త్రాగునీటి సమస్య వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి ఈ ప్రశ్న చాలా ప్రాధాన్యం కలది, దీనిపై సమగ్రంగా చర్చించవలసిన అవసరం వుంది, కావున దయచేసి ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయాలని కోరుతున్నాను.

MADAM SPEAKER : Question No. 25 (248) is postponed at the request of the Member.

అల్ప సంఖ్యాక వరాల ఆర్థిక సంస్థకు నిధుల విడుదల

**క్వశ్చన్ నెం. 26 (571)**

**సర్వశ్రీ అసదుద్దీన్ ఓవైసీ, అక్బరుద్దీన్ ఓవైసీ, ముంతాజ్ అహ్మద్‌ఖాన్, సయ్యద్ సజ్జాద్**

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సహాయ సంస్థకు రూ.34.00 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసి, ఇప్పటి వరకు రూ.3.00 కోట్లను మాత్రమే విడుదల చేసిన మాట నిజమేనా?

బి) అయితే, ప్రభుత్వం మిగిలిన మొత్తాన్ని ఎప్పటిలోగా విడుదల చేస్తారు?

సి) లేనట్లయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, మైనారిటీల సంక్షేమ శాఖా మంత్రి(శ్రీ ఎన్.ఎండి.ఫరూక్)ః

ఎ) ప్రభుత్వం 1999-2000 సంవత్సరంలో రూ.42.32కోట్ల మొత్తాన్ని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది అయితే రూ.4.50 కోట్ల మొత్తాన్ని మాత్రమే విడుదల చేసింది.

బి) ప్రభుత్వం జీరో బేస్డ్ బడ్జెటును ప్రవేశపెడుతూ ఉత్తర్వులు జారీ చేసింది. తదనుసారంగా ఈ శాఖ 2000-2001 సంవత్సరంలో జీరో బేస్డ్ బడ్జెట్ ప్రకారంగానే నిధులను మంజూరు చేసే నిమిత్తం పథకాలను రూపొందిస్తున్నది.

సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

جناب اکبر الدین اویسی-اسپیکر صاحب میں آپ کے ذریعہ منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ھوں کہ آپ نے مائنارٹیز ویلفر ڈپارٹمنٹ کو 42.32 کروڑ روپے بجٹ سال گذشتہ کیلئے دینے کا اعلان کئے تھے لیکن آپ نے صرف 4.50 کروڑ روپے بجٹ اجرا کئے ھیں-مائنارٹیز فائنانس کارپوریشن کو بھی 11 کروڑ روپے دینے کا اعلان کیا گیا تھا اسمیں سے صرف 4.5 کروڑ روپے اجرا کئے گئے-باقی 6.5 کروڑ روپے اجرا نہیں کئے گئے-آپ نے زیرو بجٹ میں مائنارٹیز ویلفر ڈپارٹمنٹ کیلئے 12 کروڑ روپے بجٹ رکھے ہیں-مائنارٹیز فائنانس کاروپریشن میں کئی اسکیمات ھیں جیسے APP, SEP, NMDFC, CMEY , Direct loan, Subsidy scheme, scholarship ( Post matric/ pre matric), ADARNA , Vocational training , Tatkal scheme, DOMWUA etc. ان اسکمیات کے تحت آپ نے کتنا کتنا لون جاری کیا ہے-اس کی تفصیلات جاننا چاھتا ہوں-منسٹر صاحب اس کا جواب دیں تو میں مشکور رھونگا-2001 - 2000 بجٹ میں آپ نے 12 کروڑ روپے مختص کئے ہیں-میں یہ بھی جاننا چاھونگا کہ گذشتہ سال کی طرح 11 کروڑ روپے دینے کا اعلان کیا گیا تھا لیکن صرف 4.5 کروڑ روپے اجرا کئے گئے-میں حکومت سے یہ پوچھنا چاھتا ھوں کہ اس سال آپ نے بجٹ میں 12 کروڑ روپے دینے کا اعلان کررہے ھیں کیا یہ مکمل بجٹ اجرا کیا جایگا یا نہیں؟ میں منسٹر صاحب سے یہ بھی پوچھنا چاھونگا کہ چیف منسٹر صاحب نے فلڈ سے متاثرہ علاقوں میں مائنارٹیز کیلئے 10,10 ہزار روپے مائنارٹیز کارپوریشن سے راست لون دینے کا اعلان کیا لیکن یہ رقم متاثرین کیلئے آج تک بھی جاری نہیں کی گئی-

جناب ٹی جیون ریڈی - منسٹر کو چاھئے کہ سوال اردو میں کیا گیا اس لیئے جواب بھی اردو میں دینا چاھئے -

جناب این ایم فاروق- اسپیکر صاحب میں آپ کے ذریعہ یہ بات کہنا چاھتا ھوں کہ سوال کا جواب اردو کے بجائے تلگو میں دینا چاھتا ھوں کہ کیونکہ یہاں کے تمام اراکین کو بھی میرا جواب سمجھ میں آئے اس لیئے میں تلگو میں جواب دینا مناسب سمجھتا ھوں

جناب ٹی جیون ریڈی - آپ وقف بورڈ کے منسٹر ھے اس لیئے آپ کو چاھئے کہ اردو میں جواب دیں -

جناب این ایم فاروق - مائنارٹیز فائنانس کارپوریشن کا راست لون دینے کیلئے رقم اجرا کردی گئی ھے -

جناب اکبر الدین اویسی - میں منسٹر صاحب سے یہ پوچھنا چاہتا ھوں کہ آدرنا اسکیم کے تحت 332 درخواستیں مائنارٹیز فائنانس کارپوریشن کو وصول ھوئی تھیں - اسمیں سے صرف 32 لوگوں کو لون جاری کیا گیا ابھی 300 لوگوں کی درخواستیں التوا میں پڑے ھوئے ھیں - اس کے تعلق سے آپ کیا کرنے والے ہیں - کب انھیں لون جاری کیا جائیگا - میں منسٹر صاحب سے یہ جاننا چاھتا ھوں کہ ایوان کے باہر دیئے گئے تیقانات پر عمل آوری نہیں کی جارہی ھے لیکن ایوان کے اندر خود چیف منسٹر صاحب نے یہ تیقن دیا کہ متاثرہ لوگوں کو 10, 10 ھزار روپے لون جاری کیا جائیگا - اس تیقن کی عمل آوری ھوگی یا نہیں -

جناب این ایم فاروق - ابھی چار دن بھی نہیں ھوئے آپ نے اس مسئلہ کو اٹھادیا جب تیقن دیا گیا ہے تو ضرور اس پر عمل آوری ھوگی - کیونکہ جو بھی لوگ متاثر ھوئے ھیں اس کی انکوائری کی جارھی ھے - اس کے بعد ھی لون جاری کردیا جائیگا -

جناب اکبر الدین اویسی - آپ جلد سے جلد احکامات جاری کریں -

SRI AKBARUDDIN OWAISI : I would like to know the reasons as to why orders were not issued to the Minorities Finance Corporation when the Hon'ble Minister had said that minority people living in the flood affected areas will be given Rs.10,000/-.

SRI N.Md.FAROOQ: Orders are already issued. I am telling you on the Floor of the House.

SRI AKBARUDDIN OWAISI: I can show you the newspaper cutting. It clearly says that orders are not issued so far.

ఉ.10.00

శ్రీ ఎన్.ఎమ్‌డి.ఫరూక్ః మైనారిటీ ఫైనాన్సు కార్పోరేషన్ ద్వారా ఎంతమంది లబ్దిదారులకు ఇవ్వడం జరిగిందని అడిగారు. మైనారిటీ ఫైనాన్సు కార్పోరేషన్‌కు దాదాపు రు.42.32కోట్లు రిలీజ్ చేస్తామన్నారు. కాని కేవలం రు.4.50కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగిన మొదటి ప్రశ్నకు సమాధానంగా లోనింగ్‌కు పదహారు వేల మందిని గుర్తించడం జరిగింది. అందులో దాదాపు 9052 మంది లబ్దిదారులకు రు.7.32కోట్లు రుణం అందచేయడం జరిగింది. ఆదరణ పథకం క్రింద 35,294 మంది దరఖాస్తు చేసుకోగా, 10,038మందిని ఎంపిక చేయడం జరిగింది. వారిలో 2,827 మందికి రు.28కోట్లు రుణం అందచేయడం జరిగిందని తెలియచేస్తున్నాను. అదే విధంగా మైనారిటీ కార్పోరేషన్‌కు మిగతా డబ్బు ఎప్పుడిస్తారని అడిగారు. రు.42 కోట్లకు గాను రు.4.50 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. గత సమావేశాలలో అనౌన్సు చేసిన తరువాత ఎన్నికలు రావడం, మున్సిపల్ ఎన్నికలు రావడం వల్ల జాప్యం జరిగింది. ఫైనాన్షియల్ స్టెబిలిటీ లేకపోవడం వల్ల జీరో బేస్డ్ బడ్జెట్ ప్రవేశపెట్టుకున్నాము. కాబట్టి ఈ సంవత్సరం మిగతా ఫండ్సు రిలీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తామని మీ ద్వారా తెలియ చేస్తున్నాను.

## సింహాచలం దేవాలయం ప్రక్కనగల కొండలను సుందరంగా తీర్చిదిద్దుట

ప్రశ్న నెం .27 (321)

సర్వశ్రీ జె.సి.దివాకర్ రెడ్డి, డా.ఎమ్.వి.మైసూరారెడ్డి : గౌరవనయులైన దేవాదాయశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాధానం తెలియచేస్తారా?

ఎ. విశాఖపట్టణం జిల్లా, సింహాచలం దేవాలయానికి ఆనుకుని వున్న కొండలను సుందరంగా తీర్చి దిద్దడంపై ఒక ప్రాజెక్టు నివేదికను సమర్పించవలసిందిగా ప్రభుత్వం ఎల్ అండ్ టి కంపెనీని కోరిన మాట వాస్తవమేనా?
బి. అయితే, ప్రాజెక్టు నివేదిక సమర్పించినందుకు ఎల్ అండ్ టికి చెల్లించిన ప్రతిఫల మొత్తమెంత?
సి. ఈ ప్రాజెక్టును ఎల్ అండ్ టికి మాత్రమే అప్పగించటానికి గల కారణాలేమిటి?

**శ్రీ డి. శివరామరాజుః**

ఎ. లేదండీ.

బి. ఈ ప్రశ్నకు తావు లేదు.
సి. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: మేడమ్ మంత్రిగారు చాలా సింపుల్‌గా ప్రతిపాదన లేదు అన్న మాట చెప్పారు. ఈ రోజు యాత్రికులను ఆకర్షించే పుణ్యక్షేత్రాలలో ఇది కూడా ఒకటి. ఆ ప్రాంతాలను సుందరంగా చేయడానికి ఎల్ అండ్ టి వారితో కాకపోయినా, వేరే ఎవరితో అయినా చేయించేది ఉందా? ఉంటే ఎంత లోపల ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పాలి.

శ్రీ డి.శివరామరాజు: గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఈ సింహాచలం ఆస్తిపాస్తుల మీద, మన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం కొన్ని కోట్ల రూపాయలలో ఆదాయం వచ్చేటట్టుగా మేము భావిస్తున్నాము. కోట్ల రూపాయలలో వచ్చినప్పుడు తప్పనిసరిగా సింహాచలాన్ని రు.50 కోట్ల నుంచి రు.60 కోట్ల వరకు ఖర్చు పెట్టి ఒక దివ్యక్షేత్రంగా చేయాలని, ఆ ప్రకారంగా నిర్ణయం తీసుకోబోతున్నాము. అసెట్సు మీద వచ్చే ఇన్‌కమ్ ఇంకా రావటం మొదలు కాలేదు. కాబట్టి అది రాగానే గౌరవ సభ్యులు చెప్పిన సూచన ప్రకారం తప్పనిసరిగా, వారి కోరిక మేరకు సింహాచల ఉగ్ర నరసింహ స్వామి దేవస్థానాన్ని దివ్యక్షేత్రంగా తయారు చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## కల్వకుర్తి ఎత్తిపోతల పథకం

ప్రశ్న నెం . 28 (475)

సర్వశ్రీ జి. జైపాల్‌యాదవ్, జి.చిన్నారెడ్డి, ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి, జి.గురునాధరెడ్డి : గౌరవనీయులైన భారీ మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ. కల్వకుర్తి ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని ముఖ్యమంత్రి 1999 జూలైలో శంఖుస్థాపన చేసిన మాట వాస్తవమేనా? దానికి ఏవైనా నిధులను కేటాయించడం జరిగిందా?

బి. అయితే పనిని ఎప్పుడు ప్రారంభించడం జరుగుతుంది? ఎప్పుడు పూర్తవుతుంది?

**భారీ మధ్య తరహా సాగునీటి శాఖా మంత్రి (శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావు)**

ఎ. అవునండీ, 1999-2000 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రాజెక్టుకు రు.15.00కోట్లు కేటాయించడం జరిగింది.

బి. ఇది ఒక భారీ పథకం . సమగ్రమైన దర్యాప్తు, అంచనాలు, డిజైన్లతో కూడుకున్న ఒకటవ దశ పనులు జరుగుతున్నాయి. పరిసరాల పరిరక్షణ చట్టం క్రింద కావలసిన ఆదేశిక అనుమతితోపాటు అవసరమైన ఆమోదాలను పొందిన తరువాత, అమలు కోసం ఈ పథకాన్ని చేపట్టడం జరుగుతుంది.

శ్రీ జి. జైపాల్ యాదవ్ః  అధ్యక్షా, ఈ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం  కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ ప్రాంతాలకు సంబంధించిన రైతాంగానికి కలల పంట. 1983వ సంవత్సరములో అప్పటి ముఖ్యమంత్రి కీర్తిశేషులు ఎన్.టి.రామారావుగారు ఈ పథకాన్ని చేపట్టడానికి  ప్రయత్నం చేశారు.  సర్వే డివిజన్ ఏర్పాటు చేసి, సర్వే చేయడానికి డబ్బులు కేటాయించి ఆదేశించడం జరిగింది.  అప్పటి నుంచి ఇప్పటి వరకు సర్వే డివిజన్లు అక్కడే ఉన్నాయి, సర్వే చేస్తూనే ఉన్నారు, కాని ఆ పథకం గురించి ఇంతవరకు బడ్జెట్‌లో నిధులు కేటాయించబడలేదు.  గౌరవనీయ  ముఖ్యమంత్రిగారు 1999వ సంవత్సరంలో కొల్లాపూర్ సమీపంలో రేవులుమళ్లగడ్డ వద్ద ఈ పథకానికి శంఖుస్థాపన చేయడం జరిగింది.  ఈ ప్రాజెక్టు ఆయకట్టు ఎంత?   ఎన్ని దశలలో ఈ ప్రాజెక్టును చేపట్టి పూర్తి చేస్తారు?   ఈ బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించబడ్డవా?   ఒకవేళ కేటాయిస్తే పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు?   ఎప్పటి వరకు పూర్తి చేస్తారు?

శ్రీ కె.ఇ.ప్రభాకర్ః అధ్యక్షా, ఈ పథకం కృష్ణా నది జలాల పైన ఉంది.  అలాగే దీనిని 83వ సంవత్సరంలో ఆలోచన చేసి అప్పటి నుంచి కార్యక్రమాన్ని రూపొందించుకొనే సంధర్భంలో వివిధ స్థాయిలలో ఈ ప్రాజెక్టును ఆ విధంగా తీసుకోవాలని ఎన్ని వేల గ్రామాలకు, ఎన్ని టిఎమ్‌సిల నీరు తీసుకోవాలని, దాని మీద సర్వే చేయడం జరిగింది.  ఫైనల్‌గా ఈ ప్రాజెక్టును దాదాపు రెండులక్షల యాభై వేల ఎకరాలకు తీసుకుంటూ, దాదాపు 25 టిఎమ్‌సిలకు  దానిని చేసుకోవడానికి అవకాశం ఉంటుందని ఒక ప్రైమరీ రిపోర్టు  ఇవ్వడం జరిగింది.  దానిని కార్యాచరణలో తీసుకోవడానికి ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఒక్కసారే 25 టిఎమ్‌సిలకు పర్మిషన్ తీసుకోవాలంటే కొన్ని ఇబ్బందులున్నాయి.  దీనిలో మొదటి దశగా ఐదు టిఎమ్‌సిలతో యాభైవేల ఎకరాలకు దాదాపు 204 మీటర్ల హైట్‌కు తీసుకురావడానికి ప్లాన్ చేయడం జరిగింది.  ఈ పథకం ద్వారా 262 గ్రామాలకు త్రాగునీరు లభ్యం అవుతుంది. ఆ విధంగా చేయడానికి మొదటి ఫేజ్‌లో అరవై గ్రామలకు త్రాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో చేస్తున్నాము.  దానికి కావలసిన రిపోర్టు కావాలి కాబట్టి ఆ విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.  డీటెయిల్డ్ రిపోర్టు వచ్చిన తరువాత మిగతా వాటికి సంబంధించిన క్లియరెన్సు తీసుకోవలసిన అవసరం ఉంది.   ఏదైనా ప్రాజెక్టుకు హైడ్రాలిక్ క్లియరెన్సు, పర్యావరణానికి సంబంధించిన అనుమతి, ఆర్ అండ్ ఆర్ మొదలైనవి కావాలి.  ఇవన్నీ పూర్తి చేయడానికి సత్వర చర్యలు తీసుకోవడం, దానికి కావలసిన కార్యాచరణ చేయడానికి రు.14 కోట్లు పెట్టడం జరిగింది.

(అంతరాయం )

ఉ. 10.10

డా. జి . చిన్నారెడ్డి:-  రోజూ  10  క్వశ్చన్స్  పోస్టు  చేస్తున్నారు . ఒక్క  క్వశ్చన్‌కు  ఆరు  నిముషాలు  పడుతుంది  ఒక  పద్ధతి  వుండాలి .....

## సర్‌సిల్క్ ఫ్యాక్టరీ మూసివేత

ప్ర . నెం . 29(733 హెచ్)

శ్రీమతి  పి. రాజ్యలక్ష్మి(సిర్‌పూర్), శ్రీ  రమేష్  రాథోడ్,  శ్రీమతి  పి . సుభద్ర(ఆసిఫాబాద్) ః  గౌరవనీయులైన కార్మిక,ఉపాధికల్పన శాఖ  మంత్రిగారు  దయచేసి ఈ  క్రింది  సమాచారం  తెలియచేస్తారా?

ఎ. కాగజ్ నగర్‌లోని సర్‌సిల్క్ ఫ్యాక్టరిని మూసివేసిన విషయం వాస్తవమేనా?
బి.అయితే తద్వారా, తమ జీవనోపాధిని కోల్పోయిన కార్మికుల సంఖ్య ఎంత?
సి. ఆ కార్మికులకు గ్రాంట్యూటి, ఇతర సౌకర్యాలను ఇచ్చారా?
డి. లేనట్లయితే, వాటిని ఎప్పటిలోగా ఇస్తారు?

**కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి ( శ్రీ సి. కృష్ణయాదవ్ ):**

ఎ. అవునండి, సర్‌సిల్క్ ఫ్యాక్టరీ 27.7.95న ఉత్పత్తి చేయడం నిలిపివేసింది.
బి. ఈ ఫ్యాక్టరీ మూసివేత వల్ల సుమారు 3,500 కార్మికులు నష్టపడ్డారు.
సి. లేదండీ, గ్రాట్యుటీ, ఇతర బర్తంపు ప్రయోజనాలను ఇంకా చెల్లించలేదు.
డి.. ఈ కంపెనీని మూసి వేయవలసిందిగా పారిశ్రామిక ఆర్థిక పునర్నిర్మాణ అప్పిలెట్ అథారిటి ఉత్తర్వు చేసింది. ఈ కంపెనీ పైగల క్లెయిములను పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లిక్విడేటరును నియమించవలసివుంది.

శ్రీమతి పి. రాజ్యలక్ష్మి :– ఈ సమస్య పరిష్కారానికి గత అసెంబ్లిలో గౌరవసభ్యులతో ఒక హౌసు కమిటిని వేశారు. హౌసు కమిటి రిపోర్టు కూడా తేదీ 29.7.1997న సభకు సమర్పించడం జరిగింది. ఈ రిపోర్టుపై గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? ఈ రిపోర్టును అమలు చేయడానికి ఇంకా ఎంత సమయం పడుతుంది? ఆ కంపెని మూతపడడానికి కార్మికులు కారణం కాదు కాబట్టి, వారికి రావలసిని బకాయిలు, గ్రాడ్యుయిటి, కాంపెన్‌సేషన్, జీతాలు వగైరా అన్నీ చెల్లించాలి. వాటిని ఎప్పటిలోగా చెల్లిస్తారు? కంపెని మూతపడడానికి యాజమాన్యం కారణం కాబట్టి, వారిమీద ఏమి చర్య తీసుకుంటున్నారు. కంపెని ఆస్థులు దొంగిలించబడుతున్నాయి. అందుకు స్పెషల్ ఆఫీసర్‌ను నియమించడానికి ప్రభుత్వానికి ఏమైనా ఆలోచన వుందా? ఫ్యాక్టరీ నిబంధనల ప్రకారం డైరెక్టర్లు పనులను నిర్వహించడం లేదు. 1998 నుంచి, బ్యాలెన్సు షీట్ తయారుచేయలేదు 1996 నుంచి బోర్డు మీటింగా కూడా జరుగలేదు. కాబట్టి, డైరెక్టర్లను పున:నియమించే ఆలోచన ప్రభుత్వానికి వుందా? ప్రస్తుతం 2,500 మంది వర్కర్సు రిటైరు కావడం, చనిపోవడం జరిగింది. వారికి ఇవ్వవలసిన బకాయిలు, కాంపెన్‌సేషన్ వెంటనే చెల్లించాలి. ఇంతవరకు ఇవ్వడం లేదు. ఇంకా 700 మంది సర్వీసులో వున్నారు. వారికి జీతాలు లేవు. దీనిపై ప్రభుత్వ ఏమి చర్యలు తీసుకుంటున్నది. కంపెని ఆస్థులను కాపాడడానికి మరియు కాలనీలో నీటిని సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలి. కాలనీలో నీటిని సరఫరాచేయడానికి 50 మంది పనిచేస్తున్నారు. వీరికి జీతాలు ఇవ్వడం జరగలేదు. సర్‌సిల్కు ఫ్యాక్టరీ 1984లో, మూతపడింది. కార్మికులకు అప్పటినుండి ఎటువంటి సహాయం అందలేదు. వారు ఈరోజు దుర్భర పరిస్థితిలో – జీవితాలను వెళ్లదీస్తున్నారు. చాలామంది కార్మికులు పొట్టకోసం వలసపోతున్నారు. మిగిలినవారు ఏవో చిన్నచిన్న పనులు చేసుకుంటున్నారు. ఇంకా కొంతమంది అయితే ఆటోలు నడుపుతున్నారు – రిక్షాలు తోలుకుంటున్నారు. రెండుపూటలా తిండిలేక ఆ కుటుంబాలు నానా కష్టాలు పడుతున్నా. 1994లోనే ఆర్ కె. అగర్వాల్ అనే పారిశ్రామికవేత్త ఆధ్వర్యంలో సర్‌సిల్కు కోపరేటివ్ సొసైటి జాయింటు వెంచర్ ఏర్పడింది. మళ్లీ మూతపడింది. ప్రస్తుతం వున్న కంపెని ఆస్థులను రక్షించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రస్తుత పరిస్థితుల్లో మిల్లు రీఓపెనింగు అవకాశాలు తక్కువగా వున్నాయి. కనీసం వున్న ఆస్థులను అమ్మివేసి బకాయిలు చెల్లించేవిధంగా చేస్తూ, మిగిలిన డబ్బుతో కార్మికుల గ్రాడ్యుయిటి చెల్లిస్తే కనీసం వారిని ఆదుకున్నట్లు అవుతుందని మీద్వారా మంత్రిగారిని కోరుచున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి . కృష్ణయాదవ్ :- అధ్యక్షా, 3,500 మంది ఆ ఫ్యాక్టరీలో ఉన్న విషయం వాస్తవమే . 1985న లాకౌట్ జరిగింది . మళ్ళీ రిఓపెన్ ది 16 .4 . 1994న జరిగింది . బిఐఎఫ్ ఆర్ .. దృష్టిలో ఇది రిఓపెన్ అయింది . అప్పిలెట్ అథారిటి ఆఫ్ ఇండస్ట్రియల్ ఫైనాన్షియల్ రికన్‌స్ట్రక్షన్ వారు ఫండ్సు లేవన్నారు . వారు హైకోర్టును ఆశ్రయించారు . లిక్విడేటర్‌ను ఎప్పాయింటు చేయండి అన్నారు . లిక్విడేటర్ ద్వారా కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ అన్ని కూడా ఇవ్వాలని , లిక్విడేటర్‌ను ఎప్పాయింటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది . అప్పాయింటుమెంటు గురించి ఆలోచిస్తున్నది . గత అసెంబ్లీలో హౌసు కమిటి ని ది . 27 – 1– 1996న కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది . ది . 298 – 7 – 1997న రిపోర్టు ఇచ్చారు .

ఉ.10–20

హౌస్ కమిటీ రిపోర్ట్సులో రెకమెండ్ చేయడం జరిగింది. కంపెనీ య్యాక్ట్ ప్రకారంగా the Appellate Authority of Industrial and Financial Reconstruction issued winding up orders of the Company and that the information has been communicated to the High Court. The Official Liquidator will be appointed by the High Court as per the procedure of the Companies Act. It is one of the duties of the Official Liquidator to arrange for the security of the assets under his charge. అదే విధంగా రీహాబిలిటేషన్ ఆఫ్ వర్కర్స్ అని హౌస్ కమిటీ రిపోర్టులో చెప్పడం జరిగింది. The workers will be eligible only for compensation under the Compnaies Act. కలెక్టరుగారు డి.ఆర్.డి.ఎ.ద్వారా కానీ పి.ఎం. రోజ్‌గార్ యోజన ద్వారా కానీ కార్మికులను ఆదుకోడానికి ఈ హౌస్ కమిటీ రిపోర్టులో చెప్పడం జరిగింది. మరి లిక్విడేటర్‌ను హైకోర్టు అప్పాయింట్ చేసిన తరువాత ఆ కార్మికులకు కావలసిన బెనిఫిట్స్ అన్నీ కూడా త్వరలో రావడానికి ఆస్కారం వున్నదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఫిల్మ్‌నగర్ సహకార గృహనిర్మాణ సంఘానికి భూమికేటాయింపు

ప్రశ్న నెం. 30(732–ఎక్స్.)

ఎర్వశ్రీ కన్నా లక్ష్మీనారాయణ,(పెదకూరపాడు) పి. లక్ష్మయ్య, (జనగాము) శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి, (వెంకటగిరి) సర్వశ్రీ ఎన్. వరదరాజులురెడ్డి, ( ప్రొద్దుటూరు) డి. శ్రీనివాస్,(నిజామాబాద్), పి. వేణుగోపాల్‌రెడ్డి, (రాయదుర్గ)ః గౌరవనీయులైన గృహ నిర్మాణశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయం తెలియజేస్తారా

(ఎ) ఫిల్మ్‌నగర్ సహకార గృహనిర్మాణ సంఘానికి హకీంపేటలో ఏదైనా భూమిని కేటాయించిన మాట వాస్తవమే

(బి) పచ్చదనంగా ఉంచడానికై, పబ్లిక్ పార్కు కోసం ఏదైనా భూమిని ప్రత్యేకించడం జరిగిందా?

(సి) ఫిల్మ్‌నగర్ సొసైటీ కార్యవర్గ సభ్యులు పార్కు కోసం ప్రత్యేకించిన భూమిలో నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఒక క్లబ్ భవనాన్ని నిర్మించిన మాట కూడా వాస్తవమేనా?

(డి) అయితే ఈ విషయంలో తీసుకొన్న చర్య ఏమిటి?

**గృహనిర్మాణ శాఖా మంత్రి ( శ్రీ ఎ. ప్రభాకరరెడ్డి)**

(ఎ)అవునండీ.

(బి) అవునండీ.

(సి) లేదండీ.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ పి. వేణుగోపాల్‌రెడ్డి:- అధ్యక్షా, హకీంపేట గ్రామం వద్ద ఫిల్మ్‌నగర్ కోసం సహకార గృహనిర్మాణ సంఘానికి భూమిని కేటయించామని అన్నారు. ఎంత భూమిని కేటాయించారు? ఆ కార్యక్రమాన్ని ఎప్పటిలోగా చేపడతారు? పచ్చదనంగా వుంచడానికై, పార్కు కోసం ఎంత భూమిని కేటాయించారు? దీని కోసం ఖర్చు పెట్టడానికి ఫండ్స్ కేటాయిస్తున్నారా, లేదా?

శ్రీ ఎ. ప్రభాకరరెడ్డి:- అధ్యక్షా, ఫిల్మ్‌నగర్ సహకార గృహ నిర్మాణ సంఘానికి 45 ఎకరాల భూమిని 7-4-1986లో హకీంపేట గ్రామంలో ఇవ్వడం జరిగింది. ఈ సొసైటీ రూల్స్ ప్రకారం 4o శాతం మున్సిపల్ కార్పొరేషన్‌కు ఇవ్వడం జరిగింది.

శ్రీ పి. వేణుగోపాల్‌రెడ్డి:- క్లబ్ నిర్మించినది వాస్తవం కాదా?

శ్రీ ఎ. ప్రభాకరరెడ్డి:- క్లబ్‌కు ఎలాంటి స్థలం ఇవ్వలేదు.

మేడమ్ స్పీకర్:- ఇప్పుడు జీరో అవర్ తీసుకుందాము.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- మేడమ్, పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్స్ రావడమే లేదు. లాస్ట్‌లో సింగిల్ సప్లమెంటరీలని అంటారు. మేము వేసిన చాలా ప్రాముఖ్యత గల ప్రశ్నలు కొన్ని పోస్టుపోన్ చేశారు. అవి పోస్ట్ కావడం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- ఈకొన్ని రోజులలో రోజుకు ఒకటి లేదా రెండు క్వశ్చన్స్ పోస్ట్ చేస్తూ పోతే అన్ని కవర్ చేసుకోవచ్చు.

మేడమ్ స్పీకర్:- వేయిస్తాను.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము -2)

# జీరో అవర్

శ్రీ ఎస్. విజయరామరాజు:-(నాగూరు) మేడమ్ స్పీకర్, ఈరోజులలో చాలా ఫైనాన్షియల్ స్కాములు వెలుగులోకి వచ్చాయి. ఏజెన్సీ ప్రాంతాలలో, రిమోట్ ఏరియాలలో ఉద్యోగములో వండే ఉపాధ్యాయులే అమాయకులైన గిరిజనులను మోసం చేసి లక్షలాది రూపాయలను దుర్వినియోగం చేస్తున్నారు. అలాంటిది పార్వతీపురం ఏజెన్సీ ఏరియాలో జీవనలస మండలం, కొండచిలకం పంచాయతీ దాక్షా గ్రామంలో 1989వ సంవత్సరంలో ఎన్.ఆర్.ఇ.పి. క్రింద ఒక స్కూల్ భవనం నిర్మించడానికి పని మొదలు పెట్టి అది లింటల్ లెవల్ వరకే పని చేసి కొన్ని కారణాల వలన ఆ కాంట్రాక్టర్ వదలి వేస్తే అక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయుడు స్కూల్ బిల్డింగ్‌ను డిఫెక్ట్ క్రింద చూపించి తిరిగి శాంక్షన్ చేయించుకుని కట్టకుండానే 85 వేల రూపాయల మేరకు బిల్ చేశారు. ఆ విషయాన్ని అప్పుడు కలెక్టర్ పూనం మాలకొండయ్యగారి దృష్టికి తెస్తే వారు దాని మీద విచారణ వేశారు. అప్పుడు ఆ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం కూడా జరిగింది. ఈ విషయాన్ని నేను గత అసెంబ్లీ సమావేశంలో 304 నిబంధన క్రింద ప్రస్తావించినప్పుడు అప్పుడున్న ట్రయబల్ వెల్ఫేర్ మినిష్టరు మణికుమారిగారు తప్పకుండా ఈ విషయాన్ని పరిశీలిస్తాము, ఆ ఉపాధ్యాయుడి మీద చర్య తీసుకుంటామని అన్నారు. ఇది చేసిన 10 రోజులలోనే తిరిగి అదే ఉపాధ్యాయుడిని అదే స్కూలులో నియమించడం జరిగింది. స్కూలు ఛైర్మన్ సంతకం కూడా ఫోర్జరీ చేసారు. ఎం.డి.ఒ. మరియు ఎం.ఆర్.ఒ. సంతకాలు కూడా ఫోర్జరీ చేశారు. సంబంధిత డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు లంచము ఇచ్చి ఇంత చేస్తే కూడా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదు. ఈ అవినీతి ఆరోపణల మీద రెండు రోజుల క్రిందట హౌస్‌లో చర్చ జరిగింది. అందుకని ఏదో మొక్కుబడిగా మేము చూస్తాము, ఈ విషయాన్ని నోటు చేసుకున్నామనే సమాధానం మాకు రాకుండా ఇప్పటికైనా సంబంధిత ఎ.సి.బి. అధికారి చేత విచారణ చేయించండి. సంబంధిత అధికారి మీద చర్య తీసుకోవాలి. అవసరం అయితే వారిని డిస్‌మిస్ చేయడమో, లేకపోతే అమాయకులైన గిరిజనులను మోసం చేసిన సంబంధిత అధికారిని ఉరికంభం ఎక్కించడానికి సిద్ధంగా వున్నారో, లేదో మాకు తెలపాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: Minister for Tribal Welfare took permission from me as her daughter is sick and she went to Visakhapatnam. Minister for Revenue to answer.

SRI P.ASHOK GAJAPATHI RAJU: What can I say? I will make a note of it and I will bring it to the notice of the concerned Minister.

SRI S.VIJAYARAMA RAJU: We want an ACB enquiry in this matter.

SRI P.ASHOK GAJAPATHI RAJU: If he wants a reply, let him come in another form. The Government will reply.

ఉ. 10.30

శ్రీ ఎమ్. ధర్మారావు:- అధ్యక్షా, రాష్ట్రం దేశంలో పారిశ్రామికంగా నాల్గవ స్థానంలో అభివృద్ధి చెందుతోందని ఈ సభలో మంత్రి గారు చెప్పడం జరిగింది. వరంగల్ జిల్లాకు సంబంధించినంత వరకు పారిశ్రామికంగా అధమ స్థానంలో ఉన్న విషయం వాస్తవమేనా? వరంగల్ ప్రాంతంలో ఏదైనా భారీ పరిశ్రమ ఉన్నట్లయితే అది అజాంజాహి మిల్ మాత్రమే. నిజాం కాలంలో ఏర్పాటు చేసిన ఆ మిల్ మూత పడిపోయింది. ఈ రోజు జిల్లాలో వేలాది మంది నిరుద్యోగులుగా మారి పెడదారిన పట్టే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రభుత్వం గ్రహించి 1998 సంవత్సరంలో ముఖ్యమంత్రి గారు వరంగల్‌లో జరిగిన తెలుగు దేశం పార్టీ బహిరంగ సభలో వరంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడానికి ప్రత్యేకంగా ఒక ప్యాకేజీ కార్యక్రమాన్ని ఎనౌన్స్ చేశారు. హైదరాబాదు నుంచి హన్మకొండ వెళ్లే నేషనల్ రహదారిలో అదే మాదిరిగా రైల్వే ట్రాక్ దృష్టిలో పెట్టుకుని ఇండస్ట్రియల్ క్యారిడార్‌కు ప్రత్యేకమైన ప్యాకేజీని ప్రకటించారు. ఆ ప్యాకేజీ ఈ రోజు వరకు కార్య రూపం దాల్చలేదు. కేవలం పంకటన వరకే పరిమితం అయింది. గౌరవ మంత్రి గారు ఈ ప్యాకేజీని ఎప్పుడు ఇంప్లిమెంట్ చేస్తున్నారో చెప్పాలి. ఏ రకంగా పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ప్రత్యేకమైన ప్యాకేజీ రూపంలో వరంగల్ జిల్లాకు ఏ విధమైన సదుపాయాలు కలుగు జేస్తున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. నేను సమాధానం చెప్పడానికి జీరో అవర్‌లో చెబితే సరిపోదు. కాబట్టి రేపు డిమాండ్స్‌లో మాట్లాడమనండి. లేకపోతే ఏదైనా మోషన్‌లో రమ్మనండి. చెబుతాను. ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహించే కార్యక్రమంలోనే ఉంది.

جناب اکبرالدین اویسی - محترمہ اسپیکر صاحبہ سال گذشتہ بارش کی کمی کی وجہہ سے موسم گرما میں ایک دن کے وقفہ سے پانی سربراہ کیا جارہا تھا لیکن اب تو بارش کی زیادتی کی وجہہ سے زائدپانی کا اخراج کیا گیا۔ جیسے حمایت ساگر، عثمان ساگر اور حسین ساگر سے پانی کا اخراج کیا گیا۔ میں حکومت سے مطالبہ کرتا ھوں کہ شہر حیدرآباد و سکندرآباد کے شہریوں کو پینے کا پانی روزآنہ سربراہ کیا جائے تو مناسب ھوگا - کیونکہ تمام آبی ذخائر پانی سے بھرے ھوئے ھیں -

جناب این ایم فاروق - میں نوٹ کرلیا ھوں -

SRI N.MD.FAROOK: I have noted it.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, గౌరవ పరిశ్రమల శాఖా మంత్రి గారు 4వ తేదీన పరిశ్రమలన్నీ ముందుకు పోతున్నాయని చెప్పారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేట్ వారికి ఇస్తారని ఆ సాయంత్రమే పత్రికలలో వచ్చింది. ఈ రోజు చెరకు పండించిన రైతులకు కనీస ఆదరణ లేక అనేక రకాలుగా నష్టపోయి రోగాల బారిన పడి పిల్లలను కూడా చదివించుకునే దశలో లేరు. అసలు ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా ఉంది. సహకార రంగంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీని కనీసం నష్టాల బారి నుంచి తప్పించడం కోసం చిత్తశుద్ధితో కృషి చేయమని కోరుతున్నాను. దీనిని నష్టాల బారి నుంచి తప్పించడం కోసం ఏకంగా ప్రైవీటీకరణ అంటున్నారు. అన్నిటికీ జిందా తిలిస్మాత్ అన్నట్లు దీనిని ప్రైవేటు రంగానికి అప్ప చెప్పే కార్యక్రమం చేస్తున్నారు. దీని వల్ల చెరకు రైతులు ఆందోళనతో ఉన్నారు. వారి రోదన అరణ్య రోదనగా మారుతోంది. రెండు లక్షల మంది కార్మికులు అన్ని రకాలుగా ఆందోళన చెందుతున్నారు. స్వర్ణాంధ్ర అంటే కొంతమంది ప్రైవేటు కంపెనీల కోసం కాక ప్రజల కోసం చేయమని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధర రావు:- వారు చెప్పిన పాయింట్ నోట్ చేసుకున్నాను. షుగర్ మినిస్టర్ గారి దృష్టికి తీసుకు వెళతాను.

డా. ఎమ్. పెదరత్తయ్య:- అధ్యక్షా, నా నియోజక వర్గంలో ఒట్టిచెరుకూరు మండలంలో సర్‌ప్లస్ డ్రైన్ ఉంది. అది ఏ కొంచెం వర్షం పడినప్పటికీ పొంగి పంటలకు విపరీతంగా నష్టం కలుగ జేస్తున్నది. గత సంవత్సరం ఎస్టిమేట్స్ వేసి ఇక్కడకు పంపిన నిధులు శాంక్షన్ కాక పని జరగ లేదు. దాని ఫలితంగా ఇటీవల కురిసిన వర్షాల వల్ల గతంలో ఎప్పుడూ లేనంతగా వరదలు వచ్చి 5, 6 గ్రామాలు విపరీతంగా నష్టపోవడం జరిగింది. దానిని ఈ సంవత్సరం అయినా వచ్చే సీజన్‌లో నిధులు కేటాయించి పనులు చేపట్టాలని మేజర్ ఇరిగేషన్ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. మేజర్ ఇరిగేషన్ మంత్రి గారి దృష్టికి తీసుకు వెళతాను.

శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి:- అధ్యక్షా, నల్గొండ జిల్లాలో, నల్గొండ, కనగల్లు, నార్కట్‌పల్లి గ్రామాలలో ఫ్లోరైడ్ ఎక్కువగా ఉంది. కనుక పానగల్లు చెరువు నుంచి మంచినీటి సరఫరా కోసం రు.15 కోట్లు మంజూరు చేసి దానిలో రు.7.50 కోట్లు విడుదల చేయడం అయినది. ఇదే ప్రాజెక్టును భువనగిరి నియోజక వర్గంలో పోచంపల్లి, చిట్యాల, చౌటుప్పల్ గ్రామాలకు మంచినీటి సమస్య తీర్చడానికి స్వర్గీయ మాధవరెడ్డి గారి కోరిక మేరకు సి.ఇ., ఆర్.డబ్ల్యు.ఎస్ గారు రు.63 కోట్లకు ప్రపోజల్స్ పంపించడం జరిగింది. మంత్రి గారిని మీ ద్వారా మా నియోజక వర్గంలోని ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు ఈ ప్రాజెక్టును శాంక్షన్ చేసి మంచి నీటి ఎద్దడిని తీర్చాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నా ను.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి:- గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. దాని పైన సత్వరమే చర్య తీసుకుంటాను.

## అర్జీల సమర్పణ

శ్రీ గుమ్మడి నర్సయ్య:- పెండింగ్ ఫైల్స్‌కు సబంధించిన విషయం. గిరిజన భూములకు సంబంధించి ముఖ్యమంత్రి గారి దగ్గర ఫైలు పెండింగ్ ఉంది. పెండింగ్ ఫైల్సు ఉండడానికి వీలు లేదని ఉద్యమం నడుస్తున్నది. ముఖ్యమంత్రి గారిని ఇప్పటికి ఎన్నో

సార్లు కలసి చెప్పడం జరిగింది. గిరిజనుల పట్టా భూములు. అడవి పెరిగింది. ఆ అడవి నరికి సాగు చేసుకోవడానికి పర్మిషన్ అడుగుతున్నాము. కానీ పర్మిషన్ రావడం లేదు. 1978 లో ఒక చట్టం చేశాము. రు.5 వేలకు సంబంధించి కట్టాలని. చాలా విలువ గల భూములు కాబట్టి 78 నుంచి ఇప్పటి వరకూ ఉండి పోయాయి.

మేడమ్ స్పీకర్:- పిటిషన్ పంపించండి.

(పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, దాదాపు 1200 మంది వృత్తి విద్యా ఉపాధ్యాయులు 1998 నుంచి పని చేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయడం లేదు. రెగ్యులరైజ్ చేయాలని సుప్రీం కోర్టు డైరెక్షన్ ఉంది. దయచేసి వీరిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ పిటిషన్‌ను సబ్మిట్ చేస్తున్నాను.

(పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ కె. సత్యనారాయణ గౌడ్:- మేడమ్, మా చొప్పదండి నియోజక వర్గంలో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉంది. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాము. ఎస్ఆర్ఎస్‌పి నుంచి ప్రధాన కాలువ ద్వారా ఇక్కడ కుడి చెరువుకు నీళ్లు నింపినట్లయితే రైతులకు మంచి నీటి సమస్య పరిష్కారం అవుతుంది.

(పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:- మేడమ్, కాగజ్ నగర్ మునిసిపాలిటీ చైర్ పర్సన్ సాయిలీల అభ్యర్థన మేరకు దాదాపు 16 రోజుల నుంచి కౌన్సిలర్లు, చైర్మన్స్ నిరాహార దీక్ష చేస్తున్నారు. ఎలగోడు తోటలో అక్రమంగా ప్లాట్స్ అమ్మే విషయంలో అవకతవకలు జరుగుతున్నాయి. అదే విధంగా ఇండివిడ్యుయల్ టాయిలెట్స్ విషయంలో అవకతవకలు జరుగుతున్నాయి అని దాని మీద సమగ్రంగా విచారణ జరిపించాలని కోరుతున్నారు.

(పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

ఉ.10.40

**శ్రీ సున్నం రాజయ్య:** శ్రీకాకుళం జిల్లాలో ఉన్న కొందరు డి.ఇ.వొలు, విడివొలు తదితరుల నియామకాల విషయంలో పిటిషన్‌ను మీకు పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

**శ్రీ పి. కిష్టారెడ్డి:** మెదక్ జిల్లాలో దొమ్మాటలో చాలా రకాలుగా పోలీసుల వల్ల అన్యాయం జరుగుతోంది. మీకు పిటిషన్ పంపుతున్నాను. న్యాయం చెయ్యాలని హోం మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

## సభాసమక్షంలో ఉంచిన పత్రము

**MADAM SPEAKER**: All Papers to be laid on the Table of the House are deemed to have been laid on the Table of the House.

1. A copy in each of Annual Reports of Andhra Pradesh Pollution Control Board for the years 1995-96, 1996-97 and 1997-98, as required under Section 39(2) of Water (Prevention and Control of Pollution) Act, 1974 along with reasons for delay.

2. A copy of Audit Report on the Andhra Pradesh State Financial Corporation for the year 1998-99, as required under Section 37(6) of State Financial Corporations Act, 1951.

3. A copy of the 21st Annual Report of Andhra Pradesh Dairy Development Corporation Limited for the year 1995-96, as required under Section 19(4) of the Companiesd Act, 1956 along with reasons for delay.

## ప్రభుత్వరంగ సంస్థల సమితి నివేదికల సమర్పణ

**SRI A.V.SURYANARAYANA RAJU:** Madam Speaker, I beg to present the

" 1. First Report on A.P. State Electricity Board (Commercial Audit Reports for the years 1992-93 and 1993-94). "

" 2. Second Report on A.P. State Road Transport Corporation (Commercial Audit Reports for the years 1992-93, 1993-94 and 1994-95). "

" 3. Third Report on A.P.Handicrafts Development Corporation Ltd., (Commercial Audit Reports for the years 1990-91, 1992-93 and action taken report on the Third Report of IX L.A.). "

" 4. Fourth Report on A.P.Travel and Tourism Development Corporation Ltd. (Commercial Audit Report for the year 1992-93). "

" 5. Fifth Report on the Singareni Collieries Company Ltd. (Commercial Audit Report for the year 1996-97). "

" 6. Sixth Report on A.P. Forest Development Corporation Ltd., (Commercial Audit Reports for the years 1991-92 to 1994-95). "

" 7. Seventh Report on A.P.Beverages Corporation Ltd. (Commercial Audit Report for the year 1992-93). "

**MADAM SPEAKER:** Reports presented.

## 2000-2001 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)

## గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**SRI P.SRINIVAS REDDY:** Madam Speaker, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.7,59,57,000/- under Demand No.XLII - Mines and Minerals".

**SRI K.VIDYADHARA RAO:** Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.76,58,61,000/- under Demand No.XLI - Industries".

**SRI P.BHUMANNA:** Madam Speaker, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.122,60,55,000/- under Demand No.XL - Village and Small Industries".

**SRI C.KRISHNA YADAV:** Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.37,44,33,000/- under Demand No.XXIII - Labour and Employment".

**MADAM SPEAKER:** Demands moved. Cut motion Nos.156 to 175 are deemed to have been moved.

## ప్రభుత్వ తీర్మానము

## ప్రభుత్వ సెక్యూరిటీలు మరియు తదితర అంశాలను క్రమబద్ధీకరించే అధికారం పార్లమెంటు కలిగి ఉండాలని

(కొనసాగింపు)

**SRI K.R.SURESH REDDY:** Madam Speaker, yesterday the second matter raised under rule 304 regarding the comments made by the Chairman of the World Bank which we have brought to the notice of this august House was against the interest of the State.

**// INTERRUPTIONS //**

**SRI Y.RAMAKRISHNUDU:** I have no objection. Before that I appeal to the House that we have to adopt the Statutory Resolution and send to the Government of India which is a Constitutional obligation. Except, Andhra Pradesh all other States have done it.

**// INTERRUPTIONS FROM SRI N.INDRASENA REDDY //**

**శ్రీ నోముల నర్సింహయ్య:** మేడమ్, అమెండ్‌మెంట్స్ ఇచ్చాము.

**శ్రీ వై. రామకృష్ణుడు:** బిల్లు పార్లమెంటులో పాస్ అవుతుంది జాయింట్ పార్లమెంటరీ కమిటీ డిస్కస్ చేస్తుంది. అక్కడ వారు డిస్కస్ చేసిన తరువాత అమెండ్‌మెంట్స్ మూవ్ చేస్తారు. మనం కాదు. పార్లమెంటులో మూవ్ చెయ్యాలి. This is to replace the old Act. The Statutory Resolution was already moved.

**SRI N.NARASIMHAIAH**: I have given one amendment to that resolution. Kindly, permit me to move that amendment.

**MADAM SPEAKER**: O.k. move it.

**SRI N.NARASIMHAIAH:** Madam Speaker, I beg to move :

" Add the following at the end of Resolution:

It is however requested that adequate safeguards be introduced in the proposed enactment to prevent recurrence of irregularities of the type noticed by the Joint Parliamentary Committee which enquired into the irregularities of pre-1992 period and to fix overall limits for raising money by all means including Securities, Subsidiary General Ledger Account, Bond Ledger Account and Debts in any form in terms of 11th Finance Commission. "

**MADAM SPEAKER**: Amendment moved. The question is :

" Add the following at the end of Resolution:

It is however requested that adequate safeguards be introduced in the proposed enactment to prevent recurrence of irregularities of the type noticed by the Joint Parliamentary Committee which enquired into the irregularities of pre-1992 period and to fix overall limits for raising money by all means including Securities, Subsidiary General Ledger Account, Bond Ledger Account and Debts in any form in terms of 11th Finance Commission. "

**// PAUSE //**

The motion was negatived and the amendment was lost.

**MADAM SPEAKER**: Now, the question is:

" Whereas, the A.P.State Legisltive Assembly considers that it is desirable to have uniform law throughout India for the regulation of Public Debt of the States and for all matters connected therewith or ancillary and incidental thereto;

And whereas, the subject matter of such a law is relatable mainly to the matter enumerated in Entry 43 in List II in the Seventh Schedule to the Constitution of India;

And whereas, Parliament has no power to make such a law for the State with respect to the matter enumerated in Entry 43 in List II aforesaid except as provided in Article 249 and 250 of the Constitution of India;

And whereas, the Public Debt Act, 1944 is applicable for marketable loans raised by Reserve Bank of India on behalf of both the Union and the State Governments;

And whereas, it is felt desirable to repeal the Public Debt Act, 1944 and replace the same with a new Legislation viz., 'Government Securities Act' in order to enable the Reserve Bank of India to render efficient and improved service to the holders of Government Securities.

Now, therefore, in pursuance of Clause (1) of Article 252, this Assembly hereby resolves that the Parliament be empowered to regulate by law matters relating to Government Securities and all other matters connected therewith or ancillary or incidental thereto. "

**// PAUSE //**

The Resolution was adopted.

## సభాసమక్షంలో పెట్టిన పత్రము

**SRI K.SUBBARAYUDU:** Madam Speaker, I beg to place on the Table of the House:

" The copies of the World Bank agreement in respect of power sector. "

**MADAM SPEAKER**: Papers placed.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

## 1. రాష్ట్రంలో విద్యుత్‌రంగ సంస్కరణలపై ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు చేసిన ప్రకటనను గురించి (కొనసాగింపు)

**SRI K.R.SURESH REDDY:** Yesterday, when the discussion had taken place the demand from our side was to place the documents which the State Government had entered into with the World Bank

and also all the connected documents. Through you, I would like to know as to whether the Minister had placed all the documents or any more document needs to be placed here.

**శ్రీ వై. రామకృష్ణుడుః** వారు అడిగిన 304 నిబంధన క్రింద వచ్చింది, ప్రపంచ బ్యాంకు ప్రెసిడెంట్ స్టేట్మెంట్ చేసిన దాని మీద చర్చ. దాని మీద నోటీసులు ఇచ్చారు. చర్చ అయింది. దాని మీద కావలసిన సమాచారం ప్రభుత్వం నుండి వచ్చింది. ఊరికే ప్రొలాంగ్ చేసుకుంటూ పోతుంటే ఎట్లా? ఏ రికార్డు కావాలన్నారో దానికి ఇచ్చాము. ఒక రోజు అయింది, రెండవ రోజు అయింది, అంతకు ముందు వారం రోజులు చర్చించారు. ఈ నాటికి 9 రోజులు అయింది. ఎన్ని రోజులు అజెండాలో ఉన్న ఇతర అంశాలను చర్చించకుండా ఉంటారు?

**శ్రీ ఎస్. విజయరామ రాజుః** సమాధానం సరైనది వచ్చేవరకూ.

**DR.M.V.MYSOORA REDDY:** I am on a point of order. నిన్న 304 పైన చర్చ జరిగినప్పుడు ప్రపంచ బ్యాంకు అగ్రిమెంట్స్‌ను ఇవ్వాలని అడిగాము. అప్రైసల్ డాక్యుమెంట్ ఒకటి ఇచ్చారు. అగ్రిమెంట్ ఇవ్వలేదు. ఇది వన్ టైం అప్రైసల్ డాక్యుమెంట్. ఇది రికార్డు అంటే ఎట్లా? రిలేటివ్ పేపర్స్ ఇవ్వాలి.

**SRI N.CHANDRABABU NAIDU:** The agrements entered into by the Government of India with the World Bank, Government of Andhra Pradesh with the World Bank and also Transco and the World Bank. Three documents and three agreements have been placed on the Table of the House. ఇవ్వాలి కదా? దాపరికానికి అవకాశం లేదు. ఎం .ఎల్.ఎలున్నారు. అంతా ఉన్నారు.

**// INTERRUPTIONS //**

**SRI D.NAGENDER:** I want to seek one small clarification, please.

**శ్రీ వై. రామకృష్ణుడుః–**: ఒకటి అడిగిన తరువాత మరొకటి అడుగుతున్నారు. ఈ విధంగా ఎన్ని రోజులు ఈ హవుస్‌ను నడుపుతారు? అజెండా ప్రకారం డాక్యుమెంట్ పెట్టాము. తరువాత పవర్ డిమాండ్, అప్రాప్రియేషన్ బిల్ వస్తాయి కదా? కావాలంటే అప్పుడు మాట్లాడండి. హవుస్ సమయం వృధా చేస్తే ఎట్లా?

**SRI N.NARASIMHAIAH:** Please permit me for one minute.

**MADAM SPEAKER**: Now, I will take up matters raised under rule 304.

**//INTERRUPTIONS//**

ఉ.10.50

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ సబ్జెక్ట్‌కు డీవియేట్ అవుతూ కూడా డిస్కస్ చేశారు. డాక్యుమెంట్ పెట్టవలసిందిగా మధ్యాహ్నం మూడున్నర గంటలవరకు డిమాండ్ చేశారు. డాక్యుమెంట్ పెట్టాక సబ్జెక్ట్ క్లోజ్ అయింది. వారు మాట్లాడాలనుకుంటే అప్రాప్రియేషన్ బిల్, డిమాండ్స్ వున్నాయి. అప్పుడు మాట్లాడమనండి .

మేడమ్ స్పీకర్: ఇప్పుడు 304 తీసుకుంటున్నాను రాష్ట్రంలో పర్యాటక కేంద్రాల అభివృద్ధి గురించి . యస్ . వెంకటేశ్వరరావుగారూ, మాట్లాడండి .

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు: అధ్యక్షా,

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని చిన్న క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

మేడమ్ స్పీకర్: కూర్చోండి . 304 తీసుకుందాము.

. శ్రీ నోముల నర్సింహయ్య: ఇంటర్ నెట్‌లో పెట్టిన అంశాలకు సంబంధించి చర్చ పెట్టమనండి .

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, వారు అగ్రిమెంట్ కావాలంటే పెట్టాము. వారం రోజులు యిదే యిస్యూ మీద సభలో చర్చించాము. తరువాత వారు సస్పెండ్ అయినారు. ఆ తరువాత యిన్‌డెఫినైట్ ఫాస్ట్‌కు వెళ్లారు. మరలా వచ్చాక , ఫైరింగ్ గురించి డిస్కస్ చేసిన సందర్భంలో చాలా స్పష్టంగా నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లుగా వారు చెప్పారు. అది వఅయిన తరువాత నిన్న వరల్డ్ బ్యాంక్ అధ్యక్షుడు యిచ్చిన స్టేట్‌మెంట్ మీద యిస్యూ రెయిజ్ చేశారు. చాలా స్పష్టంగా వరల్డ్ బ్యాంక్ అధ్యక్షుడు చెప్పింది, పేపర్‌లో వచ్చింది చెప్పాము. అగ్రిమెంట్ కాపీస్ కావాలంటే పెట్టాము. వారు వరల్డ్ బ్యాంకును భూతంగా చూపుతున్నారు. అది ప్రైవేట్ ఆర్థిక సంస్థ కాదు. అన్ని దేశాలు కలిసి వరల్డ్ బ్యాంక్‌ను పెట్టుకొని , డెవలపింగ్ కంట్రీస్‌కు, అండర్ డెవలప్డ్ కంట్రీస్‌కు డబ్బు యిస్తోంది. డబ్బు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండే వస్తుంది. నేను ప్రతిపక్షాలను కోరుతున్నాను. ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ స్ట్రెంగ్తెన్ అ చేయడం కోసం , స్ట్రీమ్ లైన్ చేయడం కోసం అప్పులు తెచ్చుకున్నాము. అవసరమైతే అగ్రిమెంట్‌లో కండిషన్స్ వున్నాయి కాబట్టి అంతకంటే బెటర్ కండిషన్స్, టెరమ్స్ ఆఫ్ లెండింగ్ కండిషన్స్ , ఇంకా మెరుగైన విధానాలు మీరు సూచిస్తే ఆరకంగా చేద్దాము. ఇంటర్‌నేషనల్ ఏజన్సీస్‌తో మీరు అప్రోచ్ అవుతామంటే నేను అథరైజేషన్ యిస్తాను. ఇంతకంటే బెటర్ కండిషన్స్ మీరు సూచించగలుగుతే మీరు చెప్పిన చోట లోన్ తీసుకోవడానికి సిద్ధంగా వున్నాము. ఇవి యిమీడియేట్‌గా క్యాన్సిల్ చేస్తామని చెబుతున్నాను. కావాలని రాజకీయం చేయాలని, ఈ డబ్బు రాకుండా చేయాలని, రాష్ట్రాన్ని అంధకారం చేయాలని, ఇరవై నాలుగు గంటలూ అసెంబ్లీని స్థంభింపచేయాలని ఒకే కార్యక్రమం పెట్టుకొని రోజుల తరబడి చేయడం మంచిది కాదు. మీకు అప్పీల్ చేస్తున్నాను. ఇంతకంటే బెటర్ టెరమ్స్ ఆఫ్ లెండింగ్ కండిషన్స్‌తో లోన్ యిప్పించగలుగుతే తీసుకోవడానికి మేము సిద్ధంగా వున్నాము. వరల్డ్ బ్యాంకుతో మాట్లాడవలసిన ఏని కూడా లేదు. రెండు నిముషాల్లో వరల్డ్ బ్యాంక్ అగ్రిమెంట్‌ను క్యాన్సిల్ చేసి మీరు చెప్పిన చోట తీసుకోవడానికి సిద్ధంగా వున్నాను. ఆవిధంగా కాకుండా యిరవై నాలుగు గంటలు దాన్ని అడ్డం పెట్టి అసెంబ్లీని స్థంభింపజేయడం, కరెక్టు కాదు. మీరు అడిగిన అగ్రిమెంట్ యిచ్చాము. స్టడీ చేయండి. అవసరమైతే లెటర్‌కూడా యిస్తాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున కాంగ్రెస్‌పార్టీ వారు మాట్లాడడానికి ఆథరైజేషన్ యి స్తాను. ప్రపంచ ఏజన్సీస్‌తో మాట్లాడి ఎక్కడయినా యిప్పించగలుగుతే సిద్ధంగా వున్నాము. అనవసరంగా అసెంబ్లీని స్థంభింపజేయడం, కావాలని ప్రపంచబ్యాంకును భూతంగా చూపడం మంచిది కాదని ప్రతిపక్షాల సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: వారు చాలా ఆదర్శవంతంగా మాట్లాడగలుగుతారనే విషయం మాకు కొత్త కాదు అధ్యక్షా. ఒక్కటే మనవి చేస్తున్నాను. ఈ సమస్యను మేము రాజకీయం చేస్తున్నామా, లేక ఎనిమిది కోట్ల ఆంధ్రుల నడ్డి విరిగితే వారి తరఫున మేము ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నామా అనే విషయం ఎనిమిది కోట్ల ఆంధ్రులు చూస్తున్నారు. కాబట్టి ప్రత్యేకంగా నేను చెప్పవలసిన పని ఏమాత్రం లేదని మనవిచేస్తున్నాను. నిన్న మేము స్పెసిఫిక్‌గా అడిగాము అధ్యక్షా. వరల్డ్ బ్యాంక్‌తో లేటెస్ట్‌గా చేసుకున్న అగ్రిమెంట్‌కు సంబంధించిన అన్ని రిలేటెడ్ డాక్యుమెంట్స్ అడిగాము. ప్రతి రిలేటెడ్ డాక్యుమెంట్ ఇందులో వుందా, లేదా? ఇవి కాకుండా యింకా ఏమయినా వున్నాయా? క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. పవర్ పర్‌ఛేజ్ అగ్రిమెంట్స్ కూడా సభలో పెట్టిస్తామని నిన్న పవర్ మంత్రి సుబ్బారాయుడు గారు హౌస్‌లో చెప్పారు. వాటిని సభముందు ఎందుకు పెట్టడం లేదు? ఎప్పుడు పెడతారు? ఈ అగ్రిమెంట్స్, రిలేటెడ్ డాక్యుమెంట్స్, పవర్ పర్‌ఛేజ్ అగ్రిమెంట్స్ సభముందు పెట్టడమే కాకుండా డిస్కషన్‌కు పెట్టవలసిన అవసరం వుంది. డిస్కషన్ ఎప్పుడు పెడతారు?

(ఇంటరప్షన్స్ )

ప్రతిపక్ష పార్టీగా తప్పక మమ్ములను ప్రభుత్వం కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవలసిన అవసరం వుంది. అగ్రిమెంట్స్ కావాలని గడచిన సంవత్సర కాలంగా మేము ఘోష పెడుతూ వుంటే యింత కాలానికి ఈ ప్రభుత్వానికి వినపడినందుకు ప్రత్యేకంగా మీ ద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నాము అధ్యక్షా. మేము మాట్లాడుతోంది ఆంధ్రరాష్ట్ర ప్రజల సమస్యలను గురించి. మేము వారి సమస్యలను గురించి ప్రభుత్వానికి చెబుతున్నాము. ఆ సమస్యలను ఆకళింపు చేసుకోండి. పెంచిన విద్యుత్ ఛార్జెస్ తగ్గించండని సవినయంగా కోరుతున్నాము. '' తగ్గించే వుద్దేశం మాకు లేదు. ఎట్టి పరిస్థితుల్లోను తగ్గించము . ప్రజల నడ్డి విరగ్గొట్టే కార్యక్రమం యిప్పుడు చేశాము. మరొక నాలుగు సంవత్సరాలు చేస్తూనే పోతాము. మా యిష్టంవచ్చింది మేము చేస్తాము. అధికారం మా చేతుల్లో వుంది అని మీరు అనుకుంటే , ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు అధ్యక్షా. ఎవరు ఏరకంగా అధికారాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారో, ఈ అధికారం వారికే శాశ్వతంగా వుంటుందని అనుకుంటున్నారో ఏమనుకుంటున్నారనేది ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. మేము మరలా చెబుతున్నాము. రాష్ట్ర ప్రజల సమస్యలను అసెంబ్లీ ద్వారా ప్రపంచ దృష్టికి తీసుకురావడానికి మేము చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదు. రాజకీయం చేయవలసిన అవసరం మాకు లేదు. మీడియా ద్వారా ప్రపంచం అంతా చూస్తున్నది. మేము కొత్తగా చెప్పవలసిన పనిలేదు. క్లారిఫికేషన్స్‌కి స్పెసిఫిక్‌గా జవాబు చెప్పండి. పవర్ పర్‌ఛేజ్ అగ్రిమెంట్స్ ఎప్పుడు సభముందు పెడతారు? ఎప్పుడు డిస్కషన్ పెడతారు? దీనికి సంబంధించిన అన్ని పేపర్స్ వున్నాయా, లేదా? రిలేటెడ్ పేపర్స్ అన్నీ వున్నాయా, లేదా అనేది ప్రత్యేకంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, పవర్ మీద డిస్కషన్ జరగడం ఇది మొదటి రోజు కాదు. ఇప్పటికి 18 రోజులు అయింది. వరదల మీద డిస్కషన్ లేదు. వరదలకు సంబంధించి కనీసం కాంగ్రెస్ పార్టీ పరామర్శ కూడా చేయలేదు.

(అధికార పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్)

11 వ ఫైనాన్స్ కమిషన్ వల్ల ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నందున డిస్కస్ చేద్దామంటే ఆరోజు హౌస్‌కు రాలేదు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు తప్ప మిగతా పార్టీల వారు చర్చలో పాల్గొన్నారు.

ఉ.11.00

అధ్యక్షా, వరల్డ్ బ్యాంక్ గురించి పదే పదే మాట్లాడుతున్నారు, పదే పదే చెప్పాం . ఈ రోజున ఆంధ్రప్రదేశ్ వరల్డ్ బ్యాంక్ నుండే 5900 కోట్ల రూపాయాల్ని తీసుకొనిరాలేదు. ఈ రోజు మీరు చూస్తే, పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుండి 242 కోట్ల

రూపాయాలు తెచ్చాం . 10 సంవత్సరాల రీ-పేమెంట్ టైమ్, 15 శాతం రేట్ ఆఫ్ ఇంటరెస్టు, అదే మాదిరిగా ఓఇసిఎఫ్ నుండి 1209 కోట్ల రూపాయలు, 14 శాతం రేట్ ఆఫ్ ఇంటరెస్టు, ఐడిబిఐ నుండి 346 కోట్ల రూపాయలు, 14 శాతం రేట్ ఆఫ్ ఇంటరెస్టు, ఐసిఐసిఐ నుండి 150 కోట్ల రూ.లు, 13.50 శాతం ఇంటరెస్టు. ఈ నాలుగు కూడ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్స్. అదే మాదిరిగా ట్రాన్స్‌కో 3013 కోట్ల రూ.లను ఏవరేజ్‌గా తీసుకొంది 13.25 శాతంతో . వరల్డ్ బ్యాంక్ నుండి 270 కోట్ల రూపాయాలు తీసుకొన్నాం, 15 సంవత్సరాల రీపేమెంట్ 3 సంవత్సరాల మారటోరియం, 12.5 శాతం ఇంటరెస్టు, అదే విధంగా ఓఇసిఎఫ్ నుండి 305 కోట్ల రూ.లు తెచ్చాం . 7 నుండి 15 సంవత్సరాల రీపేమెంట్ పీరియడ్, 16 శాతం ఇంటరెస్టు, డిఎఫ్‌డిఐ నుండి 52 కోట్ల రూ .లు 3 సం ల నుండి 6 సంవత్సరాల వరకు రీపేమెంట్ . దీనికి రేట్ ఆఫ్ ఇంటరెస్టు 13.55 శాతం .ఒక్క శాతం రేట్ ఆఫ్ ఇంటరెస్టు పెరిగినా, సంవత్సరానికి 40 కోట్ల రూపాయాలు ఒక్క ఇంటరెస్టుకే అవుతుంది.

ఈ రోజు చూస్తే, టర్మ్స్ అండ్ కండిషన్స్ మీకు ఇచ్చాం . అగ్రిమెంట్ ఇచ్చాం, టర్మ్స్ ఆఫ్ లెండింగ్ ఇచ్చాం . అందులో మీరు చూడవచ్చు . అన్నింటి కంటె పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఆండియా ఆర్గనైజేషన్ అయినప్పటికీ, వరల్డ్ బ్యాంక్ పెట్టిన కండిషన్స్ కన్నా అదనంగా మరికొన్ని కండిషన్స్ పెట్టింది. మీరు అవన్నీ చూడండి. ఇప్పటికైనా సరే, అనవసరంగా టైమ్ వేస్ట్ చేయకుండా, వీరు చదివిన తరువాత ఇంత కంటె బెటర్ టర్మ్స్ ఆఫ్ లెండింగ్ తో లోన్స్ ఇస్తామంటే, వారి దగ్గర నుండి తీసుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీకు తెలియచేసుకొంటున్నాను. మీరు కొన్ని డాక్యుమెంట్లుపెట్టారు. ఒక సంవత్సరం నుండి అవన్నీ ఇంటర్నెట్‌లో ఉన్నాయి. వాటిని చూసుకోవచ్చు. ఈ రోజు వారు అగ్రిమెంట్ అడిగారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వరల్డ్ బ్యాంక్‌తో గాని, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వరల్డ్ బ్యాంక్‌తో గాని, ట్రాన్స్‌కో, వరల్డ్ బ్యాంక్‌తో గాని కుదుర్చుకున్న ఒప్పందాలన్నింటిని ఇచ్చాం . ఇక మీరు లింక్ డాక్యుమెంట్స్ అని, డే టు డే కరస్పాండెన్స్ అంతా మాకు కావాలని అడిగితే మాత్రం దానికి నేను సమధానం చెప్పలేను. పి.పి.ఏ.లు అడిగారు . ఇదే హౌజ్‌లో మినిస్టర్‌గారు చెప్పారు మీరు రండి, చూసుకోండి అని చెప్పి అపోజిషియన్ వాళ్లకు చూపించారు. మళ్లీ వచ్చి అదే మాట్లాడే పరిస్థితికి వచ్చారు . మీరు అదొక్క కార్యక్రమమే పెట్టుకున్నారు. ఏదో ఒకటి అడగడం, నాలుగు గంటలపాటు గొడవ చేయడం, తరువాత మళ్లీ రోల్ బ్యాక్ చేయాలని అడగడం, ఇదొక్క కార్యక్రమం తప్ప మీకు వేరే కార్యక్రమం కనబడటం లేదు .నిన్న దాడి వీరభద్రరావుగారు చాల చక్కగా చెప్పారు--- అభిమన్యుడు కురుక్షేత్ర సంగ్రామ సమయంలో పద్మవ్యూహంలో చిక్కుకొని ఎలా బయటకు రాలేకపోయాడో, అదే విధంగా ఈ విద్యుత్ ఛార్జీల అనే కురుక్షేత్రం నుండి వెనక్కి వచ్చే పరిస్థితి లేదు, మీరు రారు, మీరు రాలేరు . ప్రజల సమస్య ఇదొక్కటే కాదు . చాల సమస్యలున్నాయి. దయచేసి ఇప్పటికైనా అర్థం చేసుకోండి. జీరో బేస్డ్ బడ్జెట్ మీద మీరు మాట్లాడారా? డిమండ్స్ మీద మీరు మాట్లాడారా? ఫైనాన్స్ కమీషన్ రిపోర్టు మీద మీరు మాట్లాడారా? ఫ్లడ్స్ మీద మాట్లాడారా? ఇప్పటికి 18 రోజులయింది.ఈ ఒక్క ఇష్యూనే పట్టుకుని హౌజ్‌ను స్టాల్ చేస్తున్నారు. ప్రజల కోసం ఈ లోన్స్ అన్నీ తెచ్చి అవసరమయితే నేను ప్రజలకు దగ్గరకు పోతాను. మీరూ ప్రజల దగ్గరకు వెళ్లండి. వారు ఎవరిని నమ్ముతారో తెలుస్తుంది. ప్రజా కోర్టులోనే తేల్చుకోవాలి గాని, అసెంబ్లీని స్థంబింపచేయడం మంచిది కాదు అని మీకు తెలియచేసుకొంటున్నాను. మీకేమాత్రం అయినా ప్రజలపైన గౌరవం ఉంటే, ప్రజలపైన నమ్మకం ఉంటే, ప్రజాకోర్టులోకి పోదాం, ప్రజలతోచర్చిందాం అని మరొక్కసారి డిమాండ్ చేస్తూ, అనవసరంగా ఇక ఈ సమస్యను రాజకీయం చేయకుండా అసెంబ్లీని స్థంభింప చేయకుండా ముందుకు పోవలసిందిగా మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కాంగ్రెస్ పార్టీని అభిమన్యుడితో పోల్చారు. కరెంట్ ఛార్జీల పద్మవ్యూహం నుండి బయటకు రాలేకపోతున్నామన్నారు. వెనక్కి రావడం చేత కావడం లేదని అభివర్ణించారు. మహాభారత సంగ్రామంలో అభిమన్యుడు వీరోచితంగా పోరాడాడు...

(అంతరాయం)

వీర మరణం చెందాడని మనవి చేసుకొంటున్నాను. అదే విధంగా ప్రజల కోసం మేము కూడ వీరోచితంగా పోరాడి, వీర మరణం పొందడానికి మేమేమి ఇబ్బంది పడం . కాని ముఖ్యమంత్రిగారు మమ్మల్ని అభిమన్యుడితో పోల్చినందుకు చాల సంతోషం . కాని మీరు దుర్యోధనుడితో పోల్చుకోండి. దుర్యోధనుడిలాంటి చావు మీకు తప్పదు, మీ తొడలు పగులగొట్టే మా గద ఎప్పుడూ మీ పైనే ఉంటుందని మీకు తెలియచేసుకుంటున్నాను. అధ్యక్షా, ప్రజా కోర్టు అంటున్నారు. మేము అందుకు సిద్ధమే. మీరు ఎటువంటి ప్రజాకోర్టుకు పోదామన్నాఈ రోజు రెడీ. అసెంబ్లీ రద్దు చేయండి, ప్రజా కోర్టుకు పోదాం .

(అంతరాయం)

లేదూ, అంత ధైర్యం మాకు లేదు, అసెంబ్లీ రద్దు చేసే పరిస్థితి మాకు వద్దు అనుకొంటే, మీ ఇష్టం వచ్చిన రీతిలో ప్రజాభిప్రాయ సేకరణకు మేము సిద్దంగా ఉన్నాం . రిఫెరెండమ్‌కు కూడ మేము సిద్ధంగా ఉన్నాం . అందుకు ముఖ్యమంత్రిగారూ, మీ స్వంత ఊరు నారావారిపల్లిని ఒక శాంపిల్‌గా తీసుకొందామా? ఆ నారావారిపల్లిలో రిఫెరెండం పెడదామా? మీరు పెంచిన చార్జీలు అన్యాయం అని అనిపిద్దామా? చెప్పండి మీరు. నారావారిపల్లికి వెళదామా? కుప్పం వెళదామా? చిత్తూరు జిల్లాలో ఎక్కడైనా వెళదామా? ఎక్కడ కావాలంటే అక్కడ మీ ఇష్టం వచ్చిన రీతిలో చేయడానికి మేము సిద్దంగా ఉన్నాం అని మీకు సవినయంగా మనవి చేస్తున్నాను...

(అంతరాయం)

ఒక పర్సెంట్ రేటు తక్కువని ప్రపంచ బ్యాంక్ నుండి డబ్బులు తెచ్చామంటున్నారు. ఆ తెచ్చిన డబ్బు సక్రమంగా వాడబడుతున్నదా? 30 వేల రూ.ల ట్రాన్స్‌ఫార్మర్‌ను 60 వేల రూ .లకు ,2 కోట్ల రూ.లు విలువ చేసే పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 4 కోట్ల రూ.లకు తెచ్చి, మీకు కావలసిన వారికి అప్పనంగా ఇస్తున్నారు. తెచ్చిన డబ్బును సక్రమంగా వాడటం లేదని మనవి చేస్తున్నాను. ఒకవేళ ఒక పర్సెంట్ వడ్డీ రేటు తక్కువని తెచ్చామని చెపుతున్నారు అంటే ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవాన్ని వాషింగ్‌టన్‌లో ప్రపంచ బ్యాంక్ ముందు ఊడిగం చేయడానికి పెడుతున్నారా? మీ మాటల్లోనే చెప్పాలంటే, జీతగాడు అని నన్ను అన్నారు, అందుకు నేను చాల బాధ పడ్డాను అన్నారు . ముఖ్యమంత్రిగారు మీరు చేస్తున్న పనులు చూస్తూంటే, ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని వాషింగ్‌టన్ నడివీధిలో , ప్రపంచ బ్యాంక్ కాళ్ల దగ్గర పణంగా పెట్టిన పరిస్థితి చూస్తూ ఉంటే, మీరు చేస్తున్నది జీతగాళ్ల పనే కాదు, ఊడిగం చేస్తున్నారు . వారికి సేవకులుగా ఉన్నారు. దయచేసి ఆలోచించండి. పాపం, రామారావుగారి ఆత్మ ఎక్కడ ఉందో గాని వారి ఆత్మ ఘోషిస్తూ ఉంటుంది . వారి ఆత్మకు శాంతి లేకుండా చేస్తున్నారు . ఆంధ్రుల ఆత్మగౌరవం పేరుతో అధికారంలోకి వచ్చిన వీరు ఇంత పనికి మాలిన పనిని చేస్తున్నారు అది చాల తప్పు . 8 కోట్ల ఆంధ్రులు చూస్తున్నారు మీరు చేసిన నిర్వాకం . మీరు రాష్ట్రప్రజల్ని ఏ రకంగా ఇబ్బంది పెడుతున్నారో ప్రజలు చూస్తున్నారు . దయచేసి మీరు ఎటువంటి ప్రజా కోర్టు చెపుతారో రండి పోదాం, అసెంబ్లీని డిసాల్వ్ చేసి కాని, ఎలక్షన్స్ పెట్టి గాని మరొక రకంగా గాని దేనికైనా మేము సిద్దంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నాను .

శ్రీ టి.సీతారాం: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ...

శ్రీ ఎస్.విజయరామ రాజు: అధ్యక్షా, ఆయనకు ఎట్లా ఇస్తారు. ఆయనకు ఇస్తే, నాకు కూడ ఇవ్వాలి.

మేడమ్ స్పీకర్: మీరు కూర్చోండి.

శ్రీ ఎస్. విజయరామ రాజు: ఎందుకు కూర్చోవాలి మేడమ్, కూర్చోవడానికి వచ్చామా?

శ్రీ టి. సీతారాం: అధ్యక్షా, వాషింగ్‌టన్‌లో ప్రపంచబ్యాంక్ వద్ద ఆంధ్రరాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టారని చెప్పారు.తమరి ద్వారా గౌరవ రాజశేఖర్‌రెడ్డిగారికి చెపుతున్నాను.

ఉ.11.10

నేనడుగుతున్నాను, ఈ వరల్డుబ్యాంకు ఆనవాయితీ ఈనాడు ఈ ప్రభుత్వం తెచ్చింది కాదు. మొట్టమొదటిసారిగా డా.మర్రి చెన్నారెడ్డి గారు ఆనాడు ప్రపంచ బ్యాంకు నుంచి రూ.750 కోట్లు తెచ్చారు. ఆనాడు ఇదే శాసనసభలో పెద్దలు అన్నారు చెన్నారెడ్డి గారు కాబట్టి తేగలిగేరని. ఇంకొంకరైతే సాధ్యం కాదని ఢిల్లీ నుంచి గల్లీగల్లీకి ప్రచారం చేసుకున్నా రానాడు. ఆ విధంగా ప్రచారం చేసుకుని మీరు తెస్తే గొప్పానూ, మేము తెస్తే తప్పూనా? ఆలోచించాల్సిందిగా మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా, ఆ నాటి వర్క్స్ తీయండి. టెండర్లు పిలిచి, నూటికి 150 శాతం పెంచుకుని, వరల్డు బ్యాంకు నుంచి తెచ్చిన అప్పుల విషయంలో అవినీతి వరదలుగా పారి ప్రవహించింది. It is on record. ఆనాటి వర్క్స్ పరిస్థితి తీయండి. మళ్లీ అదే ప్రభుత్వం అనేక అంశాల మీద వరల్డు బ్యాంకు దగ్గరకు వెడితే ఇంతకు ముందు ఇచ్చిన అప్పు దుర్వినియోగం అయిందని, మీకు అప్పు ఇవ్వమని ఆ ప్రభుత్వానికి చెప్పింది. ఆ విధంగా క్రెడిబిలిటీ పోయింది. ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను, ఎన్‌టి రామారావు గారి ఆత్మగౌరవం గురించి మాట్లాడుతున్నారు. ఆయన ఇదే శాసనసభలో ముఖ్యమంత్రి గా ఉంటే ఆయన పెద్దరికాన్ని తూట్లుతూట్లుగా పొడిచే ప్రయత్నం చేసిన మీకు , రామారావు గారి ఆత్మగౌరవం గురించి మాట్లాడే హక్కులేదు. అంతే కాకుండా

(అంతరాయం )

ఇందాకా దుర్యోధనుడని చెప్పారు. దుర్యోధనుడు తాను బ్రతికినంత కాలం ఆత్మాభిమానంతో, ఆత్మగౌరవంతో రాజ్యాన్ని పరిపాలించాడు. ఆ తర్వాత శ్మశానాన్ని ఏలుకోమని వారికి అప్పజెప్పేడు. ఈ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణాలు త్యాగం చేశారు. తుపాకీకి ఎదురొడ్డి ప్రాణాలర్పించారు. అటువంటి జాతీయ కాంగ్రెసును ఒక విదేశీ మహిళకు కట్టబెట్టగా లేనిది, ఈనాడు వరల్డు బ్యాంకు నుంచి అప్పు తెస్తే ప్రశ్నించే హక్కు మీకు ఎక్కడుంది?

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, పాయింటాఫ్ క్లారిఫికేషన్.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మనం ప్రతి సంవత్సరం బడ్జెటు సమావేశాలు జరుపుకుంటున్నాము. ఆ సమావేశాలు జరుపుకుంటున్న సమయంలో స్పోర్ట్స్ కండక్టు చేసి, చివరి రోజున కల్చరల్ యాక్టివిటీ చేసుకుంటున్నాము. నాటకాలు, ఏకపాత్రాభినయాలు పెట్టుకుని, వాటికొరకు ఈ హౌసులో ఈరోజు రిహార్సల్సుగా కాకుండా చూడాలని కోరుతున్నాను. ఈ హౌసును సబ్జెక్టు వారీగా కంట్రోల్ చేస్తూ, హౌసును స్మూత్‌గా నడిచేలా చూడమని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ :- నిజమేనండీ. పర్మిషనిస్తే ఏదో మాట్లాడుతూ ఉంటారు. లేకపోతే మైకు కట్ చేశారంటారు. What to do?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః- నిన్నటి 304 కంటిన్యూ చేస్తున్నారా లేక కొత్తది తీసుకుంటున్నారా? ఒక నిర్ణయం తీసుకోండి. రూలింగివ్వండి. తర్వాత ఇంకో సబ్జెక్టులోకి వెళ్లండి. రోజూ ఏదో చెప్పి మా టైము వేస్టు చేస్తారా?

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, yesterday's debate was on the statement made by Mr. Wolfensohn, the Chief of World Bank. I have two things to ask the government. One is in his statement he has said that annual subsidy is going to be $ 360 millions a year and the tariff is below the cost and the second thing is that he has commented on the demonstrations in Andhra Pradesh. The World Bank Chief has degraded the post of Hon'ble Chief Minister. He is saying that he has given $ 360 millions subsidy below the power cost. Is it not self-respect of the State of Andhra Pradesh? How can he give the subsidy below the cost? Is he dictating terms to the State Government? Your stand has been vindicated that the increase in the power tariff hike is according to the conditions of the World Bank which you have agreed to take a loan of Rs. 4,500 crores and impose a burden of Rs. 800 crores on the consumers. Is it fiscal prudence or imprudence? In the notes given to us in the adoptable programme of the lending - in the third phase it is mentioned that the distribution companies should be privatised and the Hon'ble Chief Minister has gone on record that he has convinced the employees of the AP TRANSCO and APGENCO that this would be a joint venture. Madam Speaker, once again, the Chief Minister has mislead the House. Let the government clarify the points raised by me.

శ్రీ నోముల నరసింహయ్య ః- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా ప్రయాసతో ఇబ్బందులు పడి ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తెచ్చామని చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారిని కోరేదేమిటంటే, మీరు ఇచ్చిన అగ్రిమెంట్సు ప్రకారం గానే, మీ ఇంటర్‌నెట్‌లో అప్రయిజల్ డాక్యుమెంటు ప్రకారం గానే ప్రపంచబ్యాంకు క్రాస్ సబ్సిడీస్‌ను డైరెక్టుగా ఇవ్వమంటున్నది, ఎలక్ట్రిసిటీ రూపంలో ఇవ్వవద్దని చెబుతోంది. ఇది మన ఆంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోవడం కాదా? ఒకసారి రేట్లు పెంచారు. ఇంకా మూడు సార్లు పెంచబోతున్నారు. పెంచబోతున్నారా లేదా ప్రజలకు చెప్పండి. రేపు ఈ తెలంగాణా రైతాంగం వ్యవసాయం చేసుకుంటారా? ఈ మేరకు పెంచుతూ, రూ.60 వేల కోట్లు ఎపిఎస్ఇబి సంపాదించింది. అన్ని రకాల ఎత్తులు వేసి, లాభాపేక్షతో ప్రజల ధనాన్ని, ప్రజల ఎస్టేటును కాపాడవలసిన ప్రభుత్వం, ప్రజలకు కాకుండా మొత్తం ప్రపంచ బ్యాంకు షరతులకు ఒగ్గి, ప్రైవేటు వాళ్లకు అప్పజెబుతున్నారు. ఇంత భారం వేసి ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పడం ప్రపంచ బ్యాంకుకు ఊడిగం చేయడం కాదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః- అధ్యక్షా . . .

శ్రీ డి. నాగేందర్ ః- అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి. I want a clarification. వేము క్లారిఫికేషను అడిగేక వారిని మాట్లాడమనండి. నేను సబ్జెక్టు డీవియేట్ అయి మాట్లాడటం లేదు.

మేడమ్ స్పీకర్ ః- ఎంతమందికి క్లారిఫికేషన్సండీ? 304 ఆల్‌రెడీ అయిపోయింది. మళ్లీ ఏం కావాలి మీకు? What do you want to ask again?

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ ః- అది ఆయన సంస్కారం .

శ్రీ డి. నాగేందర్ ః– మేడమ్ స్పీకర్. ముఖ్యమంత్రి గారు చాలా ఆవేదనగా, ఆవేశంగా చెప్పడం జరిగింది. ప్రజా కోర్టుకు గాని, వరల్డు బ్యాంకుకు గాని ఆథరైజ్ చేస్తామంటున్నారు. మీద్వారా అడిగేది, అప్రయిజల్ డాక్యుమెంట్సు, ప్రాజెక్టు అగ్రిమెంట్సు వచ్చాయి. ముఖ్యమంత్రి గారు మాట్లాడేక, సీతారాం గారు చెప్పారు, చెన్నారెడ్డి గారు ఈ ఆనవాయితీ పెట్టారని.

(అంతరాయం)

MADAM SPEAKER: What is this? Is this is the way?

శ్రీ డి. నాగేందర్ ః– మైకు కట్ చేస్తే ఎట్లా మేడమ్?

ఉ. 11 .20

మేడమ్ స్పీకర్, క్లారిఫికేషన్ ఏమి కావాలో అడుగకుండా మైక్ కట్ చేస్తే ఎట్లా మీరు ?

(అంతరాయం )

**మేడమ్ స్పీకర్:** మీరు క్లారిఫికేషన్ అడగడానికి అవకాశం ఇచ్చాను . మీరు డీవియేట్ అవుతున్నారు .ఎలాగండీ ?

(అంతరాయం )

**శ్రీ డి . నాగేందర్** ః నాకు అవకాశం ఇచ్చినందుకు ముందు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను మేడమ్ స్పీకర్ . ఈ వరల్డ్ బ్యాంకునుండి లోన్స్ తీసుకొనే విషయంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆనవాయితీని సృష్టించింది అంటున్నారు . In the larger interests of the state కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు కోట్ల విజయభాస్కర రెడ్డి గారు గానీ, చెన్నారెడ్డి గారు గానీ తెచ్చిన సందర్భంలో వారు రాష్ట్రప్రయోజనాలు తాకట్టు పెట్టలేదు . రాష్ట్రప్రజ లకు హితవు లేని కండిషన్స్ పెట్టలేదు . ఈ కండిషన్స్ గురించి రాష్ట్ర ముఖ్యమంత్రిగారిని ఒకసారి చెప్పమనండి .. ఈ రాష్ట్రప్రభుత్వం ఎన్నిసార్లు ఓడీలు వాడుకున్నారు కావాలంటే డేట్‌వైజ్ చెబుతాను . ఒక్కరోజు కూడ ఓడి తీసుకోకుండా ఈ రాష్ట్రప్రభుత్వం నడిపించలేదు . ఇంతకంటే ఈ రాష్ట్రప్రభుత్వం దివాళా తీసిందనడానికి నిదర్శనం ఏమిటి ? ముఖ్యమంత్రిగారు కండిషన్లకు ఒప్పుకున్నారని ప్రజాకోర్టు చెబుతోంది . మీరు ప్రజాకోర్టు పెట్టండి .. రాష్ట్రంలో ఏ మారుమూల నుండయినా మొదలు పెట్టండి . దానికి మేము అంగీకరిస్తామని తెలియజేస్తున్నాను .

**శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు** ః అధ్యక్షా, ఇప్పుడు కొంతమంది సభ్యులు చాలా విషయాలు మాట్లాడారు . 1995 కంటే ముందు పరిస్థితి చూస్తే చాలా భయంకరంగా వుండేది . రు 2,500 కోట్లు అవుట్‌స్టాండింగ్ సంస్థల నుండి ఆర్ఇసి, పిఎఫ్‌సి, ఎన్‌టిపిసి, ఎన్ఎఫ్‌సి, ఎన్ఎల్‌సి, ఐసిఐసిఐ, ఐడిబిఐ ఇవన్నీ రిలీజెస్ స్టాప్ చేయడం, యాజిటేషన్ జరగడం , అలాంటప్పుడు మొత్తం పవర్ డిస్ట్రిబ్యూషన్ గానీ, జనరేషన్ గానీ రిఫాంస్ చేస్తే తప్ప క్వాలిటి పవర్ రైతులకు, కన్‌జ్యూమర్స్‌కు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు ఈ కార్యక్రమం చేపట్టాము . పవర్ రిఫాంస్ ఎవరో ఒకరు చెబితే కాదు దేశం అంతా అన్ని రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంలో ముందుకు పోతున్నాయి . ట్రాన్స్‌మిషన్ లాస్ , డిస్ట్రిబ్యూషన లాస్ దాదాపు 22 శాతం ఉంటే, తెఫ్ట్, మీటర్‌లాస్ అంటే కమర్షియల్ లాస్ 13 శాతం, అంతా కలిపి 37 శాతం లాస్ ఉంది

ఇందులో 1 శాతం లాస్ కంట్రోల్ చేయగలిగినా దాదాపు రు 70 కోట్లు అదనంగా ఆదాయం వచ్చే అవకాశం ఉంది . ఒవైసీగారు చాలా గట్టిగా వెహిమెంట్‌గా రేట్లు పెంచుతున్నారని మాట్లాడుతున్నారు . వారి కానిస్టిట్యుయెన్సీలోని హుస్సేనీ ఆలంలో 46.86 శాతం, మొగల్‌పురా లో 48.8 శాతం, చార్మినార్ దగ్గర 44.64 శాతం ఈ విధంగా విపరీతమైన లాస్ వస్తే ఇవన్నీ వున్నాయి కాబట్టి కంట్రోల్ చేయలేరు హైదరాబాదులోనే కాక మిగిలిన ప్రాంతాలలో కూడా చాలా లాస్ వస్తున్నది. ఇవన్నీ కంట్రోల్ చేయాలని రెగ్యులేటరీ కమిషన్ వారు కోరారు . ఎవరు చెప్పినా మీరు ట్రాన్స్‌కోను స్ట్రీంలైన్ చేయాలంటున్నారు తప్ప రేట్లు పెంచమని చెప్పడంలేదు . ఒక వైపు భారీఎత్తున దొంగకరంటు వాడేవాళ్ల కోసం ఇక్కడే బిల్లు తెస్తున్నాము, జైలుకు పంపుతున్నాము, అవసరం అయితే ఒకసారి దొంగకరంటు కట్ చేస్తే ప్రీపెయిడ్ మీటర్లు పెట్టిస్తున్నాము . ఇవన్నీ స్ట్రిక్ట్‌గా చేస్తున్నాము . ఈ దొంగ కరంటు 1 శాతం తగ్గినా కూడా రు 70 కోట్ల ఆదాయం పెరుగుతుంది దీనికి ఇన్వెస్ట్‌మెంట్ ఎక్కువ కావాలి . రు 800 కోట్లు ఖర్చుచేస్తే 1,2 శాతం తగ్గే అవకాశం ఉంది . ఆవిధంగా తగ్గించాలంటే, మనకున్న లాసెస్‌ను తగ్గించడానికి, మెరుగైన కరంటు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము . వరల్డ్ బ్యాంకు ప్రెసిడెంట్ మాట్లాడినా ఇందులో ఫ్యాక్ట్స్ మాత్రమే చెప్పారు తప్ప ఆంధ్రరాష్ట్రాన్ని, రాష్ట్రప్రజలను డైరెక్ట్ చేసే పద్ధతిలో చెప్పలేదు . వారు చెప్పినా ఇంకొకరు చెప్పినా రాష్ట్రప్రభుత్వం వినే పరిస్థితి లేదని తెలియజేస్తున్నాను . చాలామంది మాట్లాడారు .. రాష్ట్రప్రజానీకం 8 కోట్లమంది ఎవరయితే వున్నారో వారికి నేను సేవకుడిగా పనిచేస్తున్నాను . I am the first servant of the people of the State of Andhra Pradesh, ఇందులో ఏమాత్రం రెండవమాట లేదు. ఆ రోజు ఇదే హౌస్‌లో మాట్లాడుతూ, అభిమన్యుడికి శ్రీకృష్ణుడు కురుక్షేత్రంలోకి పోవడం చెప్పారు గాని తిరిగి రావడం చెప్పలేదు . ఈ కాంగ్రెస్‌పార్టీకి కూడా విద్యుచ్ఛక్తి కురుక్షేత్రంలోకి పోవడం తప్ప వచ్చే పద్ధతి ఆలోచించలేదు అని చెబితే నన్ను దుర్యోధనుడితో కంపేర్ చేశారు . రాష్ట్రప్రజానీకానికి మొత్తం తెలుసు.. ఎవరు దుర్యోధనుడు అనుకొంటున్నారో రాష్ట్రప్రజానీకానికి మొత్తం తెలుసు . దాని గురించి బాధే లేదు . ఎంతోసేపు నుండి అసెంబ్లీలో చూస్తున్నాము . తొడలు కొట్టడం, మీసాలు తిప్పడం, జైలుకు పంపుతామనడం, ధైర్యంవుంటే ఎన్నికలు పెట్టమనడం ఈ రోజు మీ స్పీచెస్ వింటూంటే, ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయనిర్ణేతలు, వారే చెబుతారు అంటే ప్రజాకోర్టుల గురించి మాట్లాడారు . ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు . ఈరోజు నారావారి పల్లె కు పోదాము ఈ ప్రపంచంలో ఎక్కడా కూడా రేట్లు పెంచితే ప్రజలు సహకరించరు . మీరు రాజకీయం ఆలోచిస్తున్నారు . నేను అవసరమయితే ఒక స్టేట్స్‌మెన్‌గా ప్రజలు విభేధించినా సరే దూరదృష్టితో ప్రజలకోసం ఆలోచిస్తాను తప్ప ఇంకొకటి కాదు నాకు ఆ నమ్మకం ఉంది ఎన్నో సందర్భాలలో చెప్పాను, వంద యూనిట్లకు, రెండు వందల యూనిట్లకు, మూడు వందల యూనిట్లకు కొంత పెరిగిన మాట వాస్తవమే . దీని కొరకు జనవరి వరకు రెగ్యులేటరీ కమీషన్ వేసి మరి కొంత తగ్గించడానికి ప్రయత్నం చేస్తానని అంటే దానిని మాత్రం వదిలిపెట్టి మిగిలిన వాటి గురించి మాట్లాడుతున్నారు . కొంతమంది మాట్లాడుతున్నారు మీరు నిర్దిష్టంగా చెప్పండి ఇంకా ఎప్పటికీ రేట్లు పెంచకుండా ఉంటామని అంటున్నారు నేను అడుగుతున్నాను మీకు తిండి బాగా పెడితే, ఇంకా తినము ఎప్పటికి అని అనగలిగితే ఇది కూడా మనం ఆలోచించాలి . సిపి ఐ ఎం గురించి చెప్పాలంటే ఈరోజు ఇండియా టుడే చూస్తే మీరు బజారులోకి వచ్చే పరిస్థితి వుండదు . ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా ఒవైసీగారూ, మీరు కూడా కలిస్తే, మీపని కూడా అదే అవుతుంది . దయచేసి హైదరాబాదు వోటర్లు ఎలైట్ . చదువుకున్నవాళ్లు . ఇపుడు కాంగ్రెస్‌పార్టీ సిపిఎం వెనుకే వెళుతున్నారు . వారు కూడా చూస్తారు ఏమి జరుగుతుందో . ప్రజల మనోభావాల ప్రకారం పోవాలి తప్ప ఇది కరక్టు కాదని తెలియజేస్తున్నాను మీకు ప్రజలపైన నమ్మకం ఉంటే ప్రజలతో చెప్పకోండి మీ పార్టీ కార్యకర్తలు కాదు హింసను క్రియేట్ చేయడం కాదు, రాజకీయం హింస కాదని తెలియజేస్తున్నాను . మేము ఎంప్లాయీస్‌కు ఆ రోజే చెప్పాము . డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ప్రైవేటైజ్ చేస్తున్నామని, ఆ విధంగా వారిని ప్రిపేర్ చేశాము యాక్ట్‌లో క్రాస్ సబ్సిడీ పెట్టామని పదే పదే చెబుతున్నాము రెగ్యులేటరీ కమీషన్ కొంత సామర్థ్యం పెంచుకోగలిగితే దొంగకరంటును కంట్రోల్ చేస్తే , టెక్నికల్ లాస్ తగ్గించగలిగితే ఆటోమ్యాటిక్‌గా రెగ్యులేటరీ కమీషన్‌కు సబ్మిట్ చేస్తాము రేట్లు మళ్లీ కంట్రోల్ అయే

పరిస్థితి వస్తుంది . రాష్ట్రప్రభుత్వానికి ఎంత శక్తి వుంటే అంత సబ్సిడీ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది . ఈ రోజ ఈ డెబ్ట్ సర్వీసెస్ గానీ సబ్సిడీ గానీ రు . 2364 కోట్లు ఇస్తున్నాము .
ఉ.11.30

ఇటీవల డబ్బులు కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగినపుడు, వారు చాలా స్పష్టంగా అడిగారు. మీరు పవర్ రిఫార్మ్స్ ఫాలో కావాలి, డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను ప్రైవెటైజ్ చేయాలి, లాసెస్ రికవర్ చేయాలి, ఇవన్నీ చేస్తేనే మీకు మార్కెట్ బారోయింగ్ ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పే పరిస్థితికి వస్తే, ఈ రోజు ప్రపంచంలో ఏదో జరగరానిది చేసామని మాట్లాడితే నేను ఎక్కువ చెప్పనక్కర లేదు. నేను ఏదైనా వరల్డ్ బ్యాంకుతో మాట్లాడితే ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం కోసం చేసాను తప్ప నా స్వార్థం కోసం ఏమీ చేయలేదు.

ఈ రోజు మీరు ఇవన్నీ మాట్లాడుతున్నారు. మీ స్వార్థం కోసం భారత దేశం యొక్క ఆత్మ గౌరవాన్ని ఏ విధంగా తాకట్టు పెట్టారో అది మీకు తెలుసు. నాకు ఆ అవసరం రాలేదు. నాకున్న అవసరమంతా రాష్ట్ర ప్రజల అవసరమే. ఈ రాష్ట్ర ప్రజల అవసరం కోసం, అవసరమైతే నా ప్రాణ త్యాగం చేస్తానని ఎన్నో సందర్భాలలో చెప్పాను, ఇప్పుడు కూడా సిద్ధంగా వున్నాను తప్ప మరొకటి కాదు. దయచేసి ఇప్పటికైనా అర్థం చేసుకోండి. అనవసరంగా లేనిపోని సమస్యలను క్రియేట్ చేసుకుని ఈ అసెంబ్లీని స్తంభింపజేయడం, అసెంబ్లీని జరగనీయకుండా చేయడం మంచి పద్ధతి కాదని మీద్వారా ప్రతిపక్ష పార్టీలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి అర్థం చేసుకోండి.

ఈవాళ మేము చేసిన దానికంటె 'బెటర్ టెరమ్స్ ఆఫ్ లెండింగ్' మీరు ఇప్పించగలిగితే సంతోషమే. మీకు చాలా తెలివితేటలున్నాయి, విదేశాలతో మీకు బాగా సంబంధాలు వున్నాయి, నేనేమీ కాదని అనడంలేదు. ఇంత కంటె 'బెటర్ టెరమ్స్ ఆఫ్ లెండింగ్' వుంటే, మంచి కండిషన్స్ వుంటే, దాని ప్రకారం ఇప్పించండి, మరుసటి నిమిషంలోనే ఎవరితో కూడా మాట్లాడకుండా, వరల్డ్ బ్యాంక్ అగ్రిమెంట్ క్యాన్సిల్ చేసి, మీరు చెప్పిన వారి దగ్గర డబ్బులు తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. మీరు ఎన్ని గొడవలు చేసినా, రాష్ట్ర ప్రయోజనాలను, రాష్ట్రాభివృద్ధిని ఆపలేరు. రాష్ట్రాభివృద్ధిని ఆపే పరిస్థితి వస్తే, ధైర్యంగా ముందుకు పోతాము తప్ప వెనుతిరిగే సమస్యే లేదని మీద్వారా రాష్ట్ర ప్రజలకు మనవి చేస్తున్నాను.

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

మేడమ్ స్పీకర్ : మీరు చెప్పేది మీరు చెప్పారు, వారు చెప్పేది వారు చెప్పారు, ఎంతసేపు క్లారిఫికేషన్స్? ఎజండాలో వున్న 304 లు ఏమి చేద్దాము? ఆల్‌రెడీ ముఖ్యమంత్రిగారు క్లారిఫికేషన్ ఇచ్చేసారు.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడే పద్ధతి చూస్తుంటే, ఈ రాష్ట్రంలో పరిపాలన చేస్తున్నది వారా లేక మేమా అనేది అనుమానం వస్తోంది మాకు.

(డా. ఎన్.జనార్ధన రెడ్డిచే తీవ్ర అంతరాయం)

జనార్ధన రెడ్డిగారూ, మీరు మంత్రిగా వున్నారు, కొంచం కాకపోతే కొంచమైనా పద్ధతులను నేర్చుకోండి....... భలే వారయ్యా మీరు, మంత్రిగా వుండి కూడా you are behaving like a ruffian. This is not proper. I am absolutely sorry . I

can understand if a Member behaves like this. But being a Cabinet Minister you should not behave like this. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ చెప్పారు, ఒక్క శాతం ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాస్ తగ్గితే రు.70.00 కోట్ల ఆదాయం వస్తుందట. ఎవరు అడ్డు పడ్డారు మీకు తగ్గించకుండా వుండడానికి?

(ట్రెజరీ బెంచెస్ వైపు నుంచి 'మీరే, మీరే' )

డబీర్‌పురాలోనో, లేకపోతే మరోచోటో ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాస్స్ 46 శాతంగా వున్న దానిని రెక్టిఫై చేసుకోవద్దని, సరియైన చర్యలు తీసుకోవద్దని ఎవరైనా మీతో అన్నారా? అది మీ బాధ్యతా లేకపోతే శాసన సభ్యుల బాధ్యతా? No, we never asked this Government to act inefficiently. ఎఫిషియంట్‌గా మీరు పనిచేయకపోతే అది మీ తప్పండీ. మమ్మల్ని అంటారేమిటి? మేము కారణమా? లేక ఇక్కడ వున్న శాసన సభ్యులు కారణమా? లేకపోతే ప్రతిపక్షాలు కారణమా?

అధ్యక్షా, ఆఖరికి చంద్రబాబు నాయుడుగారి సొంత భూములకు కరెంట్ ఛార్జీలు కట్టకపోయినా మేము బాధ్యులమా?

(ప్రతిపక్ష సభ్యుల వైపు నుంచి నవ్వులు)

చంద్రబాబు నాయుడు గారి భార్య ఎం .డి.గా వున్న 'హెరిటేజ్ ఫుడ్స్' ఫాక్టరీ వాడుకుంటున్న కరెంట్‌ను అగ్రికల్చర్‌కు సంబంధించిన పంప్‌సెట్స్‌కు వాడుకుంటుంటే, అది ప్రభుత్వానికి సంబంధించిన డిపార్ట్‌మెంట్స్ పట్టించుకోకపోతే అది మా బాధ్యతా? దయచేసి చెప్పమని కోరుతున్నాను. ఎక్కడా జరగని విషయాలు ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగా గత 5, 6 సంవత్సరాల నుంచి వుంటూ, కరెంటు బిల్లులు కట్టని పరిస్థితి ఈ మొత్తం భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదు, కేవలం ఈ రాష్ట్రంలోనే వుంది. ముఖ్యమంత్రిగారు కట్టక, ముఖ్యమంత్రిగారి భార్య ఎం .డి.గా వున్న కంపెనీ కూడా కట్టకపోతే ఇదెక్కడి న్యాయం?

మేడమ్ స్పీకర్ : రాజశేఖర రెడ్డిగారూ, మీరు సబ్జక్ట్ డీవియేట్ అయితే రికార్డుల నుండి తొలగించవలసి వస్తుంది.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : 1994-95 సంవత్సరం కంటె ముందు ఎలక్ట్రిసిటీ బోర్డుకు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు రు.87.00 కోట్లు లాభం వస్తూంటే ఈ రోజు నష్టాలలో -- మామూలు నష్టాలు కాదు -- రు.3,657.00 కోట్ల నష్టాలు రావడానికి కారణం మేమా అని అడుగుతున్నాను. 1994 వ సంవత్సరంలో 18 శాతం మటుకే ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ వుంటే, అది ఈవాళ 38 శాతం, 40 శాతం వుంటే, దానికి కారణం మేమా అని అడుగుతున్నాను. నో. గత 5,6 సంవత్సరాల నుంచీ అధికారంలో వున్నది మీరే. మీరే జవాబు చెప్పాలి ఈ రాష్ట్ర ప్రజలకు, మేము కాదు.

ముఖ్యమంత్రిగారు ప్రాణ త్యాగం చేయడానికి సిద్ధమని అన్నారు. ముఖ్యమంత్రిగారూ, మీ ప్రాణం అవసరం లేదు, మీరు ప్రాణ త్యాగం చేయాలనే ఉద్దేశ్యం మాకు అసలు లేదు. మేము అడిగేది మీరు కరెంటు బిల్లులను సక్రమంగా కట్టుకోండి, ప్రజల ప్రాణాలను మాత్రం తీయవద్దు, కరెంటు ఛార్జీలను విపరీతంగా పెంచివేసి అని

అడుగుతున్నాను. కరెంట్ ఛార్జీలను పెంచడంతో సామాన్య ప్రజల నడ్డి విరుగుతోంది, ఆ కార్యక్రమం మాత్రం చేయవద్దని కోరుకుంటున్నాము.

నా దగ్గర కాపీ ఇప్పుడు లేదు కాని, 27వ తారీఖున 'ఎకనామిక్ టైమ్స్' చూడండి ముఖ్యమంత్రిగారు. ఆ ఎకనామిక్ టైమ్స్ 'బెస్ట్ మాన్ ఆఫ్ ది ఇయర్' అవార్డ్ ఇచ్చింది మీకు. మీరు 27వ తారీఖునాటి ఎడిటోరియల్ చదవండి. ''ఛీ, ఛీ, చంద్రబాబు'' అని వ్రాసారు. ఇంత అన్యాయంగా 'ఎకనామిక్ టైమ్స్ ' లాంటి పత్రికలు వ్రాస్తే

ఒక పాలకపక్ష సభ్యుడుః 'మీరే వ్రాయించి వుంటారు'

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిః మీకు అవార్డు ఇచ్చిందీ మీరే వ్రాయించుకున్నారా? మేము కోట్ చేయలేదు, ఎకనామిక్ టైమ్స్ గురించి మీరే కోట్ చేసుకున్నారు.

(శ్రీ జి.బుచ్చయ్య చౌదరిచే తీవ్ర అంతరాయం)

నో ప్రాబ్లమ్ బుచ్చీ. బుచ్చీ, నువ్వు కూర్చో. అధ్యక్షా, ఒక చిన్న ఇన్ఫర్మేషన్ ఇప్పుడే నా దగ్గరకు వచ్చింది, దానిని సభ దృష్టికి తీసుకు రావాలి. చంద్రగిరి దగ్గర పెరుమాళ్లపల్లి గ్రామం దగ్గర చంద్రబాబు నాయుడు బొమ్మ వుండే అడ్వర్‌టైజ్‌మెంట్ బోర్డుకు పెట్టిన లైట్ల కరెంట్ ఛార్జ్ రు.14,500/- బిల్లు వస్తే, అది ఎవరూ కట్టలేదట. ''బాబూ, ఎవరు ఈ కరెంట్ ఛార్జెస్ కడతారు'' అని పేపర్లో వచ్చింది. ఎవరు కడతారండీ ఇది? ప్రపంచ బ్యాంకు ఆనవాయితీని కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది, చెన్నారెడ్డిగారు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పులు తీసుకువస్తే ఆ రోజు అసెంబ్లీ పొగిడింది ఆయనను అన్నారు. చెన్నారెడ్డిగారు ఆ రోజు 4 శాతం వడ్డీతో, ఏ విధమైన కండిషన్స్ లేని విధంగా అప్పులు తీసుకొచ్చి, దానితో మొత్తం కోస్తా ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన డ్రెయినేజ్ సిస్టమ్‌ను పూర్తిగా బాగు చేస్తే, వరదలు వచ్చినా, ముంపులు వచ్చినా, ఆహారధాన్యాల ఉత్పత్తులు పెరిగాయని ప్రజలూ, ప్రపంచమూ పొగిడితే ఈ రోజు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పులు తీసుకొచ్చి కరెంటు ఛార్జీలు పెంచుతున్నావా ముఖ్యమంత్రీ?

ఆ రోజున చెన్నారెడ్డిగారు తీసుకొచ్చిన అప్పులతో ఎకరానికి 10 మూటలు ఎక్కువగా పండించగలిగితే ఈ రోజు మీరు తీసుకొచ్చిన అప్పు వడ్డీ రేటు ఎక్కువ, ప్రజల నడ్డి విరగగొట్టడానికి పనికి వచ్చింది తప్ప మరొకటి కాదు.
ఉ 11.40

సీతారాం గారు మాట్లాడుతూ రామారావుగారి ఆత్మ ఘోషణ గురించి చెప్పారు. రామారావుగారి ఆత్మ ఘోషణ గురించి వీరు మాట్లాడడం న్యాయమా ? అసలు రామారావు గారి బొమ్మ పెట్టుకోడానికి వీరు అర్హులా? రామారావుగారిపై చెప్పులు వేసిన మీకు, మరీ ముఖ్యంగా బుచ్చయ్యచౌదరి లాంటి వారు ఎందుకు ఈ విధంగా మాట్లాడతారండీ. మీరు రామారావుగారి గురించి మాట్లాడతారా ?

మేడమ్ స్పీకర్ :- రాజశేఖరరెడ్డి గారూ ఎంత సేపు మీరు మాట్లాడతారండి.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మీకు తెలియనిదా అధ్యక్షా, అప్పుడు మీరు కూడా రామారావు గారి వెంట ఉన్నారు. ***'జామాత దశమగ్రహ'*** అనే ఒక క్యాసెట్‌లో రామారావుగారు చాలా స్పష్టముగా చెప్పారు.

మేడమ్ స్పీకర్ :- సబ్జక్ట్ కి రిలవెంట్ కాని అంశాలకు నేను ఆపర్చునుటీ ఎవరికీ ఇవ్వను. ఎంత సేపు మాట్లాడతారు. మీరు కూర్చోండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మీరు చెప్పకుండానే వారు నా మైక్ క ట్ చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం. రామారావు గారి గురించి ఎక్కడా మాట్లాడవద్దు. మాట్లాడే అర్హత మీరు కోల్పోయారని చెపుతున్నాను. కారణం రామారావు గారు చనిపోయే ముందు ***'జామాత దశమగ్రహ'*** అనే ఒక క్యాసెట్ రిలీజ్ చేసి చంద్రబాబునాయుడుని ఇంత కిరాతకుడు, పనికిమాలిన వాడు, తార్పుడుగాడు మరొకడు లేడని అన్నారు. ఈ విషయాలు అన్నట్లు నేను ఋజువు చేస్తాను.

MADAM SPEAKER: How much time do you want? This is not correct.

DR. Y.S.RAJASEKHAR REDDY: While concluding, I can request only one thing. ప్రజా కోర్టు లో తేల్చుకొందామని అన్నారు. ఏ ప్రజా కోర్టుకైనా , ఏ విధంగానైనా మేము సిద్ధమే. ఎటువంటి ప్రజా కోర్టు పెడతారు. మొత్తం రెఫరండంకి సిద్ధమా ? రాష్ట్ర ప్రజలందరూ ఓటు చేసే రెఫరండంకి పోదామా ? లేకపోతే, మీకు తోచిన విధంగా వెళదామా ? మేము ప్రజాసేవకులం అంటున్నారు. అలా అన్నప్పుడు ప్రజలు చెప్పినట్లు వినాలి కదా ! ప్రజల ఆలోచనా విధానం ఎట్లా ఉంది, పెంచిన విద్యుత్ ఛార్జీలను ప్రజలు ఒప్పుకొంటున్నారా, లేదా, తెలుసుకోవాలి కదా? ప్రజల సేవకులం అని చెప్పుకొంటున్నప్పుడు వారు చెప్పినట్లు మీరు వినాలి కదండి. ప్రజల అభిప్రాయాలను గుర్తించడానికి మీరు రెఫరెండంకి వెళతారా? కేవలం రెఫరండంకి మీరేపద్ధతిలో అయినా వెళితే, అందులో ఓడిపోతే, ముఖ్యమంత్రి గారు రాజీనామా చేయాలని, ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తాయనే భయం మీకుంది. లేకపోతే, ఇంతకు ముందు ఒక స్పీచ్ లో నేను చెప్పినట్లు కనీసం రాష్ట్రానికి సంబంధించిన ప్రతి పోలీసు స్టేషనులో ఒక బాక్స్ పెట్టండి. దానికి సంబంధించి అయ్యే బ్యాలెట్ కాగితాల ఖర్చులను మేము పెట్టుకొంటాము. ప్రి డిటర్‌మిండ్‌గా డేట్ ఒకటి మీరు డిసైడ్ చేయండి. ఆ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎక్కడ ఎవరైతే కావాలనుకొంటారో వారు ఓటు వేస్తారు. ఆ విధంగా ప్రజాభిప్రాయం తెలుసుకొందామన్నా సరే. మీరు ఏదో ఒక రకంగానైనా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోడానికి ముందుకు రావాలి. లేకపోతే ప్రజల కోర్టుకి సిద్ధం అన్న మీ మాటలను విత్‌డ్రా చేసుకొంటున్నామనైనా మీరు చెప్పాలి.

(అంతరాయం)

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, because of the conditions in the agreement which the Government has entered into with the World Bank , there is a heavy tariff hike in the power sector. The result is that for no fault of his, the common man is suffering a lot. I thought that the Chief Minister is a person with high I.Q. level, a rational and a prudent person. Contrary to my expectations, he is speaking rhetoric over here. He is the Chief Minister of Andhra Pradesh. He should not be emotive in his replies. He should not say " Go and see; Go and get the rates." We can also talk in the same emotive and reactionary manner. Speaker Sir, the Government has already taken a loan of $ 200 millions from the World Bank for undertaking Reforms in the Power Sector.

Madam Speaker, two weeks ago, Sri Anil Kumar Kutty, Managing Director, TRANSCO in an interview stated that the losses in the Old City of Hyderabad are less than 15%. But what the Hon'ble Chief Minister is saying is different. I request the Hon'ble Chief Minister not to be emotive, reactionary and not to have so much of hatred and vengence towards the people of Old City. The Government should tell us as to the amount of losses. Finally, my point over here is that because of the Government agreeing to the conditions of the World Bank, a heavy burden has been imposed on the people of Andhra Pradesh. Does he agree with it or not? For a loan of Rs.4,500 crores, the Government has put a burden amounting to Rs.800 crores. Next year also the Government wants to do the same. I want to know as to whether under the Adaptive Programme of Lending under III A.P. it has been clearly stated that all the Distribution Companies have to be privatised. If it is true, then I would like to know as to what would be the fate of the employees. The Government is saying Joint Sector whereas they are saying Majority equity. I would like to know the reasons as to why the Government have agreed to such conditions.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విధంగా ఇరిటేట్ అయితే ఎట్లా? నేను ముందే చెప్పాను. ఎ.పి.ఎస్.ఇ.బి. దగ్గర డబ్బులు లేవనిఅప్పులు తేలేదు. ఎ.పి.ఎస్.ఇ.బి. దగ్గర 60 కోట్ల రూపాయల విలువ చేసే ఆస్థులు ఉన్నాయి. మనం తెచ్చే నాలుగు వేల కోట్ల కోసమో ఇంకా దేని కోసమో మనం దానిని టోటల్‌గా ఇబ్బందులకు గురి చేయవద్దు. అర్ధ శేరు మాంసం కోసం ఆవుని కోసుకొంటారా అని ఒక సామెత ఉంది. చక్కని ఎ.పి.ఎస్.ఇ.బి.ని మీరు చంపకండి. ముఖ్యమంత్రి గారు సి.పి.ఐ.ఎం. పార్టీ గురించి కామెంట్ చేస్తున్నారు. ఎక్కిన నిచ్చెనను తగుల వేస్తున్నది ఎవరని ప్రజలను అడుగుతున్నారు. ఒకసారి ఆలోచించండి. ఎట్టకేలకు ప్రపంచ బ్యాంక్ షరతులను ఈ సభ ముందుకు తీసుకువచ్చారు. ఎన్ని చెప్పినా, ఎన్ని చేసినా మీరు(సి.పి.ఐ.ఎమ్) ప్రజలలో తిరగలేరని అంటున్నారు. ప్రజలను కాల్చారని మేమంటున్నాము. మీరు కాదు కాదు తప్పు అంటున్నారు. మేము న్యాయవిచారణ జరిపించండన్నా జరిపించడం లేదు. జాతీయ స్థాయిలో చర్చ పెడతామని అన్నారు. మీరేదిపడితే అది చెపితే ఎట్లా ? ఖర్చులు పెరుగుతున్నాయి కానీ ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదు. ఈ విషయం గమనించాలని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- అధ్యక్షా, దాదాపుగా 18 రోజులుగా ఇదే సబ్జక్టుని పట్టుకొని, ఏదో ఒక ఫోరంలో డిస్కస్ చేస్తున్నారు. మేము నాలుగు పర్యాయాల నుండి సభకి ఎంపిక కాబడుతున్నా ప్రప్రథమంగా ఈ విధమైన పద్ధతిని చూస్తున్నాము. ఈ సబ్జక్టుకి సంబంధించి క్లారిటీ ఇవ్వడం జరిగింది. ఇది సీక్రేట్ డాక్యుమెంటా అని వాదన చేశారు. ఈ రోజు ఆ డాక్యుమెంట్‌ని సభలోనూ, ఇంటర్నెట్‌లోనూ పెట్టారు. అందరూ చూసుకోవచ్చు. ఇది ఎట్లా ఉందంటే, తాను పట్టిన కుందేలుకి మూడే కాళ్లనే మూర్ఖుడు ఎట్లా వ్యవహరిస్తాడో ఆ విధంగా ఈ చర్చ కొనసాగుతోంది కానీ సజావుగా కాదు. ఈ విషయం ప్రజలకు అర్ధమయ్యింది. ఏ విధంగానైనా, ఎ.పి.ఎస్.ఇ.బి.ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. కి సంబంధించినంతవరకు జర్నలిస్టులకు, వికలాంగులకు, ఉద్యోగులకు రాయితీలు ఇవ్వడం వల్ల వంద కోట్ల రూపాయల భారం పడుతోందని నిన్నమొన్న మనం చర్చించాము. ఆర్.టి.సి కి ఇవ్వవలసిన రాయితీ ప్రభుత్వం అడ్జస్ట్ చేయక ఆర్.టి.సి.నే భరించుకోవాలనిచెప్పింది. అదే విధంగా రైతాంగానికి గానీ, వినియోగదారులకు గానీ ఇస్తున్న సబ్సిడీ మొత్తాన్ని ఇన్ని సంవత్సరాలు ఏ ప్రభుత్వం కూడా ఎలక్ట్రిసిటీ బోర్డుకి ఇవ్వకపోవడం వల్ల, ఆ బోర్డు దివాళా తీసి ఉత్పత్తి సాధించలేకపోతోంది. ప్రాపర్‌గా విద్యుత్ సరఫరా చేయలేకపోతోంది. రెగ్యులేటరీ అథారిటీని పెట్టి, ఉత్పత్తిని, డిమాండ్‌ని బ్యాలెన్స్ చేసుకొంటూ

వినియోగదారునికి ఏ విధంగానైనా సరఫరా చేయాలన్న విధానముతో, నేడన్ని రాష్ట్రాలు ,దేశాలు, అర్ధము చేసుకొని తదనుగుణంగా చర్యలు తీసుకొంటున్నాయి. చిరంజీవి రాజశేఖరరెడ్డి గారు వయస్సులో నా కంటే చిన్నవారే అయినప్పటికీ, రాజకీయాల్లో నా కంటే ఎక్కువగా అనుభవం ఉంది. వారు వాడుతున్న భాషా విధానం, రాయలసీమ ఫ్యాక్షన్ రాజకీయాలుగా ఇక్కడ స్పష్టముగా కనిపిస్తున్నది. రాజశేఖర రెడ్డి గార్ని చూస్తేనే, ఆయన మీసాలు మెలేసే విధానం, భాషా పదజాలంతో రాష్ట్ర ప్రజానీకం సిగ్గుతో తలదించుకొంటుంది.

ఉ.11.50

(అంతరాయం )

మాకు అవకాశం వచ్చినప్పుడు మేము చెప్పాలి. నిన్న రాజశేఖర రెడ్డి గారు బయట ఏమి స్టేట్‌మెంట్ యిచ్చారో చూడండి 'విజయమో వీర స్వర్గమో ' అన్నారు. అంటే ఆయన ఏమి చేయదలచుకుంటున్నారు? ప్రజలను రెచ్చగొట్టి ఏమి చేస్తారని ఈ సభాముఖంగా అడుగుతున్నాను. క్లారిటీ వచ్చిన తరువాత ఈ బడ్జెటు సమావేశాలలో ఒక్క డిమాండు మీద కూడా ఇంతవరకూ చర్చ జరగలేదు. మీరు అప్పు తెస్తే న్యాయమా? మీరు 120 శాతం, 150 శాతం చొప్పున అప్పు తెచ్చి రాష్ట్రాన్ని దోచుకు తిన్నారు. ఈనాడు మేము తెచ్చిన అప్పులు ప్రాపర్‌గా యుటిలైజ్ చేయబడుతూ వుంటే, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, ప్రజలకు అబద్ధాలు చెప్పేందుకు మీరు అవలంభిస్తున్న విధానం తప్పు, తప్పు, తప్పు. మీకు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెపుతారు. ప్రజలకు వాస్తవాలు తెలుసు. ఆనాడు చెన్నారెడ్డిని గూర్చి ఎన్ని అరాచకాలు చేశాడీయన.

(అంతరాయం)

(శ్రీ ఎన్.రఘువీరారెడ్డి, శ్రీ జక్కంపూడి . రామమోహనరావు తదితర కాంగ్రెసు సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు.)

(అంతరాయం )

మేడమ్ స్పీకర్:- వినండి. రాజశేఖర రెడ్డిగారు, బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడిన దానిని నేను చూసి అభ్యంతరకరమైన మాటలు వున్నట్లయితే వాటిని రికార్డుల నుంచి తొలగిస్తాను. మీరంతా మీ మీ సీట్లలో కూర్చోండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- ఈ హౌసును మనం నడుపుకోడానికి కొన్ని నార్మ్స్ పెట్టుకున్నాము. సభ్యులు వెల్‌లోకి వచ్చిన సందర్భాలలో ప్రతిసారీ మీరు అక్కడ చర్చ పెడుతున్నారు. అందువల్ల మాకు ఏమీ వినపడటం లేదు.

మేడమ్ స్పీకర్:- వెల్‌లోకి వచ్చిన వారిని బయటకు వెళ్లి కూర్చోమని చెప్పడం పొరపాటా? ఏమి చేయాలి?

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి:- మీరు చెప్పడం పొరపాటుకాదు. ప్రతిసారీ ఈవిధంగా ఆర్గ్యూ చేయడాన్ని మీరు వినకుండా వారిని కూర్చోమని చెప్పాలి. ప్రతిసారీ ఈ విధంగా జరిగినట్లయితే సభ సమయం వృధా అవుతుంది. కనుక కొన్ని నార్మ్స్ పెట్టండి.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి:- రాయల సీమ రతనాలసీమ. రాయలసీమలో అత్యంత విలువైన మాణిక్యాలు, రత్నాలు వున్నాయి. సంజీవరెడ్డిగారి వంటి మంచి వారూ వున్నారు. వారిని గూర్చి నేను పొరపాటున కూడా అనడంలేదు.

రాయలసీమలోని అందరి గురించి అనను. ★[*] ప్రతిపక్షనాయకుడి గురించి నేను మాట్లాడుతున్నాను. రాజశేఖరరెడ్డిగారి గూర్చి నేను మాట్లాడుతున్నాను.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః– బుచ్చయ్య చౌదరిగారు రాయలసీమ గురించి మాట్లాడిన దానిని నేను రికార్డుల నుంచి ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

శ్రీ బి.రాజశేఖరరెడ్డిః– రాయలసీమ గురించి, పవర్ సెక్టారు గురించి మాట్లాడుతూ, దానిని నుండి డీవియేట్ అయి ఈ విధంగా కామెంట్ చేయడం న్యాయంగా లేదు. ఎందుకంటే , ఇది దానికి సంబంధించింది కాదు. మా రాయలసీమ వారు, మా ప్రాంత వ్యక్తులం మేమంతా, తిండి లేకపోయినా, తినకపోయినా, నీతికీ నిజాయితీకి నిలబడేవాళ్లం . ఆంధ్ర రాష్ట్రం మీద, దేశం మీద భక్తి వున్న వాళ్లం . వారు ఈ విధంగా మాట్లాడటం, మా రాయలసీమ నాలుగు జిల్లాల వారినీ అవమానించడమే అవుతుంది. మాకు అవమానం జరిగితే మేము ఊరుకునే ప్రసక్తి లేదు. బుచ్చయ్య చౌదరిగారూ, మీరు పవర్ సెక్టారు మీద మాట్లాడండి. రాజశేఖర రెడ్డిగారు ముఠా నాయకులైతే వారిని విమర్శించండి. లేకపోతే వ్యక్తిగతంగా విమర్శలు చేయండి. దయచేసి మొత్తం రాయలసీమ గురించి మాట్లాడే హక్కు మీకు లేదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరిః– అధ్యక్షా, బై మిస్టేక్ ఫ్యాక్షన్స్ గురించి మాట్లాడుతూ, ఒక ప్రాంతాన్ని గురించి ఎత్తితే క్షంతవ్యుణ్ణి. ఎవరి మీదా అలాంటి అభిప్రాయం నాకు లేదు. రాయలసీమ వెనుకబడిన ప్రాంతం, దానిని అభివృద్ధి చేయాలని మొదటినుంచీ నేను రాజకీయాలలోకి వచ్చిన నాటి నుంచి కోరుకుంటున్నాను.

(అంతరాయం)

మీరు అధికారం వెలగబెట్టి ముఖ్యమంత్రులుగా వున్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. పేదవారి కడుపు బాధ గురించి మీ కాంగ్రెసు వారికేం తెలుసు? మీరు రాష్ట్రాన్ని దోచుకు తిన్నారు. మీ ఇష్టం వచ్చినట్లుగా రాజ్యం చేశారు.

(అంతరాయం)

డా.ఎం .వి.మైసురా రెడ్డిః– చర్చ జరిగేప్పుడు, ప్రపంచ బ్యాంకు నిధుల గూర్చి చర్చకు తీసుకు వచ్చినప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వ హక్కులు, ఆత్మ గౌరవం ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెట్టబడుతోందన్న ప్రశ్న వచ్చినప్పుడు , ఈ విషయమై ప్రెస్ స్టేట్‌మెంట్‌లో డిస్ప్యూట్ వచ్చింది.

మ.12.00

ట్రాన్సికిప్టు ఒక రకంగా వుంది. ఈ డాక్యుమెంటు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి ముందు పెడితే తెలుస్తాయి అన్నాము. ప్రతిరోజు ఈ సమస్యనే పట్టుకొని, వరద ప్రాంతాల సమస్యల గురించి , స్టేటుకు రావలసిన ఫండ్సు గురించి కాని ఇతర ప్రజాప్రాముఖ్యం గల సమస్యల గురించి గాని చర్చించకుండా ఇది ఒకే సమస్యా అని వారు అంటున్నారు. వాస్తవానికి విద్యుచ్ఛక్తి అనేది

---

[*] Expunged as ordered by the Chair

నిత్యావసర వస్తువు అయిపోయింది, లగ్జరీ కానే కాదు. గుడెసెలో వుండే వారికి కూడా విద్యుచ్ఛక్తి అవసరం వుంది. విద్యుచ్ఛక్తి మీద మాట్లాడడం అంటే ప్రతి ఒక్కరికి అత్యవసరమైన ప్రజాప్రాముఖ్యంగల సమస్య మీద మాట్లాడుతున్నాము . వేరే సమస్య మీద కాదు. ఈ రిపోర్టు ఇప్పుడిప్పుడే ఇచ్చారు మేము అన్నీ రికార్డులు వ్రాస్తానికి పరిశీలించాలా ? లేదా? ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీకే కాదు శాసనసభకు వచ్చేసరికి అందరికి లీడరు. రూల్సు, సాంప్రదాయం ప్రకారం సబబైన సమాధానం ఇచ్చి ఉండాల్సింది ఇవ్వకుండా ఈ చర్చ పొడిగించేదానికి ఎవరు కారణం? మేము కారణం కాదు. ఈ సబ్జెక్టు అప్పుడు ఇంతకంటే తక్కువ లెడింగ్ ఇంకొకటి ఉంటే కనుక మీరు తీసుకొని వస్తే నేను వీటిని రద్దు చేస్తా అన్నారు. ప్రజాస్వామ్యంలో చట్టసభలో లీడర్ ఆఫ్‌ది హౌస్ ఈ మాదిరిగా మాట్లాడవల్సిన విషయం కాదు కదా? లెడింగ్ ప్రతిపక్షం తెచ్చేది ప్రపంచంలో ప్రజాస్వామిక వ్యవస్థలో ఎక్కడైనా ఉందా అని నేను అడుగుతున్నాను. ప్రతిపక్ష సభ్యులకు జవాబుదారి తనంగా ప్రభుత్వం సమాధానం చెప్పాలి. మాకు సందేహాలు ఉంటే లీడరు ఆఫ్ ది హౌస్ సమాధానం చెప్పాలి. రెగ్యులేటరీ కమీషన్ చట్టసభ ఏర్పాటు చేసిందే నేను ఒప్పుకొంటాను. ఆ రోజు మా పార్టీ వాకౌట్ చేసింది. రెగ్యులేటరీ కమీషన్ బిల్లు ఈ చట్ట సభలోనే పాస్ అయినది. ఈ చట్ట సభలో పాస్ అయినప్పటికి రెగ్యులేటరీ కమీషన్ ఏర్పాటు చేయడానికి స్వయంగా నిర్ణయం తీసుకొన్నదా లేదా అనే ప్రశ్న వచ్చినప్పుడు లేదు అని చెబుతున్నాను. ఈ వరల్డు బ్యాంకు ప్రాజెక్టు అప్రైజల్ రిపోర్టు నిన్న నా దగ్గర ఉన్నది ఈ ప్రభుత్వం వారు హౌస్‌లో పెట్టి ఈ రోజు లీగలైజ్ చేశారు . ప్రపంచ బ్యాంకు వారు రెగ్యులేటరీ కమీషన్‌కు సలహాదారులను పెట్టారని ఈ డాక్యుమెంటులో ఉన్నది . ప్రపంచ బ్యాంకు చెప్పినట్టు రెగ్యులేటరీ కమీషన్ నడుచుకున్నప్పుడు పేదవానికి న్యాయం జరిగిందా అని అడుగుతున్నాను. 50,100, 200 యూనిట్సే స్లాబ్స్ ఉన్నాయి 300 యూనిట్సే స్లాబ్‌కు ముఖ్యమంత్రిగారు ఇప్పుడు ఒప్పుకున్నారు. 75,100 శాతం చార్జీలు పెరిగాయి ఇది పేద ప్రజలకు అన్యాయం జరిగినట్టు కాదా అంటున్నాను. ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకే పేద ప్రజానీకం మీద నడ్డివిరిగేటట్టు భారం వేశారు. నిధుల కోసం ప్రపంచ బ్యాంకు చెప్పినట్టు ప్రభుత్వం మన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టింది అనే దానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం కాదా అడుగుతున్నాను. ఈ విషయానికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి కాని మీరు లోను తీసుకురండి లేకపోతే లేదు అంటున్నారు ఈ విషయం చర్చించడం లేదు, అనుమతించడం లేదు ఈ హౌస్‌ని స్థంభింపచేస్తారా అంటున్నారు. ఈ రాష్ట్రంలో ఇంతకంటే ప్రాముఖ్యతగల విషయం ఉన్నదా? నేను ముఖ్యమంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. మీరు తెలుగుదేశం పార్టీ నాయకులుగా ఉన్నారు. మా లీడరుగారి మాటలకు వారు వేరే అనుకోవచ్చు. పార్లమెంటులో సుఖ్‌రామ్ గారి రాజీనామా విషయంలో మీ పార్టీ సభ్యులు ఎన్ని రోజులు స్థంభింపజేసారు? ఒక మంత్రిగారి రాజీనామా కోసం ఎన్ని రోజులు స్థంభింపజేసారు? మళ్లీ సుఖ్‌రామ్‌తో కలసి ఎన్నికల్లో పోటీ చేశారు, దానికి నేను ఏమి అనడం లేదు . మన సభ్యులు మాట్లాడినప్పుడు రాయలసీమలో పుట్టిన వాళ్లు కొదవగా ఉన్నారని అంటున్నారు, అంత నీతిమాలిన వాళ్లం అనుకున్నారా? ఒకవేళ భాష కఠినంగా ఉండవచ్చు కాని అవినీతిపరులం, చెడ్డమనుష్యులం కాదు. ముఖ్యమంత్రిగారు ఏ ప్రాంతంలో జన్మించారు, రాయలసీమలో కాదా అని నేను అడుగుతున్నాను. అటువంటిటప్పుడు ఒక ప్రాంతం గురించి ప్రసంగించవలసిన అవసరం ఏమింది? భాష కటువుగా వుండవచ్చు, మాట్లాడవచ్చు, అంత మాత్రాన ఒక ప్రాంతం గురించి కించపర్చే విధంగా మాట్లాడడం చాలా అన్యాయం . మీకు ఇష్టం లేకపోతే భాగం పంచితే ఏ రోజైనా ప్రత్యేక రాయలసీమగా పోయే దానికి మేము సంసిద్ధంగా ఉన్నాము. మీ మోచేతుల క్రింద నీరు త్రాగాల్సిన అవసరం మాకు మాత్రం లేదు. మా ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నది. రాయలసీమకు నీరు ఇస్తున్నారా అని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారిని ఎంతో గొప్పగా సి .ఇ.ఒ . అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో అట్టడుగున ఉన్నదని ఐ సిసి వారు సర్వే జరిపారు, నిన్నటి వార్తా పేపర్లో వచ్చింది . అధికార పార్టీ సభ్యులు ఒకరు అది మీ పేపరు అన్నారు మా పేపరు అయి ఉండవచ్చును . ఐ.సిసి. ఒక సంస్థ . ఆ సంస్థ వారే మీరు సి.ఇ.ఒ.గా గ్రీన్ క్యాబినెట్‌లో ఉండలసిన వారని సర్టిఫికెట్ ఇచ్చినప్పుడు ఎక్కడికి పోయింది? ఇంతకు ముందు ఆర్థిక మంత్రిగారు మాట్లాడుతూ మా బిల్లు పాస్ చేస్తే ఏమి పంచిఇస్తారు అంటే అప్పులు పంచిఇస్తామని చెప్పారు . అప్పులు పంచే సంసారం ఎందుకండీ? ప్రపంచ బ్యాంకు వారు 20 శాతం మాత్రమే అప్పు ఇస్తున్నారు, 50 శాతం పైగా ఈ దేశంలోనే

తీసుకొంటున్నాము. 20 శాతానికి ప్రపంచ బ్యాంకు రెగ్యులేటరీ కమీషన్‌కు కన్సల్‌టెన్సీని పెట్టుకొంటే దిక్కులేకుండా మళ్లీ మమ్ములను అడుగుతారు ఏమిటండి?

(అంతరాయం)

ఒక గౌరవ సభ్యుడుః- ఇంకా ఏమి క్లారిఫికేషన్సు?

(అంతరాయం)

శ్రీ డి .నాగేందర్: అధ్యక్షా, వాళ్లు రాయలసీమ గురించి చెప్పారు . మా తెలంగాణా గురించి ఎందుకు చెప్ప కూడదండి?

మేడమ్ స్పీకర్: మీకు అవకాశం ఇచ్చాను, మీరు మాట్లాడారు, కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, మీరు ఇంత సమయం ఇచ్చిన తరువాత కూడా నేను లేచి సమాధానం చెబుదామంటే మళ్లా అసెంబ్లీని డిస్ట్రబ్ చేయడం కరక్టు కాదు. ప్రతిపక్ష సభ్యులందరూ మాట్లాడారు, నేను ఓపికగా విన్నాను. వాళ్లు అడిగిన దానికి సమాధానం చెప్పాలంటే అడ్డుపడడం కరక్టు కాదు. మీ ద్వారా అప్పీల్ చేస్తున్నాను ఇది మంచి పద్ధతి కాదు. దయచేసి కూర్చోవలసిందిగా నేను అపీల్ చేస్తున్నాను.

మేడమ్ స్పీకర్: నాగేందర్‌గారూ, మీరు మాట్లాడారా లేదా? మీకు క్లారిఫికేషన్‌కు అవకాశం ఇచ్చానా లేదా? సబ్జెక్టు ఏమి అక్కర లేదా మీకు? డిస్‌కషన్ అక్కర లేదా? సమాధానం అవసరం లేదా? దయచేసి కూర్చోండి.
మ.12.10

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: వరల్డ్‌బ్యాంక్‌నుండిగాని, ఇతర ఆర్గనైజేషన్స్‌నుండిగాని ఈరోజు డబ్బులు ఎందుకు తెచ్చామో ఆలోచించవలసిన అవసరం ఉన్నది. 1994-2000 వరకు 1800 మెగావాట్స్ కరెంట్ అదనంగా ఉత్పత్తి చేశాము.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: అధ్యక్షా, .................

(అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: వినే పరిస్థితిలో లేకపోతే ఎవరూ మీకు సహాయం చేయలేరు, ఎవరూ మిమ్మల్ని కాపాడలేరు. ఓపిక ఉండాలి. సబ్జక్ట్ లేకపోతే మీరు ఇదేమాదిరి మాట్లాడతారు. ఏమాత్రం సబ్జెక్ట్ ఉన్నా మాట్లాడండి. మీ వారందరూ మాట్లాడుతుంటే నేను ఓపికగా విన్నాను. సమాధానం చెప్పేప్పుడు వినే ఓపిక మీకు ఉండాలి. ఓపిక లేకపోతే మిమ్మల్ని ఎవరూ ఏమీచేయలేరు. ఆంధ్రప్రదేశ్‌లో 26.6% నెట్‌వర్క్ మనం పెంచాము. గడచిన నాలుగు సంవత్సరాల్లో 40 శాతం విద్యుత్ అదనంగా మనం వాడుకున్నాము. ఒకప్పుడు కరెంట్ సరిగా ఉండేది కాదు, ఉన్నప్పటికీ లోఓల్టేజ్‌లో ఉండేది. సమ్మర్ వస్తే రైతులంతా హైదరాబాదుకు వచ్చేవారు. ఆవిధంగా ఎన్నో యాజిటేషన్స్ జరిగాయి. పొలాలు ఎండిపోయాయి, పంప్‌సెట్స్

కాలిపోయాయి, లైట్స్ కాలిపోయాయి. కావలసిన కరెంట్ అందించలేని పరిస్థితుల్లో మనం రిఫామ్స్ పెట్టాలని అనుకుని ఆవిధంగా ముందుకువెళ్లాము. రిఫామ్స్ వచ్చిన తరువాత వరల్డ్ బ్యాంక్ వచ్చిందికాని వరల్డ్ బ్యాంక్ వచ్చిన తరువాత రిఫామ్స్ పెట్టలేదు.

వరల్డ్ బ్యాంక్ద్వారా రూ.4500 కోట్లు తీసుకున్నాము. రూ.890 కోట్లు ఎ.పి.ఎల్.1కు తీసుకుంటే, డి.ఎఫ్.ఐ.డి. ద్వారా రూ.346 కోట్లు డిస్ట్రిబ్యూషన్కు తీసుకున్నాము. టెక్నికల్ అసిస్టెన్స్ కోసం రూ.965 కోట్లు, ఓ.ఇ.సి.ఎఫ్. ద్వారా శ్రీశైలం ట్రాన్స్మిషన్ కోసం రూ.390 కోట్లు, సింహాద్రికి రూ. 311 కోట్లు, కె.టి.పి.ఎస్.-5 కు రూ.580కోట్లు ఐ.సి.ఐ.సి.ఐ.నుండి మరియు ఐ.డి.బి.ఐ.నుండి రూ.280 కోట్లు తెచ్చాము. జర్మనీ కె.డబ్ల్యు.ఎఫ్.నుండి వి.టి.పి.ఎస్. కొరకు రూ.1200 కోట్లు అడిగాము, అది ప్రాసెస్లో ఉంది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి రూ.353 కోట్లు, ఆర్.ఇ.సి.నుండి రూ.346 కోట్లు తీసుకున్నాము. ఆర్.టి.పి.పి.-II కోసం చైనానుండి రూ.1200 కోట్లు అడిగాము, అది ప్రాసెస్లో ఉంది. మొత్తం సుమారు రూ.5800 కోట్లు ఈనాడు ప్రాసెస్లోగాని, శాంక్షన్ అయిగాని ఉంది. మనం రిఫామ్స్ చేపట్టాము కాబట్టి, మన మీద నమ్మకం ఉంది కాబట్టి అందరూ డబ్బులు ఇస్తున్నారు, ఇది వాస్తవం.

ట్రాన్స్మిషన్ లాసెస్గురించి మరలా మాట్లాడారు. వారు ఉండగా 18% ఉండగా ఈ రోజు అది 35% అయినదని, వారుండగా డబ్బు సర్ప్లస్లో ఉండేదని, ఈరోజు నష్టాల్లో పూడుకుపోతుందని మాట్లాడే పరిస్థితికి వచ్చారు. అసెంబ్లీలో నేను చాలా స్పష్టంగా చెప్పాను. రెగ్యులేటరీ కమిషన్ వచ్చేనాటికి ట్రాన్స్మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ వ్యవసాయానికి బుక్చేశారు. వ్యవసాయంలో ఉపయోగించేవాటికి ఎక్కడా కూడా మీటర్స్లేవు. రూ.50 హెచ్.పి.కి పెట్టినా అప్పుడు కూడా మీటర్స్ పెట్టలేదు. ఇప్పటివరకు రాష్ట్రంలో వ్యవసాయానికి ఎంత కన్జ్యూమ్ అవుతుందో మెజర్చేసే పరిస్థితులు లేవు. నేను చదవి వినిపిస్తే ఓవైసీగారు బాధపడవచ్చు. 115 టౌన్స్లో మీటర్స్పెట్టి ఎంత డబ్బు వస్తుందో ఎనలైజ్ చేసి, ట్రాన్స్మిషన్ లాసెస్ అన్నీ చూసుకున్న తరువాత మాట్లాడాలి.

టెక్నికల్ లాసెస్, కమర్షియల్ లాసెస్ చదివి విన్పించాను. హైదరాబాదు మొత్తంలో సుమారు 36 శాతం వరకు కమర్షియల్ లాసెస్ ఉన్నాయి. ఒక్క సౌత్జోన్లోనే 40 శాతం వరకు ఈ లాసెస్ ఉన్నాయి, ఇది వాస్తవం. నేను ఒక ఊరు, ఒక ప్రదేశం అని చెప్పటంలేదు. ఈ 36 శాతం లాసెస్ను ఏవిధంగా రికవర్ చేసుకోవాలో చూసుకోవాలి. దివాకర్రెడ్డిగారి తాడిపత్రిలోనైతే 17.79 శాతం ఒక్క జులై నెలలో కమర్షియల్ లాసెస్ ఉన్నాయి. ఈవిధంగా అన్ని మున్సిపాలిటీల్లో ఉన్నాయి. నేను ఎగ్జాంపుల్ చెప్పాను తప్ప ఏదో ఒక ప్రాంతాన్ని కించపరచాలనో, లేక ఓల్డ్ సిటీ గురించో నేను మాట్లాడటంలేదు. అవసరమైతే ఏయే ప్రాంతాల్లో ఎంతెంత టెక్నికల్ లాసెస్, ఎంతెంత కమర్షియల్ లాసెస్ ఉన్నాయో మీ ముందు పెడతాను. మీరు కూడా సహకరించమని అడుగుతున్నాను. ఈ రోజు మీరందరూ వీరోచితంగా కరెంట్ ఛార్జీలు తగ్గించాలని ఎన్ని రోజులైనా పోరాడుతున్నారు. ఆ పోరాడేదాంట్లో 50 శాతం దొంగ కరెంట్ మీమీ నియోజకవర్గాల్లో వాడవద్దని చెప్పండి, డబ్బులు కట్టమని చెప్పండి. ఆటోమేటిక్గా నిజాయితీపరులు ఎవరైతే ఉన్నారో వారికి కరెంట్ ఛార్జీలు తగ్గుతాయని మీకు తెలియచేస్తున్నాను. ఆవిధంగా ప్రజాప్రతినిధులను కోరుతున్నాను తప్ప ఇంకొకటి కాదు.

ఈరోజు మైసూరారెడ్డిగారు మాట్లాడారు. వారు మాట్లాడింది ఇంతకు మునుపు కూడా చెప్పారు. వరల్డ్బ్యాంక్ ఒకటే కాదు, మనం చాలా ఆర్గనైజేషన్స్నుండి అప్పుతెస్తున్నాము. రెండవ విషయం ఓవైసీగారు మాట్లాడుతూ వరల్డ్బ్యాంక్నుండి అప్పుతెచ్చి రిఫామ్స్ చేపడితే రేట్లు పెరిగుతాయా అని అడిగారు. ఈరోజు వరల్డ్బ్యాంక్ ఉంది కాబట్టి మాట్లాడుతున్నారు, వరల్డ్బ్యాంక్ లేనప్పుడు రేట్లు పెరగలేదా అని నేను అడుగుతున్నాను. రేట్లు పెరిగేది ఉత్పత్తినిబట్టి, మన సామర్థ్యాన్నిబట్టి. మనం ఎంత డిస్ట్రిబ్యూషన్ చేయగలమో, ఎంత సబ్సిడి ఇస్తామో మొదలగు వాటిపై ఆధారపడి రేట్లు ఉంటాయి. పవర్ ఉత్పత్తి తగ్గించుకుని రైతుల పంటలు ఎండబెడుతూ, పవర్ కట్ పెట్టటమే కాకుండా లోఓల్టేజ్ పవర్ ఇచ్చేట్లయితే మనకు ఎటువంటి

బాధా ఉండదు. ఆవిధంగా కాకుండా ఈరోజు సమర్థవంతంగా రన్ చేయాలని ఆలోచిస్తున్నాము. దొంగ కరెంట్‌ను పూర్తిగా కంట్రోల్ చేయాలని ఆలోచిస్తున్నాము. దీనిపై ఒక బిల్లు ఈ సెషన్‌లోనే వస్తుంది. మీరు కూడా సజెషన్స్ ఇవ్వండి, అందరికీ చెప్పండి. ఆవిధంగా చెప్పి దొంగ కరెంట్‌ను పూర్తిగా ఎవాయిడ్ చేయగలిగితే బాగుంటుంది. దొంగ కరెంట్ 13 శాతమేనని అంటున్నారు, ఇంకా ఎక్కువ శాతం ఉండి ఉండవచ్చని నేను అనుకుంటున్నాను. ఇది అరికట్టగలిగితే 13 X 70 = 910 కోట్లు మనకు ప్రతి సంవత్సరం అదనంగా ఆదాయం వస్తుంది. ఈ రోజు మనం అప్పులు తెస్తున్నాము, అప్పులు తప్పవు. అయితే ట్రాన్స్‌మిషన్ లాసెస్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ తగ్గించగలిగినట్లయితే, కనీసం ఒక శాతం తగ్గించగలిగినా మనకు అదనంగా ఆదాయం రూ.70 కోట్లు పెరుగుతుంది. ఆవిధంగా 10 శాతం తగ్గించుకోగలిగితే ఆరు నుండి ఏడు వందల కోట్ల రూపాయల ఆదాయం అదనంగా వస్తుంది. ఇది చేస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గే అవకాశం ఉంది. ఈ రెండు రకాల లాసెస్ తగ్గిస్తే వరల్డ్‌బ్యాంక్ చెప్పినా, ఎవరు చెప్పినా మనం రేట్లు పెంచవలసిన అవసరం రాదు, ఇంకెవరూ పెంచమని చెప్పవలసిన అవసరం కూడా రాదు. ఈరోజు సమర్థవంతంగా రన్‌చేసి నిజమైన కన్జ్యూమర్స్‌కు న్యాయంచేయాలనే సదుద్దేశ్యంతో ముందుకుపోతున్నాము. ఆ విషయం మీరు గమనించాలి. ఈరోజు ఏ సంస్థ ద్వారానైనా డబ్బు తెచ్చి ఆ డబ్బు ఖర్చుపెట్టి టెక్నికల్ లాసెస్ తగ్గించాలని అనుకుంటున్నాము.

మైసూరారెడ్డిగారు మాట్లాడారు. నేను పదేపదే చెప్పాను, ఈరోజు ఎక్కడ డబ్బులు తెచ్చినా టెక్నికల్ లాసెస్ తగ్గించటం కోసమే మేము తెస్తున్నామంటే, మీరు పదేపదే అడ్డుపడి వరల్డ్‌బ్యాంక్‌కు అమ్ముడుపోయామని కావాలని మాట్లాడుతున్నారు. వరల్డ్‌బ్యాంక్‌వద్ద డబ్బు తేవద్దంటున్నారు. మాకు దానిపై ఎటువంటి మోజు లేదు. ఈరోజు అవసరం కొద్దీ డబ్బుతెచ్చాము. మీకు ఏదైనా ఇన్‌ఫ్లుయెన్స్ ఉంటే, వేరే ఏజన్సీ ఏదైనా ఉంటే మీరు డబ్బులు ఇప్పించమని నేను అడిగితే దానికి మీరు బాధపడితే దానికి నేనేమి చేయగలను. నేనెందుకు అట్లా అన్నానని మీరంటున్నారు. నేను మీకు ఆఫర్ ఇచ్చాను. వరల్డ్‌బ్యాంక్ కాకుండా ప్రపంచం మొత్తంలో ఎవరైనా ఉంటే, లెండింగ్ ఇంకా బెటర్‌గా ఇస్తే, తక్కువ వడ్డీకి ఇస్తే తీసుకోవటానికి మేము సిద్ధంగా ఉన్నామని చెబుతూ వారిని ఆవిధంగా ఆర్గనైజ్ చేయమని కోరాను. రాష్ట్ర ప్రజల కోసం మైసూరారెడ్డిగారిని, కాంగ్రెస్ పార్టీని అడిగితే దానికి వారు బాధపడాల్సిన అవసరం లేదు. మీకు శక్తి ఉంటే, ఇన్‌ఫ్లుయెన్స్ ఉంటే చెప్పండి, లేకపోతే రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడకండని చెబుతున్నాను తప్ప మరొకటి కాదు. నేను ఈ ఉద్దేశ్యంతో చెప్పాను తప్ప మరొకటి కాదు.

ఈరోజు ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు కర్ణాటకలో 17% నుండి 42% పెరిగింది. మహారాష్ట్రలో 15% నుండి 32%, రాజస్థాన్‌లో 22% నుండి 43%, వెస్ట్‌బెంగాల్‌లో 18% నుండి 40% పెరిగింది. నేను ఈ విషయాలను చెబితే వేరే రాష్ట్రాలగురించి మాట్లాడవద్దని, ఒక్క ఆంధ్రరాష్ట్రం గురించే మాట్లాడమని అంటున్నారు. వారు మాత్రం ప్రపంచం మొత్తంగురించి మాట్లాడవచ్చుగాని అధికారపక్షం మాట్లాడితే మాత్రం ఆంధ్రరాష్ట్రం గురించే మాట్లాడాలి. మేము ఎప్పుడో ఏదోచేశాము, మా తాతల మీసాలు నేతుల త్రాగాయంటూ ఈరోజు మీరందరూ కథలు చెప్పే పరిస్థితికి వస్తే నేనేమి చేయలేను. గత చరిత్రను మీరు నెమరవేసుకోవటం తప్ప, గత వైభవాన్నిగురించి 24 గంటలూ మాట్లాడటం తప్ప మీరేమీచేయరు. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారు. అధికార వ్యామోహం ఎంత ఉందంటే రేపు ఎన్నికలు పెట్టండి, మరలా మేము చూసుకుంటామనే దాకా వచ్చారు. ఎక్కడ చూసినా మేన్‌డేట్ పెట్టండి, పోలింగ్ పెట్టండని చెబుతున్నారు. గత ఎన్నికల్లో మీరు ఊరూరా తిరుగుతూ ఉచితంగా కరెంట్ ఇస్తామని చెప్పారు, డబ్బులు కట్టవద్దని అన్నారు. కాని మిమ్మల్ని ప్రజలు నమ్మలేదు. ఎందుకు నమ్మలేదో ఒక్కసారి ఆలోచించండి. క్రెడిబిలిటి అనేది చాలా ముఖ్యం, మీకు క్రెడిబిలిటి అనేది లేదు. ఏమి చెబుతున్నారో నిలబడే పరిస్థితిలో మీరు లేరు. ఎన్నికల కోసం ఎన్ని వాగ్దానాలైనా చేస్తారు. ఈరోజు పంచాయితీ, మండల పరిషత్ మరియు జిల్లాపరిషత్‌ల ఎన్నికలు ఉన్నాయి. నేను ఎన్నికల కోసం ఆలోచించటంలేదు. రాష్ట్రాభివృద్ధిగురించి ఆలోచించాను, ధైర్యంగా నిర్ణయం తీసుకున్నాను, ఆ నిర్ణయంపై నిలబడ్డాను.

మ.12.20

ఈరోజు మీరంతా మొసలి కన్నీరు కారుస్తున్నారు, రేపు ఎన్నికలయ్యేంతవరకు మీరు ఈవిధంగా మొసలి కన్నీరు కారుస్తూనే వుంటారు. ప్రజలు మిమ్ములను నమ్మే పరిస్థితుల్లో లేరు. అందుకనే మీరు మూడు నెలలపాటు ఎజిటేషన్ చేసినా మీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే తప్ప ప్రజలు మీతో రాలేదంటే ఇప్పటికైనా మీకు కనువిప్పు కావలసిన అవసరం వుంది. కాని మీకు కనువిప్పు కలుగుతుందని నేను అనుకోవడం లేదు. ఈరోజు మేము రాష్ట్రం కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకున్నాము. నేను ఇదే విషయంపై రాష్ట్ర ప్రజానీకాన్ని కూడా కోరుతున్నాను. వంద యూనిట్లు, రెండు వందల యూనిట్లు, మూడు వందల యూనిట్లు వినియోగం చేసే వారు ఎవరైతే వున్నారో, వారికి తప్పకుండా జనవరిలో న్యాయం జరిగేలా చూస్తాం, దీనికి మీరు కూడా సహకరించమని కోరుతున్నాను. దీన్ని రాజకీయం చేయవద్దు, మీరు రాజకీయం చేస్తే అది మీకు లబ్ధి రాదు. మీరు ఎప్పుడైతే కేవలం ఎన్నికల కోసమో, రాజకీయ ప్రయోజనాలకోసం ప్రయత్నిస్తున్నారో, దాన్ని ప్రజలు అర్థం చేసుకునే పరిస్థితుల్లో వున్నారు. దయచేసి ఇప్పటికైనా మించిపోయింది లేదు, మాతో సహకరించమని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంతవరకు ప్రజాస్వామ్య ప్రభుత్వాల్లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎక్కడైనా సరే ఈవిధంగా కరెంటు ఛార్జీలను కట్టవద్దని, ట్యాక్సులు కట్టవద్దని పిలుపును ఇచ్చిన సందర్భాలున్నాయా అనిఅడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్ట్ మరియు కాంగ్రెస్ పార్టీలు తప్ప మరెక్కడా చేయలేదు. మీరు పరిపాలించే రాష్ట్రాల్లో అపోజిషన్ వాళ్లు కూడా ఇదేవిధంగా చేస్తే, మీరు ఏ ముఖం పెట్టుకుని ఆ పరిస్థితిని ఎదుర్కొంటారు? అది మీకు అవసరం లేదు, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్ర పాలసీ, మీకు జాతీయ సిద్ధాంతం లేదు, రాజకీయ ప్రయోజనాలు కావాలి, ఆ రాజకీయ ప్రయోజనాల కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా వున్నారు. అందుకే మిమ్ములను ప్రజలు నమ్మడం లేదు, విశ్వసించడం లేదు. అందుకనే మరొకసారి మిమ్ములను కోరుతున్నాను, డ్యూయల్ పాలసీ వద్దు, మీ మనస్సాక్షిగా పని చేయండి, అప్పుడు ప్రజలు నమ్ముతారు, మీరు ప్రజలను వంచించే ప్రయత్నం చేయవద్దు , ఆవిధంగా చేస్తే నమ్మరు. కర్ణాటక, ఆంధ్రలో ఎన్నికలు జరిగితే ఎఐసిసి ప్రెసిడెంట్ గారు కూడా ఒక మాట అన్నారు. కర్ణాటకలో గెలుస్తామనే అంతో ఇంతో హోప్ వున్నందువల్లే అక్కడ ఉచితంగా కరెంటు ఇస్తామనే హామీ ఇవ్వలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఓడిపోతామనే డెస్పరేట్ మూడ్‌లో వున్నందు వల్లే ఉచితంగా కరెంటు ఇస్తామని, డబ్బులు కట్టవద్దని ప్రజలకు చెప్పారు. అయినా మిమ్ములను ప్రజలు నమ్మలేదు. మీ పరిస్థితి చూస్తుంటే, అయిదు సంవత్సరాల తర్వాత ప్రజలు మీకు అధికారం ఇస్తున్నట్లు, వ్యవసాయానికి ఉచితంగా కరెంటు ఇస్తామని ఇప్పటినుంచే మాట్లాడుతుంటే, ప్రజలు మిమ్ములను నమ్ముతారా? అని అడుగుతున్నాను. గతంలో అధికారంలో వున్నపుడు పంటలను ఎండబెట్టిన మీరు, అయిదు సంవత్సరాల తర్వాత అధికారంలోకి వస్తే వ్యవసాయానికి ఉచితంగా కరెంటు ఇస్తామని, కరెంటు ఛార్జెస్ తగ్గిస్తామంటే ప్రజలు నమ్మరని తెలియజేసుకుంటున్నాను. అందుకనే ఒక పేపర్లో వ్రాశారు, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయకండి, ఆర్‌టిసి బస్సులను తగలబెట్టకండని కోరారు. అయిదు సంవత్సరాల తర్వాత ప్రజలు మీకు నిజంగా అధికారం యిస్తారని మీరనుకుంటుంటే, ఇపుడు ఏ ఛార్జెస్ అయితే కట్టారో, ఆ మొత్తం డబ్బులను తిరిగి ఇస్తామని మీరు హామీ ఇవ్వండి, అప్పటికీ కూడా ప్రజలు మీకు ఓట్లు వేస్తే, తర్వాత విషయం ఆలోచిద్దామని తెలియజేసుకుంటున్నాను. వాస్తవాలను దృష్టిలో పెట్టుకోకుండా మాట్లాడుతున్నారు, మీద్వారా మైసూరారెడ్డిగారిని అడుగుతున్నాను, ఎన్ని రోజులు ఈ సబ్జెక్టును కొనసాగిస్తారు? ప్రజాస్వామ్యంపై మీకు నమ్మకం వుంటే ఇంతటితో ఆపు చేయండి. ఇది ఒక చట్టసభ, ఇక్కడ అనేక సమస్యల గురించి చర్చిస్తున్నాం, కొన్ని నిర్ణయాలు తీసుకుంటున్నాం, ఆ సందర్భంలో మీరు వ్యతిరేకిస్తున్నారు, ప్రొటెస్ట్ చేశారు, వాకౌట్ చేశారు. ఈవిధంగా చేస్తూ, సభలోకి వచ్చి పదేపదే అదే సబ్జెక్టుపై మాట్లాడుతూ, రోల్ బ్యాక్ కావాలంటూ ఏవిధంగా మాట్లాడుతున్నారో మీరే అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఈ చట్టసభలో చర్చించడానికి వేరే విషయాలేమీ లేవా అని మిమ్ములను అడుగుతున్నాను. ఇప్పటికే సభ మొదలై 18రోజులు అయింది, ఇంకా పది రోజులుంది. చాలా విషయాలపై చర్చించవలసివుంది, చాలా డిమాండ్స్ వున్నాయి. కనీసం ఒక్క మంచి సూచనైనా మీరు ఇస్తారని నేను ఎంతో ఆశించాను, కాని మీరు ఎటువంటి సూచనలు ఇవ్వకుండా పూర్తిగా సభను అడ్డుకునే ప్రయత్నం చేస్తుంటే, దాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలియజేసుకుంటున్నాను. ప్రజాకోర్టులకు పోదామన్నారు. నేను కూడా అదే చెప్పాను, ప్రజల వద్దకు పోదాం, మీరు చెప్పండి, నేనూ చెబుతాను, ఎవరిని

నమ్మితే వాళ్లను సమర్థిస్తారు, వాళ్లకే ఓట్లు వేస్తారు, నమ్మకుంటే సమర్థించరు, ఓట్లు వేయరు. దయచేసి విధ్వంసం సృష్టించకండి, పొలిటికల్ వాయిలెన్స్‌ను క్రియేట్ చేయకండి. ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేని వ్యక్తి ప్రజా విధ్వంసానికి, రాజకీయ విధ్వంసానికి, అదేమాదిరిగా పొలిటికల్ వాయిలెన్స్‌ను క్రియేట్ చేస్తున్నారు. ప్రజాస్వామ్యం మీద నమ్మకముంటే, ప్రజల వద్దకు పోదాం, మీరు చెప్పేది మీరు చెప్పండి, మేము చెప్పేది మేము చెబుతాం, తర్వాత ప్రజలే నిర్ణయిస్తారు. ప్రజల నిర్ణయము నాకు శిరోధార్యం . మాపార్టీగాని, ప్రభుత్వం గాని ఆవిధంగానే వ్యవహరిస్తుంది. దయచేసి ఇప్పటికైనా కోఆపరేట్ చేయండి, చాలా సమయం పోయింది, చాలా డిమాండ్స్ వున్నాయి, వ్యక్తిగత దూషణకు ఫుల్‌స్టాప్ పెట్టి సబ్జెక్టుకు రావలసిందిగా కోరుతున్నాను.

డా.ఎం .వి.మైసూరారెడ్డిః- అధ్యక్షా, మాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి

మేడమ్ స్పీకర్:- Now let us go for 304. మైసూరారెడ్డిగారూ, 1.30 వరకు ఇదే సబ్జెక్టా? మీరు క్లారిఫికేషన్స్ అడిగారు, ప్రభుత్వం కూడా రిప్లై ఇచ్చింది, No more clarifications, I won't allow anybody. దయచేసి కూర్చోండి.

డా.ఎం .వి .మైసూరారెడ్డి:- అధ్యక్షా, మీద్వారా నన్ను ముఖ్యమంత్రిగారు ప్రశ్నించారు.

మేడమ్ స్పీకర్:- మీరు ఆల్‌రెడీ క్లారిఫికేషన్స్ అడిగారు, ప్రభుత్వం నుంచి రిప్లై వచ్చింది, ఇంకేమీ అడుగుతారండీ .

Dr. M.V. MYSOORA REDDY: I did not ask any clarifications. మీరు ముఖ్యమంత్రిగారి ప్రసంగం ఫాలో అయ్యారో లేదో నాకు తెలియదు గాని వారు నన్ను ప్రశ్నించారు. సమాధానం చెప్పాలి, నాకు మైకు ఇవ్వండి, నేను సబ్జెక్టులోకి వెళ్లడం లేదు,హౌస్ ప్రొసిజర్ లోనే వున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, ఈ సబ్జెక్టు మీద చాలా విపులంగా చెప్పారు, ప్రతి అక్షరానికి, ప్రతి మాటకు గవర్నమెంట్ ఈ హౌస్‌లో సమాధానం చెప్పడం జరిగింది, ఫర్‌దర్‌గా చెప్పేదేమీ లేదు, నెక్స్ట్ బిజినెస్‌లోకి వెళ్లాలని కోరుతున్నాను.

డా .ఎం .వి .మైసూరారెడ్డి:- అధ్యక్షా, మీరు విన్నారో లేదో తెలియదు కాని ముఖ్యమంత్రిగారు నన్ను ఒక ప్రశ్న అడిగారు, కావాలంటే రికార్డు చూడండి. రికార్డు చూసిన తర్వాత ఆయన నన్ను ప్రశ్నించలేదంటే నేను మాట్లాడకుండా కూర్చుంటాను. ప్రభుత్వం మాకు ఈరోజు ప్రపంచబ్యాంకు రికార్డులు ఇచ్చింది. మేము స్టడీ చేయాలి, వారేమో కాంగ్రెస్ పార్టీని విమర్శించారు. విద్యుచ్ఛక్తి ధరల గురించి మాట్లాడారు, ఎందుకు రీఫార్మ్స్ తీసుకురావలసి వచ్చిందో చెప్పారు, దానిమీద క్లారిఫికేషన్ అడగాలి. ఆయన పది సబ్జెక్టుల గురించి 15 నిమిషాల్లో మాట్లాడారు, ప్రతిపక్షంలో వున్న మాకు కూడా మీరు సమయం కేటాయించాలి. మీరు ఇది తప్ప మరేదీ డిస్కస్ చేయరా అని అన్నారు. సమయం కేటాయించండి, డిస్కస్ చేద్దాం . ముఖ్యమంత్రిగారు హౌస్ లీడర్‌గా వుండి, పేపర్స్‌ను టేబుల్ మీద పెట్టిన తర్వాత కూడా పవర్ మీద 20 నిమిషాలు మాట్లాడారు గాని వరల్డ్ బ్యాంకు మీద మాట్లాడలేదు. మేము పవర్ మీద మాట్లాడకూడదని అంటున్నారు, రూలింగ్ పార్టీ తిడుతుంటే హౌస్‌లో కాంగ్రెస్ పార్టీ ఊరకే కూర్చుని వుందని బయట ప్రజలు అనుకోవాలనా? ఏ విషయాలపైన అయినా చర్చించడానికి మేము సంసిద్ధంగా వున్నాం, వెనక్కి పోయేదే లేదు, ప్రపంచ బ్యాంకు మీద గాని, పవర్ సెక్టార్ రీఫార్మ్స్ మీద గాని చర్చించడానికి మేము వెనక్కి పోవడం లేదు. ముఖ్యమంత్రిగారు ఓనమాల దగ్గర నుంచి అః వరకు చెబుతుంటే మేము వింటూ కూర్చోవలసిందేనా? ముఖ్యమంత్రిగారిని ఎలౌ చేసిన తర్వాత, ఆయన రూల్స్ డీవియేట్ చేసి హౌస్‌లో పెట్టిన పేపర్స్ మీద మాట్లాడకుండా, పవర్ రీఫార్మ్స్ మీద మాట్లాడారు.
మ.12.30

ముఖ్యమంత్రిగారు పవర్ రిఫార్మ్స్ మీద మాట్లాడారు. అన్ని సబ్జక్ట్సు మాట్లాడారు. మేము ఒక పాయింట్ చెబుతామంటే ఒక నిమిషం సమయం ఇవ్వరు. దీనిని చర్చకు పెట్టండి. మేము చర్చిస్తాము. ప్రపంచబ్యాంకు వైస్ ప్రెసిడెంట్ రిజైన్ చేస్తూ, ఏమన్నారో గుర్తు పెట్టుకోండి. పేపర్లలో కూడా వచ్చాయి. దక్షిణేషియా దేశాలు ఈ స్థితికి రావడానికి కారణం మేమే అన్నట్టు పత్రికలలో వచ్చింది. ఇటువంటి పాప పంకిలమైనది పత్రికలలో వచ్చింది. దీని గురించి చర్చకు పెట్టండి, డిస్కస్ చేద్దాము.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ఈ సబ్జక్టు మీద చాలా రోజులు మాట్లాడడం జరిగింది. వారు క్లారిఫికేషన్ అడిగారు. గవర్నమెంట్ దానికి కూడా సమాధానం చెప్పింది. ఫర్దర్‌గా ఇది ప్రొలాంగ్ చేయడం మంచిది కాదు. ప్రతి అక్షరానికి సమాధానం చెప్పడం జరిగింది. ఇంకా చాలా బిజినెస్ ఉంది. 304కు వెళ్లవలసిందిగా కోరుతున్నాను. .......

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః అయామ్ నాట్ అలౌంగ్ ఎనీబడి. రాజశేఖర్ రెడ్డిగారు మీరు అడిగిన అన్నిటికి రిప్లై ఇచ్చారు కదండి. ఇప్పటికే 12.30 గంటలు అవుతోంది. మీకు ఎప్పుడు కావాలంటే అప్పుడు అవకాశం ఇచ్చాను. మీరు క్లారిఫికేషన్ అడిగారు. సమాధానం చెప్పారు. ఇంకా వేరే బిజినెస్ వద్దా?

(అంతరాయం)

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ఈ విధంగా మంచిది కాదు. ఐ మూవ్ వన్ మోషన్. ఈ విధంగా సబ్జక్ట్ ఎండ్ లేకుండా కంటిన్యూ అవుతున్నప్పుడు 289 క్రింద మోషన్ మూవ్ చేసే హక్కు ఉంది. ఫర్దర్‌గా కంటిన్యూ చేయడం మంచిది కాదు. సభ్యులు చాలా విపులంగా మాట్లాడారు. అలాగే చాలా విపులంగా సమాధానం చెప్పారు. వేరే సబ్జక్టుకు వెళ్లకుండా ఉండాలనే ఆలోచనతో ప్రధాన ప్రతిపక్షం ఈ విధంగా చేస్తుంది. 289 క్రింద మోషన్ మూవ్ చేస్తున్నాను. Therefore, I am moving a motion for the closure of the debate.

Madam, Rule-289, says :

At any time after a motion has been made any Member may move " that the question be now put " and unless it appears to the Speaker that the motion is an abuse of these rules or an infringement of the right of reasonable debate, the Speaker shall then put the motion " That the question be now put ".

(2) Where the motion " that the question be now put " has been carried the question or questions consequent thereon shall be put forthwith without further debate :

Provided that the Speaker may allow a Member any right of reply which he may have under these rules.

Madam, I therefore, move a motion under Rule-289 so that it can be put before the House for voting.

Madam Speaker, with your permission, I beg to move :

" That the discussion under Rule 304 regarding the statement made by the World Bank President on Power Reforms be closed ."

( Interruptions)

MADAM SPEAKER : Motion moved.

Dr. M.V. MYSOORA REDDY: Madam, under the same Rule, I am asking the Hon'ble Chair a clarification. తెలుగు దేశం పార్టీకి మెజారిటీ ఉంది కాబట్టి ఆ రూల్‌ను మిస్‌యూజ్ చేస్తే, ఎలా అయినా పాస్ అవుతుందని సభ్యుల నోరు నొక్కడం కాదా అని అడుగుతున్నాను. అందుకే ఈ ప్రభుత్వానికి జవాబుదారీ తనం లేదు. మెజారిటీతో ఈ అంశాన్ని బుల్డోజ్ చేయాలని చూస్తున్నారు.

SRI Y. RAMAKRISHNUDU : Madam, I have already put the motion before the House. Let it be taken up for voting. మైసూరా రెడ్డిగారికి, రాజశేఖర్ రెడ్డిగారికి ఉండే హక్కులు ఈ హౌస్‌లో ఉన్న సభ్యులకు లేవా? 294 మంది హక్కులు కాపాడాలి. మెంబర్స్ వారి నియోజక వర్గాల గురించి, డిమాండ్స్ గురించి, బిల్స్ పైన అప్రాప్రియేషన్ బిల్ మీద మాట్లాడాలి. ఒక్క మైసూరా రెడ్డిగారికే కాదు హక్కులు . అందరి హక్కులు కాపాడడానికి ఈ మోషన్ ఉద్దేశించబడింది. If they want voting, I have no objection. Let us go for voting. ప్లీజ్ కూర్చోండి. వోటింగ్ పెడదాము. కావాలంటే డివిజిన్ పెట్టండి. మాకభ్యంతరం లేదు.

మేడమ్ స్పీకర్ః డివిజన్ కావాలంటే పెడతాను. నాకు అభ్యంతరం లేదు. ఆల్‌రెడీ మోషన్ మూవ్డ్.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిఃఅధ్యక్షా, 289 తరువాత 290 రూల్ కూడా చదవండి. Madam Seaker, it says :

" Whenever the debate on any motion in connection with a Bill or any other motion becomes unduly protracted, the Speaker may, after taking the sense of the House, fix a time limite for the conclusion on any stage or all stages of the Bill or the motion as the case may be."

అధ్యక్షా ముఖ్యమంత్రిగారు 15,20 నిమిషాలు ఊక దంపుడు దంచారు. దంచిన తరువాత ఇది ఎందుకు వచ్చింది? విచారణకు ఎందుకు రాలేదని అడుగుతున్నాను. కేవలం

(అంతరాయం)

SRI Y. RAMAKRISHNUDU : Madam Speaker, I strongly object to it. Because, I have already moved a motion on that and the Member has no right to ask for clarification, provided the Speaker permits. But the Chair has not permitted him to ask for any clarifiction opposing the motion moved by me.

MADAM SPEAKER : Now, I will put the motion to vote. The Question is :

" That the discussion under Rule 304 regarding the statment made by the World Bank President on Power Reforms be closed."

(Pause)

The Motion was adopted and the discussion was closed.

శ్రీ పి.గోవర్ధన్ రెడ్డిః దిస్ ఈజ్ నాట్ కరెక్ట్ .

శ్రీ డి.నాగేందర్ః ప్రొటెస్ట్ చేస్తాము. అది కూడా చేయవద్దా. వి వాంట్ టు ప్రొటెస్ట్.

మేడమ్ స్పీకర్ః అదే ముందు చేయవచ్చు కదా. మోషన్ మూవ్ చేయరు కదా.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః వి వాంట్ టు ప్రొటెస్ట్. ఈ హౌస్‌లో మైకు కావాలంటే చాలా కష్టపడవలసి వస్తుంది. మేడమ్, 290 క్రింద మమ్ములను ప్రొటెక్ట్ చేయడానికి మీకు పూర్తిగా అవకాశాలున్నాయి. మీరు మా రెస్క్యూకు రావడం లేదు.ఇంతకు ముందు 20, 25 నిమిషాల క్రితం ముఖ్యమంత్రిగారు చెప్పినదే చర్విత చరణంగా చెప్పి, మేము మాట్లాడిందే మాట్లాడుతాము, మా ఇష్టం వచ్చింది చెబుతాము ఈహౌస్‌లో మాకు మెజారిటీ ఉంది. అంటే ఎలా? అవతల వారి గొంతును పూర్తిగా నొక్కుతామంటే, చాలా తప్పు. ప్రజాస్వామ్యంలో ఇలా జరుగకూడదు. మా సభ్యులు ఇంతకుముందు చెప్పడం జరిగింది. ఈ రోజు ఇన్ని డాక్యుమెంట్సు పెట్టారు. దీని మీద డిస్కషన్ జరగవలసిన అవసరం ఉంది. డిస్కషన్‌కు అవకాశం ఇవ్వాలంటే, ఇవ్వరు. కరెంటు సమస్యలేనా, ఇంకా వేరే సమస్యలు లేవా అంటారు. వేరే సమస్యలున్నాయి. కరెంటు సమస్య ముఖ్యమైన సమస్య. దీని మీద తప్పనిసరిగా గట్టిగా మాట్లాడవలసిన అవసరం ఉంటే, మా మాటలు వినకుండా, మా గొంతులు నొక్కుతుంటే ఎలా? మా గొంతులు నొక్కి హౌస్‌ను జరిపిస్తాము, మెజారిటీ ఉంది. మా ఇష్టం వచ్చినట్లు జరుపుతామంటే ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదు. ఆలోచన చేయండి. మీరెలా జరిపిస్తారో చూస్తామయ్యా .

(అంతరాయం)

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Madam Speaker, I am on a Point of Order.

MADAM SPEAKER : What is your Point of Order ?

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Madam, under the Rule-289, once the motion is moved and the House has given expression to it, re-raising the same point has never been done previously. One is not supposed to do that. That is my point of order. Madam, he ( Dr. Y.S. Rajasekhar Reddy) is misusing the mike. This exercise can not be done. Any Member, including the Leader of the Opposition is not supposed to do that. His mike should be removed, disconnected and he may also be warned. He has to behave like a Parlamentarian. Madam, rules are there to govern all of us. We should have a civilized debate but not an uncivilised debate. we are being governed by the Rules of the House and the Constitution of India and the laws of the land. My submission is, this should also apply to the Leader of the Opposition. But he does not have a filibustering right or a right that can be

misused. Madam, if any Member wants to make a protest, we welcome it but it should only be exercised under the rules. But it can not be done after the Closure Motion.

(Interruptions)

మేడమ్ స్పీకర్‌: రాజశేఖర్ రెడ్డిగారు మోషన్ మూవ్ చేయడం, ఓటింగ్ కూడా అయిపోయింది. రాజశేఖర్ రెడ్డిగారు కూర్చోండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: అయామ్ టాకింగ్ అబౌట్ రూల్ 290. నేను రూల్ గురించి మాట్లాడితే, ఆ రూల్ విని దాని మీద ప్రాపర్‌గా జడ్జిమెంట్ ఇచ్చే బాధ్యత మీది. గౌరవ సభ్యులు అశోక్‌గారు మాట్లాడుతారు, నా మైక్ కట్ చేయాలంట, నా మైక్ డిస్‌కనెక్ట్ చేయాలంట, నేను మనిషినే కాదట. ఏమిటి రాజుగారు మీకొక్కరికే రూల్ తెలుసు, ఇంకొకరికి తెలియదు. మీ ఒక్కరికే హౌస్‌లో మెజారిటీ ఉంది. కాబట్టి మీ అందరి గొంతులు నొక్కుతామంటే ఏలా? ఇది పద్ధతి కాదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం మాట్లాడడానికి ఎప్పుడూ అవకాశం ఉంటుంది. ప్రభుత్వానికి జవాబు చెప్పవలసిన అవసరం ఉంటుంది. ప్రజాస్వామ్యంలో లీడర్ ఆఫ్ ది హౌస్ ముఖ్యమంత్రిగారంటే .... he should behave as a real leader of the House but should not behave as a leader of the Telugu Desam Party here. దయచేసి ఆలోచించాలి. ఇది పద్ధతి కానేకాదు. బుస్సీ దొరగారు మాట్లాడినట్లు అశోక్‌గారు మాట్లాడడం చాలా తప్పు. మేము మాట్లాడేది ప్రజల సమస్యల గురించి. ఈ ప్రజల సమస్య గురించి ఆలోచించండి. ఇది ప్రజా సమస్య. మొత్తం ఆంధ్ర రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తుంది. ఎన్ని రకాల ఇబ్బందులు వచ్చినా, ఈ సమస్య గురించి మాట్లాడవలసి వస్తుంది. ఇది మా గొంతుక కాదు, ప్రజల గొంతుక ఇది. ఇక్కడ మా గొంతులు నొక్కితే, ప్రజల గొంతులు నొక్కినట్లు అవుతుంది. దయచేసి ఆలోచించండి. మా తొంబై ఎనిమిది మందిమి లెక్కలోని వాళ్లం కాదు, కాని, రాష్ట్ర ప్రజల గురించి ఆలోచించండి. ముఖ్యమంత్రిగారు ప్రజాకోర్టు అన్నారు. ఆ కోర్టు గురించి మరల మాట్లాడరు. ఆ విధంగా ఓట్ . .....

(అంతరాయం)

మేడమ్ స్పీకర్‌: మీరు చెప్పవలసింది చెప్పారు. మీకు అవకాశం ఇచ్చానండి.

శ్రీ వై.రామకృష్ణుడు: రాజశేఖర్ రెడ్డిగారు పార్లమెంట్‌లో కూడా మెంబర్‌గా ఉన్నారు. మా అందరి కంటే సీనియర్. పార్లమెంట్‌లో కూడా అనుభవం ఉన్న వ్యక్తి ఈ రోజున మాట్లాడడం జరిగింది. ఈ సంధర్భంగా మనవి చేస్తున్నాను. రూల్ 289 క్రింద క్లోజర్ మోషన్ మూవ్ చేశాను. ఒకసారి క్లోజ్ చేసిన తరువాత మరల దానిని ఓపెన్ చేయడం మంచి పద్ధతి కాదు. రాజశేఖర్ రెడ్డిగారు అనుభవం ఉన్నవారు, ఈ సబ్జక్ట్ క్లోజ్ చేసి, వేరే సబ్జక్ట్ లోకి వెళితే బాగుంటుంది. దాని గురించి చర్చ జరిగింది. ఇంకా చర్చించవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: ఈ హౌస్‌లో మేము ప్రొటెస్ట్ తెలుపుతామంటే కూడా మాకు అవకాశం ఇవ్వడం లేదు. అధ్యక్షా, మీరే చెప్పండి. మాకు ప్రొటెస్ట్‌కు కూడా అవకాశం ఇవ్వరా? మేము చేయం, మీ ఇష్టం, మాట్లాడండి, మాట్లాడకపొండి, మేము క్లోజ్ చేస్తాము.ఈ ఇష్యూ మా ఇష్యూ కానేకాదు. ఇది పూర్తిగా ప్రజల ఇష్యూ. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ చెప్పారు, ప్రజాకోర్టుకు వెళదామన్నారు. ప్రజాకోర్టుకు వెళ్లడానికి మేము సిద్ధంగా ఉన్నాము. రిఫరెండమో, ప్రజల అభిప్రాయమో, ఏ విధంగా జవాబు

రావడం లేదు. ముఖ్యమంత్రిగారు హౌస్‌లో లేరు. ఇది ఉత్తరకుమారుని ప్రగల్భాలంటారా? ఏమంటారు? చెప్పండి. అధ్యక్షా, మమ్ములను అభిమన్యుడితో పోల్చిన తరువాత ముఖ్యమంత్రిగారిని దుర్యోధనుడితో మేము పోలిస్తే, చాలా బాధ పడ్డ..........

(అంతరాయం)

మేడమ్ స్పీకర్‌: ఏమి చెబుతారండీ.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: ఒకసారి గమనించండి. వారు మిత్రపక్షమైన బిజెపి కూడా, వారు రెండు సంవత్సరాల క్రితం వంద తప్పులు పూర్తి చేశారు. శిశుపాలుడికి తక్కువ లేదన్నారు. మిత్రపక్షమైన బిజెపి పూర్తి మద్దతు ఇచ్చింది. ఈ రోజు బిజెపి కూడా అడుగుతోంది, పెంచిన రేట్లను తగ్గించండి, ప్రజలు భరించలేరని. రాష్ట్ర ముఖ్యమంత్రికి మోరల్ రైట్ ఉంది? పెంచిన ధరలను తగ్గించడానికి. ఇది ప్రజా సమస్య, ఆఖరి వరకు పోరాడడానికి అవసరం ఉంది. మేము అభిమన్యులం, ఒప్పుకుంటాము. ఇబ్బంది లేదు. ఈ సమస్య గురించి మాట్లాడుతుంటే, మా గొంతులు నొక్కుతున్నారు. మా తొంబై నాలుగు మందివి కావు, ఆంధ్ర రాష్ట్ర ప్రజల యొక్క గొంతులు నొక్కుతున్నారు. ఎన్ని రకాల ఇబ్బందులు వచ్చినా పోరాడుతాము. మరొకటి కానే కాదు.

మేడమ్ స్పీకర్‌: క్లోజ్ చేయండి. అందరూ రూల్స్ బుక్స్ పట్టుకుంటున్నారు. క్లోజ్ చేయండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతూ మమ్ములను కోట్ చేశారు. ఇంతకు ముందు వారి విషయంలో చార్జిషీట్ పెట్టామని మాట్లాడారు. రాజశేఖర్ రెడ్డిగారు కూడా వారికి ఒక సజెషన్ ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు పర్సనల్‌గా తెలుసు, కాబట్టి బాగా మంచి కార్యక్రమాలు చేయగలుగుతారు కాబట్టి యంగ్ అండ్ ఎనర్జిటిక్ కాబట్టి నాలుగు సంవత్సరాలు చేయగలుగుతారు కాబట్టి ఏమైనా చర్యలు తీసుకోండి, మంచి చర్యలు తీసుకోండి సారా నిషేధం ఎత్తి వేస్తున్నారు, మంచి పని చేస్తున్నారు. అదే రకంగా మిగతావి రు.2లు, రు.3లు చేస్తున్నారు. పర్సనల్ టాక్‌లో చెప్పారు. కాబట్టి ఇంతకుముందు ఏమి చేశారనే విషయాల అభ్యంతరం కాకుండా, తరువాత కలిసి పోటీ చేశాము. మాకు ప్రజలు మాన్‌డేట్ ఇచ్చారు.ఇప్పుడు దీనిని గుర్తు చేయవలసిన అవసరం వారికి లేదు. అంతకు ముందు చంద్రబాబునాయుడు గారికి పర్సనల్‌గా ఏమి గుర్తు చేశారో దానిని గుర్తు చేయవలసిన పరిస్థితి వచ్చింది. మనకొక సామెత ఉంది. ఒక ముసలతను ఊరికి వెళుతూ చుట్ట కాల్చుకోవడం కోసం, గాలి వస్తుందని ఒక వైపుకు తిరిగి చుట్ట ముట్టించుకొని మరల వెనుకకు తిరిగి వాళ్ల ఊరికే వస్తాడు. మరల మనఊరొచ్చింది కదా అని మొదటికి వెళ్లడం జరిగింది. ఆ రకంగా అక్కడికి వెళ్లినా తిరిగి ఇక్కడికే వచ్చే పద్ధతి. ఇది సరైంది కాదని చెబుతున్నాను.

మ.12.50

కాబట్టి ఇప్పుడయినా సరే డాక్యుమెంట్స్ కావాలంటే పెట్టారు. దీని మీద చదువుకుని మళ్లీ వద్దాము. మిగతా డిస్కషన్‌కు ఇప్పుడు పోదాము. చాలా విషయాలు డిస్కస్ చెయ్యవలసినవి ఉన్నాయి. స్పీకర్ గారు వెంటనే ఆ సబ్జెక్ట్ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

Dr. Y.S. RAJASEKHARA REDDY: Madam, I Want to set the record straight. నా పేరు వారు ప్రస్తావించారు. కనుక నేను చెప్పాలి.

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారితో నేను అన్నానని వారు అంటున్నారు. ' రు 2 కిలో బియ్యం, రు. 3.50 చేశారు సంతోషం, మద్యపాన నిషేధం ఎత్తివేశారు, చాలా సంతోషం' అని నేను అన్నట్లు చెప్పడం బాగా లేదు. మేము ఏదయినా పర్సనల్ టాక్స్‌లో మాట్లాడి ఉంటే, దానిని ఈ విధంగా మాట్లాడారు అని ట్విస్ట్ చేసి, ముఖ్యమంత్రిగారికి అనుకూలంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదు. ఒక పెద్ద మనిషి చేయవలసిన పని కాదు. ఆ రోజుకీ, ఈ రోజుకీ ప్రభుత్వ పరంగా ఎప్పుడయినా సరే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవలసిన బాధ్యత వారికి ఉంది. రు. 2 కిలో బియ్యం, రు. 3.50 చేసినా, మద్యపాన నిషేధం తీసేసినా, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తీసేసిన ఘనత వారిదే.

మేడమ్ స్పీకర్: కూర్చోండి రాజశేఖర రెడ్డిగారు, నర్సింహులు గారూ మాట్లాడండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: నా గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే బాగుంటుందా? ఇదేం బాగా లేదు.

(అంతరాయం!)

నా గురించి మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. మధ్యలో వస్తారు. చాలా ఇబ్బందిగా ఉందమ్మా మీతో.

మేడమ్ స్పీకర్: రాజశేఖర రెడ్డి గారూ, మీరు బిజెపి గురించి మాట్లాడారు. వారు మీ గురించి మాట్లాడారు. ఈ చర్చ ఇట్లా అయితే టైం అయిపోతుంది. మీకు ఎంత టైం కావాలి? రికార్డు తియ్యండి మీరు ఎంత టైం తీసుకుంటున్నారో?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: నా గురించి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవలసిన అవసరం నాకు ఉంటుంది.

మేడమ్ స్పీకర్: చెప్పండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: పర్సనల్ టాక్స్‌లో నేను ఖచ్చితంగా చెప్పాను. మీరు రెండు రూపాయల కిలో బియ్యాన్ని రు. 3.50 చెయ్యడం తప్పు అని చెప్పడం జరిగింది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని వమ్ము చేశారు అని చెప్పడం జరిగింది. మద్యపాన నిషేధాన్ని కొనసాగిస్తామని చెప్పి, తీసివేయడం చాలా తప్పని అన్నాను. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని వమ్ము చేసి, చాలా గొప్ప పని చేశారని కితాబులు ఇచ్చే ఖర్మ మాకు పట్టలేదు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఒక విషయం రిమైండ్ చెయ్యదలుచుకున్నాను. ఒకసారి హవుస్ వాయిస్ వోటుతో కానీ, డివిజన్‌తో కానీ వోటింగ్ పెట్టి, మోషన్ మూవ్ చేసి, పాస్ అయిన తరువాత దానిని ఆపివేయడం పద్ధతి. ఆ తరువాత దానిపై చర్చకు అంగీకరించరాదు. ఎవరయినా సరే రూల్స్‌కి కన్‌ఫైన్ కావాలి.

మేడమ్ స్పీకర్: ఎవరూ కూడా కావడం లేదు. నర్సింహయ్యగారూ మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య: మేడమ్, నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను. తమరి మాటకు బైండింగ్ కావడం వల్లనే ఇక్కడ ఉన్నాము. పేదవారు, కూలీవారు బిల్లులు కట్టలేము అంటే కాల్చివేసినట్లు, ఈ విధంగా అసెంబ్లీలో పేదల సమస్యల గురించి మాట్లాడుతుంటే వినే ఓపిక లేకపోతే ఏమనాలి? ఈ విధంగా రూల్ 289 అడ్డం పెట్టుకుని మా గొంతు నొక్కేస్తామంటే న్యాయం

కాదు.  పారదర్శకత అంటున్నారు.  దీని కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.  ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాలలో అనేక విషయాలు చెప్పారు.  కానీ వాస్తవాలు చెప్పకపోతే ఎట్లా?

మేడమ్ స్పీకర్ః  ప్రొటెస్ట్ అంటూ ఈ రకంగా మాట్లాడితే ఎట్లా?  కూర్చోండి.  304 తీసుకుంటున్నాను.

## 2.  రాష్ట్రంలో టూరిజం అభివృద్ధిని గురించి.

శ్రీ శీతంశెట్టి  వెంకటేశ్వర రావుః  అధ్యక్షా,  మన రాష్ట్రంలో పుణ్యక్షేత్రాలు, మంచి నదీ తీరాలు, సముద్ర తీరాలు, చక్కటి ప్రకృతి సౌందర్య ప్రదేశాలు చాలా ఉన్నాయి.  గోదావరి, కృష్ణా తీర ప్రాంతాలు ఉన్నాయి. వీటి వద్ద టూరిజంను అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా  రు. 650 కోట్లతో మెగాస్టార్ ప్రాజెక్టులను ఏర్పాటు చెయ్యడానికి మంత్రిగారు ప్రపోజ్ చేస్తున్నారు.  అది కూడా రూపకల్పన చేసి, టూరిజంను డెవలప్ చేస్తే, ఉపయోగిస్తుందని నా అభిప్రాయం . 1998 సంవత్సర ప్రాంతంలో  పర్యాటక కేంద్రాల విధానాన్ని ప్రకటించారు. ఆ విధంగా చేస్తే, పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చెయ్యడం జరిగిందని తెలియచేస్తున్నారు.

మేడమ్ స్పీకర్ః  వెంకటేశ్వర రావుగారు, మీరు మాట్లాడాలి, సిపిఎం మెంబర్ మాట్లాడాలి, తరువాత కాంగ్రెస్ వారు మాట్లాడాలి.  మంత్రిగారు సమాధానం చెప్పాలి.  కనుక 5 నిమిషాలలో ముగించండి.

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వర రావుః  అట్లాగే. హైదరాబాదు – చుట్టుప్రక్కల ప్రాంతాలు, తిరుపతి– చుట్టుప్రక్కల ప్రాంతాలు, విశాఖపట్నం– చుట్టుప్రక్కల ప్రాంతాలు, నాగార్జునసాగర్– చుట్టుప్రక్కల ప్రాంతాలు, వరంగల్– చుట్టుప్రక్కల ప్రాంతాలు అభివృద్ధి చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నారు.  అదే విధంగా ప్రతి జిల్లాలో కొన్ని పుణ్య క్షేత్రాలు ఉన్నాయి. వాటిని కూడా అభివృద్ధి చెయ్యాలి.

( శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి వద్ద పిచిక లంకను అభివృద్ధి చేసే అవసరం ఉంది. విజయవాడలో భవానీ ద్వీపాన్ని ప్రతిపాదించారు కానీ ఇంకా అభివృద్ధికి నోచుకోలేదు. అమలు చెయ్యాలి. అన్నవరం,యాదగిరి గుట్ట, వేములవాడ, ఇంకా అనేక పుణ్య క్షేత్రాలున్నాయి. అక్కడ టూరిజం హోటల్స్‌ను, విశ్రాంతి భవనాలను ఏర్పాటు చెయ్యాలి. ప్రయాణీకులకు మంచి సౌకర్యాలను కల్పించాలి. నాగార్జునసాగర్‌కు నేను గతంలో ఒకసారి వెడితే, విశ్రాంతి భవనంలో బూజు పట్టి, అపరిశుభ్రంగా, మరకలతో ఉంది. అడిగినా పట్టించుకునే నాధుడు లేడు. కమిటీతో వెడితే, వారి బోటును తెమ్మంటే, కృష్ణా ఒడ్డుకి వెళ్లినప్పుడు అడిగితే, అరగంట అయినా రాకుండా కమిటీ వారిని ఇబ్బంది పెట్టడం జరిగింది. హార్సిలీ హిల్స్ లో కూడా అదే పరిస్థితి. రాష్ట్రంలో అన్ని పుణ్య క్షేత్రాల వద్ద, చారిత్రాత్మక ప్రదేశాల వద్ద టూరిజంను అభివృద్ధి చెయ్యాలి. పాత వాటినే కాకుండా, క్రొత్త వాటిని కూడా చాలా ప్రాంతాలను గుర్తించాలి. రాజమండ్రి – భద్రాచలం జల మార్గాన్ని జాతీయ జల మార్గంగా గుర్తించారు. దానిని కూడా అభివృద్ధి చెయ్యాలి. రాజమండ్రి పాపికొండల వద్ద పేరంటాలపల్లి అనే గ్రామం ఉంది. అక్కడకు టూరిస్ట్‌లు చాలా మంది వెడతారు. దానిని డెవలప్ చెయ్యాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు హైదరాబాదు నగరాన్ని ప్రపంచంలోనే అత్యున్నత టూరిజం కేంద్రంగా ఏర్పాటు చేస్తామన్నారు. వారికి ధన్యవాదాలు. విశాఖపట్నం జిల్లాలో ముఖ్యమంత్రి గారు ఒక ప్రకటన చేశారు. కృష్ణదేవ పేటలో అభివృద్ధి చెయ్యాలి. బ్రిటిష్ వారి తుపాకులు పేలిన చోట అల్లూరి సీతారామరాజు సమాధిని అభివృద్ధి చేస్తామన్నారు. అది మంత్రి గారు ఇచ్చిన నోట్‌లో లేదు. అది కూడా పెట్టాలి. సీతారామరాజు సమాధిని అభివృద్ధి చెయ్యాలి. కొయ్యూరు వద్ద వారిని కాల్చి చంపారు. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్యాలి 'మంప' వద్ద ఆయనను పట్టుకున్నారు అక్కడ కూడా అభివృద్ధి చెయ్యాలి. తూర్పు గోదావరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో పాములేరు నదీ పరివాహక ప్రాంతంలో సుందర ప్రాంతం ఉంది. అది కూడా అభివృద్ధి చెయ్యాలి.

మ.1.00

అలాగే ప్రపంచంలో పర్యాటక రంగం ద్వారా మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పెరిగిందా, లేదా చెప్పాలని కోరుతున్నాను. మన దేశంలో టూరిజం ప్లేసెస్ ఎక్కువగా ఎక్కడ ఉన్నాయో చెప్పాలి. మన రాష్ట్రంలో టూరిజం వల్ల ఆర్థికాభివృద్ధి ఎంత సాధించాము, ఎంప్లాయ్‌మెంట్ ఎంత అభివృద్ధి చెందిందీ చెప్పాలి. అదే విధంగా పర్యాటకాభివృద్ధి సంస్థను బ్రిటన్ సంస్థకు చెందిన అంతర్జాతీయ కన్సల్టెంట్‌కి ఇ.డి.ఎ కు అప్పచెబుతారా లేదా తెలియజేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య:- మన రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రు.2300 వెచ్చించి అభివృద్ధి చేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా అనేక జిల్లాల్లో అనేక ప్రాంతాలలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. నల్గొండ జిల్లా పానగల్లు ప్రాంతంలో ఉన్న కాకతీయుల నాటి చెరువు ఉంది. శిల్ప కళా సంపద ఉంది. ఆర్కియాలాజికల్ మ్యూజియం ఉంది. గతం నుంచీ ఆ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని తీసుకు వస్తున్నప్పటికీ పర్యాటక కమీషనర్ పర్యటించారు తప్ప అభివృద్ధి చేయలేదు. ఇప్పటికైనా పర్యాటక కేంద్రంగా నల్గొండ జిల్లాలో ఉన్న అన్ని ముఖ్యమైన ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. ఇవ్వాళ పర్యాటకాభివృద్ధి పేరుతో ఉపాధికి ఎసరు తెస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

విజయనగరం జిల్లా తాటిపూడి గ్రామంలో ఉంటున్న పేదలను బయటకు గెంటి వేసి అక్కడ సాగు చేస్తున్న భూములను పర్యాటకాభివృద్ధి పేరుతో తీసుకోవడం సరైన పద్ధతి కాదు. పర్యాటక కేంద్రాలుగా చేయాలనుకుంటే ప్రభుత్వం బంజరు భూములు కాని, బీడు భూములు కానీ తీసుకుని అభివృద్ధి చేయాలి తప్ప పేదలు, కూలీ నాలీ చేసుకునే బ్రతికే పేదలు సాగు చేస్తున్న భూములను తీసుకోకూడదు. అలాగే ఆంధ్ర రాష్ట్రంలో అనేక పుణ్య క్షేత్రాలు వున్నాయి. ఖమ్మం జిల్లా నా నియోజక వర్గంలోని భద్రాచలం ఆంధ్రదేశానికే కాక భారత దేశానికి కూడా ఒక ప్రముఖమైన పుణ్య క్షేత్రంగా ఉంది. దానిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది? ప్రతి సంవత్సరం శ్రీరామ నవమికి లక్షలాది మంది భక్తులు గోదావరి నది వడ్డున ఉన్న

రాముల వారిని సందర్శిస్తున్నారు. భద్రాచలానికి గోదావరి ఎగువ ప్రాంతానికి 30 కి మీ దూరంలో పర్ణశాల ఉంది. గోదావరి నది ఒడ్డున ఉంది. దానికి ఎటువంటి చర్యలు తేసుకోలేదు. ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా? పర్యాటక కేంద్రంగా గుర్తిస్తారా లేదా? అలాగే ఖమ్మం జిల్లా సరిహద్దు నా నియోజక వర్గం బోర్డరులో పాపికొండలు ఉన్నాయి. పేరంటాల పల్లి అని పురాతన కాలం నుంచీ వందలాది, వేలాది మంది భక్తులు గోదావరి లోయ ప్రాంతంలో తిరుగుతారు. గతం నుంచీ గోదావరి లోయలో ఉన్న పేరంటాల పల్లి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, పర్యాటక కేంద్రంగా గుర్తించాలని చెబుతున్నా ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. వీటి అన్నిటి మీద చర్యలు తీసుకోవాలి. పేదలు నివసిస్తున్న ప్రాంతంలో ఉన్న భూములను పర్యాటకాభివృద్ధి పేరుతో తీసుకునే ప్రయత్నాన్ని విడనాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా ను. పాపికొండలు ప్రాంతం మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు గిరిజనులను చైతన్యవంతులను చేసి మేలుకొల్పిన ప్రాంతం. ఆ ప్రాంతాన్ని ప్రత్యేకమైన పర్యాటక కేంద్రంగా చేయాలి. భద్రాచలం పర్ణశాలను పర్యాటక కేంద్రంగా చేయాలి, అందుకు కావలసిన చర్యలు తీసుకుంటారా, లేదా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. సూర్యప్రతాప రెడ్డి:-(ధర్మవరం) అధ్యక్షా, ఇవ్వాళ ప్రభుత్వం ఇచ్చిన నోట్ లో రాష్ట్ర ఎర్యాటక అభివృద్ధి కేంద్రాలలో పర్యాటకులకు అన్ని వసతులు సమకూరుస్తామని అన్నారు. ముఖ్యంగా హైదరాబాదు నెక్లెస్ రోడ్ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని, దాని సమీపాన ఉన్న పార్కులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. గతంలో ఈ నెక్లెస్ రోడ్‌లో జరిగిన ఉదంతాలను ఒక్కసారి పరిశీలిస్తే, అన్ని పత్రికలలో వచ్చాయి. నెక్లెస్ రోడ్‌లో సాయంకాలం ప్రాంతంలో అక్కడ చూడడానికి వచ్చిన ప్రజలకు దోపిడీ దారులతో, దొంగతనాలతో చాలా ఇబ్బందులు కలుగుతున్న సందర్భాలు ఉన్నాయి. నెక్లెస్ రోడ్‌లో వచ్చిన పర్యాటకులను వేధిస్తున్న సంఘటనలు ఉన్నాయి. నెక్లెస్ రోడ్‌ను అభివృద్ధి పరచే కంటే ముందు అక్కడకు వచ్చిన పర్యాటకులకు తగు భద్రత కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నెక్లెస్ రోడ్‌లో జరుగుతున్న కొన్ని లజ్జాకరమైన సంఘటనలు మన దృష్టికి వచ్చాయి. వ్యభిచారానికి కేంద్రం అయిందని, దోపిడీలకు నిలయం అయిందని, ఆధారాలు కూడా పత్రికలలో వచ్చాయి. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది అని మంత్రి గారికి గుర్తు చేస్తున్నా ను.

శ్రీ కె. సూర్యప్రతాప రెడ్డి:-(ధర్మవరం) అధ్యక్షా, ఇవ్వాళ ప్రభుత్వం ఇచ్చిన నోట్ లో రాష్ట్ర ఎర్యాటక అభివృద్ధి కేంద్రాలలో పర్యాటకులకు అన్ని వసతులు సమకూరుస్తామని అన్నారు. ముఖ్యంగా హైదరాబాదు నెక్లెస్ రోడ్ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని, దాని సమీపాన ఉన్న పార్కులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. గతంలో ఈ నెక్లెస్ రోడ్‌లో జరిగిన ఉదంతాలను ఒక్కసారి పరిశీలిస్తే, అన్ని పత్రికలలో వచ్చాయి. నెక్లెస్ రోడ్‌లో సాయంకాలం ప్రాంతంలో అక్కడ చూడడానికి వచ్చిన ప్రజలకు దోపిడీ దారులతో, దొంగతనాలతో చాలా ఇబ్బందులు కలుగుతున్న సందర్భాలు ఉన్నాయి. నెక్లెస్ రోడ్‌లో వచ్చిన పర్యాటకులను వేధిస్తున్న సంఘటనలు ఉన్నాయి. నెక్లెస్ రోడ్‌ను అభివృద్ధి పరచే కంటే ముందు అక్కడకు వచ్చిన పర్యాటకులకు తగు భద్రత కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నెక్లెస్ రోడ్‌లో జరుగుతున్న కొన్ని లజ్జాకరమైన సంఘటనలు మన దృష్టికి వచ్చాయి. వ్యభిచారానికి కేంద్రం అయిందని, దోపిడీలకు నిలయం అయిందని, ఆధారాలు కూడా పత్రికలలో వచ్చాయి. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది అని మంత్రి గారికి గుర్తు చేస్తున్నా ను.

అంతే కాకుండా హైదరాబాదు ప్రాంతంలో ఉన్న గోల్కొండ, చార్మినార్ తదితర ప్రాంతాలను గురించి కూడా గుర్తు చేశారు. గత అనేక సంవత్సరాలుగా టూరిస్టులు ఈ గోల్కొండ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారు. గోల్కొండ చూడడానికి పోయిన పర్యాటకులకు అక్కడ ఏ విధమైన సౌకర్యాలు లేవు. ఎంతో చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన కట్టడాల దగ్గర పర్యాటకులకు అనేకమైన సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అదే విధంగా చార్మినార్ గురించి కూడా చెప్పారు. చార్మినార్ దేశంలోనే ప్రాధాన్యత కలిగిన కట్టడం. ఆ చార్మినార్ కట్టడం కూడా అనేక కారణాల వల్ల దెబ్బతిని పోతున్న విషయం అనేక పత్రికలలో చూశాము. చార్మినార్‌ను పరి రక్షించడానికి ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారు. ప్రస్తుతం

ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా? వీటి విషయం కూడా ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. అంతేకాదు అనంతపురం జిల్లాలో అమరాపురం మండలంలో మడకసిర నియోజక వర్గంలో హేమావతి చాలా హిస్టారికల్ ప్లేస్. అక్కడ శివుని దేవాలయం ఉంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉన్న దేవళం. మనం సాధారణంగా శివుని దేవాలయాలు చూస్తే ఎక్కడ చూసినా ఏ గుడిలో చూసినా శివలింగం ఉంటుంది. కానీ ఇక్కడ హేమావతి లో మాత్రం శివుని విగ్రహం ఉంటుంది ఇటువంటి దేవాలయాలను అభివృద్ధి పరచవలసిన అవసరం ఉంది. కానీ ఇప్పటివరకు ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పరచిన దాఖలాలు లేవు. ఈ ప్రభుత్వం కానీ, టూరిజం శాఖ కానీ శ్రద్ధ వహించిన దాఖలాలు లేవు. అంతే కాదు 1994 లో కేంద్ర ప్రభుత్వం రఘువీరా రెడ్డి గారు మంత్రిగా ఉన్నప్పుడు రు.24 లక్షలు అక్కడ గెస్ట్ హౌస్ కట్టడానికి కేటాయించింది.
మ. 1-10

అధ్యక్షా, కేటాయించిన డబ్బు ఉపయోగించుకోకపోగా అక్కడ రూ. 12 లక్షల ఈ టూరిజం డిపార్ట్‌మెంటు వాళ్లకు డిపాజిట్ చేయడం జరిగింది. టెండర్లు కూడా పిలిచారు. మరల టెండర్లు కాన్సిల్ చేశారు. 1995వ సంవత్సరంలో తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలో వుండగా ఆ రూ. 12 లక్షలు విత్‌డ్రా చేశారు. కానీ ఏ కారణం వలననో ఇంతవరకు అక్కడ ఏ రకమైన అభివృద్ధి పనులు చేపట్టలేదు. ఇది ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన పర్యాటక ప్రాంతం. గతంలో కేటాయించిన డబ్బు ఏ కారణాల వలన రద్దు చేశారు? మరల రీ ఎలాట్ చేసి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడతారా?

అదే విధంగా అనంతపురం జిల్లాలో లేపాక్షి ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రం. కదిరి ప్రాంతంలో తిమ్మమ్మమర్రి చాలా విశిష్టతగల విశాలమైన వృక్షం. అది దాదాపు పడిపోయే పరిస్థితిలో వున్నది. ఆ మర్రి చెట్టుకు ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రాధాన్యత వున్నది. అంతేకాదు తాడపత్రి ప్రాంతంలో చాలా ప్రాధాన్యత గల చింతల వెంకటరమణస్వామి దేవాలయం వున్నది. వీటి అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏ మాత్రం కూడా కృషి చేయడం లేదు. వాటిని వెంటనే అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని గుర్తు చేస్తున్నాను. ఎంతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పి టూరిజం గురించి ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నది. 23-8-99 ఈనాడు పేపరు చూస్తే మనం ఈ పర్యాటక ప్రాంతాల విషయంలో ఎంత వెనుకబడి వున్నామో అర్థం అవుతుంది. అపార వనరులున్న భారతదేశం పర్యాటక రంగం వాటాలో కేవలం 0.8 శాతం కలిగి వుండడం ఆందోళన రేకెత్తించే విషయం అని వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ వాళ్లు ఇచ్చిన స్టేట్‌మెంట్ పేపర్లో వచ్చింది. అంతేకాదు గత అయిదు సంవత్సరాలుగా విదేశీ పర్యాటకులు సాలీనా 2.5 మిలియన్లకు మించడం లేదు. కారణం ఆయా ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు లేకపోవడం, పర్యాటకులకు తగిన వనరులు, వసతులు కల్పించలేకపోవడంలో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందడం వలన ఈ టూరిజం అభివృద్ధి చెందలేదని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుండాలి. ఆయా ప్రాంతాల ప్రాధాన్యతలనుబట్టి , అక్కడ వుండే చారిత్రాత్మక విశేషాలనుబట్టి నిధులు కేటాయించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:- అధ్యక్షా, ఎంతో ప్రాముఖ్యత కలిగిన అంశం ఇది. గడచిన 18 సంవత్సరాల నుంచీ ఆర్థిక వనరులు అనుకున్నంతగా లేకపోవడం, అనుకున్న సబ్సిడీలు ఇవ్వలేని పరిస్థితులలో కొంత ఆవేదనకు, ఆందోళనకు గురైన సందర్భాలు వున్నాయి. మనం ఆదాయాన్ని పెంచుకోవడానికి, వనరులను సమీకరించుకోవడానికి అత్యవసరమైన కొన్ని ప్రణాళికలను, కొన్ని కార్యక్రమాలను చేపట్టవలసిన తరుణంలో అందులో ప్రధానమైన సర్వీస్ సెక్టార్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చబడే, ఉపాధి కల్పించబడే పర్యాటక రంగానికి సంబంధించిన చర్చను ఆలస్యంగా ప్రారంభించడం, అనుకున్నంత మేరకు దీనిపైన చర్చించుకునే అవకాశం లేకపోవడం బాధాకరమైన విషయం. దీని ప్రాముఖ్యతను ఈనాడు మనందరం కూడా గమనించవలసిన అవసరం వున్నది. ప్రపంచంలో వున్న ప్రతి మనిషికి ఒకే విధమైన ఆలోచనా విధానం, ఒకే విధమైన కోర్కెలు వున్నాయి. స్వతంత్రదేశాలుగా ప్రకటించిన తరువాత మొట్టమొదటిసారిగా ప్రతి వ్యక్తి ఆహారాన్ని సంపాదించుకోవడం కొరకు ప్రయత్నాలుచేశారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసుకుని ఆ విధంగా వారికి కావలసిన ఆహారాన్ని సమకూర్చుకోవడం

జరిగింది. ఆ తరువాత సంతృప్తికరమైన వాతావరణాన్ని కల్పించుకోవడం కొరకు వారికి కావలసిన కనీస వసతులను బిల్డప్ చేసుకుని ఆ విధంగా ప్లాన్డ్‌గా ముందుకు పోవడం జరిగింది. ఆ తరువాత సంపాదించుకున్న డబ్బుతో తిరిగి ఆనందాన్ని పెంచుకోవడానికి వీలైన వనరులను సమీకరించుకుని ఆ విధంగా వున్న డబ్బును సర్క్యులేషన్‌గా వాళ్లు ప్లాన్డ్‌గా ముందుకుపోవడం వలన ఆ దేశాలు మనకంటే వెనక స్వతంత్రం వచ్చినప్పటికి కూడా ఆర్థికంగా ఈనాడు ఎంతో గణనీయమైన అభివృద్ధిని సాధించంంంగలిగామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ విషయాన్ని నేను చెప్పడం కాదు, శాస్త్రవేత్తలు చేసిన సర్వేల ద్వారా వెల్లడయింది. గౌరవనీయసోదరులు చెప్పినట్లుగా నిజంగా మన దేశంలో ఎన్నో వనరులు వున్నాయి. ఎంతో ఆటవిక సంపద వున్నది. ఎన్నో మినరల్స్ , పుణ్యక్షేత్రాలు వున్నాయి. మనకున్న కల్చర్ ప్రపంచంలో ఎక్కడా కూడా లేదని మనవిచేస్తున్నాను. అయితే వాటిని మనం సరైన విధంగా ఉపయోగించుకోకపోవడం వలన అనుకున్న స్థాయిలో పర్యాటక రంగాన్ని చక్కగా అభివృద్ధి చేసుకోలేని మాట నిజమే అని మనవిచేస్తున్నాను. అందుకని ఈనాడు వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ వాళ్లు ఆలోచించిన విధానం ప్రకారంగా భారతదేశంలో ఖర్చు పెట్టగలిగే శక్తి కలిగిన ప్రజానీకం వున్నారనే విషయాన్ని కూడా వారు నిర్ధారించడం జరిగిందని మనవిచేస్తున్నాను. మన దేశంలో 60 శాతం ఫుడ్‌ఫర్ స్ట్రగుల్, 20 శాతం కంఫర్ట్ కొరకు, 20 శాతం ఎంటర్‌టెయిన్‌మెంట్ కొరకు ప్రజలు వున్నారనే విషయాన్ని కూడా వారు ధృవీకరించడం జరిగింది. 20 శాతం అంటే ఇది యూరప్ కంట్రీస్ అన్నీ కలుపుకుంటే వారి జనాభాకంటే ఎక్కువ అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. 20 కోట్ల మంది సర్‌ప్లస్ మనీతో ఎంటర్‌టెయిన్‌మెంట్ ద్వారా వారికి వున్న డబ్బులు ఖర్చు పెట్టే ఆలోచన వున్నప్పటికి కూడా వారికి కావలసిన సదుపాయాలు మనం కల్పించుకోకపోవడం వలన ఆ డబ్బు సర్క్యులేషన్‌లోకి రాకపోవడం వలన భారతదేశ ఆర్థిక విధానం అందులో రాష్ట్ర ఆర్థిక విధానాలు ఇవాళ చితకబడ్డాయని మనవిచేస్తున్నాను. ఉదాహరణకు నెలకు 2 వేల రూపాయలు ఒక వ్యక్తి ద్వారా మనం ఖర్చు పెట్టగలిగే పరిస్థితి కల్పించినట్లయితే 20 కోట్ల జనాభాకు 2 వేల రూపాయల చొప్పున ఒక నెలకు అదనంగా ఖర్చు పెట్టగలిగే పరిస్థితిని మనం కల్పించి కనీస వసతులు బిల్డప్ చేయగలిగితే భారతదేశంలో సంవత్సరానికి 4 లక్షల 80 కోట్ల రూపాయల సర్క్యులేషన్ వుంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అదే విధంగా మన రాష్ట్రానికి వచ్చినప్పుడు ఒక కోటి మంది ఖర్చు పెట్టగలిగే శక్తి వున్న వాళ్లందరు 2 వేల రూపాయల చొప్పున ఖర్చు పెట్టగలిగే పరిస్థితిని మనం కల్పించినట్లయితే సంవత్సరానికి 24 వేల కోట్ల రూపాయల సర్క్యులేషన్‌ను మన రాష్ట్ర ప్రభుత్వానికి తీసుకురాగలిగే అవకాశం వున్నదనే విషయం ఆర్థిక శాస్త్రవేత్తలు ఈనాడు చెబుతున్నారని మనవిచేస్తున్నాను. ఇది అతిశయోక్తికాదని? మనవిచేస్తున్నాను. ఇవాళ సింగపూర్ విషయం చూసినట్లయితే అక్కడ త్రాగడానికి మంచి నీరు లేదు. త్రాగే మంచి నీరు కూడా బైట నుంచి కొనుక్కుని వస్తూ వుంటారు. వారికి కావలసిన ఆహారధాన్యాలు పండించుకునే పరిస్థితి లేదు. నేషనలైజేషన్ అనుకునేంత గొప్పగా లేదు. అయినప్పటికి కూడా వున్న వాతావరణాన్ని ఈనాడు ఒక ప్రత్యేక పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసుకుని ఇవాళ వాళ్లు ప్రపంచంలోనే అత్యధిక ధనికులుగా వారి యొక్క పర్ క్యాపిటా ఇన్‌కం చూసినట్లయితే ఇవాళ వాళ్లు చాలా ఎకనామికల్‌గా ఎంతో అభివృద్ధి చెందారని మనవిచేస్తున్నాను. వారికి వచ్చే ఆదాయంలో 74 శాతం ఇవాళ టూరిజం ద్వారా మాత్రమే సమకూర్చుకోగలిగారని మనవిచేస్తున్నాను. ఈనాడు కేరళ, గోవా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ఇలా కొన్ని రాష్ట్రాలు పోటీ పడి ఈ టూరిజాన్ని ప్రమోట్ చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయనే విషయాన్ని ఈ సందర్భంగా మనం గమనించవలసిన అవసరం వున్నది. మన రాష్ట్రానికి వచ్చినప్పుడు 1974వ సంవత్సరంలో టూరిజం ప్రమోషన్ కొరకు ప్రభుత్వ పరంగా ఒక డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేసుకున్నాము. 1976వ సంవత్సరంలో టూరిజం డెవలప్‌మెంటు కార్పొరేషన్‌ను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కమర్షియల్ యాక్టివిటీస్‌ను సక్రమంగా తీసుకోకపోవడం వలన ఆది నామమాత్రంగా సరైన ఫోకస్ లేక, సరైన విధానాలను అవలంభించకపోవడం వలన అది కేవలం ఒక ఇన్‌స్టిట్యూషన్‌గా మాత్రమే గుర్తింపుపొందడం జరిగిందని మనవిచేస్తున్నాను. మనకు దూరదృష్టి లేకపోవడం వలన అనుకున్న ఫలితాలను సాధించలేకపోయామనే విషయాన్ని కూడా ఈ సభ ద్వారా మనం ఒప్పుకోవలసిన అవసరం వున్నదని మనవిచేస్తున్నాను.

ను.1.20

అందుకని దూరదృష్టిగల మన ముఖ్యమంత్రి ప్రపంచదేశాలలో ఈ రంగానికున్న ప్రాముఖ్యతను అవగాహన చేసుకొని మన దగ్గర కూడా యింప్లిమెంట్ చేస్తున్నారు. మనకున్న వనరులు చాలావరకు ఎగ్జాస్ట్ అయినాయి. వ్యవసాయానికి సంబంధించి భూమి పెరగడం లేదు కానీ వ్యవసాయదారుల సంఖ్య పెరుగుతోంది. జనాభా సంఖ్య పెరుగుతోంది. ఇండస్ట్రియలైజేషన్‌కు సంబంధించి ఇండస్ట్రీస్‌ను కూడా ఎక్కువగా ఏర్పాటుచేసుకోలేకపోతున్నాము. ఎక్స్‌పేన్షన్ ఎక్కువగా వున్న శాఖలు ఆగ్రో సెక్టార్, ఆ తరువాత సర్వీసెస్ సెక్టార్ అయిన టూరిజం అనేది మన ముఖ్యమంత్రిగారు గమనించి టూరిజంకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన చేసి ఇంటర్‌నేషనల్ స్టాండర్డ్స్‌తో ఆంధ్ర రాష్ట్రాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం కోసం 1988లోనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. అయితే ఆ కార్యక్రమాలను సామాన్యంగా తీసుకోవడం జరగలేదు. దీన్ని బ్రాడ్ స్కేల్‌లో మెగా ప్రాజెక్టుగా మన వనరులను సద్వినియోగం చేయాలనేవిధంగా తీర్చిదిద్దడం జరిగింది. ప్రభుత్వ వనరులతోనే అన్నీ చేయడం సాధ్యం కాదు. ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకొని అవకాశం వున్న చోట , ప్రైవేట్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ముందుకు వచ్చినచోట వారిని ప్రోత్సహించి , మన యిన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేసి ముఖ్యంగా ప్రాజెక్టులను ఏర్పాటు చేసి రాష్ట్రంలో టూరిజంను అభివృద్ధిలోకి తేవాలనే వుద్దేశంతో ఈ ప్రభుత్వం అనేక ప్రణాళికలు రూపొందించింది. గడచిన రెండు, మూడు సంవత్సరాలుగా ఈ రంగంలో ఎంతో ముందుకు పోతున్నాము. ముఖ్యంగా మెగా ప్రాజెక్టులను తీసుకునే ముందు స్వంత ఆలోచనలతో నిర్ణయాలు తీసుకుంటే ఫలితాలు సంతృప్తికరంగా వుండవనే వుద్దేశంతో వరల్డ్ వైడ్ ఆర్గనైజేషన్స్, కన్సల్టెన్సీస్ సహాయం కూడా కోరడం జరిగింది. ఎక్స్‌పీరియన్స్ గల కన్సల్టెంట్స్‌ను ఏర్పాటు చేసుకొని వారి సమాచారం మేరకు, నివేదికల మేరకు , వారు యిచ్చిన వయబిలిటీ రిపోర్టుల ప్రకారం ప్రధాన ప్రాజెక్టులను టేకప్ చేసే నిర్ణయంతో ముందుకు పోతున్నాము. హైదరాబాదు, విశాఖపట్నం, తిరుపతి, నాగార్జునసాగర్, విజయవాడ, వరంగల్, ఇటువంటి ప్రాముఖ్యత గల ప్రాంతాలలో వున్న వనరులను మనం సరియగు విధంగా ఉపయోగించుకొని అక్కడ కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్డప్ చేసి ఎవరయినా వయబిలిటీ వుంటుందని ముందుకు వస్తే ప్రైవెటైజేషన్ ద్వారా ఇంటర్‌నేషనల్ సంస్థలు కానివ్వండి , డొమెస్టిక్ సంస్థలు కానివ్వండి పెట్టుబడి పెట్టడానికి ముందుకు వస్తే వారి సహకారంతో ముందుకు పోతామని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాజెక్టులను ఐడెంటిఫై చేశాము. నెక్లెస్ రోడ్ దగ్గర ఇమాక్స్ థియేటర్, హైదరాబాదులో రాక్ గార్డెన్, ఫ్లోటింగ్ రెస్టారెంట్స్, లేజర్ ఫిల్మ్ షో, పీపుల్స్ ప్లాజా , ఫుడ్ కోర్టులు, ఓపెన్ ఎయిర్ థియేటర్, స్టేట్ మ్యూజియం, బ్యూటిఫికేషన్ ఆఫ్ బుద్ధా స్టేట్యూ, కల్చరల్ డక్, అమ్యూజ్‌మెంట్ పార్క్, మొదలైన వాటిని బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు క్రింద హుస్సేన్ సాగర్ సరౌండింగ్స్‌లో టేకప్ చేయాలనే వుద్దేశంతో మనం టెండర్స్ కూడా కోట్ చేయడం జరిగింది. దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. టెక్నికల్ బిడ్డింగ్స్ పూర్తి అయినాయి. కమర్షియల్ బిడ్డింగ్స్ ద్వారా , కన్సల్టెంట్స్ అభిప్రాయం మేరకు ఈ ప్రాజెక్టులను త్వరలో నిర్ధారణ చేసి వాటన్నింటిని టేకప్ చేయడం జరుగుతుంది. ఒకసారి ప్రాజెక్టులు వచ్చాక సూపర్‌విజన్ వుంటుంది. సెక్యూరిటీ, సేఫ్టీ వుంటుందనే విషయం గౌరవసభ్యులు అడిగిన దానికి జవాబుగా చెబుతున్నాను. వాతావరణం కూడా అనుకూలంగా వుంది కనుక , సూపర్‌విజన్‌లేని చోట్ల చిన్న చిన్న సమస్యలు వస్తున్న విషయం గమనించి ఒక ఔట్‌పోస్ట్ మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా బొటానికల్ గార్డెన్స్ మాదాపూర్ వద్ద, చార్మినార్ చుట్టూ కాలిబాట ఏర్పాటు, మాదాపూర్ వద్ద నైట్ సఫారీ, బర్డ్ పార్క్, వనస్థలిపురంలో జింకల పార్క్, గోల్కొండ దగ్గర ఇంటర్‌ప్రెటేషన్ సెంటర్, శిల్పారామం దగ్గర ఇండోర్ ఆడిటోరియం, అనంతగిరి హిల్స్ రిసార్ట్, ఈ ప్రాజెక్టులకు సంబంధించి కూడా ప్రతిపాదనలు పెట్టుకొని టేకప్ చేయాలనే ఆలోచనతో ముందుకు పోతున్నామని మనవి చేస్తున్నాను. తిరుపతి దగ్గర గల చంద్రగిరి కోటలో లైట్ అండ్ సౌండ్ షో పూర్తయింది. ప్రజలు చారిత్రాత్మక సంఘటనలను తెలుసుకొని సంతృప్తిపడుతున్నారు. ఇంకా ఎన్నో చేయవలసిన అవసరం వుంది. తిరుపతి వద్ద ఉర్బాన్‌హాట్, సందర్శకుల రోప్, ఎయిర్ వేస్ పర్యాటకులకు ప్రత్యేక దర్శనం కోసం హైదరాబాదు నుండి తిరుపతికి విమాన సర్వీసు కూడా వుంది. కళ్యాణి డ్యాం, హార్సిలీ హిల్స్, తలకోన జలపాతాలకు సంబంధించి ప్రాజెక్టు పర్మిషన్ తీసుకొని ముందుకుపోతున్నాము. రోప్ వేకు సంబంధించి

ప్రాజెక్టులో యిన్‌క్లూడ్ చేసుకొని , వీటికి సంబంధించిన నివేదికలను తెప్పించుకోవడం జరుగుతోంది. విశాఖపట్నం దగ్గర మనకు వెయ్యి కిలోమీటర్ల సముద్ర తీరం వుంది. అంత విస్తారమైన సీబెడ్‌ను మనం పూర్తిగా ఉపయోగించుకోలేకపోతున్నాము. బీచ్ రిసోర్సెస్ కూడా ఎస్టాబ్లిష్ చేయలేకపోతున్నాము. కేరళలో, గోవాలో వారు బీచ్ రిసార్ట్సిసోర్సెస్ ద్వారా ఆర్థికంగా ముందుకు వెళ్లే అవకాశం ఏర్పడింది. అందువల్ల ఈ ప్రభుత్వం టూరిజంలో బీచ్ రిసోర్సెస్‌ను కూడా బాగా ఉపయోగించుకోవాలని, వాటర్ రిసోర్సెస్‌ను కూడా పూర్తిగా ఉపయోగించుకోవాలని భావిస్తోంది. అందువల్ల రిషికొండ, సాగర్‌నగర్ వద్ద బీచ్ రిసార్టులనుఇంక, తొట్లకొండ, బాలికొండ వద్ద బౌద్ధ స్థలాలను అభివృద్ధిపర్చడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులన్నింటిని టేకప్ చేసి ముందుకు తీసుకుపోవడం జరుగుతోంది. అదే విధంగా సింహాచలం పైన నేచురల్ బొటానికల్ గార్డెన్, రోప్ వే, ఏర్పాటు చేసి టూరిజం కేంద్రంగా చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి వుంది. ఇప్పటికే టెండర్స్ పిలవడం జరిగింది. ఆఫర్స్ వచ్చాయి. టెక్నికల్ బిడ్డింగ్ ద్వారా, కమర్షియల్ బిడ్డింగ్ ద్వారా ఈ ప్రాజెక్టులను కమిషన్ చేసి ప్రభుత్వం ముందుకు పోతుంది. వరంగల్‌లో వేయి స్థంభాల దేవాలయం వద్ద లైట్ అండ్ సౌండ్ ప్రదర్శనను రూపొందించడమవుతున్నది. అది జూన్ 2001 సంవత్సరానికి ప్రారంభం అవుతుంది. హైదరాబాదుకు సమీపంలోని కాకతీయ డైనస్టీకి మూలమైన ఈ వరంగల్‌ను టూరిజం రంగంలో ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. ప్రైవెటైజేషన్ ద్వారా ముందుకు వచ్చి టేకప్ చేసే వారికి అనుమతి యిచ్చి ముందుకు తీసుకుపోతున్నాము. ప్రైవేట్ ఇన్‌వెస్టర్స్ ముందుకు రానిచోట ప్రభుత్వ వనరుల ద్వారా , ప్రభుత్వ డబ్బు ద్వారా అభివృద్ధి చేసే ప్రయత్నం జరుగుతోంది. నాగార్జునసాగర్‌కు సంబంధించి విజయవిహార్‌ను డెవలప్‌చేయడం, ఎత్తిపోతల జలపాతానికి దీపాలంకరణ, అంతే కాకుండా నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు బోటింగ్ ఏర్పాటు, లాంచీలు, జంగిల్ లాడ్జిలు ఏర్పాటు చేయడం ద్వారా టూరిజంను బాగా అభివృద్ధి చేసే అవకాశం వుంది. దీన్ని భారీ ఎత్తున చేయవలసిన అవసరం వుంది. పవర్ కొరకు, ఇరిగేషన్ కొరకు నిర్మాణం చేసిన భారీ ప్రాజెక్టులు , బ్యారేజెస్ వాటిచుట్టూ వున్న వాతావరణం , అంతేకాకుండా అతిపవిత్రమైన బౌద్ధ సంస్కృతి అక్కడ వున్నాయి కనుక, హైదరాబాదుకు దగ్గరలో వున్నది కనుక ఆ ప్రాంతాన్ని ఒక ప్రాజెక్టుగా టేకప్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. ఇన్వెస్టర్స్ కొరకు ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. దాన్ని భవిష్యత్తులో టేకప్ చేస్తామని మనవిచేస్తున్నాను. అరకు వ్యాలీ, భవానీ ఐలెండ్, పిచికల లంక, హోప్ ఐలెండ్ మొదలైన చక్కటి ప్రదేశాలు వున్నాయి. వాటర్ సోర్సెస్ వున్నాయి . వాటిని ఉపయోగించుకోవడం లేదు. వాటర్ స్పోర్ట్స్ కూడా డెవలప్ చేసే ఆలోచన వుంది . వచ్చే మార్చి బడ్జెట్ లోపల , ఈ సంవత్సరం ఆరునెలల కాలంలో మొదటి విడతగా యిప్పుడు టేకప్ చేసిన ప్రాజెక్టులకు సంబంధించి రు. 500 కోట్లు ప్రైవేట్ యిన్‌వెస్ట్‌మెంట్స్ తెచ్చి ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాబోయే మూడు సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టులన్నింటికి రు. 1400 కోట్ల నుండి రు . 1500 కోట్ల దాకా ప్రైవేట్ యిన్‌వెస్ట్‌మెంట్‌తో ప్రాజెక్టులను టేకప్‌చేసి సుమారు పది లక్షల మందికి ప్రత్యక్షంగానో , పరోక్షంగానో ఉపాధిని కల్పించాలనేది ప్రభుత్వం ఆలోచన. డొమెస్టిక్ టూరిస్టులనే కాకుండా, ఇంటర్‌నేషనల్ టూరిస్టులను కూడా ఆకర్షించి మన ఎకానమీని పెంచుకోవడం కోసం సర్వీసెస్ సెక్టార్ అయిన టూరిజంను ఉపయోగించుకోవడం జరుగుతోంది. వయబిలిటీ వుండి ఆర్థిక శక్తిసామర్థ్యాలు వుంటే టూరిజంను శక్తివంతమైన సాధనంగా మనం వాడుకోవచ్చు . ఒక ఉదాహరణ చెబుతాను. అమెరికాలో వీక్లీ పేమెంట్స్, హై పేమెంట్స్ వుంటాయి . వారు శుక్రవారం వరకు పనిచేసి శని, ఆదివారాలు కుటుంబంతో మంచి వాతావరణంలో గడుపుతారు. ఆ విధంగా వారు లగ్జరీస్‌కు బాగా ఖర్చు చేస్తారు. డబ్బు సర్క్యులేట్ అవుతుంది. ప్రభుత్వానికి రెవిన్యూ వస్తుంది. వారు యిన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్డప్ చేసుకునే అవకాశం కలుగుతుంది. మన దేశంలో కూడా ప్రజల దగ్గర సర్‌ప్లస్ మనీ వుంది. కానీ వారు ఖర్చు చేసే అవకాశాలు ఎక్కువగా లేవు. వారు ప్రభుత్వానికి ట్యాక్స్ కట్టడానికి ముందుకు రాకుండా తమ సుఖం కోసం ఉపయోగించాలనుకుంటారు. వారి నుండి డబ్బు రాబట్టడంలో రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి . డబ్బు వారి నుండి సర్క్యులేషన్‌లోకి తేనంతవరకు పేదలకు సహాయం చేయడం కష్టం . ప్రభుత్వాలు నడపడం కష్టం . డబ్బు వుండి ఖర్చు చేయగల వారి నుండి ఈ రకంగా డబ్బు రాబట్టుకొని , డబ్బును సర్క్యులేషన్‌లోకి తీసుకురావడం వల్ల , డబ్బు చేతులు మారడం వల్ల అనేక మందికి ఉపాధి అవకాశాలు, ఎన్నో విధాలుగా ఎకనమిక్ వయబిలిటీ వస్తుందనే విషయం ఈ ప్రభుత్వం పూర్తిగా నమ్మింది.

మ. 1.30

ఈనాడు రాష్ట్రంలో టూరిజంను అభివృద్ధి చేసేందుకు ఒక సైంటిఫిక్ పద్ధతిలో కార్యక్రమాలు చేపడుతూ ముందుకు పోతున్నాం . గతంలో టూరిజం కార్పోరేషన్ నామమాత్రంగా ఉండేది. దానిని గతంలో వైండప్ చేయాలని కూడ ఆలోచిస్తే, ఈనాడు ముఖ్యమంత్రిగారి డైనమిక్ లీడర్‌షిప్ కింద ప్రతి వారం రెవ్యూ చేస్తూ, కార్పోరేషన్‌ను వయబిలిటీలోకి తీసుకొని వచ్చి, లాభాల్లోకి తీసుకొని వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా సగర్వంగా మనవి చేస్తున్నాను. ఆ విధంగా ఈ రాష్ట్రం టూరిజం ఒక ప్రోగ్రెసివ్‌గా , ప్రాస్పెరిటివ్‌గా ముందుకు పోతున్నది. ఆ ప్రయత్నంతో, ఆ ఆలోచన విధానంతో ముందుకుపోయి, టూరిజం విషయంలో మన రాష్ట్రం భారతదేశంలోనే అగ్రగామిగా ఉంటున్నది. ఉండటానికి అవకాశాలు కూడ పూర్తిగా ఉన్నాయి. సైంటిఫిక్ అప్రోచ్, ప్రాక్టికల్ అనాలిసిస్‌తో భారతదేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా మన రాష్ట్రం ప్రయత్నిస్తున్నది.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మేడమ్ స్పీకర్: కన్‌క్లూడ్ చేయండి. ఒకటిన్నర అయింది.

శ్రీ ఇ.పెద్దిరెడ్డి: అధ్యక్షా, ఇది చాల పెద్ద సబ్జెక్టు . రాజయ్యగారు, సూర్యప్రతాపరెడ్డిగారు రాష్ట్రానికి సంబంధించిన టూరిజం ప్రమోషన్ విషయంలో చాల సూచనలు చేశారు. అయితే చాల విషయాలు అడుగుతారనుకొన్నాను. ప్రాక్టికల్‌గా వారికి ఉండే ఇబ్బందుల గురించి అడిగితే క్లారిఫికేషన్స్ ఇస్తాను.

మేడమ్ స్పీకర్: ముగించండి.

శ్రీ ఇ .పెద్దిరెడ్డి: కాబట్టి, మీరందరూ జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన జిల్లా టూరిజం ప్రమోషన్ కౌన్సిల్స్‌కు ప్రతిపాదనలు పంపి, వారికి కావలసిన సమాచారాన్ని ఇచ్చి, వీలైనంతవరకు అక్కడికక్కడే ఉపాధి కల్పించడం కోసం స్థానికంగా ఉండే ఆర్థిక వనరులను సమీకరించుకోవడానికి ఏ విధమైన ప్రయత్నాలు చేయాలో చెప్పి, సహకరించవలసిందిగా కోరుతూ, భవిష్యత్‌లో కూడ మీ యొక్క అమూల్యమైన సలహాలిచ్చి, రాష్ట్రంలో టూరిజం డెవలప్‌మెంట్ కొరకు తోడ్పడవలసిందిగా కోరుతూ, మీ దగ్గర నుండి సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: మేడమ్ స్పీకర్, రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధి గురించి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్నింటి గురించి మంత్రిగారు చాల విపులంగా చెప్పారు . అయితే కరీంనగర్ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి గురించి ఎటువంటి అవకాశాలు లేవనా వారి అభిప్రాయం,దాని గురించి ఏమి చెప్పలేదు. దిగువ మానేరు రిజర్వాయరు సమీపంలో ఉజ్వల పార్కు ఒకదానిని అభివృద్ధి చేయడం జరుగుతున్నది. అది పూర్తయ్యాక, దాని నిర్వహణ బాధ్యతలను పర్యాటక శాఖ చేపడితే బాగుంటుందని సూచన చేయడంతోపాటు, జగిత్యాల వద్ద కొండగట్టు వద్ద ఒక డీర్ పార్క్ ఏర్పాటు చేస్తామని గతంలో ప్రభుత్వం ఆలోచన చేయడం జరిగింది. అక్కడ ఉండే అవకాశాలను దయచేసి మీరు ఉపయోగించుకొని, అక్కడ ఆ పార్క్‌ను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం .ధర్మారావు:(హనుమకొండ) వఅధ్యక్షా, రాష్ట్రంలో టూరిజం రంగంలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించుకొనేది వరంగల్ జిల్లా . మంత్రిగారు దాని మీద దృష్టి సారిం చలేదు. ప్రధానంగా రామప్ప చెరువులో బోటింగ్ కోసం అనేకసార్లు ప్రతిపాదనలు చేయడం జరిగింది.ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన వేయి స్థంభాల గుడి ని ఆర్కి లాజికల్ సర్వే

ఆఫ్ ఇండియా టేకప్ చేయడం జరిగింది. అక్కడ లైట్ అండ్ సౌండ్ ప్రోగ్రామ్ ఇంటర్‌డ్యూస్ చేస్తామని చెప్పి అనేకసార్లు ప్రారంభోత్సవాలు మాత్రం చేశారు కాని, ఆ తరువాత కంటిన్యూ చేయడం లేదు.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: నా నియోజకవర్గంలో కొరివి వీరభద్రస్వామి ఆలయం ఉంది . చాల చారిత్రాత్మకమైన గుడి అది. రాష్ట్రం నలుమూలల నుండి లంబాడీలు, ట్రైబ్స్ రోజూ వందలాది మంది వస్తూంటారు. ప్రతి సంవత్సరం కళ్యాణోత్సవం జరుగుతుంది. అయితే ఆర్థిక ఇబ్బందుల వల్ల అక్కడ తగిన వసతులు లేవు . దయచేసి, దానిని పర్యాటక శాఖ వారు చేపట్టి, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్.ఎస్.డి .పి అప్పల నరసింహరాజు:(భీమునిపట్నం) అధ్యక్షా, భీమునిపట్నం రాష్ట్రంలోనే మొట్టమొదటి పురపాలక సంఘం . అక్కడి సమీపంలో తొట్లకొండ, బావికొండ వద్ద బౌద్ధ స్థూపాలు కొన్ని బయటపడ్డాయి. దానిని గౌరవ ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు కూడ సందర్శించారు. ఆ కొండపైనే ఒక మ్యూజియం కూడ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సంవత్సరం దానిని ఏర్పాటు చేస్తారా? అదే విధంగా అల్లూరి సీతారామరాజు జన్మస్థలాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. దానిని కూడ డెవలప్ చేస్తారా? మూడవది, బొబ్బిలి వద్ద రెండవ విజయరామరాజు కోట ఉంది. దానిని టూరిజం శాఖ చేపట్టి అభివృద్ధి చేస్తుందా?

శ్రీ ఇ.పెద్దిరెడ్డి: రాష్ట్రంలో గల అన్ని జిల్లాలకు సంబంధించిన సమాచారం నా దగ్గర ఉంది . అది మొత్తం చెప్పాలంటే అయిదు గంటలవుతుంది. కాబట్టి గౌరవ సభ్యులు చెప్పిన అన్నింటిని టేకప్ చేయడానికి డిస్ట్రిక్ట్ టూరిజం కౌన్సిల్స్‌ను ఏర్పాటు చేశాం . వారు ప్రాజెక్టు రిపోర్టులు పంపించారు.

శ్రీ జి.గడ్డెన్న: (ముధోల్) మీకు తెలుసో లేదో మొత్తం భారతదేశంలోనే ఎక్కడా లేని సరస్వతి గుడి నా నియోజకవర్గంలోని బాసరలో గోదావరి ఒడ్డున ఉంది. మీ ద్వారా గౌరవ మంత్రిగారిని రిక్వెస్టు చేసేదేమిటంటే, బాసర టెంపుల్ వద్ద ఎంత చేసినా తక్కువగానే ఉంది. అక్కడ పెద్ద టూరిజం సెంటర్ పెట్టాలి. అంతేకాకుండా మంత్రిగారి పరిధిలో, ఆయనకు ఉన్న పవర్స్ ఉపయోగించి ఏమేమి చేయడానికి అవకాశాలున్నాయో వాటన్నింటిని చేస్తే బాగుంటుందని మీ ద్వారా కోరుతున్నాను. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు కూడ బాసరకు వచ్చి అక్కడ చాల పెద్ద ఎత్తున చేస్తామని చాల ఉత్సాహంతో చెప్పారు . కాబట్టి మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను భారీ ఎత్తున అక్కడ సదుపాయాలు కల్పించాలని.

మ.1.40

శ్రీ జె. రత్నాకరరావు ః-(బగ్గారం) అధ్యక్షా, మంత్రిగారు కరీంనగరుకు చెందిన వారు. టూరిజంతో బాటు చక్కెర శాఖామంత్రి గా వారు తీయగా గోదావరి ఉప్పొంగినట్లు చెప్పారు. గోదావరి ప్రక్కనే ఉన్న ధర్మపురి క్షేత్రంలో లక్ష్మీనరసింహస్వామి గెస్టుహౌసుకు 6 రూమ్సు ఉన్నాయి. అక్కడ మనుష్యులు ఉండలేని పరిస్థితి. ఒక మనిషి చనిపోతే చూసే వాళ్ల లేరు. మంత్రి గారు దయచేసి ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి . రాములు ః- అధ్యక్షా, అచ్చంపేట నియోజకవర్గంలో శ్రీశైలం దేవాలయానికి ముఖద్వారంగా ఉన్న ఉమామహేశ్వరస్వామి దేవాలయం చాలా ఎత్తున కొండలపైన ఉంది. దానిని టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయడానికి గతంలో మంత్రి గారి దృష్టికి తేవడం జరిగింది. ఒక సంవత్సర కాలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారా?

SMT. R. SHOBA:(Madanapally) Madam Speaker, Madanpally Horsely Hills is popularily known as Ooti of Andhra Pradesh. The Hon'ble Minister for Tourism has just now mentioned that the Government is spending crores of rupees towards tourism development in the State. Hence, I would like to know from the government towards the development of this Horsely Hills at Madanpally, what special package is going to be announced and how much money is going to be allotted. Further, at the Horsely Hills, there is acute water shortage, due to which the inflow of tourists has come down considerably. Practically speaking, there hasn't been any development in the Horsely Hills for the past few years. Therefore, my special request to the Government is that a special package for the development of the Horse Hills may please be announced and that the water problem should be solved at the earliest.

డా. ఎన్. తిప్పేస్వామి ః-(పలమనేరు) మేడమ్ స్పీకర్, తమ ద్వారా గౌరవ మంత్రి గారికొక విన్నపం . చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గంలో బైరెడ్డిపల్లె ఉంది. అక్కడ ఒక జలపాతం ఉంది. అది సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారు కుప్పానికి వెళ్లే దారిలో ఉంది. అది అటవీ ప్రాంతం . అక్కడికి వేలాది మంది కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచే కాక, మనరాష్ట్రం నుంచి కూడా ప్రతిరోజూ వస్తూ ఉంటారు. మరి మంత్రి గారికి కనబడలేదనుకుంటా, వారి జవాబులో లేదది. ముఖ్యమంత్రి గారు ఎలక్షన్సు టైములో కూడా చెప్పారు దానిని అభివృద్ధి చేస్తామని. కాబట్టి ఆ జలపాతం అభివృద్ధికి డబ్బు కేటాయించి అభివృద్ధి చేస్తారా?

శ్రీ ఇ. పెద్దిరెడ్డి ః- మేడమ్ స్పీకర్. గౌరవ సభ్యులు అడిగినట్లు, 294 నియోజకవర్గాలకు సంబంధించిన లిటరేచరు, బ్రోచరు అందరికీ ఇస్తాను. వారి ప్రాజెక్టులన్నీ ఉన్నాయో లేవో చూసుకోవచ్చును. అన్నీ ఉన్నాయి. మొత్తం అన్నీ చెప్పడానికి సమయం లేదు. జీవన్‌రెడ్డి గారు చెప్పినట్లు ఉజ్వల పార్కు, వాటర్‌ఫాల్, ధర్మపురి, వేములవాడ, కాళేశ్వరం అన్నీ టేకప్ చేయడానికి ప్రయత్నిస్తాం. అలాగే ఎస్‌ఆర్‌ఎస్‌పి, సరస్వతి టెంపుల్ కూడా టేకప్ చేస్తాం . రామప్ప టెంపుల్, పాకాల లేక్స్ ఉన్నాయి. వాటిని కూడా టేకప్ చేయాల్సిన అవసరం ఉంది. రెడ్యానాయక్ గారు చెప్పిన కొరివి వీరభద్రస్వామి వంటివి ఎండోమెంట్సుకి సంబంధించి ఇన్‌ఫ్రాస్ట్రక్చరు అడుగుతున్నారు. పిల్‌గ్రిమ్, టూరిజం ఉన్నాయి. వీటిని డెవలప్ చేయడానికి తప్పకుండా ప్రయత్నిస్తాము. అలాగే తొట్లకొండ, బావికొండ, భీమిలీ పోర్టు, పెలిగోడు, నాగులపల్లి, శ్రీశైలం టేకప్ చేయడానికి ప్రయత్నిస్తాం , హార్సిలీ హిల్సు గెస్టుహౌసును స్ట్రెంగ్దెన్ చేయడం జరిగింది. అన్ని ప్రాజెక్టులకు సంబంధించి బ్రోచర్సు అందరికీ ఇస్తాను.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 4.30 P.M. today.

(The House then adjourned at 1.44 P.M. to meet again at 4.30 P.M. )

( సభ తిరిగి సాయంత్రం గం . 4 . 30 ని. లకు సమావేశమైంది )
( శ్రీ ఎం . వి . కృష్ణారావుగారు అధ్యక్షస్థానంలో వున్నారు )

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2000, ఆంధ్రప్రదేశ్ సివిలు న్యాయస్థానముల (సవరణ) బిల్లు
### (ఎల్.ఎ. బిల్లు 29/2000)

CHAIRMAN : We shall now take up Bill No.3, i.e. The Andhra Pradesh Civil Courts (Amendment) Bill , 2000. I shall now request the Minister for Law and Courts to move the motion for taking the Bill into consideration.

SRI P.CHANDRASEKHAR: Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Civil Courts (Amendment) Act, 2000 be taken into consideration."

CHAIRMAN: Motion moved. The Minister for Law and Courts shall explain the highlights of the Bill.

SRI P.CHANDRASEKHAR: The salient features of the Bill is that now the jurisdiction for filing of suits in the Civil Courts because of the meagre the escalation in the value of immovable properties, the people who want to file suits are facing difficulties. On and above worth Rs.5 lakhs, they have to come to the High Court. We want to enhance the same to Rs.10 lakhs. We are doing the same as per the recommendations of the High Court. Likewise, the appellate jurisdiction of the District Court is Rs.1 lakh. So, we want to increase the same from Rs.1 lakh to Rs.3 lakhs in order to enable the litigants and particularly, the poor people. They can pursue their cases at the District level itself.

శ్రీ **టి . జీవన్ రెడ్డి** : అధ్యక్షా, గౌరవ న్యాయశాఖ మంత్రిగారు కక్షిదారులకు సంబంధించి స్థానిక న్యాయస్థానాలలో గతంలో వున్న జూరిస్‌డిక్షన్‌ను రు 5 లక్షల నుండి రు 10 లక్షలకు పెంచడానికి, అప్పిలేట్ జూరిస్‌డిక్షన్‌కు 1,2,3 లక్షలకు పెంచడానికి బిల్లు ప్రతిపాదించడం జరిగింది . బిల్ ఉద్దేశ్యం బాగానే వుంది .. దీనితో పాటుగా ప్రస్తుత న్యాయస్థానాలలో పెరిగిపోతున్న పెండింగ్ కేసుల గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన బాధ్యత ఉందని చెబుతున్నాను . విచారణ నిర్ణీత కాల పరిమితిలో పూర్తి చేయగలిగితే కక్షిదారునికి న్యాయస్థానాల మీద విశ్వాసం కలుగుతుంది. ప్రస్తుతం ఆ విధంగా కాకుండా న్యాయస్థానానికి వచ్చాక ఆయన జీవితకాలంలో న్యాయం పొందగలుగుతాననే విశ్వాసం ఈనాడు కక్షిదారులలో లేకుండా పోతున్నది అని చెప్పక తప్పదు . గౌరవ మంత్రిగారిని కోరేది విచార ణ కొరకు మీరు కాల వ్యవధి, పరిమితి నిర్ణయించగలిగితే, కక్షిదారులకు న్యాయస్థానాల మీద విశ్వాసం కలిగే అవకాశం ఏర్పడుతుంది . దీనితోపాటు మీకు తెలియంది కాదు. ప్రస్తుతం స్థానికంగా ఉన్న తాలూకా ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేటు కోర్టులో వివాదాలు పెరిగిపోవడం వలన వాటి నిర్ణయానికి సంబంధించి అదనంగా ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పక తప్పదు . గతంలో కొన్ని తాలుకా కేంద్రాలలో మాత్రమే ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులు ఏర్పాటు చేయడం జరిగింది . కొన్ని తాలుకా కేంద్రాలలో న్యాయస్థానాలు ఏర్పాటు చేయకపోవడం వలన న్యాయస్థానాలలో కేసుల సంఖ్య పెరిగిపోతున్నది . అందువలన ప్రభుత్వం, గతంలోని పాత తాలుకా కేంద్రాలలో ఎక్కడయితే ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులు లేవో అక్కడ ఏర్పాటుచేసే ఆలోచన చేస్తే బాగుంటుంది ఎందుకంటే justice delayed is justice denied. అనేనానుడి ఉంది.

దీనితోపాటు న్యాయశాఖ మంత్రిగారికి తెలుసు . ఈ మధ్యకాలంలో ఈ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులలో వున్న పెండింగ్ కేసులలో నిర్ణీత పరిధి వరకు విచారణ చేయడానికి కొత్తగా సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోంది . ఈ కోర్టులలో న్యాయాధిపతులను కాకుండా రిటైర్డ్ రెవిన్యూ అధికారులతో భర్తీ చేయడం జరుగుతోంది . వారు రిటైర్ అయిన వారు అంగీకరిస్తేనే వేయడం జరుగుతోంది . ఉదాహరణకు మా కరీంనగర్ జిల్లా జగిత్యాలలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నెలకొల్పడానికి గడచిన మూడు సంవత్సరాల నుండి ఎవరూ రిటైర్డ్ అధికారులు ముందుకు రాకపోవడంతో భర్తీచేసే అవకాశం లేకుండా పోయింది . ఇటువంటి పరిస్థితిలో జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులు ఏర్పాటుచేస్తే పెండింగు కేసులు సత్వరం విచారణ చేసే అవకాశం కలుగుతుంది . ఈ మధ్యకాలంలో ప్రభుత్వం అదనంగా సబ్ కోర్టులను ఏర్పాటు చేయడం జరుగుతోంది . దానితోపాటు అదనపు జిల్లా కోర్టులు కొత్తగా ఏర్పాటుచేయాలని పలు కేంద్రాలనుండి రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం అదనంగా జిల్లా కోర్టులు ఏర్పాటు చేయడానికి పరిశీలించడం జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు కానీ సంవత్సరాలు గడుస్తున్నా అదనపు జిల్లాకోర్టులు ఏర్పాటు చేయడంలో జాప్యం జరగడంతో నైసర్గికంగా ఆదిలాబాద్ జిల్లా వంటి చోటి నుండి న్యాయస్థానానికి రావాలంటే, ఒకరోజు ముందుగానే రావలసిన పరిస్థితి వుంది . కరీంనగర్ జిల్లా వంటి వయబుల్ ఉన్న డివిజన్ కేంద్రాలలో మొదటి నుండి కేసుల సంఖ్య ఎక్కడ ఎక్కువ ఉందో, జిల్లా కోర్టులు ఏర్పాటుచేయడానికి అవకాశం ఉన్నచోట అదనపు జిల్లా కోర్టులు ఏర్పాటుచేస్తే కక్షి దారులకు సౌకర్యం చేసినట్లు అవుతుంది . కొన్ని జిల్లాలలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్టులు అదనంగా ఏర్పాటు చేయబడిన అదనపు జిల్లా కోర్టులను అవసరమయిన డివిజన్ కేంద్రాలకు తరలించితే, ప్రభుత్వం మీ ద ఎటువంటి ఆర్థికభారం పడదు . కరీంనగర్ జిల్లా కేంద్రంలో వున్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టులు ప్రస్తుతం మూడు పనిచేస్తున్నాయి . జగిత్యాల చాలా పెద్ద సబ్ డివిజన్ . అక్కడ దాదాపు 10 సంవత్సరాల నుండి అదనపు కోర్టు ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది . అవసరం ఉన్న చోట కరీంనగర్ నుండి జగిత్యాల వంటి ప్రాంతానికి తరలించితే because it is the biggest Sub-division in the District. కోర్టులను ఏర్పాటుచేయడం గానీ, పనిచేస్తున్న అదనపు జిల్లా కోర్టులను డివిజన్ కేంద్రానికి తరలించే పరిస్థితి పరిశీలించాలి . ముఖ్యంగా గౌరవ మంత్రిగారు సింగిల్ కోర్టులకు సంబంధించి జూరిస్‌డిక్షన్ పెంచడానికి బిల్ ప్రవేశపెట్టారు . ఇప్పుడు తమరిద్వారా ప్రభుత్వానికి మనవి చేయడం జరిగింది .

సా.4.40

విచారణ పూర్తి కావడానికి నిర్ణీత కాల వ్యవధిని నిర్ణయించాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ రోజు చాలా వరకు అండర్ ట్రయల్ ప్రిజనర్స్ సంవత్సరాల తరబడి కేసు విచారణ పూర్తి కాకుండా జైళ్లలో మగ్గిపోవడంతో వారికి పూర్తిగా న్యాయస్థానంపై విశ్వాసం పోతోంది. ఒకసారి కేసులో నిందితుడిగా పేర్కొనబడిన వ్యక్తి, ఏ కారణాల చేతనైనా 'టెర్రరిస్ట్ యాక్ట్' క్రింద కాని, 'టాడా' క్రింద కాని, లేక ఇతరత్రా నేరాలను ఆరోపించబడిన వ్యక్తి యొక్క విచారణ సంవత్సరాలే కాదు, దశాబ్దాలు కూడా గడచిపోవడం జరుగుతోంది. న్యాయ శాఖా మంత్రిగారు స్వయంగా లాయర్, వారికి జైళ్లలో ఖైదీలు ఏ విధంగా మగ్గిపోతున్నారు అనేది వారికి స్వయంగా అనుభవం వుంది. మీరు నేరానికి అనుగుణంగా -- నేరం ఐ.పి.సి. సెక్షన్ 302 క్రిందకు వచ్చేదైతే, 2 సంవత్సరాల కాల వ్యవధిని నిర్ణయించండి.

జైళ్ల నుంచి కోర్టుకు నిందితులను తరలించడానికి కావలసిన పోలీసు బందోబస్తు (ఎస్కార్ట్) ప్రభుత్వం కల్పించలేకపోవడంతో వారు జైళ్లలో మగ్గిపోవడం జరుగుతోంది. నిందితుడు, నేరం ఆరోపించబడి జైలులో వుంచబడి, నేర విచారణ జరగడంలో జాప్యం జరగడంతో, అతను నేరం రుజువు అయితే ఎంత శిక్ష పడుతుందో, ఆ శిక్షా కాలం కంటె ఎక్కువ కాలం జైళ్లలో మగ్గిపోవడం జరుగుతోంది. ఆ విధంగా కాకుండా కూడా కొన్ని పరిస్థితులలో నేరం ఆరోపించబడి అతను నేరాన్ని ఎదుర్కోవడం జరుగుతోంది. అటువంటప్పుడు, అటువంటి వ్యక్తులను న్యాయస్థానానికి న్యాయ విచారణ కొరకై తీసుకువెళ్ల వలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. ప్రభుత్వం సరియైన సమయంలో విచారణ పూర్తి చేయడానికి సౌకర్యాలను కల్పించలేకపోతోంది కాబట్టి మీరు నిర్ణీత కాల వ్యవధిని నిర్ణయించండి. సెషన్స్ కోర్టులో విచారణ పూర్తి కావడానికి 2 సంవత్సరాల వ్యవధిని నిర్ణయించండి. సబ్ కోర్టులో అయితే, ఐ.పి.సి. 306, 307 క్రింద నేరాలకు సంబంధించి ఒక సంవత్సరం కాల పరిమితిని నిర్ణయించండి. ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో అయితే, 6 మాసాల కాల వ్యవధిని నిర్ణయించినట్లయితే, బాధితులకు కూడా తమపై అత్యాచారం జరిపిన, లేక తమకు అన్యాయం చేసిన దోషి శిక్ష పొందాడనే తృప్తి వారికి మిగులుతుంది. లేకపోతే గెలిచిన వాడు ఓడిన విధంగా అయి, ఓడిన వాడు పూర్తిగా 'బర్‌బాద్' అయిపోతాడు. ఆర్థిక శాఖా మంత్రిగారు ఎందుకో నవ్వుతున్నారు.

శ్రీ వై.రామకృష్ణుడు : నేను ఎందుకు నవ్వుతున్నానంటే లా బిల్ మీద 'అన్‌లాఫుల్ డిస్కషన్' జరుగుతోంది. బిల్ కంటెంట్స్ వేరు. జీవన్ రెడ్డిగారూ, this Bill is with regard to the pecuniary jurisdiction. ఆయన చాలా జనరలైజ్ చేసి మాట్లాడుతున్నారు బిల్ మీద. అలా కాకుండా బిల్‌లోని క్లాజెస్ మీద మాట్లాడితే బిల్‌కు న్యాయం జరిగినట్లవుతుంది.

శ్రీ టి.జీవన్ రెడ్డి : ఐ యాం సారీ . గౌరవ న్యాయ శాఖా మంత్రిగారు బిల్లును ప్రతిపాదించినపుడు కక్షిదారులకు సౌకర్యంగా వుండడం కోసం, వారికి దూర ప్రాంతాలకు వెళ్లేందుకు అయ్యే అదనపు ఆర్థిక భారం తగ్గించడానికి, జురిస్‌డిక్షన్ పెంచడానికి ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని మనవి చేసారు. మీ పాలసీ justice at the door steps అని చెప్పడం జరుగుతోంది. But I would like to know as to where is the justice at the door steps ? ఆ విధంగా కాకుండా ఒక మంచి బిల్లు తీసుకు వచ్చినందుకు దీనిని సమర్థిస్తున్నాను. ఇంకా చేపట్టబోయే సవరణల గురించి మీ దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. తాలూకా కేంద్రాలలో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులు లేవు. అందుచేత అక్కడ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులను ఏర్పాటు చేయడంతోపాటు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులలో న్యాయాధిపతుల పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నాను. అలాగే అదనపు జిల్లా కోర్టులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో

ఒక నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను. గతంలో సబ్ కోర్టులు వున్న స్థానాలలో జిల్లా కోర్టులను ఏర్పాటు చేసినట్లయితే, లిటిగెంట్లకు న్యాయం జరిగినట్లవుతుంది.

దయచేసి కేసు విచారణకు సంబంధించి కాలపరిమితిని మీరు నిర్ణయం చేయండి. కేసు విచారణకు సంబంధించి కాల పరిమితిని నిర్ణయించడంలో జాప్యం జరిగినట్లయితే, just now as my learned friend Sri Asad said, "justice delayed would be justice denied" is absolutely correct. That is what is happening in the State. ఆ విధమైన పరిస్థితి ఉత్పన్నం కాకుండా లా ఆఫీసర్స్‌తో చర్చించండి, హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో కూడా చర్చలు చేసి మీరు కాల వ్యవధిని నిర్ణయం చేసినట్లయితే కక్షిదారులకు నిజమైన న్యాయం చేకూర్చిన వాళ్లమవుతామని తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI: Speaker Sir, we welcome the Bill to amend the Andhra Pradesh Civil Courts Act, 1972. The present position is that the jurisdiction of the Junior Civil Judge also known as Munsif Court is upto Rs.1 lakh. From Rs.1 lakh to Rs.5 lakhs it is under the jurisdiction of the Senior Civil Judge. Above Rs.5 lakhs, the jurisdiction will be of the District Courts. The present Bill proposes to enhance the powers of the Munsif Court wherein it is proposed that the jurisdiction of the Munsif Court would be ranging from Rs.1akh to Rs.3 lakhs. From Rs.3 lakhs to Rs.10 lakhs, it would be dealt with by the Senior Civil Judge and above Rs.10 lakhs, it will be under the jurisdiction of the District Judge.

In this connection, Speaker Sir, mere increase in the pecuniary value would be of no use. What I strongly feel is that the number of courts should be increased and the same has been rightly pointed out by our senior Member, Sri T.Jeevan Reddy. For example, if we take Secunderabad Courts, where more than 150 cases are being dealt with every day, there is only one Senior Civil Judge and only one District Court. There is every need of increasing the number of courts. Similarly, if we take note of the courts at Hyderabad, there are only seven Senior Civil Judges and four District Courts. Speaker Sir, lot of litigations are going on. Matters pertaining to the year 1991 are now being heard in the year 2000. There is an immediate need to increase the number of courts because justice delayed is justice denied. I, therefore, request the Hon'ble Minister for Law to take up this matter with the Hon'ble Minister for Finance and get the necessary Budgetary allocation as the same would help the litigants in getting their cases solved very quickly. Speaker Sir, what is happening now a days is that for civil disputes, people are no more going to the courts because what they feel is that in the courts, litigations are going on and on for years together. Instead, they have more confidence in the goonda elements. People prefer to go for taswia. They go to some bloody goondas and mafia kings for settling their disputes.

Chairman, Sir, we do welcome the Bill. But the ultimate aim of the Bill is that cases should be dealt with on day to day basis. Therefore when we pass a Bill, we have to ensure that If there is a need for such a law, let such law be made and passed in this august House. If it is in the State List, we can amend certain sections so that at the end of the day, people who knock the doors of justice, will get justice.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, జడ్జిలకు వున్న 'ఏరియా ఆఫ్ ఆపరేషన్' ను పెంచుతూ, పవర్స్‌ను ఇన్‌క్రీజ్ చేస్తూ, ఈ బిల్లును తీసుకువచ్చారు. దీంట్లో క్రింద వున్న వారికి ఎంత లాభం అవుతుంది అనేదానికంటె గవర్నమెంట్‌కు దీనివల్ల ఇన్‌కమ్ ఎక్కువగా పెరుగుతుందని నా అభిప్రాయం . ఎందుకంటె జిల్లా కోర్టుకు పోవాలన్నా, ఎక్కడకు పోవాలన్నా మళ్లీ ఫీజ్ కట్టాలి.

సా.4.50

కాబట్టి, దగ్గరలో ఉన్నట్లయితే, తక్కువ వాల్యుయేషన్ చేసి దనికి కావాల్సిన ఫీజు పెంచడానికి అకాశం ఉంటుంది. కొన్నిసార్లు వాళ్లకి వాళ్లే దూరం వెళ్లే బదులు తక్కువకే కేసు ఎస్టిమేట్ చేసుకొనే సందర్భాలు ఉన్నాయి. దీని వాల్యూ తక్కువ చేయడం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన వాల్యూ తగ్గుతుందని నా అభిప్రాయం. మంత్రి గారు ఈ విషయమై చెప్పాలి. లోగడ సీనియర్ సివిల్ జడ్జీ, సబ్ జడ్జీ కోర్టుకి అన్‌లిమిటెడ్ జ్యూరిసిడిక్షన్ ఉండేది. దురదృష్టవశాత్తు ఎవరు రిప్రజంట్ చేశారో, చేయలేదో తెలీదు కానీ, 5 లక్షల రూపాయలకు కుదించారు. 5 లక్షల పైన ఉన్న రిజర్వుని, జిల్లా కోర్టుకి అధికారాలు సంక్రమింపజేస్తూ లోగడ పాస్ చేశారు. ఈ విషయాన్ని రామకృష్ణుడు గారి దృష్టికి తీసుకువచ్చినప్పుడు ఆయన ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారని మాకు సమాచారం ఉంది. నేడు ఈ చట్టాన్ని తీసుకువస్తున్నారు. ఇది బాగానే ఉంది. ఇది ప్రజలకు అందుబాటులో ఉండడానికి, అనుకూలంగా ఉండడానికేనని చెపుతున్నారు. టెనెన్సీకి సంబంధించీ, రైతులకు సంబంధించీ ఏవైతే వివాదాలు ఉన్నాయో, అవి మున్సీఫ్ కోర్టుకి జిల్లా కోర్టుకి మాత్రమే కలదు. వీటిని ఆ రకంగా కాకుండా సబార్డినేట్ కోర్టుకి, టెనెన్సీలో అప్పీల్ కి పవర్ ఇస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఆ దిశలో చేస్తే, క్రింది స్థాయిలో, గ్రామస్థాయిలో, ఉన్న పేద వారు మాత్రమే టెనెన్సీకి ల్యాండ్ తీసుకొని వ్యవసాయం చేస్తూ ఉంటారు. వీరికి బాగుంటుందని, అందుబాటులో ఉంటుందనీ మనవి చేస్తున్నాను. మోటార్ యాక్సిడెంట్ కేసుల విషయంలో, కేవలం జిల్లా కోర్టుకే వెళ్లాలని ఉంది. కొన్ని మోటారు యాక్సిడెంట్ కేసులను క్రింద కోర్టులకు ట్రాన్స్‌ఫర్ చే స్తే, క్రింది కోర్టులొ ట్రయల్ చేస్తే పేద వారికి లాభమౌతుంది. పిల్లల సంరక్షణ కోసం గార్డియన్స్ యాక్ట్ ఉంది. దానిని అమెండ్ చేయాలనీ, జిల్లా కోర్టుల నుండి అసిస్టెంట్ సెషన్స్ జడ్జీ కోర్టు కి బదిలీ చేస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. కోస్తా, ఆంధ్రా ఏరియాల్లో ఉన్న కో–ఆపరేటీవ్ ట్రిబ్యునల్స్ కేసులు విజయవాడలోఉన్న కోర్టులోనే పరిష్కరించాలి. ఆ రకంగా ఉన్న కేసులను జిల్లా కోర్టుకి బదిలీ చేస్తే , ఎక్కడో దూర ప్రాంతాలలోని వారు విజయవాడ రావాల్సిన అవసరం తగ్గుతుందని తెలియజేస్తున్నాను. సివిల్ కేసుల విషయంలో ఏవిధంగానైతే కొన్ని పవర్స్ ఇస్తున్నామో అదేవిధంగా క్రిమినల్ కేసుల విషయంలోనూ, ప్రత్యేకంగా, ఎస్కార్ట్ లేదని చాలా మంది జైళ్లలోనే ఉంటున్నారు. జైళ్లకువెళ్లి ట్రయల్ చేసే సిస్టం కొంత ఉంది. వాటి నెంబరాఫ్ సిట్టింగ్స్ కేవలం శనివారం కి మాత్రమే పరిమితమై పరిష్కరిస్తున్నారు. దీనిని పెంచాలని కోరుతున్నాను. నేను చంచల్‌గుడా జైళ్లకి వెళ్లి విచారించినప్పుడు ఎస్కార్ట్ రాకపోవడం వల్ల ఇబ్బందులౌతున్నాయని చాలా మంది రిప్రజంట్ చేయమని అడిగారు. వీటి విషయమై చర్య తీసుకోవాలని మంత్రి గారికి చెపుతున్నాను. ఈ కోర్టులలో ఒక్కో రోజు అనేక కేసులు ఉంటాయి. కాల్ షీట్స్ అని మార్నింగ్ వచ్చిన వారిని పిలుస్తూనే ఉంటారు. వీరు వచ్చామని అటెండెన్స్ వెయించుకొని, తిరిగి ఎన్నడు రావాలో చెప్పడానికి రెండు, మూడు గంటలు తీసుకొంటుంటారు. ఈ కోర్టులను పెంచి ఈ ప్రత్యేక లిమిట్‌లో ఇన్ని కేసులు వెంట వెంటనే పరిష్కరించాలని పెడితేతప్ప ఈ కేసులు డిస్పోజ్ కావు. కేసులను డిస్‌పోజ్ చేసే పద్ధతి ఉంది. ఎప్పటికప్పుడు హై కోర్టు జడ్జీలు, జిల్లా కోర్టులను సూపర్‌వైజ్ చేస్తున్నామని అంటున్నారు. జిల్లా కోర్టు జడ్జీలు క్రింది కోర్టులను

సూపర్‌వైజ్ అంటున్నారు. కానీ వాస్తవంగా అలా జరగడం లేదు. ఏదో ఒకరిద్దరు ఇంట్రస్టెడ్ ఉంటే ఆ రకంగాజరుగుతున్నాయి. ఆ క్రింద ఉండే వారిని వర్క్ఔట్ చేసే విధంగా, ఆ కేసులను త్వరగా డిసపోజ్ చేసే విధంగా, ఒక వేళ ఆ కేసులు ఎక్కువగా ఉంటే, క్రొత్త కోర్టులను ఏర్పాటు చేసి కేసుల పెండింగ్ లేకుండా చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ బిల్లుని మేము వెల్‌కం చేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, పెక్యూనియరీ జూరిస్‌డిక్షన్ పెంచడం వల్ల లిటిగెంట్ సూట్ వాల్యూ పెరగడం వల్ల అన్నిరకాల ఉపయోగాలు ఉంటుందన్న ఈ బిల్లు ఉద్దేశ్యం సరైనదే. కేసులు పెండింగ్ ఉండడం వల్ల కానీయండీ, న్యాయం కోసం ఆ లిటిగేషన్‌ని ఆపడానికి దూర ప్రాంతానికి వెళ్లకుండా అందుబాటులో ఉన్న కోర్టులలో కేసు పరిష్కారమైపోడానికి, ఇది ఉపయోగ పడుతుంది. ఈ సందర్భంగా కొన్ని మౌలికమైన విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సి ఉంది. అవేమంటే, ఎ.జి.పి. ల నియామకంలో కొన్ని జాప్యాలు జరుగుతున్నాయి. అందువల్ల కొన్ని సివిల్ సూట్స్ పెండింగ్‌లొ ఉంటున్నాయి. ఇంతకు ముందు నోషనల్ వాల్యూ కొంత వరకు తగ్గించి సూట్ ఫైల్ చేసేవారు. ఇంజంక్షన్స్, సింపుల్ సూట్స్, పార్టీషన్ సూట్స్ బెడద కొంత వరకు తగ్గింది. అసలు, సూట్ నెంబరింగ్ విషయంలో 1990-95కీ, ఇప్పటికీ అడ్వకేట్స్‌కి ఒక్కోసారి ఏమిచేయాలోఅన్న ఆలోచన వస్తుంది. మిత్రులు ఒవైసీ గారు చెప్పినట్లు సత్వరంగా కేసులు డిస్పోజ్ కావడం లేదు. అది ఏ కోర్టులో అన్నది చెప్పడం కాదు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. అయిడెంటిఫైడ్ కేసుల్లో మాత్రమే కొంత మేరకు స్పీడప్ చేసి కేసులు డిస్పోజ్ చేస్తున్నారు. మిగిలిన వాటిని 1995-96 కేసులనిచెప్పే ప్రమాదం ఉంది. క్లయింట్ గెలిచిన వాడు ఇంట్లో ఏడుస్తాడు, ఓడిన వాడు బయటేడుస్తాడన్న సామెత ఉంది. ఆ రకంగా జరుగకుండా ఉండాలంటే ఇది సరైనదే. జనరల్‌గా న్యాయశాఖ మంత్రి గారు సభలో దొరకడం కష్టం. ఈ రోజు బిల్లు ఇంట్రడ్యూస్ చేశారు కాబట్టే ఇక్కడ ఉన్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు సాయంత్రం తప్పక దొరుకుతారు. ఉదయమైతే ఏ గుళ్లోనో దొరుకుతారు. కాబట్టి ఆయన (శ్రీ నర్సింహయ్య) కమ్యూనిస్ట్ కాబట్టి ఆ విధంగా చెప్పడం భావ్యంకాదు.

శ్రీ నోముల నర్సింహయ్య :- లోయర్ కోర్టుల్లో పూర్తిగా సూట్స్ ఫైల్‌కాని పరిస్థితి ఉంది. ఇది దీనికి ప్రధాన కారణం. ఇంతవరకు క్లయింట్స్ యాంటీ సోషల్ ఎలిమెంట్స్‌ని, తీవ్రవాదుల్ని ఆశ్రయిస్తున్నారు. ఈ విషయంలొ స్టెప్స్ తీసుకొంటారని ఆశిస్తున్నాను. మోటార్ యాక్సిడెంట్ కేసుల గురించి కనీస ఇంజూరీల గురించి, గ్రీవియస్ ఇంజూరీలకి సంబంధించైనా మ్యాజిస్ట్రేట్ కోర్టులకి, లోయర్ కోర్టులకి జూరిస్‌డిక్షన్ ఇస్తే బాగుంటుంది. ప్రధానంగా కుప్పలు తెప్పలుగా పేరుకొన్న కేసులు ఏమిటా అని చూస్తే సివిల్‌సైడ్ ఉన్న ఎమ్.ఎ. కేసులని తెలియజేస్తున్నాను.
సా.5.00

వాటిని లోక్ అదాలత్‌లో పెట్టి, ఇన్స్యూరెన్స్ వాళ్లను బ్రతిమాలవలసి వస్తున్నది. అది తప్పి పోయే పరిస్థితి తీసుకు రావాలంటే, ప్రభుత్వం దీనిని గూర్చి ఆలోచించవలసిందిగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. చివరగా మరో విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. కోర్టు ఫీజు పెరగడం వల్ల ప్రజలకు ఏదో లాభం అవుతుందని కాదు. కోర్టుల ఫీజు పెరగడం వల్ల సామాన్యుడు ఇబ్బందుల పాలవుతున్నాడు. అందువల్ల కోర్టు ఫీజును తగ్గించేందుకు కొంత ప్రయత్నం చేస్తే, జస్టిస్ కోసం మనం ప్రజలకు కొంత సహాయం చేసిన వారం అవుతాము. కనుక ఆ విధంగా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇది సందర్భం కాకపోయినప్పటికీ, ప్రత్యేకంగా సివిల్ వ్యవహారాలకు సంబంధించి, జిల్లా మున్సిఫ్‌కు సంబంధించిన జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ వ్యవహారాల గూర్చి మనం మాట్లాడ కూడదు. కానీ ఎ.పి.పి.ల అపాయింట్‌మెంట్స్ లేకపోవడం వల్ల రెండు, మూడు కోర్టులకు ఒకే ఎ.పి.పి. పని చేయవలసి వస్తోంది. వారానికి ఒకసారి, రెండుసార్లు వారు అతిథి నటులలాగా కోర్టులకు వస్తున్నారు. దీనితో అక్కడ ప్రజలు చిక్కులను, ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది. ఈ విషయాన్ని గతంలో కూడా తమరి దృష్టికి తీసుకు రావడం జరిగింది. దయచేసి

దీనిని అర్జెంటు విషయంగా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. సాధారణంగా పిక్ పాకెటర్స్‌కు 2, 3 నెలల శిక్ష పడుతుంది. కానీ ప్రస్తుత పరిస్థితులలో 5 నెలలు అతను జైలులో వుండవలసి వస్తోంది. కనుక ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ బిల్లు మంచిదే. దీనిని బలపరుస్తున్నాను. ఆహ్వానిస్తున్నాను. ఆమోదిస్తున్నాను.

శ్రీ పి. కిష్టా రెడ్డి:- అధ్యక్షా, సివిలు కోర్టుల సవరణ బిల్లును ప్రభుత్వం ప్రతిపాదించింది. దీని ఉద్దేశ్యం చాలా మంచిది. కానీ రోజు రోజుకూ ల్యాండ్ వాల్యూ పెరుగుతూనే వుంది. దానిని దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం సీనియర్ జడ్జిలకు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకూ పెక్యునరీ జ్యూరిస్‌డిక్షను క్రింద పెంచడానికి ఈ బిల్లును ప్రవేశ పెట్టారు. అదే విధంగా అప్పిలేట్ కోర్టులకు పెక్యునరీ జ్యూరిస్‌డిక్షన్ క్రింద ఒక లక్ష రూపాయల నుంచి 3 లక్షల రూపాయలకు ప్రతిపాదించారు. కానీ నేను ప్రభుత్వాన్ని తమరి ద్వారా, అప్పిలేట్ అథారిటీకి రూ. 3 లక్షలు కాదు, 5 లక్షల వరకు అప్పీల్స్ విచారణ చేయడానికి అధికారం యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు తోటి శాసన సభ్యులు నరసింహయ్యగారు , సివిల్ కోర్టులలో కేసులు డిస్పోజ ల్ కావడం లేదన్నారు. కోర్టులలో పేరుకు మాత్రమే కేసులు పెండింగు వున్నాయి. గుర్తించిన కేసులు మాత్రమే జడ్జిమెంటుకు తీసుకోబడుతున్నాయి. తండోపతండాలుగా కేసులు పెండింగులో వుండి న్యాయం జరగడం లేదు. డిస్పోజల్ కావడం లేదు. ఈ బిల్లులో ఉద్దేశ్యం మంచిదే. ఒకసారి కేసు పెద్ద కోర్టుకు వస్తే దానిలో న్యాయం సరిగా జరుగుతుందని, పెక్యునరీ జ్యూరిస్‌డిక్షన్‌ను పెంచడం అన్న ఉద్దేశ్యం బాగుంది. ఇప్పుడు తోటి మిత్రులు చెప్పినట్లుగా, కొన్ని కేసులలో అదీ, మోటర్ యాక్సిడెంట్ కేసులలో, జిల్లా కోర్టులకు పరిమితి వుంది. దాని వలన పేదవారు న్యాయం కోసం కోర్టులకు వెళ్లడానికి వీలు పడటం లేదు. కనుక తమ ద్వారా నా సూచన ఏమంటే మోటర్ యాక్సిడెంట్ కేసుల క్లైమ్స్ కూడా సీనియర్ సివిల్ జడ్జిలకు డిస్పోజ్ చేయడానికి జ్యూరిస్‌డిక్షన్‌ను కల్పించవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా , వేల, లక్షల ల్యాండు ఎక్విజిషను కేసులు వున్నాయి. అవన్నీ కోర్టుల్లో పెండింగులో వున్నాయి. దాని వల్ల ప్రభుత్వానికి రోజుకు కోట్లాది రూపాయల పైన వడ్డీ భారం పడుతున్నది. కేసులు డిస్పోజల్ కావడం లేదు. 10, 12 సంవత్సరాల కేసులు కూడా కోర్టులలో వుంటున్నాయి. చట్ట ప్రకారం సంవత్సరానికి 15 శాతం వడ్డీ భారం ప్రభుత్వం పై పడుతున్నది. నిన్న ముఖ్యమంత్రి గారు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ల్యాండ్ ఎక్విజిషన్‌కు సంబంధించిన కేసులను లోక్ అదాలత్‌కు రిఫర్ చేస్తామన్నారు. అదే విధంగా మా మెదక్ జిల్లాలో కూడా వేలాది కేసులు పెండింగులో వున్నాయి. డిస్పోజల్ కావడం లేదు. సుప్రీం కోర్టు నిర్ణయించిన ప్రకారం ల్యాండు వాల్యూను యిచ్చి, ఆ కేసులను కూడా లోక్ అదాలత్‌కు రిఫర్ చేసినట్లయితే బాగుంటుందని కోరుతున్నాను. ఎందుకంటే ఈ కేసులు డిస్పోజల్ కాకపోవడం మూలంగా ప్రభుత్వానికి నెలకు కోట్లాది రూపాయల వడ్డీ భారం పడుతున్నది. దానిని అవాయిడ్ చేయాలంటే , కేసులను క్విక్‌గా డిస్పోజల్ చేయాలని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే మనకు ఇంకా అనేక కోర్టుల అవసరం వుంది. 1999-2000 సంవత్సరంలో జహీరాబాద్‌లో సబ్‌కోర్టును పెట్టాలని కోరగా, హైకోర్టు కూడా దానిని రికమెండ్ చేసింది. అది ప్రభుత్వం వద్ద పెండింగులో వుంది.For the early disposal of the cases pending before the Courts I am requesting the Government of Andhra Pradesh through you to kindy sanction Sub-Court at Zaheerabad. కొత్త కోర్టు జహీరాబాదులో అవసరం వుంది. కాబట్టి తమరి ద్వారా I am requesting the Minister for Law and Courts. అదే విధంగా చాలా కేసులు రామాయంపేటవి పెండింగులో వున్నాయి. రామాయంపేటలో కోర్టులేదు. మున్సిఫ్ కోర్టు మాత్రమే వుంది. అందువల్ల అక్కడి వారంతా మెదక్‌కు పోవలసి వుంది. అది చాలా దూరం కావడం మూలంగా చాలా కేసులు డిస్పోజ్ కావడం లేదు. సివిల్ కేసులు 10, 15 సంవత్సరాలకు కూడా డిస్పోజ్ అవడం లేదు. Already, they have taken decision to sanction one Sub-Court at Zaheerabad. కానీ ఇంతవరకు ఏమీ చేయలేదు. To get early disposal and to get justice early Court is necessary there, కాబట్టి మంజూరు చేయాలని కోరుతూ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

MS RATAKONDA SHOBA: Sir, I thank you for giving me this opportunity to speak. I extend my full support to the amendments to Sections 5,9 and 16 being brought in the A.P Civil Courts Bill,2000 which has been introduced by our Hon'ble Minister for Law and Courts. As the value of the immovable properties is getting steeply hiked and devaluation of money is taking place year after year and as suggested by the High Court of Andhra Pradesh the Government has decided to enhance the economic jurisdiction of the Senior Civil Judges and the appellate jurisdiction of the District Judges as well as the Chief Justice in the State. These amendments help the common man especially the poorer sections and the Act which is going to be amended by way of this Bill can remove all the inconveniences faced by the common people in the recent years. Keeping in view the interests of the common man I suggest that this jurisdiction can be raised further. I further suggest that once the decisions are taken in the Sub-Court the appeals can be preferred in the District Civil Court itself instead of the High Court for the convenience and betterment of the people. I plead the Government on behalf of the women of Andhra Pradesh that more Mahila Courts can be opened for the welfare of the women.

శ్రీ పి. చంద్రశేఖర్ :- అధ్యక్షా, ఈ బిల్లుపైన 16 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ముందుగా నేను వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అందరూ కూడా దీనిని ఏకగ్రీవంగా ఆహ్వానించారు. ఇది చాలా మంచి పరిణామం . ముఖ్యంగా ఈ బిల్లు ఉద్దేశ్యం ఏమంటే, ఇమ్మూవబుల్ ప్రాపర్టీస్ యొక్క వాల్యూ ఇన్‌క్రీజ్ అయింది. కనుక తద్వారా మున్సిఫ్ కోర్టులు, సబ్ కోర్టులు, జిల్లాకోర్టులు ఏవైనా గానీ, సివిల్ లిటిగేషన్ కేసులు తీసుకుని ఎవరైతే కేసులు వేసుకుంటున్నారో వారికి ఇన్‌కన్వీనియన్స్ కాకుండా , వాల్యూ ఎక్కువయింది కాబట్టి హైకోర్టుకు రాకుండా అక్కడే జిల్లా స్థాయిలో పరిష్కారం చేసుకొనేందుకు గాను, హైకోర్టు కూడా రెకమెండ్ చేయడం జరిగింది. దాని ప్రకారం చేశాము. దీని మూలంగా ఈనాడు సబ్ కోర్టులో 5 లక్షల రూపాయల వరకూ విలువైన ఆస్తులపైన,రూ. 10 లక్షలు మించిన ఆస్తుల పైన కూడా ఒరిజినల్ సూట్ వేసుకొనడానికి ఆస్కారం వుంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. సివిల్ లిటిగెంట్స్‌కు ఆ కేసులు అక్కడ వుండటం అడ్వాంటేజ్‌గా వుంటుందని కూడా తెలియజేస్తున్నాను.

సా.5.10

మున్సిఫ్ కోర్టు తరువాత అపీలు జిల్లా కోర్టులో జరుగుతుందని మనకు తెలుసు. లక్ష రూపాయల వరకు మున్సిఫ్ కోర్టు జ్యూరిస్‌డిక్షన్ ఉన్నందువల్ల దాని వ్యాల్యు కూడా పెరిగి లక్ష రూపాయల తేడాతో హైకోర్టుకు రావలసి ఉండెను. జిల్లా కోర్టుకు 3 లక్షల రూపాయలు చేయడం జరిగింది. సబ్ కోర్టులో ఏమన్నా చేస్తే జిల్లా కోర్టులో వేసుకోవచ్చు. శోభగారు చెప్పినట్లుగా సబ్ కోర్టు డిసిషన్సు అన్నీ కూడా హైకోర్టు బదులు జిల్లా కోర్టులో అప్పీల్ చేస్తే బాగుంటుంది అన్నారు. ఈ విషయం హైకోర్టు వారితో సంప్రదిస్తాం, వారు ఒప్పుకుంటే మాకు ఏమి అభ్యంతరం లేదు. చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి సత్వరం పరిష్కారం జరగాలని ఏకగ్రీవంగా అందరు చెప్పారు . 'Justice delayed is justice denied' ఇంకో మాట కూడా ఉన్నది జస్టిస్ 'Justice hurried is justice burried.'కేసులను సత్వరం చేస్తామనే దాంట్లో న్యాయ చేయడానికి ఆస్కారం కూడా లేదు.

SRI ASADUDDIN OWAISI: How can justice be hurried? Kindly recoin the words.

శ్రీ పి.చంద్రశేఖర్ :-ఓవైసీ న్యాయవాది కాదు వారికి తెలియదు, జీవన్‌రెడ్డిగారు న్యాయవాది వారికి తెలుసు ఇతర న్యాయవాదులకు తెలుసు. కోర్టులో ఇద్దరు న్యాయవాదులు కాంప్రమైజ్ అయిపోయి కేసు త్వరగా క్లోజ్ చేస్తారు. ఒక్కొకసారి క్లైంటు పూర్వాపరాలు అర్ధంకాక తరువాత వచ్చి మళ్లా బాధపడడం జరుగుతున్నది. క్రిమినల్ సైడ్ మెటీరీయల్ విట్‌నెస్ ఎగ్జామిన్ చేయకుండా త్వరగా చేద్దామని ముగించేవి కూడా ఒక్కొకసారి అక్కడ అన్యాయం జరుగుతుంది.

శ్రీ డి .శ్రీనివాస్: అధ్యక్షా, ఇంత బ్రహ్మాండంగా ఈ సెషన్‌లో ఏ బిల్లు మీద కూడా ఆమోదం దొరకడం మేము చూడలేదు. దురదృష్టవశాత్తు అక్కడ మంత్రులకు అలవాటు అయిపోయి లేని కాంప్లికేషన్సు చేసుకొంటున్నారు. చాలా బ్రహ్మాండంగా , మర్యాదగా ఏకకంఠంతో దానిని ఆ మోదిస్తే he is telling that justice hurried is justice burried.. మీరు టైము ఫిక్సు చేసినా కండిషన్సు పెట్టినా కాంప్రమైజ్ చేసుకొనే వారిని ఎవరు ఆపలేరు. వారు ప్రాక్టీస్ చేస్తున్న చాలా సీనియర్ లాయర్.

శ్రీ డి .నాగేందర్:అధ్యక్షా, ఈ బిల్లు కంటే ముందు మనీ లెండింగ్, పాన్‌బ్రోకర్ బిల్సు ఉన్నాయి. నా బిల్లు ముందు తీసుకోండి నాకు వేరే కార్యక్రమాలు ఉన్నాయని మంత్రిగారు మమ్ములను రిక్వెస్టు చేశారు. కోతికి కొబ్బరి కాయ దొరికినట్లు మైక్ దొరికింది కదా అని ఏదో చెబుతూ పోతావున్నారు. కొన్ని మాడిఫికేషన్సుతో ఈ బిల్లును అందరూ ఏకీభవించారు. దానికి మటకు పరిమితమై మాట్లాడక ఏదో దొరికింది కదా అని లైవ్‌లో సూట్ అంతా చూపిస్తున్నారు.

శ్రీ పి . చంద్రశేఖర్:అధ్యక్షా, జీవన్‌రెడ్డిగారు లా బిల్లు పైన అన్‌లాఫుల్‌గా డిస్‌కస్ చేస్తారని మా లెజిస్లేటివ్ ఎఫైర్సు మంత్రిగారు చెప్పారు . జీవన్‌రెడ్డిగారు మాట్లాడిన దానికి జవాబు చెప్పవలసిన బాధ్యత నాకు ఉన్నది. నేను జవాబు చెప్పకుండా కూర్చుంటే మంత్రిగారికి ఏమి తెలియదు వారు కూర్చున్నారు అంటారు. కొన్నిసార్లు పొస్టు చేయాలని మున్సిఫ్ కోర్టులో ట్రైల్ కోర్టులో జరుగుతోంది. మెటీరియల్ విట్‌నెస్ ఎగ్జామ్ చేయకుండా కేసు క్లోజ్ చేసిన సందర్బాలు కొన్ని ఉన్నాయి. అందులో కూడా న్యాయం సక్రమంగా జరగలేదు, అటువంటివి కొన్ని ఉంటాయి కొన్ని చోట్ల డిఫెన్సు రాలేకపోతే మెజిస్ట్రేట్‌గారు నీకు టైము ఇచ్చాను రాలేదు కనుక క్లోజ్ యువర్ విట్‌నెస్ అని చెప్పిన సందర్బాలు ఉన్నాయి. ఎప్పుడు హర్రీడ్‌గా ఉండదు, బోత్ పార్టీస్‌కు ఆపర్చ్యునిటి ఇవ్వవలసిన అవసరం ఉంది. కోర్టులో విట్‌నెస్ సక్రమంగా రాలేక, లేకపోతే క్లైంటు కావలసిన డాక్యుమెంటు ఇవ్వలేకపోవడం వలన, క్రిమినల్ కేసుల్లో ఎస్కార్ట్ లేని కారణంగా, విట్‌నెస్‌లు రాలేని కారణం, ఎన్నో రకరకాల కారణాలవలన కేసులు పెండెన్సీ పడతా వుంటాయి. మీరు అడిగారు కాబట్టే నేను చెబుతున్నాను కాని లైవ్‌లో నా సూట్ కనపడాలని కాదు. జీవన్‌రెడ్డిగారు కాల వ్యవధి పెట్టమని అడిగారు. కాల వ్యవధి అనేది ప్రభుత్వ అధికారుల పరిధిలో లేదు ,ఇది హైకోర్టు జ్యూరిస్‌డిక్షన్‌లో ఉంటుంది. ప్రతి జిల్లాలోను హైకోర్టు జడ్జిని ఇన్‌చార్జీగా పెట్టుకొంటారు వాళ్లు 3,4 నెలలకు పోయి అక్కడ పెండెన్సీ కేసులు తీసుకొని ఈ టైము లోపల కేసులు అన్నీ చేయవలసివుంటుందని సంబందిత అధికారులకు డైరక్షన్సు ఇస్తూవుంటారు. దాని ప్రకారం వాళ్లు కేసులు డిస్‌పోజల్ చేస్తూవుంటారు. అలాగే కొత్త కోర్టులు ఏర్పాటు చేయమని అడిగారు. హైకోర్టు రికమెండు చేయవలసిన అవసరం ఉంటుంది దాని ప్రకారం చేస్తాము. ప్రిన్సిపల్ సెషన్ జడ్జీ కోర్టు జిల్లా హెడ్ క్వార్టర్సులో ఉంటుంది. అడిషనల్ సెషన్ జడ్జి కోర్టును జిల్లా హెడ్ క్వార్టర్సులో కాకుండా వేరేచోట పెట్టమని అడిగారు. ఫుల్‌కోర్టు, హైకోర్టులో ఉండే అందరు జడ్జిలు కూర్చుని ఒక నిర్ణయానికి వచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా జిల్లా హెడ్ క్వార్టర్సులో తప్ప మిగతా చోట్ల జిల్లా కోర్టులు పెట్టకూడదని నిర్ణయం తీసుకొన్నారు. వారు దానిని మార్చుకొని ప్రభుత్వాన్ని ఆదేశిస్తే ప్రభుత్వం పెడుతుంది, హైకోర్టులో వాళ్లు మార్చుకోనంతవరకు అ నిర్ణయం అలాగే ఉంటుంది. శిక్ష పడే కాలం కన్నా ట్రయల్‌లో ఎక్కువ కాలం ఉంటున్నారు. అందుకొరకు చీఫ్ జస్టీస్ ఆనంద్‌గారు జైల్‌లో ఉండే వాళ్లు వీడియో ద్వారా ట్రయల్ చేసుకోవచ్చునని సూచన ఇచ్చారు . కేంద్ర ప్రభుత్వం చట్టం చేసి దాని ప్రకారం సంబందిత హైకోర్టులో ఇచ్చి వస్తే ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. అది ప్రభుత్వానికి చాలా లాభసాటిగా ఉంటుంది, ఎస్కార్టు ఖర్చు అంతా తగ్గుతుంది కేసులు స్పీడుగా పరిష్కారం అవుతాయి. హైకోర్టు నుంచి వచ్చిన తరువాత ఫైనాన్సు కంకరెన్సు తీసుకొని దాని ప్రకారం కోర్టుల సంఖ్యను

పెంచడానికి ఆస్కారం ఉంటుంది. సికింద్రాబాదు కోర్టు విషయం పరిశీలన చేస్తాము ఎక్కడైనా కోర్టు కొత్తగా పెట్టాలంటే హైకోర్టు పర్మిషన్ ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ఇంద్రసేనారెడ్డిగారు ఈ బిల్లువల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని అన్నారు, ఆదాయం పెరగడానికి ఆస్కారం లేదు. ఇది వరకు ఆయన వేరే కోర్టులో కట్టే కోర్టు ఫీజ్ ఎంత ఉన్నదో అంత ఆ కోర్టులోనే కట్టుకుంటాడు. సబ్ కోర్టుకు అన్‌లిమిటెడ్ పవర్సు ఉన్నాయన్నారు, కోర్టుకు ఎంత అధికారం ఉండాలనేది హైకోర్టు నిర్ణయిస్తుంది. 304 కేసు విషయంలో ఇద్దరు, ముగ్గురు సభ్యులు చెప్పారు. ఇప్పుడు జిల్లా కోర్టులో ఉంటున్నాయి, జిల్లా కోర్టు తీసి సబ్ కోర్టుకు అడిగారు. ఇది హైకోర్టు నిర్ణయం చేయవలసిన అవసరం వున్నది. 304 (ఎ) క్రింద మోటారు వెహికల్సు చట్ట ప్రకారం జిల్లా కోర్టుకు మాత్రమే అధికారం ఉన్నది. ప్రభుత్వానికి మార్చే అధికారం లేదు. హైకోర్టుకు మీ సూచనలు తెలియచేస్తాము, హైకోర్టు ఒప్పుకుంటే మాకే మంచిది. పెండెన్సీ పోయి సత్వర పరిష్కారానికి ఆస్కారం ఉంటుంది. లోక్ అదాలత్‌లో 304 (ఎ) కేసులు అన్నీ తీసుకొని చాలా చోట్ల కూడా స్పీడ్‌గా డిస్‌పోజ్ చేస్తున్నారు. ఎందుకంటే ఇన్‌సూరెన్సు కంపెనీ దీంట్లో ఇన్‌వాల్వుమెంటు ఉంటుంది, డబ్బులు ఇస్తారు కనుక అది జరుగుతోంది. నరసయ్యగారు మాట్లాడుతూ కోర్టులో ఫీజ్ పెంచవద్దు అన్నారు, కోర్టు ఫీజ్ మనం పెంచడం లేదు, హైకోర్టు వాళ్లు చెబుతారు దాని ప్రకారం చేస్తాము . సెక్షన్సు 323,324 మున్సిఫ్ మెజిస్ట్రేటు కోర్టు చూస్తుంది అంతకు పైబడిన కేసులు ఉంటే తప్పకుండా సబ్ కోర్టు చూస్తోంది. అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పోస్టులను భర్తీ చేయడానికి పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు చెప్పాము. కమిటీ కూడా ఏర్పాటు చేశాము. ఆ సెలక్టు కమిటి వాళ్లు చూసుకొంటారు. కృష్ణమూర్తిగారు దిగువ కోర్టుకు పెక్యూనరీ జూరిస్‌డిక్షన్‌ని 5 లక్షల రూపాయలు చేయమని అడిగారు. మనం చేయడానికి వీలులేదు . హైకోర్టు వాళ్లు ఒప్పుకొంటే చేస్తాము. 3 లక్షల రూపాయల నుంచి 5 లక్షల రూపాయలకు పెంచడానికి ఆస్కారం వుంది. అది చేసుకుందాము.

సా.5.20

ల్యాండ్ ఎక్విజిషన్ విషయంలో కూడా ఒక మాట చెప్పారు. ల్యాండ్ ఎక్విజిషన్‌కు సంబధించిన కేసుల పెండింగ్‌వల్ల ఇంట్రెస్ట్ ఇన్‌క్రీజ్ అవుతుంది. దానివల్ల ప్రభుత్వానికి నష్టం. ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. ఈ కేసులు లోక్‌అదాలత్‌లో పరిష్కరించటానికి అవకాశం ఉన్నది, ఆవిధంగానే చేస్తున్నారు. టైటిల్ డిస్పూట్స్, షేర్ డిస్పూట్స్ ఎక్కువగా ఉన్న కేసుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మిగిలిన కేసులు లోక్‌అదాలత్ పరిశీలన చేయవచ్చు. జహీరాబాద్‌లో సబ్‌కోర్టు, రామయంపేటలో మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు కావాలని గౌరవసభ్యులు కోరారు. ఇది హైకోర్టు పరిధిలోఉన్న విషయం. హైకోర్టుకు తెలియపరచి పరిశీలన చేస్తాము. శోభగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ఆ విషయాలు కూడా పరిశీలిస్తాము. ఏది ఏమైనా సభ్యులందరూ ఏకగ్రీవంగా బిల్లుకు ఆహ్వానం పలికినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ ఈ బిల్లును ఆమోదించమని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారికి కొన్ని విషయాలు తెలియచేయదలచాను. మంచి బిల్లు ప్రవేశపెట్టినందుకు సభంతా ఏకగ్రీవంగా మద్ధతు పలికిందన్నారు. కాని దురదృష్టం ఏమంటే మేము మంచి సూచనలు చేశాము, గౌరవ మంత్రిగారు వాటిని స్పోర్టివ్‌గా తీసుకోకుండా విమర్శనాత్మంగా తీసుకున్నారు. "Justice delayed is justic denied". We have not suggested for hurried disposal. కాలపరిమితిని, వ్యవధిని నిర్ణయించమంటే దానికి వారు ఏమనుకుంటున్నారో నాకు అర్థంకావటంలేదు. దశాబ్దాలకాలంగా కేసులు నడుస్తున్నాయి. If you feel that we are suggesting for hurried disposal of cases, we can`t suggest anything.

శ్రీ పి. చంద్రశేఖర్: వివిధ కోర్టుల్లో ఉన్న పెండింగ్ కేసులు ఏవిధంగా డిస్పోజ్ చేయాలో హైకోర్ట్ రెవ్యూచేస్తుంది. జిల్లా స్థాయిలో జిల్లా కోర్టు రెవ్యూచేస్తుంది. మీరు కూడా ఒక లాయర్, మీకు తెలిసు. ఈ విషయాన్ని హైకోర్ట్ డీల్ చేస్తుంది, మనకు అధికారం లేదు. మీ ఆందోళనను మేము హైకోర్ట్‌కు తెలియపరుస్తాము.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: ఈ విషయంలో హైకోర్ట్ ఛీఫ్ జస్టిస్‌తో మాట్లాడమని కోరాము. రాష్ట్రంలో చాలా న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఉదాహరణకు గడచిన మూడు సంవత్సరాలుగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో మేజిస్ట్రేట్ పోస్ట్ ఖాళీగా ఉండటంవల్ల వందల సంఖ్యలో కేసులు పేరుకుపోయాయి. రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్స్‌తో మాత్రమే ఈ పోస్ట్‌లు నింపటం జరుగుతుంది. వారు అందుబాటులో లేకపోతే అటువంటిచోట్ల మీరు లా గ్రాడ్యుయేట్స్‌తో ఆ ఖాళీలను నింపటానికి ప్రయత్నంచేయండి. హైకోర్ట్ జడ్జిల పరిధిలో ఉంది కాబట్టి మీరు వారితో మాట్లాడండి. సివిల్ కేసెస్ విషయంలో కోర్టులో కేసు పెట్టడం కంటే పోలీస్ స్టేషన్‌కు వెళితే కేసులు తొందరగా డిస్పోజ్ అవుతున్నాయి. పోలీస్ స్టేషన్లలో కేసులు 10 రోజుల్లో పరిష్కరింపబడుతున్నాయి. అన్నలవద్దకు వెళితే కొన్ని గంటల్లోనే తీర్పులవుతున్నాయి. మేము సజెస్ట్ చేస్తున్న విషయాలను మీరు పాజిటివ్ దృక్పథంతో తీసుకుని ఏవిధంగా సమస్య పరిష్కరించగలమో ఆలోచించండి. మరొక ముఖ్య విషయం ఏమంటే పెద్ద తాలూకా కేంద్రాలలో ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటుచేయండి, క్రొత్తగా ఏర్పాటుచేయండి. అప్పుడు ప్రస్తుతం పనిచేస్తున్న కోర్టులలో పెండింగ్ కేసులు తగ్గిపోవటానికి అవకాశం ఉంది.

అదనపు జిల్లా న్యాయస్థానాలు జిల్లా కేంద్రాల్లో మినహా వేరే ఎక్కడా ఏర్పాటుచేయటానికి అవకాశం లేదని అంటున్నారు. నాకు తెలిసినంతవరకు మన రాష్ట్రంలో మూడు, నాలుగు జిల్లాల్లో జిల్లా కేంద్రంలో కాకుండా వేరేచోట కూడా ఈ అదనపు జిల్లా న్యాయస్థానాలు ఉన్నాయి. అనంతపురం జిల్లాలో హిందూపూర్‌లో, చిత్తూరు జిల్లాలోని తిరుపతిలో, కృష్ణా జిల్లాలోని విజయవాడల్లో అదనపు జిల్లా న్యాయస్థానాలు ఏర్పాటుచేసిన ఋజువులు ఉన్నాయి. కరీంనగర్‌లోని జిల్లా కేంద్రంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ కోర్టుకు అదనంగా మూడు అడిషనల్ కోర్టులు పనిచేస్తున్నాయి. అందులో ఉన్న ఒక అడిషనల్ డిస్ట్రిక్ కోర్టును జగిత్యాలవంటి పెద్ద డివిజన్‌కు తరలించడం అవసరం. ప్రభుత్వంపై ఎటువంటి ఆర్థికభారం పడదు. దానితో కక్షిదారులకు సదుపాయం కూడా కలుగుతుంది. ఒకవైపు justice at the door steps అని చెప్పుకుంటున్నారు మరొకవైపు న్యాయస్థానాల చుట్టూ తిరిగేట్లు చేస్తున్నారు. దయచేసి పెండింగ్ కేసుల డిస్పోజల్ విషయం హైకోర్ట్ ఛీఫ్ జస్టిస్‌తో డిస్కస్‌చేయండి . ఈ సమస్యలు మీ దృష్టిలో హర్రీడ్ డిస్పోజల్ అవుతుందా? మేము చేసే సూచన ఏమంటే దయచేసి you have a meeting with High Court Chief Justice. You take all the points raised by us to his notice. ప్రభుత్వం అటువంటి దృక్పథంతో ఆలోచనచేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి: గత సంవత్సరమే జహీరాబాద్‌లో సబ్‌కోర్టు శాంక్షన్ చేయాలని హైకోర్ట్ ప్రభుత్వానికి రికమండ్ చేసింది. అదేవిధంగా సివిల్ జూనియర్ జడ్జ్‌ను రామాయంపేటలో వేయాలని కూడా రికమండ్‌చేసింది. ఇవి ఎప్పుడు చేయబోతున్నారు? రెండవ విషయం ఏమంటే సింగరేణి ప్రాజెక్ట్‌లో కొన్ని కోట్ల రూపాయలతో ముడిపడి ఉన్న కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రతి సంవత్సరం గవర్నమెంట్ మీద రూ.10 కోట్లు భారంపడుతుంది. ఆ కేసులన్నీ ఎప్పుడు లోక్‌అదాలత్‌కు పంపుతారు?

శ్రీ పి. చంద్రశేఖర్: జీవన్‌రెడ్డిగారికి క్లియర్‌గా రిప్లైలో చెప్పాను. వారు చెప్పిన విషయం హైకోర్ట్ పరిధిలోకి వస్తుందని చెప్పాను. High Court feels that problems will arise. వర్క్ ప్రెజర్‌వల్ల మూడుచోట్ల అదనపు జిల్లా కోర్టులు పెట్టారు. ఆ తరువాత ప్రాబ్లమ్స్ వచ్చాయి. అప్పీలు పిటిషన్ క్రింది కోర్టులో వేస్తే తరువాత దానిని అడిషనల్ జిల్లా కోర్టుకు మూవ్‌చేస్తారు. దాంట్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి కాబట్టి ఇకముందు అదనపు జిల్లా కోర్టులను జిల్లా కేంద్రాలలో మాత్రమే ఇస్తామని చెబుతున్నారు. మేము ఈ విషయాన్ని పరిశీలించమని కోరాము. ప్రస్తుతం ఇది హైకోర్టు పరిశీలనలోఉంది. హైకోర్టు ఒప్పుకుంటే మాకెటువంటి అభ్యంతరం లేదు. హైకోర్టు ఒప్పుకుంటే పెట్టటానికి ప్రయత్నం చేస్తాము.

SRI T. JEEVANA REDDY: You make an attempt.

SRI P. CHANDHRASEKHAR: Already attempt is made. It is still pending before the HighCourt. రామాయంపేట, జహీరాబాద్‌లగురించి చెప్పారు. పరిశీలించి ఏమాత్రం వీలున్నప్పటికీ తప్పకుండా ప్రయత్నంచేస్తాము. సత్వరం న్యాయంచేయాలనే ప్రభుత్వానికి ఉంది. తొందరపడకుండా గౌరవసభ్యులు చెప్పినవి స్పోర్టివ్‌గానే తీసుకున్నాము, మీరు కూడా స్పోర్టివ్‌గానే తీసుకోవాలి. ధన్యవాదాలు.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Civil Courts (Amentment) Bill, 2000 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES

CHAIRMAN: There are no amendments to clauses 2 to 5, clause 1 Enacting Formula and Long Title and they are before the House.

The Question is:

"That clauses 2 to 5, Clause 1 Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion wasadopted and Clauses 2 to 5, Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

CHAIRMAN: I shall now request the Minister for Law and Courts to move the Motion for passing the Bill.

SRI P. CHANDRASEKHAR: Sir, I beg tomove:

"That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2000 be passed."

CHAIRMAN: Motion moved.

The Question is:

"That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2000 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

సా 5.30

## 2. 2000, ఆంధ్రప్రదేశ్ వడ్డీ వ్యాపారుల బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 26/2000)

## 3. 2000, ఆంధ్రప్రదేశ్ తాకట్టు వ్యాపారుల బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 27/2000)

SRI Y. RAMAKRISHNUDU : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Money Lenders Bill, 2000 be taken into consideration".

CHAIRMAN : Motion moved. Now, I would request the Minister for Legislative Affairs to explain the salient features of the Bill.

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, ఈ రెండు బిల్లులు కూడా సిమిలర్‌గా వుంటాయి కాబట్టి వీటిని ఒకేసారి డిస్‌కస్ చేసి, సెపరేట్‌గా పాస్ చేసుకోవచ్చు. రెండు బిల్లులను ఒకేసారి డిస్‌కస్ చేస్తే సమయం కూడా కలిసివస్తుంది.

CHAIRMAN : I have no objection. You can simultaneously move the Pawn Brokers Bill also .

SRI Y. RAMAKRISHNUDU : Sir, with your permission, I beg to move:

“ That the Andhra Pradesh Pawn Brokers Bill 2000 “ be taken into consideration.

CHAIRMAN : Motion moved.

Now, I would request the Minister for Legislative Affairs to explain the salient features of these two bills.

శ్రీ వై.రామకృష్ణుడు:- ఈరెండు బిల్స్‌లో ఒకటి మనీ లెండర్స్ బిల్లు, రెండవది పాన్ బ్రోకర్స్ బిల్ . ఈ రెండు బిల్లులు కూడా ఇంచుమించు ఒకటే, క్లాజెస్ కూడా 99శాతం ఒకేలా వుంటాయి. ఈ రెండు బిల్లులను తీసుకరావడానికి ముఖ్య కారణమేమంటే, రాష్ట్రంలో ఒక యూనిఫార్మ్ లా తీసుకరావాలనే ఉద్దేశ్యంతో 1997లో గత 10వ అసెంబ్లీ కాలంలో వీటిని శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగింది. ప్రవేశపెట్టిన తర్వాత ఈ రెండు బిల్లులను సెలెక్ట్ కమిటీకి పంపించి డీటెయిల్డ్‌గా డిస్‌కస్ చేసిన తర్వాత పాస్ చేసుకోవచ్చని గౌరవ ప్రతిపక్ష సభ్యులు కోరగా, వాటిని సెలెక్ట్ కమిటీకి పంపించడం జరిగింది. సెలెక్ట్ కమిటి ఈ రెండు బిల్లులను క్షుణ్ణంగా డిస్‌కస్ చేయడం జరిగింది. అయితే ఆరోజుల్లో వుండే పరిస్థితులను బట్టి మనీ లెండర్స్ బిల్లు కేవలం తెలంగాణాకు వర్తించే విధంగా వుండేది, పాన్ బ్రోకర్స్ బిల్లు మాత్రం ఆంధ్రరాష్ట్రానికి వర్తించే విధంగా వుండేది. అందుచేత విడివిడిగా కాకుండా రాష్ట్రమొత్తానికి ఈ రెండు బిల్లులను వర్తింపజేసి ఒక యూనిఫార్మ్ లా తీసుకోస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ఈ రెండు బిల్లులను ఒక కాంప్రహెన్సివ్ బిల్లుగా తయారుచేసి, దాన్ని సెలెక్ట్ కమిటి డిస్‌కస్ చేసిన తర్వాత మళ్లీ

హౌస్‌లో ఇంట్రొడ్యూస్ చేశాం. ఈవిధంగా రీఇంట్రొడ్యూస్ చేసిన తర్వాత సమయం లేకపోవడం, ఎన్నికలు రావడం మూలంగా ఆ రెండు బిల్లులు ల్యాప్స్ కావడం జరిగింది. ఈరెండు బిల్లులను మొత్తం రాష్ట్రానికి వర్తింపజేసి ఒక యూనిఫార్మ్ లా తీసుకరావడమేగాకుండా ఈ మనీ లెండర్స్ బిజినెస్‌గాని, పాన్ బ్రోకర్ బిజినెస్‌ను గాని కంట్రోల్ చేయడానికి అవకాశం వుంటుంది . మనం పూర్వ కాలం నుంచి చూస్తున్నాం, గ్రామీణ ప్రాంతాల్లో గాని, అర్బన్ ప్రాంతాల్లో గాని మనీ లెండింగ్ బిజినెస్ వల్ల, పాన్ బ్రోకర్స్ బిజినెస్ వల్ల పేద కుటుంబాల వారికి ఎంతో అన్యాయం జరుగుతోంది. ఈవిధంగా జరగకుండా లైసెన్సింగ్ సిస్టమ్ వుండాలని, ఒక చట్టం వుండాలని, ఆ చట్టం ద్వారా ఈ బిజినెస్‌ను రెగ్యులేట్ చేయాలని, లైసెన్స్ లేకుండా ఈ బిజినెస్ చేసిన వారిమీద చర్యలు తీసుకోవడానికి పీనల్ ప్రొవిజన్స్ పెట్టాము . ఈ పీనల్ ప్రొవిజన్స్ పెట్టడమే గాకుండా లైసెన్సు తీసుకున్న వాళ్లు అకౌంట్స్‌ను మెయిన్‌టెయిన్ చేయాలి, ఎప్పటికపుడు ఆడిటింగ్‌ను కూడా మెయిన్‌టెయిన్ చేయాలి. అంతేగాకుండా వారు బిజినెస్ చేస్తున్నటువంటి ప్లేస్‌లో బోర్డులను కూడా డిస్‌ప్లే చేయాలనే క్లాజును ఇందులో పెట్టడం జరిగింది. ఈవిధంగా వివరాలను పొందుపరచబడిన రెండు బిల్లులను 10 వ అసెంబ్లీ కాలంలో శాసనసభలో ప్రవేశపెట్టిన తర్వాత, వాటిని సెలెక్ట్ కమిటీకి పంపి డిస్‌కస్ చేసి మళ్లీ సభలో ప్రవేశపెట్టడం జరిగింది, కావున గౌరవ సభ్యులు వీటిపై చర్చ జరిపి వారి సలహాలను ఇచ్చినట్లయితే వాటిని బిల్లులో పొందుపరచడం జరుగుతుందని తెలియజేస్తూ, ఈ రెండు బిల్లులను పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్ .కిరణ్‌కుమార్‌రెడ్డి:- అధ్యక్షా, సెలెక్ట్ కమిటి రెకమెండేషన్స్ వల్ల ఈ రెండు బిల్లులను, మనీ లెండర్స్ బిల్లు, అదేవిధంగా పాన్ బ్రోకర్స్ బిల్లు, ఒకటి చేసి సభలో ఇంట్రొడ్యూస్ చేస్తున్నారు. మనీ లెండర్స్ బిల్లులోని పేజి నెం .8, క్లాజ్-3 చూస్తే ... No person shall commence or carry on or continue business as a money lender at any place to which this Act applies without a licence obtained under this act or in contravention of the terms thereof." ఈ మనీ లెండింగ్ బిజినెస్ 90శాతం లైసెన్స్ లేకుండా జరుగుతున్నది. మీరు ఈ చట్టాన్ని ఏవిధంగా ఇంప్లిమెంట్ చేస్తారు? గ్రామీణ ప్రాంతాల్లో అయితే ప్రతి గ్రామంలో అయిదారు మంది యిదే వ్యాపారంగా చేస్తున్నారు. ఎవ్వరూ ఎటువంటి లైసెన్స్ తీసుకోరు. పరిస్థితి ఈవిధంగా ఉంటే ప్రభుత్వం ఏవిధంగా ఈ చట్టాన్ని ఇంప్లిమెంట్ చేస్తుంది? దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

రెండవ విషయం ఏమంటే, అసలు ప్రజలు మనీ లెండర్స్ దగ్గరకు ఎందుకు పోతున్నారు? 1969లో ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రిగా వున్నపుడు బ్యాంకులను జాతీయం చేయడం జరిగింది. పేదవాళ్లకు అప్పు సులభంగా లభించే విధంగా వుండాలని, పేదవాళ్లు తమ తలలను పెత్తందార్ల దగ్గర, ల్యాండ్ లార్డ్స్ దగ్గర తాకట్టు పెట్టే విధంగా వుండకూడదనే ఉద్దేశ్యంతో బ్యాంకులను నేషనలైజ్ చేయడం జరిగింది. అయితే ఇప్పుడున్న పరిస్థితి ఏమంటే, ప్రభుత్వం ప్రతిపాదించిన స్కీములకు కూడా నేషనలైజ్డ్ బ్యాంకులు ఫైనాన్సింగ్ చేయడం లేదు. సిఎంఇవై స్కీములకు గాని, డిఆర్‌డిఎ స్కీములకు గాని ఎక్కువ మొత్తంలో ప్రభుత్వం డిపాజిట్లు పెడితేగాని నేషనలైజ్డ్ బ్యాంక్స్ ఫైనాన్సింగ్ చేయడం లేదు. They are not implementing them properly. ఎజ్ -13 లో క్లాజ్-7 (1) చూసినట్లయితే it says ... " that no money lender shall charge interest on any loan at a rate exceeding by more than two per cent the rate charged by commercial banks on similar loans granted by them." ఉద్దేశ్యం చాలా బాగుంది. ఇంట్రస్ట్ 2శాతం కంటె ఎక్కువ లేకుండా, ప్రిన్సిపల్ కంటె ఇంట్రస్ట్ ఎక్కువ కాకుండా మీరు ఇంప్లిమెంట్ చేయగలిగితే చాలా సంతోషం . కాని You can not implement this.ఎందుకంటే ఇంట్రస్ట్ అన్నది అటు రైతులు గాని, ఇటు వ్యాపారస్తులు గాని ఎక్కువగా కట్టవలసి వస్తోంది. మార్కెట్‌యార్డుల్లో చిన్న వ్యాపారులకు ఒక వెయ్యి రూపాయలు అప్పు కావాలంటే, వారికి ఉదయం రూ .900 లు ఇచ్చి సాయంత్రం రూ.1000లు తీసుకుంటున్నారు. Per day they are charging 10% interest. ఇంకా ఎక్కువగానే ఉంటుందని మామిత్రులు చెబుతున్నారు. మీరు దీన్ని ఏవిధంగా రెగ్యులరైజ్ చేస్తారు? బ్యాంకులు, కోఆపరేటివ్ సొసైటీలు, మార్కెట్‌యార్డులు రైతులకు సహాయం చేయడం లేదు. వ్యాపారస్తులకు అవసరమైనంత డబ్బు ఇవ్వడం లేదు. అతివృష్టి అయినా, అనావృష్టి అయినా ఆకలి మాత్రం తప్పదు. ఈ ఇబ్బందులు ఉండడం వల్లే ప్రజలు మనీ లెండర్స్ దగ్గరకు

వెళుతున్నారు. అక్కడ ఏమి జరుగుతున్నదంటే, మనీలెండర్స్ ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకం పెడుతున్నారు, ఎందుకంటే అవసరం కాబట్టి, ఎంత ఇంట్రస్ట్ కైనా తీసుకుంటున్నారు .ఈవిధంగా చేయడం అప్పు తీసుకున్న వాళ్లదే కూడా తప్పే . Because the Government is not coming to their rescue. ఈసందర్భంగా ఒక చిన్న విషయం చెబుతాను. రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయాన్ని మనం విన్నాం, చదివాం కూడా. ప్రభుత్వపరంగా అగ్రికల్చర్ డిపార్టుమెంట్ గాని, పోలీసు గాని అసలు రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనే దానిపై ఏమైనా ఇన్వెస్టిగేషన్ చేశారా?
సా.5.40

చేసి ఉంటే మా ఇన్ఫర్మేషన్ ప్రకారం 90 పర్సెంట్ ఆఫ్ దెమ్.....కారణాలు ఏమంటారో చూసుకొని, వారు కట్టలేని పరిస్థితిలో, వారి హెరాస్మెంట్కు తట్టుకోలేని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకున్నారని చెప్పడం జరుగుతుంది. Let the Government get an investigation done. You get a survey done. Sir, through you, I would request the Government to do it. మల్టీ నేషనల్ బ్యాంక్సు చాలా వచ్చాయి. దాని వల్ల ఇంట్రస్టు కూడా తగ్గింది. దె హావ్ మేడ్ ఎ పాలసీ. లా మేకర్స్, ఎమ్.ఎల్.ఎ.లు, ఎమ్.పి.లు, లా ఎన్ఫోర్స్డ్ అంటే పోలీసు వారికి, అడ్వకేట్లకు మేము లోన్ ఇవ్వమని మల్టీ నేషనల్ బ్యాంక్స్ వారు ఒక డెసెషన్ తీసుకొని ఇంప్లిమెంట్ చేస్తున్నారు. చిన్న మనీ లెండర్సు ఏ విధంగా ప్రజలను ఎక్స్ప్లాయిట్ చేస్తున్నారో, దయచేసి ఆలోచించాలి. డాక్టర్సు మామూలుగా చెబుతారు. Prevention is better than cure. So, atleast, prevent the people from going to a money lenders, or atleast reduce their number. ఆ విధంగా చేస్తేనే బాగుంటుంది. లేదంటే ఈ యాక్టు వల్ల ఏమి జరగదు. దీని వల్ల ఇంప్లిమెంటేషన్ will be very difficult. It is not necessary to have this act. You can not implement it. నేను ఒక స్మాల్ ఎగ్జాంపుల్ చెబుతాను. ములగనూరు కోపరేటివ్ సొసైటీ వారు ఎక్సలెంట్ పని చేస్తున్నారు. వారు రైతులకు సీడ్స్, పెస్టిసైడ్స్ అవసరమున్నప్పుడు డబ్బు ఇచ్చి, ప్రొడ్యూస్ వచ్చినప్పుడు రేటు లేకుండా ఉంటే జమ చేసుకొని దానికి అడ్వాన్సు ఇచ్చి, దానికి రీజనబుల్ రేటు వచ్చే వరకు వారు చూస్తున్నారు. Why do not you implement this throughout the Sate. Sir, the co-operatives are stinking with corruption. దయచేసి ఆలోచన చేయండి. Kinldy rectify the co-operatiave set up and market yards system. మార్కెట్ యార్డ్స్ నుండి ఎక్కువ ఇవ్వండి.ఈ విధంగా గవర్నమెంట్ ముందుకు వచ్చి రైతులకు, పేదవారికి డబ్బు ఇచ్చి ,తక్కువ వడ్డీకి చేయగలిగితే మీరు మేలు చేసినవారు అవుతారు. లేదంటే ఈ బిల్లు వల్ల ఉపయోగం లేదని, యు కెనాట్ ఇంప్లిమెంట్ ఎఫెక్టివ్లీ అని చెబుతున్నాను.

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోడ్ః (మహారాజ్గంజ్) హిందీ లో చెబుతామంటే హిందీలో ట్రాన్స్లేషన్ సరిగా లేదు. హిందీ ట్రాన్స్లేషన్కు ఎవరూ లేరని చెబుతున్నారు. తెలుగులో మిస్టేక్స్ ఉంటే అడ్జస్టు చేసుకోవాలి. పాన్ బ్రోకర్స్ బిల్ ఎంతో అవసరమైనది. ఒక కమిటీ వేసి దీనిని తీసుకు వచ్చారు. ఒకసారి ఆలోచన చేస్తే, పేదవారు మాత్రమే మనీలెండర్సు దగ్గరకు వెళతారు. పెద్ద పెద్ద అవసరాలు ఉన్న వారు లక్షల, కోట్ల రూపాయల అవసరం ఉన్నవారు బ్యాంకర్స్ దగ్గరకు కాని, ఫైనాన్స్ వారి దగ్గరకు కాని వెళతారు. వారు ఆ విధంగా తీసుకుంటారు. పేదవారు, లేబర్ క్లాసెస్ వారు చిన్న వ్యాధి వచ్చినా, ఇంట్లో మంచీ చెడ్డా జరిగినా, బట్టలు కొనాలన్నా, రెండు పూటల భోజనం చేయాలన్న మనీలెండర్సు దగ్గరకు వెళ్లి అప్పు తెచ్చుకుంటారు. వారికి మనం ప్రొటెక్షన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ రకంగా బ్యాంకు వారు సూచించిన వడ్డీ రేటు వేరే ఉంది. మనం దాని కంటే రెండు శాతం ఎక్కువ తీసుకోవాలన్నారు. చాలా మంచిది. ఎందుకంటే పేదవారు సఫర్ కాకూడదని, బాధ పడవద్దని ఈ బిల్లో ఉంది. కాని తమిళనాడులో చూస్తే పేదవారికి కొంత మార్పు తీసుకువచ్చారు. అది కూడా క్లాజ్ ఉంది. It says.. " and advance made on the basis of a negotiable instruments defined in the Negotiable Instrument Act 1881, i.e, Central Act 26 of 1881, exceeds rupees Ten thousand." పేదవారికి ముఖ్యంగా రక్షణ కలిగించాలి. ఈ చట్టంలోరు.10వేలు రు.20వేల మీద ఇంట్రస్టు ప్రభుత్వం ఎలా తీసుకోవాలనుకుంటుందో, ఆ విధంగా వారికి రుణాల మీద తక్కువ వడ్డీ ఇస్తే బాగుపడతారు. ఈ కంట్రోలింగ్ సిస్టమ్ ఉండాలని సూచిస్తున్నాను. ఈ హౌస్లో అందరి కోరిక, పేదవారిని

రక్షించాలని ఉంది. వారికి అన్యాయం జరుగవద్దు. దానికి లిమిట్ పెట్టండి. లక్షలు లక్షలు తీసుకునే వారు మనీ లెండర్సు దగ్గరకు తక్కువగా వస్తారని తెలియచేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI : Sir, first I will speak on Pawn Brokers Bill. Sir, in Clause -12, i.e., is in Redemption Clause it was mentioned as " two years". My request to the Government is, according to section-5 of Limitation Act of 1963, a three year time was given for the action to be initiated. So, I would request the Government through you to kindly make it three years. Regarding interest rate it was rightly pointed out by my by Hon'ble Colleague from Maharajganj that it should be according to RBI guidelines and that the rate of interest charged should not exceed 2% over the interest rate being charged by commercial banks.

Sir, as we all know that the Pawn Brokers are exploiting the poor people. Sir, the act is very docile with regard to encroachment of the provision. Sir, in between Rs.500/- to Rs.5000/-, in the case of proven guilty, a penal provision should be there. Immediate imprisonment should also be there. Sir, in Sec-15, the action to be taken with regard to false reduction value was given. My submission is, if such a thing is detected, it automatically warrants a case under Sec-420 of IPC. So that penal provision should also be there. I would request the Government to kindly look into this aspect of the matter. What I mean to say is, along with monetary fine an imprisonment should also be there.

Sir, Section-13 says that in the case of public auction the concerned Pawn Broker should not participate in it. Sir, in such cases, the pawn broker should not be there in person but his relatives will be there. They will participate in the auction. So, the act should be amended in such manner that the pawn broker and his relatives should not be allowed to participate in the auction." Sir, the preamble of the Act says that it is meant to protect the poor people. so, we have to take every precaution to see that the poor people would be protected.

Sir, in the old Act there was a provision at least to make arrests. I do not know why the present Bill do not contain such a provision. Surprisingly, it only speaks about cancellation of licence. My request to the Government, through you is, let the police be empowered to arrest a pawn broker, if prima facie case was established against him. Sir, laws are there only to protect the poor people. If some lucana is there in the Act, it would not serve the desired purpose and would only be exploited by selfish people.

Sir, because of the loopholes as existing in these two acts, many poor people are approaching the money lenders and pawn brokers and are borrowing money at higher interst rates. But when they

find that they were unable to repay the money, they were committing suicides. So, it is high time that we should welcome these two Bills. With regard to suicides in Mahaboobnagar, especially my good friend the Hon'ble Minister for Civil Supplies would not agree with me. He often says that the said suicides were committed only by psychologically and mentally depressed people.

సా.5.50

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పాన్ బ్రోకర్స్ యాక్ట్‌కు సంబంధించి నేను ఇంతకుముందే కొన్ని ఎమెండ్‌మెంట్స్ ప్రతిపాదించాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో పాన్ బ్రోకర్స్ దగ్గరకు ఎవరు వెడుతున్నారనేది పరిశీలన చేస్తే పూర్తిగా పేదరికంలో వున్న వారు మాత్రమే వారి దగ్గరకు పోతున్నట్లుగా తెలుస్తోంది. ఆ బ్రోకర్‌కు లైసెన్స్ వుందా, లేదా , చట్టబద్ధంగా వ్యాపారం చేస్తున్నాడా లేదా అనేది చూసే పరిస్థితిలో వారు లేరు. Necessity knows no loss. అన్నట్లుగా అవసరాన్ని బట్టి ఎవరు ఎట్లా అప్పులిస్తే వారలా తీసుకునే పరిస్థితి వుంది. వారు ఏవిధంగా మోసాలకు గురి అవుతున్నారనేది మిత్రులు తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. రైతుల పరిస్థితిని ఆలోచించినట్లయితే క్రాప్ లోన్స్ కూడా వారికి సరిగా రావడం లేదు. రూల్స్ ఎంత రిజిడ్‌గా వున్నాయంటే వ్యవసాయం కోసం నిర్దేశించినటువంటి రుణ సహాయం కూడా బ్యాంకులు చేయలేని దుస్థితి వచ్చింది. ఒక గ్రామంలో డిఫాల్టర్స్ వున్నారంటే , లేదా వాడకట్టులో డిఫాల్టర్స్ వున్నారంటే వారిని తీసుకువస్తేనే రుణం యిస్తామంటాయి బ్యాంకులు . పేద వారికి మిగిలిన మార్గం ఏమిటి? అందువల్ల వారు విధిలేని పరిస్థితుల్లో వస్తువులు కుదువపెట్టడానికి పోతున్నారు. వారు చేసే మోసాలకు బలి అవుతున్నారు. బలికాకుండా పేదవారికి రక్షణ యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. మనీ లెండర్స్‌కు పాన్ బ్రోకర్స్‌కు సంబంధించి చట్టం తీసుకురావడం మంచి విషయమే, కానీ ప్రజలు పాన్ బ్రోకర్స్ దగ్గరకు ఎందుకు ఎగబడి పోతున్నారనేది ప్రభుత్వం గమనించాలి. వారికి డబ్బు ఎక్కువై పోరు కదా. చిన్న చిన్న వ్యాపారులకు వీరు ఉదయం వంద రూపాయలు యిచ్చేటప్పుడే పది రూపాయలు మినహాయించుకొని 90 రూపాయలు యిచ్చి సాయంత్రం వంద రూపాయలు అతని నుండి వసూలు చేస్తారు. ఎంతో మందిని ఈ రకంగా ఛీట్ చేసి ఊరి నుండి వెళ్లిపోయిన వారున్నారు. పేదవారికి అనేక రకాలుగా నష్టం జరుగుతోంది. క్లాజ్ 13 లోని సబ్ క్లాజ్ 4 కి సంబంధించి add the following at the end of sub-clause (4) " along with interest for any period beyond, as if the Pawn Broker borrowed the amount at the same rate at which he lent the amount to the Pawner ".

In another Clause i.e., 14 (2) kindly replace the existing sub clause with the following :- " A Pawn Broker shall insure the articles pawned for the total amount licenced to Pawn ".

పాన్ బ్రోకర్స్ అనేక వస్తువులను కుదువ పెట్టుకుంటున్నారే గాని వాటిని యిన్సూర్ చేయడం లేదు. దానికి సంబంధించిన క్లాజ్‌లో ఈ అంశం చేర్చాలి. ప్రధానాంశం ఏమంటే ఇందులో జరుగుతున్న మోసాలకు సంబంధించి, యిబ్బందులకు సంబంధించి మనం కేటగారికల్‌గా విశ్లేషించి , సరియగు పద్ధతుల్లో చట్టాన్ని బాధితులకు ఉపయోగపడే విధంగా చేస్తే యింకా ఉపయోగంగా వుంటుంది. మనీ లెండర్స్ అండ్ పాన్ బ్రోకర్స్ విషయంలో వారు ఎంతోమందిని అనేకరకాలుగా యిబ్బందులకు గురి చేస్తున్న ఉదంతాలు చూస్తున్నాము. అందువల్ల ప్రభుత్వం గురుతర బాధ్యతను వహించి కమర్షియల్ బ్యాంక్స్, నేషనలైజ్డ్ బ్యాంక్స్ ను ఖచ్చితంగా యిన్‌స్పెక్ట్ చేసి కనీసం నిర్దేశిత లోన్స్ అయినా పేదలకు యివ్వవలసిందిగా డైరెక్ట్ చేయవలసిన అవసరం వుంది. ముఖ్యంగా ఈమధ్య కాలంలో ఐయస్‌బి అని మరొకటని పేర్లు మార్చి పేర్లు మారాయి కాబట్టి యివ్వలేము అని చెప్పి గ్రౌండింగ్ అయిన కేసుల విషయంలో కూడా డబ్బు యివ్వకుండా వుంటున్నారు.

మరొక ఆల్టర్‌నేటివ్ లేనందున, గత్యంతరం లేని పరిస్థితుల్లో పేదలు బలిదానం కావలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ విషయాలను గుమనించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. జనార్దన్: అధ్యక్షా, ఆర్థిక శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన మనీలెండింగ్ అండ్ పాన్ బ్రోకర్స్ బిల్లును మేము సమర్థిస్తున్నాము. 1997లో డిస్కషన్ అయిన తరువాత సెలెక్ట్ కమిటీకి పంపిన తరువాత వారి రికమెండేషన్స్‌తో ఈ బిల్లు మనముందుకు రావడం జరిగింది. ఇప్పటికైనా గ్రామీణ, పట్టణ ప్రాంత నిరుపేదల కోసం ప్రభుత్వం ఈ బిల్లు తీసుకువస్తున్నందున అన్ని పార్టీలవారు బలపరచాలని కోరుతున్నాను. మనీ లెండింగ్ బిల్ ఆల్‌రెడీ తెలంగాణాప్రాంతంలో వుంది. చిన్న చిన్న వ్యాపారస్థులు, నిరుపేదలు మనీ లెండర్స్ దగ్గరకు పోయి ఉదయం వడ్డీకి డబ్బు తీసుకొని సాయంత్రానికి గానీ లేదా వారాంతంలో గాని లేదా నెల చివరలో గాని చెల్లించే పద్ధతి వుంది. ఇచ్చే డబ్బులో ముందుగానే కొంత మినహాయించి వారు యిస్తారనేది నేను కాదనలేను. అందువల్ల ప్రభుత్వం ఈ చట్టాన్ని పటిష్టం చేసి రాష్ట్రం అంతటా ఒకే చట్టం వుండాలనే వుద్దేశంతో ఈ చట్టం తేవడం జరిగింది. నిరుపేదలు తమ పిల్లల చదువుల కోసం, వైద్యం కోసం ఇతర అత్యవసరాల కోసం వీరి నుండి వస్తువులు తాకట్టు పెట్టి డబ్బు తెచ్చుకోవడం జరుగుతోంది. అటువంటి వారిని దోచుకోకుండా చూడడం కోసం ప్రభుత్వం ఈ బిల్లు తెచ్చినందుకు ఆర్థిక శాఖ మంత్రిగారిని అభినందిస్తున్నాను. మనీలెండర్స్ వడ్డీ మీద వడ్డీ చొప్పున చక్రవడ్డీలు కట్టి వీరిని నిలువు దోపిడీ చేస్తున్నారు. ఈ బిల్లు రాష్ట్రమంతటా వున్న పేదవారి కోసం ఉపయోగపడే విధంగా యింప్లిమెంట్ చేయడం కోసం కఠిన చర్యలు తీసుకోవలసిందిగా ఆర్థిక శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. లైసెన్సులను యిచ్చేటప్పుడు అతను ఎవరెవరికి అప్పు యిచ్చిందీ , రికవరీ విధానం ఏమిటనేది వివరాలన్నీ పరిశీలించి లైసెన్స్ యిస్తే బాగుంటుంది. లైసెన్స్ రెన్యూ చేసే విషయంలో కూడా తగు పరిశీలన చేసి యిచ్చినట్లయితే అప్పు యిచ్చే విధానంలో మార్పు వస్తుంది. యింప్లిమెంటేషన్ చక్కగా చేయాలని తమ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, ఆర్థిక శాఖ మంత్రికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య: అధ్యక్షా, మనీ లెండర్స్ అండ్ పాన్ బ్రోకర్స్ బిల్‌కు సంబంధించి వేసిన కమిటీలో నేను కూడా మెంబర్‌గా వున్నాను. ఈ బిల్‌గురించి పదకొండు సిట్టింగ్స్‌లో పూర్తిగా చర్చించడం జరిగింది. గతంలో ఆంధ్ర , తెలంగాణాల్లో వేరువేరు చట్టాలు వుండేవి. పాన్ బ్రోకర్స్‌కు తెలివితేటలు ఎక్కువై పేదలను మోసం చేసి కుదువపెట్టిన వస్తువులను వుంచుకునే విధానాలకు పాల్పడసాగారు. వీరిని ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క పేరుతో పిలుస్తున్నారు. వీరిని మార్వాడీ అని, షావుకారు అని రకరకాల పేర్లతో పిలుస్తున్నారు.

సా.6.00

ఒక ప్రాంతంలో షావుకారు అనీ, మరొక ప్రాంతంలో కాముంద అని పిలుస్తున్నారు. పాన్ బ్రోకర్‌గా బిజినెస్ చేసే వారు విలువైన వస్తువులను తమ వద్ద కుదువ పెట్టుకుని, లోకల్‌గా మరొక వ్యాపారం మీద ఆకర్షించబడి, దానిలో లాస్ వచ్చిన సందర్భంలో , ఆ కుదువ వ్యాపారాన్ని రాత్రికి రాత్రే ఎత్తేయడం వల్ల అమాయకులు బాధపడుతున్నారు. వారికి తీరని అన్యాయం జరుగుతోంది. ఆ విధంగా చాలా మంది నష్టపోతున్నారు. వారికి రక్షణ కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బిల్లును తీసుకురావాలని సంకల్పించింది. చాలా కసరత్ చేసిన తరువాత పేదల హక్కులను, వారి యొక్క నిర్ణయాలను కాపాడడానికి పకడ్బందీగా చట్టం చెయ్యాలని ఈ బిల్లు పెట్టడం చాలా సంతోషించదగిన విషయం . ముఖ్యంగా చెప్పాలంటే ఈ బిల్లులో ఇంత వరకూ అమెండ్‌మెంట్ చేసిన ప్రకారం చాలా వరకూ రక్షణ కల్పించేట్లుగానే ఉంది. కానీ ఒకటే సమస్య ఏమంట ఏ, బిల్లులో కుదువదారుడు తన వస్తువులను తాకట్టు పెట్టడాన్ని గిరివి అన్నారు. దీనిని మూడు ప్రాంతాలలో మూడు రకాలుగా పిలుస్తారు. కనుక అన్ని ప్రాంతాలకు సరిపోయే విధంగా ఆ పదాన్ని పెడితే బాగుంటుంది. బిల్లు రూపకల్పనలో కొన్ని సమస్యలు చర్చించారు. మంత్రి చంద్రశేఖర్ గారు ఆ కమిటీలో సభ్యునిగా ఉన్నారు. ఒక పేద మహిళ తన భర్తకో, తన పిల్లలకో అనారోగ్య సమస్యలు వస్తే అవసరానికి మంగళసూత్రాన్ని పెట్టుకోవచ్చా, లేదా అనేది చర్చకు వచ్చింది. ఇటువంటి విలువైన వస్తువులలో కొందరు ఇత్తడి పాత్రలను,

కొందరు బంగారు వస్తువులను పెడతారు. మా రాయలసీమలో రేషన్ కార్డులను కూడా పెడుతూ ఉంటారు. అది కాకుండా చూడాలి. సడన్‌గా రు. 50 కావాలంటే, ఎవరు ఇస్తారని అంటారు. చాలామంది వడ్డీ వ్యాపారులకు బోర్డులు లేవు. కొన్ని టౌన్స్‌లో మాత్రం ★★*పెడుతున్నారు కానీ.......

(అంతరాయం)

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ః ★★ అనే మాట వాడుతున్నారు. వాడకూడదు.

శ్రీ పి. బ్రహ్మయ్యః నేను చెడు ఉద్దేశంతో అనలేదు. వ్యాపారం చేసే వారు కనుక మా రాయలసీమలో మార్వాడీలని అంటారు. నాకు వారి మీద వేరే ఉద్దేశం లేదు.

ఛైర్మన్ః ఆ పదాన్ని రికార్డు నుంచి ఎక్స్‌పంజ్ చేస్తున్నాను. మనీలెండర్ అనండి.

శ్రీ పి. బ్రహ్మయ్యః (రాజంపేట) సారీ . మా ప్రాంతంలో ★★ షాపుకు వెళ్లారు అని అంటారు. వేరే ఉద్దేశం లేదు. వాడుక భాష, ఆ విధంగా అలవాటయింది. అంతే. పొరపాటు ఉంటే గౌరవ సభ్యులు మన్నించాలి. వడ్డీ వ్యాపారులను మూడు ప్రాంతాలలో మూడు రకాలుగా పిలుస్తున్నారు. బ్యాంకుల కంటే 2 శాతం వడ్డీని ఎక్కువ తీసుకున్నా మంచిదే. పేదలను ఆదుకున్నట్లు అవుతుంది. 75 శాతం వరకూ వారి వస్తువులను డబ్బు కట్టి విడిపించుకుంటారు. దీనిలో చిన్న మతలబు ఉంది. బ్యాంకు వడ్డీరేటు అన్నారు. ఓపెన్ లోన్ క్రింద గోల్డ్‌లోన్‌కు ఇచ్చే వడ్డీరేటా, అగ్రికల్చర్‌కు గోల్డ్ మీద ఇచ్చే రేటా, వీకర్ సెక్షన్స్‌కు ఇచ్చే రేటా? బ్యాంకులలో రు. 5 వేల రుణానికి ఒక వడ్డీ రేటు, రు. 5౦ వేలకు ఒక రేటు, రు. 1 లక్షకు మరొక రేటు ఈ రకంగా మూడు సబ్‌హెడ్స్ కింద మూడు వడ్డీ రేట్లు ఉన్నాయి. ఏ రేటుతో ఇస్తారు? చాలా మంది వడ్డీ వ్యాపారులు వారి వద్ద గల బంగారు వస్తువులను బ్యాంకులలో పెట్టి 14.5 శాతానికో, 16 శాతానికో, 18 శాతానికో డబ్బు తెచ్చుకుని, దానినే క్రొత్త ఆసాములకు 28 శాతానికో ఇంకా చెప్పాలంటే నూటికి రు. 5 వడ్డీ ప్రకారమో ఇచ్చే మనీ లెండింగ్ విధానం మా ప్రాంతంలో ఉంది. మంత్రిగారు పెట్టిన బిల్లు సక్రమంగా అమలు జరిగితే పేదలకు పండుగే అవుతుంది. బ్యాంకు రేట్లలో దేనిని వర్తింపచెయ్యాలి అనేది ప్రభుత్వం నిర్ణయించాలి. ఒవైసీ గారు చెప్పారు. 2 సంవత్సరాల గడువు ఉండాలన్నారు. బిల్లులో ఉన్నట్లు బ్యాంకు వడ్డీ రేటు కంటే 2 శాతం ఎక్కువ అయితే రు. 1000/- నుంచి రు. 5000/- వరకూ లోన్ తీసుకుంటే, మూడు సంవత్సరాల పీరియడ్ వరకూ మామూలు వడ్డీ రేటు బిల్లులో అనుకున్న ప్రకారం అయితే మంచిదే. కానీ వారి రేట్లు వేరేగా ఉంటాయి. ఈ విషయంలో తీవ్రంగా వ్యవహరిస్తేనే అమలు జరుగుతుంది. కనుక 3 సంవత్సరాలు పెడితే బాగుంటుంది. కాంట్రాక్ట్ లేబర్ సామూహికంగా ఉంటారు. కడప జిల్లాలో పాలమూరు లేబర్ వస్తారు. ఒక సంవత్సరం కాంట్రాక్ట్ మీద వస్తారు. అది అయిపోగానే ప్రక్కన గల ఏ చిత్తూరు జిల్లాకో వెడతారు. రెండు సంవత్సరాల పైన కాలపరిమితి పెడితేనే, ఆ సమయంలో వారు కూలీ సంపాదించుకుని దానితో అప్పు తీర్చే అవకాశం ఉంటుంది. బోర్డులు లేకుండా అన్‌అఫిషియల్‌గా బిజి నెస్ జరుగుతోంది. ఉదాహరణకు కొన్ని చోట్ల రు. 1000/- అప్పు తీసుకుంటే, వడ్డీ రేటు రు. 5 అయితే ముందుగానే ఒక నెల వడ్డీని మినహాయించుకుని, రు. 950 ఇచ్చి, రశీదు మాత్రం రు. 1000కి ఇస్తారు. ఈ రకంగా జరుగుతోంది. నిశితంగా పరిశీలించాలి. చట్ట ప్రకారం శిక్షించడానికి చర్యలు ఉంటే బాగుంటుంది. ఎం ఆర్ వొలు కానీ, ఇతర సంబంధిత అధికారులు కానీ, పోలీసు సిబ్బందిలో ఎస్.ఐ, అంతకు తక్కువ స్థాయివారు మండలంలో అందుబాటులో ఉండేవారికి పవర్స్ ఇస్తే, ఏదయినా పొరపాటు జరిగితే, కుదువ పెట్టిన వారు ఫిర్యాదు చేస్తే, చర్య తీసుకునేలా ఉంటుంది. ఆ రకంగా చెయ్యాలి. లైసెన్సులను రెన్యూ చేసేటప్పుడు, మొదటి సంవత్సరం ఏ ట్రాన్సాక్షన్ చేసింది, ఎంత మంది కుదువ పెట్టారు, ఎవరు విడిపించుకున్నారు అనే వివరాలు రిటెన్‌గా ఉన్నట్లయితే బాగుంటుంది. వాటిని పరిశీలించి, రెవ్యూ చెయ్యాలి. ఇది చాలా ముఖ్యమైన బిల్లు. అప్పు తీసుకునేటప్పుడు కుదువ వ్యాపారి ఆపద్బాంధవుడిగా కనిపిస్తాడు. టైంకి

* Expunged as ordered by the Chair

విడిపించుకోకపోతే, ఆ వస్తువు మిగలదు. చక్కటి ఉద్దేశంతో చట్టాన్ని తెచ్చారు. ముఖ్యంగా పేదలకు రక్షణ కలుగుతుంది. సర్వేలో తెలిసింది. తమిళనాడులో 79 శాతం వరకూ పాన్ బ్రోకర్స్‌గా మహిళలు ఉంటారు. దీని మీద కూడా డిపెండ్ అయి ఉంటుంది. చట్టబద్ధంగా బిల్లు తయారుచేశారు కానీ అమలు చేసేటప్పుడు కూడా బాగా చెయ్యాలని కోరుతూ, మనస్ఫూర్తిగా ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

సా.6.10

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, బ్రహ్మయ్య గారు ఇప్పటి వరకు ఒక రకంగా చెప్పారు. చివరిలో సమర్థిస్తున్నాను అన్నారు. వారు చాలా లెంగ్తీ స్పీచ్ ఇచ్చారు. మనీ లెండింగ్ ఏ విధంగా నడుపుతున్నారో చెప్పారు. లాస్ట్‌లో ఈ బిల్లు పకడ్‌బందీగా చేశారని చెబుతున్నారు.

(అంతరాయం)

పకడ్‌బందీ బిల్లు ఉన్నప్పుడు ఇంత లెంగ్తీ స్పీచ్ మాట్లాడడం ఎందుకు?

చైర్మన్:- ప్రతి సభ్యునికీ వారి మనోభావాలు తెలిపే హక్కు ఉంటుంది.

శ్రీ పి. బ్రహ్మయ్య:- ఈ బిల్లు గురించి చర్చించినప్పుడు నేను కూడా ఉన్నాను. ఆ కమిటీలో మెంబర్‌ని. ఎ. పి లో ఏ విధంగా అన్యాయాలు జరుగుతున్నాయో ఆ రకంగా అన్యాయాలు జరగకుండా మంచి చర్యలు తీసుకోవాలని మంచిగా అమలు చేయాలని ఇంకా కొన్ని అంశాలు చెప్పాము. మొత్తం రాష్ట్రంలో ఉండే పేద ప్రజానీకానికి కష్టం కాకుండా చట్ట పరంగా తయారు చేసినదానికి మంత్రి గారిని అభినందిస్తున్నాను. నాగేందర్ గారు ఏది మాట్లాడినా నెగటివ్‌గానే మాట్లాడుతారు కానీ మరొకటి కాదు.

శ్రీ డి. నాగేందర్:- నేను చాలా పాజిటివ్‌గా చెప్పాను. వారు చాలా విషయాలు చెప్పారు. నేను ఇంటర్‌ఫియర్ కాలేదు. వారు కొన్ని మంచి మాటలు చెప్పారు. పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సందర్భం, డబుల్ ఇంటరెస్ట్ పే చేసి పడుతున్న ఇబ్బందులు అవన్ని వాస్తవాలు చెప్పారు. మంత్రిగారిని మేము కోరేది కూడా అదే. నా నియోజక వర్గంలో చాలా మంది మైనారిటీస్ ఉన్నారు. వాళ్లు లోన్ మీద ఆటోలు తెచ్చుకుంటారు. లోన్ రీపేమంట్ ఏదైనా కారణాల వల్ల రెండు, మూడు నెలలు వరుసగా పే చేయకపోతే త్రీ టైమ్స్, ఫోర్ టైమ్స్ ఇంటరెస్టు వేసి అది కూడా అసలులో లోన్ క్రింద చూపిస్తున్నారు. మళ్లీ దాని పైన ఇంటరెస్టు వేస్తున్నారు. ఆ విధంగా కాకుండా దానిని పకడ్‌బందీగా చేయమని చెబుతున్నాను. బ్రహ్మయ్య గారు మాట్లాడుతూ ఒకవైపు పకడ్‌బందీగా పొందు పరచారు అంటారు. మళ్లీ సరిగా లేదు అంటారు. ఏవైనా లోటు పాట్లు ఉంటే రెక్టిఫై చేసేది ఉంటే రెక్టిఫై చేయండి. ఈ బిల్లు వల్ల ఆర్థికంగా బాధ పడేవారికి లాభం అవుతుంది. పేద వారిని ఆదుకోండి.

SRI D.SRIDHARA BABU: Sir, the Andhra Pradesh Pawn Brokers Bill,2000 is an A.P.Power Brokers Bill. Yes, I definitely said Power Brokers. Basically the rural economy of the State is totally controlled by the money-lenders and pawn brokers and that is the real reason why I said power brokers. The total economy of the State is controlleld by the pawn brokers and money lenders. I reiterate the point again.

Speaker Sir, while speaking on this Bill there was a Select Committee constituted in the year 1998. In 1998, I believe this Committee decided to elicit the opinion of the pawn brokers' association only. They never elicited the opinion of the social action groups. These action groups will be knowing the true problems of the poor people who will be going to the money lenders and the pawn brokers. I believe the Select Committee has erred in not taking into account the opinion of the social action groups. We do social engineering basically to develop human development. Here we have lacked in this system. Speaker Sir, basically we all know that only the lower economic stratum people will approach the money lenders or pawn brokers. The poor agricultural labourers, petty traders will be paying high rate of interest to these people and are becoming victims, Sir, the money lending and pawn broking are two social evils which problems even after fifty years of independence we are still facing. I really appreciate the effort of the Hon'ble Finance Minister who has made cumbersome process . But having high regard to his efforts I shall ask the Hon'ble Minister as to how many people in this society know to make an application specially keeping in view the lower economic stratum people who are educated very low and whose literacy levels are very low and whose awareness is minimal. In these circumstances, I would like to ask the Hon'ble Minister how these people's interests are safeguarded.

Speaker Sir, while coming back, there is an idiom, "Make Hay While the Sun Shines". These people are making literally gold during the times of cyclone and especially during the times of natural calamities. These days, I can say, including natural calamities we are facing manmade calamities, I mean to say man-made calamities in terms of high rate of taxes which we are forced to including, I am sory to say, high power tariff and for this also tomorrow people shall be going to money lenders and pawn brokers to get some sort of loan to pay for their daily living. One thing is clearly absent in this Bill. While safeguarding every task of pawn brokers here on behalf of pawner no qualitative measurement or parametre to measure that chattles in this Billl is being given. Basically the pawn broker exploits the situation stating that no true value can be assured and if the material cost is Rs.100/- and if the pawn is made, the pawner is given only Rs.80/-, These things are not taken into consiederation, Speaker Sir.

Coming back to the Governmental attitudes we have commercial banks, non-banking financial companies, cooperative banks and all these things are proving very inefficient. That is the reason why the people are going back to the money lenders and pawn brokers. Speaker Sir, under DRDA schemes and various other schemes under poverty alleviation programme, wherein we want to create assets for the poor people who are below the poverty line, these commercial banks and other financial institutions are asking for collateral security. They are just behaving like money lenders and pawn brokers. That is the real reason why all these should be taken into consideration.

One more point I would like to mention here is that today we are literally competing with the hi-tech States and other most advanced States. We are proud to say that Andhra Pradesh is also competing with other States and equally competing with other nations in terms of information technology on the one side. On the other side the social evils like money lending and pawn broking is still existing in this society. I am sorry to say this. Section 7 on page 8 of this Bill is mentioned by a fellow legislator too. Accoring to it no pawn broker shall charge interest more than two per cent, the rate charged by the commercial banks on similar loans granted by them. Today we are borrowing for different purposes from the World Bank or other institutions at a rate of 12%. At the same time, to earn back bank rate of 12% plus the interest secured, we are taxing it on the poor people. I shall ask the Hon'ble Finance Minister to enlighten me if they also come under this clause 7 because basically they will be charging more in terms of taxes.

Speaker Sir, I thank you very much for giving me an opportunity to speak on this Bill and in the coming years we, as a policy making body, definitely would like to end the evils of the pawn broking and the money lending institutions.

Thank you very much, Sir.

సా. 6-20

డా. ఎం.ఎస్. పార్థసారథి:- అధ్యక్షా, 'మనీ మేక్స్ మెనీ థింగ్స్ ' అనేది గతంలో సామెత అయితే ఇప్పుడు ' మనీ కెన్ డు ఆల్ ద థింగ్స్ ' అనేది ప్రస్తుతం మనం అనుకోవలసిన నానుడి. ఇంతవరకు మాట్లాడిన అనేక మంది సభ్యులు రేట్ ఆప్ ఇంటరెస్ట్‌కు సంబంధించి మాట్లాడారు. కానీ గ్రామీణ ప్రాంతాలలో మరియు అర్బన్, రూరల్ ప్రాంతాలలో వున్న విషయాలను వారు అర్థం చేసుకుంటే ఉదయం 90 రూపాయలకు సరకు ఇస్తే రాత్రి 100 రూపాయలు చెల్లించాలి. అంటే దాదాపు రోజుకు 90 రూపాయలకు గాను 10 రూపాయలు చెల్లిస్తున్నారంటే మరి దీని పేరు వడ్డీ అనాలో లేకపోతే ఏమి అనాలో తెలియని పరిస్థితి వున్నది. దీని వలన ఎక్కువ భాగం పేద ప్రజానీకం నష్టపోతున్నారనే మాట మాత్రం వాస్తవం. ఇంతవరకు దానిపైన సరైన లోనింగ్ ఫెసిలిటీ లేని కారణంగా ప్రతి ఒక్కరు కూడా వడ్డీ వ్యాపారస్థులను మాత్రమే ఆశ్రయించే పరిస్థితి వున్నది. ఈ విధమైన వ్యాపారానికి అలవాటు పడిన వాళ్లు బలవంతపు వసూళ్లు చేయడానికి రోజుకు 90 రూపాయలకే 10 రూపాయలు వసూలు చేసుకునే పరిస్థితి కొంత మంది రౌడీ మూకలను కూడా తమ వెంట పెట్టుకుని ఒక రకమైన క్రిమినల్ నేచర్ అక్కడ మొదలవుతున్నదని నేను భావిస్తున్నాను. ఈ రోజు ఒక మధ్యతరగతి వ్యాపారస్థుడిని, పేద వాడిని తీసుకుంటే వున్న వ్యత్యాసం ఏమిటంటే ఇతనికి కూడా బ్యాంకులో లోన్స్ వస్తున్నాయి. అయితే ఆ లోన్స్ రీపే చేస్తే మరల ఎప్పుడు అవసరం అయితే అప్పుడు కొంత డబ్బు దానిలో తీసుకునే అవకాశం లేని కారణంగా తను డబ్బు చెల్లించడు. తన దగ్గర అలాగే అట్టిపెట్టుకుని దానిని ఖర్చు పెట్టడం ద్వారా మరల అతనికి కావలసి వచ్చినప్పుడు అప్పు పుట్టకుండా ఆ అప్పు కోసం ఒక దళారీ దగ్గరకు , వడ్డీ వ్యాపారస్థుడి

దగ్గరకు ఎంత వడ్డీకి అయినా సరే వెళ్లే పరిస్థితి వున్నది. అందుకని నేను చేస్తున్న విజ్ఞప్తి ఏమిటంటే ఆస్తులు వుండే వాళ్లకు బాండ్ ఫెసిలిటీ కల్పించి ఈ రోజు 50 వేల రూపాయలు అవసరం కొద్దీ తీసుకోవచ్చు. రేపు అవసరం అయితే నా దగ్గర 20 వేల రూపాయలు వుంటే ఆ 20 వేల రూపాయలు బ్యాంకులో చెల్లించవచ్చు. నాకు 30 వేల మీద మాత్రమే వడ్డీ పడుతుంది. మరుసటిరోజు 5 వేల రూపాయలు అవసరం అయితే 5 వేల రూపాయలు తీసుకోవచ్చు. అలాంటి ఫెసిలిటీ లేకుంటే అతి తక్కువలో అయినా సరే పండ్ల వ్యాపారస్థుడు, రోడ్డు ప్రక్కన పెట్టుకున్న చిన్న వ్యాపారస్థునికి కూడా కేవలం 500ల రూపాయలయినా చాలు ఏ రోజు కావలసి వస్తే ఆ రోజు తీసుకుని, ఏ రోజు జమ చేయాలనుకుంటే ఆ రోజు బ్యాంకులో వేసుకునే విధంగా ఒక ప్రత్యేకమైన చిన్న బ్యాంకులను తయారు చేయగలిగినప్పుడు మాత్రమే మనం ఇందాక ఆలోచన చేస్తున్న ఈ దళారీ వ్యవసస్థ కానీ, లేదా వడ్డీ వ్యాపారస్థులు, పాన్ బ్రోకర్ వ్యవస్థను కానీ శాశ్వతంగా రూపుమాపగలం. ఏ విధంగా అయితే పెద్ద వ్యాపారస్థులకు బాండ్ ఫెసిలిటీ వున్నదో అలాగే సాధారణమైన పేద ప్రజానీకానికి కూడా ప్రత్యేకమైన బ్యాంకులు తయారు చేసి ఆ బ్యాంకులలో 500 రూపాయలుఅయినా సరే వాళ్లకు ఏ రోజు అవసరం అయితే ఆ రోజు తీసుకునే విధంగా ఒక ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేసేంతవరకు ఈ యొక్క వడ్డీ వ్యాపారస్థుల బారిన సాధారణ ప్రజానీకం పడకుండా వుండే అవకాశం లేదు. దాని వైపుగా చర్యలు తీసుకోవాలని అర్థిస్తున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, మనీ లెండింగ్ మరియు పాన్ బ్రోకర్స్ యాక్ట్ అమలు ఎంతవరకు సాధ్యం అవుతుందో తెలియదు కానీ అప్పుపై చెల్లించే వడ్డీ మొత్తం అసలు పైకానికి మించి వుండరాదు. ప్రస్తుతం సహకార బ్యాంకుల నుంచి పొందు రుణానికి ఏ పరిస్థితులలో కూడా వడ్డీ అసలుకు మించరాదనే నిర్దేశం వున్నదో అది జాతీయ బ్యాంకులకు, సాధారణ బ్యాంకులకు ఈ విధమైన నిబంధనలు లేకపోవడంతో అసలుకు మించి వడ్డీ రైతాంగం నుంచి వసూలు చేయడం జరుగుతుంది. నేషనల్ బ్యాంకులకు, అదే విధంగా కో ఆపరేటివ్ బ్యాంకులకు వర్తింప చేసినట్లయితే రైతాంగానికి మేలు చేసినట్లుగా తలచవచ్చని నేను ఫైనాన్స్ మినిస్టర్‌గారికి సూచన చేస్తున్నాను. దయచేసి నేషనల్ బ్యాంకులలో, అదే మాదిరిగా కో ఆపరేటివ్ బ్యాంకులలో కూడా దీనిని ఇన్‌కార్పొరేట్ చేస్తే బాగుంటుందన వారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, దాదాపు 10 మంది వరకు ఈ రెండు బిల్స్ మీద క్లాజెస్ మీద కొన్ని సూచనలు ఇచ్చారు. అదే విధంగా బిల్స్‌లో లేని అంశాలపైన కూడా రియాక్ట్ కావడం జరిగింది. బిల్లులో వుండే అంశాల గురించి చూసినట్లయితే ముఖ్యంగా మన రాష్ట్రంలో రెండు ప్రాంతాలకు రెండు రకాలైన బిల్స్ వుండడం వలన అది సరైన ఇంప్లిమెంటేషన్‌లోకి రావడం లేదనే ఉద్దేశ్యంతోటి ఈ రెండు బిల్స్ వేరు, వేరుగా మనం పెట్టుకున్నప్పటికి కూడా రెండు బిల్స్ త్రూ ఔట్ ద స్టేట్ అప్లికబులిటీ వుండాలనే ఉద్దేశంతోటి ఈ రోజున మనం తీసుకురావడం జరిగింది. మెయిన్ ఆబ్జక్ట్స్ ఆఫ్ ద బిల్ చూసినట్లయితే ఈ రోజున కానీ, గతంలో కానీ , భవిష్యత్తులో కానీ ఎదుర్కోబోయేది మనీలెండింగ్ వంక మీద లేకపోతే బిజినెస్ వంక మీద , పేద వర్గాల వారిని, అదే విధంగా డౌన్ ట్రాడెన్ పీపుల్‌ని ఎక్స్‌ప్లాయిట్ చేసి వాళ్ల ఆస్తులను కానీ , వాళ్లకు వుండే ఇబ్బందులను కానీ ఫర్‌దర్‌గా క్రియేట్ చేయడం ద్వారా ఈ వ్యాపారం నడుస్తుందనే ఉద్దేశ్యంతోటి దానికి కావలసిన లీగల్ సేఫ్‌గార్డ్స్ ప్రొవైడ్ చేయాలనే ఉద్దేశ్యంతోటి ఈ రోజున ఈ బిల్స్ తీసుకురావడం జరిగింది. ఇంతకు ముందే ఈ బిల్స్ చట్ట రూపంలో కొన్ని ప్రాంతాలలో వున్నాయి. అందుచేత ఇవి మిగతా ప్రాంతాలకు వర్తించాలి. దీనిలో వున్న సారాంశాన్ని ప్రజలు కూడా తెలుసుకోవలసిన అవసరం వున్నది. ఏ బిల్లు అయినప్పటికి కూడా సోషల్ ఛేంజ్ రావాలనే ఉద్దేశంతోటి, ప్రజలు ఎక్స్‌ప్లాయిటేషన్‌కు గురి కావద్దనే ఉద్దేశ్యంతోటి మనీ లెండింగ్‌కు లీగాలిటీ ఇస్తున్నాము. అందుచేత ఈ చట్టాలను మనం తీసుకువస్తున్నాము. ఈ చట్టాలకు అతీతంగా ప్రజలను, ముఖ్యంగా పేద కుటుంబాల వాళ్లను ఎక్స్‌ప్లాయిట్ చేసినప్పుడు ఈ చట్టాలలో వుండే అంశాలను ఉపయోగించుకుని తప్పు చేసిన వాళ్లను శిక్షించే హక్కు ఈ చట్టం ద్వారా కల్పించడం జరిగిందనేది కూడా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

6 .30

కిరణ్‌కుమార్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఏ విధంగా ఇంప్లిమెంటు చేస్తారని చెప్పారు . ఆల్‌రెడి ఈ రెండు చట్టాలు కూడా తెలంగాణా, ఆంధ్రాలో ఇంప్లిమెంటేషన్‌లో వున్నాయి . అందుచేత ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంటు చేయాలని ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుంది . ఇంప్లిమెంటుచేయాలనే ఆలోచన కాకుండా ప్రజలు కూడా వీటిని తెలుసుకోవాల్సిన అవసరం వుంది . లిటరెసి క్యాంపు ద్వారా తెలియచేయడం జరుగుతున్నది . చట్టాలు చేసుకుంటూ పోతున్నాము . కాని, ఈ చట్టాల్లో వున్న ఫెసిలిటిస్ ప్రజలకు తెలియడం లేదు . అందుకు లిటరెసి క్యాంపు పెట్టాలని ఉద్దేశ్యం వుంది . ఆవిధంగా సుమాజంలోలిటరెసి క్యాంపు ఏర్పాటుచేసి పేద ప్రజలకు చట్టాల ప్రాముఖ్యతను చెప్పగలిగిన రోజున ఆ చట్టాలను ఉపయోగించుకోవడానికి అవకాశం వుంటుంది . బ్యాంక్సు గురించి, కోపరేటివ్ సొసైటీస్ గురించి చెప్పారు . అవన్ని కూడా చాలావరకు ఆర్బీఐ రెగ్యులేషన్స్ మీద నడుస్తాయి . ఇంటరెస్టు రేటు కూడా 2 పెర్సెంటు కంటె ఎక్కువ వుండడానికి వీలు లేదు . వారు ఎక్కువ కలెక్టు చేస్తే చట్టరిత్యా చర్య తీసుకోవడానికి క్లాజు పొందుపర్చడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . మిగతా సభ్యులు కొన్ని విషయాలు చెప్పారు . ఎక్సుప్లాయిటేషన్ తాగ్గాలన్నప్పుడు ఆల్టర్‌నేటివ్ సోర్సు కూడా చూపవలసి వుంది . బ్యాంకుల యొక్క ఫైనాన్సింగుగాని, లోనింగుగాని, కోపరేటివ్ సొసైటీస్ లోనింగుగాని బాగా పెరిగిన రోజున మనిలెండర్స్ దగ్గరికి వెళ్లే పరిస్థితి తగ్గుతుందని మంచి సూచన ఇచ్చారు . అనుకున్నంత స్థాయిలో బ్యాంకు లోన్ ఎగ్రికల్చరిస్టులకుగాని, సొసైటీలో వుండె పేదవారికి దొరకడం లేదని అన్నారు అది కొంతవరకు నిజమే . బ్యాంక్సును కూడా ఎప్పటికప్పుడు కొన్ని సెఫ్ హెల్పు గ్రూప్సుకు కూడా ఎక్కువ లోనింగు చేయాలని చెప్పడం జరుగుతోంది . ఆవిధంగా రెక్వెస్టు చేస్తున్నాము . ఆ విధంగా మానిటరింగు చేస్తున్నాము . ఎగ్రికల్చరు ఫార్మర్స్‌కు సుమారు తక్కువ రేటుకు ఇంటరెస్టు తో ఇవ్వవలసిన అవసరం వుంది . ఆర్‌బిఐ గైడ్‌లెన్స్ ప్రకారం ఇవ్వవలసిన పరిస్థితి వుంది బ్యాంకు రెగ్యులేషన్స్ ఆర్‌బిఐ చేస్తుంది . అది మన చేతిలో లేదు . చట్టపరిధిలో చట్టాలను తయారు చేశాము . తమిళనాడులో వుండె ఎ మెండుమెంటు గురించి చెప్పారు . దానిని పంపిస్తే పరిశీలించడం జరుగుతుంది . అవసరం అనుకుంటె, ఎమెండుమంటును ఈ చట్టానికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాము . ఓవైసిగారు 2 పెర్సెంటు కంటె ఎక్కువ ఇంటరెస్టు కలక్టు చేయకూడదని చెప్పారు . దీంట్లో 2 పెర్సెంటు వుండాలనే ఉద్దేశ్యంతో చట్టంలో పెట్టాము . ఎవరు అయినా ఎక్కువ ఇంటరెస్టు కలెక్టు చేస్తే పీనల్ ప్రొవిజన్ పెట్టడం జరిగింది . ఇంకో సలహా కూడా చెప్పారు . పాన్ బ్రోకర్స్‌గాని, వారి బంధువులుగాని, వారి మెంబర్సుగాని ఎవరు అయినను ఆక్షన్‌లో పాల్గొనకూడనేదానిని కూడా పరిశీలిస్తాను . పోలీసు అరెస్టు గురించి చెప్పారు . చట్టలో రెండు కూడా పెట్టాము . కగ్నిజబుల్ అఫెన్సెస్ కింద పెట్టాము . చారిటబుల్ మరియు మిగతా పాయింట్సు గురించి చెప్పారు . అవి కూడా ప్రభుత్వం ఎగ్జామిన్ చేస్తుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను . శ్రీ నర్సింహయ్యగారు మాట్లాడుతూ, పేద కుటుంబాలను ఎక్సుప్లాయిట్ చేస్తున్నారని అన్నారు . చట్టంలో పూర్తిగా స్టేట్స్ అంతటికి కూడా ఇంప్లిమెంటు చేస్తున్నామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . ఎమెండుమెంట్సు రెండు మూవ్‌చేశారు . ఆ ఎమెండుమెంట్సుకు సంబంధించి ఆల్‌రెడి చట్టంలో ప్రొవిజన్స్ వున్నాయి . కాబట్టి ఈ ఎమెండుమెంట్సును విత్‌డ్రా చేసుకోవలసిన దిగా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . శ్రీ జనార్ధన్‌గారు లైసెన్సు రెన్యూయల్ గురించి చెప్పారి . దానిని కూడా క్లాజులో చాలా స్పష్టంగా పెట్టడం జరిగింది . ఇంప్లిమెంటేషన్‌లో జరుగుతుంది . ఒకవేళ ఇబ్బంధి వుంటె, ఒవర్‌ఆల్‌గా అవన్ని కూడా ఎప్పటికప్పుడు ఎమెండు చేసుకోవడానికి ఈ శాసనసభకు అవకాశం వుంది . శ్రీ బ్రహ్మయ్యగారు కూడా చెప్పారు – ముడా రీజియన్స్‌కు చేస్తే బాగుంటుందిని అన్నారు . రాయలసీమ, తెలంగాణా, ఆంధ్రా – ఒక్కొక్క ఏరియాకు ఒక్కొక్క చట్టం అమలులో వుంది . మూడు రీజియన్స్‌కు కాకుండా మొత్తం స్టేటుకు ఒకే చట్టం వుండే విధంగా తీసుకువచ్చామని గౌరవిసభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . శ్రీధర్ బాబాగారు

మాట్లాడుతూ, రెండు,మూడు సలహాలు ఇచ్చారు . సోషల్ ఈవిల్స్ గురించి చెప్పారు . పేద కుటుంబాలు, గ్రామ ప్రాంతాలలో లోనింగు విషయంలో పాన్ బ్రోకర్స్ ఎక్సుప్లాయిట్ చేస్తున్నారని చెప్పారు . చక్కగా చెప్పడం జరిగింది . ఇవన్నీ ఎఫెక్టివ్‌గా ఇంప్లింటు చేస్తాము . ఆల్టర్‌నే టివ్ గా ఆలోచించి ఎక్సుప్లాయిటేషన్ సొసైటీలో జరుగకుండా చూసి, గ్రామీణ ప్రాంతాలలో పేద కుటుంబాలకు న్యాయం జరుగుతుందనే వుద్దేశ్యంతో ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంటు చేయడానికి చట్టాలను మన రాష్ట్రంలో తీసుకురావడం జరిగిందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ప్రజలకు అవేర్‌నెస్ కలిగించాలి . లీగల్ సేఫ్ గార్డ్సు గురించి ప్రజలకు తెలియపర్చాల్సిన అవసరం వుంది . మరొకవైపు ప్రజలు తప్పులు చేయకుండా వుండే పరిస్థితి కూడా వుంటుంది .

కొల్లేటర్ సెక్యూరిటి గురించి ఆర్‌బిఐ ఇచ్చిన రెగ్యులేషిన్స్ ప్రకారం బ్యాంక్సు నడుస్తాయి . కాబట్టి దాంట్లో ఇంటర్‌ఫియర్ కావడానికి అధికారం లేదు . శ్రీ పార్థసారథిగారు, శ్రీ జీవన్‌రెడ్డిగారు చెపుతూ, వడ్డీ అసలు కంటె మించకూడదు అన్నారు . ముఖ్యంగా మనీ లెండింగు – పాన్ బ్రోకర్స్ దగ్గరికి పోయేది ఎక్కువగా పేద కుటుంబాలవారే కాబట్టి, అసలు కంటె, వడ్డీ ఎక్కువ ఇచ్చుకోలేని పరిస్థితిలో వుంటారు – కాబట్టి, చట్టంలో ఒక ప్రొవిజన్‌ను పెట్టుకోవడం జరిగిందా . లాజికల్‌గా పెట్టవలసిన అవసరం వుందని పెట్టాము . ఈ సిస్టాన్ని బ్యాంకులకు, కోపరేటివ్ సొసైటీలకు కూడా పెడితే బాగుంటుందని సూచన ఇచ్చారు . దానిని, మన పరిధిలో పరిశీలించి వీలైనంతవరకు దాని మీద కూడా ఆలోచించడం జరుగుతుందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . ఈ రెండు చట్టాలను కూడా గౌరవసభ్యులందరూ ఏకగ్రీవంగా పాసుచేయవలసిందిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను .

శ్రీ జెసి . దివాకర్ రెడ్డి :– మంత్రిగారు ఏమో కొత్త చట్టాన్ని తీసుకొచ్చారు . అందుకు అభినంధిస్తున్నాను . కాని, గ్రామాల్లో సాంప్రదాయకంగా కొంతమంది డబ్బులు ఇస్తున్నారు . -- దానిని వడ్డీ వ్యాపారం అనను కాని, బాగున్న రైతు ఇంకో రైతుకు అప్పుడు అప్పుడు తన దగ్గర వున్న ఎక్సెస్ డబ్బు ను ఇవ్వడం జరుగుతున్నది . వారి అవసరం నిమిత్తం ఇస్తున్నారు .కొంత డబ్బు ఇచ్చినప్పుడు ప్రామిసరి నోటు వ్రాసుకుంటున్నారు . దీనిని వృత్తిగా తీసుకోవడం లేదు . అప్పుడు అప్పుడు సహాయం చేస్తే పద్ధతిలో చాలా గ్రామాల్లో చాలామంది ఇ రైతులు చేస్తున్నారు . వారు ప్రామిసరి నోట్సు వ్రాసుకుని ఇస్తున్నారు . వడ్డీరేటుకూడా పెద్దగా వుండదు . బ్యాంకు రేటుకరటె తక్కువకు ఇచ్చేవారు చాలా తక్కువగా వున్నారు . అటువంటి వారు గ్రామాలలో లైసెన్సు తీసుకోవాలా? ఈ చట్టంలో అలాంటి అవకాశం ఏమైనా వుందా? ఈ చట్టం వల్ల ఇబ్బంధులు రావా? అది రాకుండా తీసుకున్న చర్యలు ఏమిటి? దయచేసి వివరించాలని కోరుచున్నాను .

( అంతరాయం )

శ్రీ టి . జీవన్‌రెడ్డి :– అధ్యక్షా, -----

శ్రీ జె .సి . దివాకర్‌రెడ్డి :– ప్లీజ్ చెప్పనీయండి? -- ఈ శాసనసభలో ప్రతివారు ఏమనుకుంటున్నారంటె, ఛైర్ లో కూర్చున్న వారు 10 మందికి, 20 మందికి ఇచ్చి మంత్రిగారిని సమాధానం చెప్పమంటె కొన్ని చెబుతున్నారు, కొన్ని చెప్పలేకపోతున్నారు . టైమ్ వుంది . హడావిడి లేదు . స్పష్టంగా సమాధానం ఇవ్వమనండి? అన్ని కలిపి చెప్పండి అంటె, న్యాయంగా వుందా? మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుకుంటున్నాను . శ్రీ జీవన్‌రెడ్డిగారికి అవకాశం ఇవ్వండి?

సా.6.40

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, మనీ లెండింగ్ అనే దానికి డెఫినెషన్ ఇవ్వడం జరిగింది. ఈ డెఫినెషన్ కిందకు ఎవరో వస్తారో వాళ్లందరికీ ఈ చట్టం వర్తిస్తుంది. "Money Lender" means - a person whose main or subsidiary occupation is the business of advancing and realising loans or acceptance of deposits in the course of such business includes any person appointed by him to be incharge of a branch office or branch offices or a liason office or any other office by whatever name called of his principal place of business but does not include: (a) a bank or a cooperative society etc., అంచేత డిఫెనెషన్‌లో చాల క్లియర్‌గా ఉంది . ప్రొఫెషనల్‌గా ఎవరయితే బిజినెస్ చేస్తారో వాళ్లే మేయిన్‌గా ఇందులో రావడం జరుగుతుంది.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి: వారు చెప్పిన దాని ప్రకారం ఏమిటంటే డిపాజిట్స్ స్వీకరిస్తేనే అది మనీ లెడింగ్ అవుతుందంటున్నారు. డిపాజిట్స్ స్వీకరించకుండానే ఎక్సెస్ అమౌంట్ ఉన్నటువంటి ఒక రైతు, ఆయన రెగ్యులర్‌గా ఈ బిజినెస్ చేయనప్పటికీ, ఒకరికో, ఇద్దరికో ఆ గ్రామంలో తన స్నేహితుడోకో, తెలిసిన వాడికో అత్యవసర పరిస్థితిలో ప్రామిసరీ నోట్ వ్రాసుకొని ఇస్తే, మరి వారు చెప్పినట్లుగా డిపాజిట్ స్వీకరించని కారణంగా, దానికి లైసెన్స్ అవసరం లేదా?

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, దీంట్లో చాల క్లియర్‌గా ఉంది .ప్రొఫెషనల్‌గా దాని మీదే ఆధారపడి, ఈ బిజినెస్ చేస్తున్న వారే ఈ డెఫినెషన్ కిందకు వస్తారు. "Whose main or subsidiary occupation is the business of advancing and realising loans or acceptance of in the course of such business....." అని ఉంది. డెఫినిషన్‌లో చాల క్లియర్‌గా ఉంది. కాబట్టి జీవన్‌రెడ్డిగారికి ఏ అనుమానం అక్కర్లేదు.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి: అధ్యక్షా, దివాకర్‌రెడ్డిగారు అడిగేది ఒక మామూలు రైతు, సాధారణ రైతు ఎప్పుడైనా అనుకోని పరిస్థితుల్లో మరొకరికి ప్రామిసరీ నోటు వ్రాయించుకొని అప్పు ఇస్తే, అతను మనీ లెండర్ కాదా అని. ఆ విధంగా మనీ లెండింగ్ చేసే కార్యక్రమం ఇల్లీగల్ అవుతుందా, లీగల్ అవుతుందా? అనేది క్లారిఫై చేయండి అని అడుగుతున్నారు . సో, మంత్రిగారు చెప్పిన దాని ప్రకారం మేము అర్థం చేసుకున్నది అతను మనీ లెండర్ కాడు అని. అటువంటిది చేసుకోవచ్చు అని.ఈజ్ దట్ రైట్ ?

శ్రీ వై.రామకృష్ణుడు: ఎవరైనా చిన్న అప్పు ఇచ్చినా, పెద్ద అప్పు ఇచ్చినా,అది బిజినెస్ కాకపోయినట్లయితే ఈ చట్టం క్రిందకు రారు . అయితే దానినే బిజినెస్‌గా చేస్తే మాత్రం చట్ట పరిధిలోకి వస్తారు.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి : ఒకవేళ ఒకరికి, ఇద్దరికి కాకుండా,ఎక్కువ మందికి అప్పు ఇస్తే, అది బిజినెస్ క్రిందకు వస్తుందా? ఎందుకంటే, గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యవస్థ కొనసాగుతున్నది.

శ్రీ వై.రామకృష్ణుడు: డెఫినెషన్‌లో చాల క్లియర్‌గా ఉంది. బిజినెస్ అనే పదానికి ఇందులో క్లియర్‌గా చెప్పడం జరిగింది . ఎవరయితే బిజినెస్ చేస్తూంటారో వారికి వర్తిస్తుంది. ఫర్దర్‌గా ఏదైన ప్రాబ్లమ్ వస్తే, కోర్టు దానిని ఇంటర్‌ప్రిట్ చేస్తుంది. అంచేత , కంటిన్యూస్‌గా బిజినెస్ చేసేవారు, అది సబ్సిడైరీ బిజినెస్ కాని, మేయిన్ బిజినెస్ కాని, ఆ రెండూ చేసే వారు ఈ చట్టం క్రిందకు వస్తారు. ఈ రెండింటి ఆక్యుపేషన్స్‌లో లేని వారు మాత్రం రారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, దీనికి చిన్న సజేషన్ ఏమిటంటే తమిళనాడులో ఈ రకమైన చట్టం కొన్ని మున్సిపాల్టీలకు, పెద్ద టౌన్స్‌కు మాత్రమే వర్తిస్తుంది. గ్రామాల్లో ఉండేవాళ్లకి వర్తించదు. ఆ రకంగా వాళ్లు చట్టం చేశారు. కాబట్టి మీరు స్పెసిఫిక్‌గా

ఇది టౌన్స్‌కు, మున్సిపాల్టీలకు వర్తించదు అని మీరు రూల్స్ ఫ్రేమ్ చేసి, ఆ రకమైన ప్రొటెక్షన్ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారికి ఇస్తారా? ఒక్కొక్కసారి మనం చేసే చట్టాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద వాళ్లకు నష్టం జరిగేలాగా ఉంటాయి, లాభంగా ఉండవు. కాబట్టి ఈ చట్టం ఆ రకంగా గ్రామీణ ప్రాంతాల్లో అవసరానికి ఆదుకొనే వానికి ఇబ్బంది కల్గించేటట్లు తెచ్చినట్లయితే, మనకు మనం మోసం చేసుకున్నవాళ్లం అవుతాం, ప్రజల్ని మోసం చేసినట్లు అవుతుంది. కాబట్టి ఇది కేవలం మున్సిపాల్టీలకు వర్తించేటట్లు చేసినట్లయితే బాగుంటుంది. వేరే రాష్ట్రాల్లో ఈ రకంగా ఉంది . తమిళనాడు చట్టం ఇప్పుడు నా దగ్గర ఉంది, కావాలంటే మీకు ఇస్తాను. కాబట్టి మీరు దానిని యాక్సెప్ట్ చేస్తారా లేదా మంత్రిగారు చెప్పాలి.

శ్రీ డి.ప్రసాదరావు: సార్, ఇప్పుడు ఈ చట్టంలో ఇచ్చిన డెఫినెషన్ గురించి మంత్రిగారు చెప్పారు. బాగానే అర్థం అయింది. ఇలాంటి చట్టం తెచ్చేటప్పుడు కొంతమందిని ప్రొటెక్టు చేయడానికి, మరికొంత మంది దోపిడీకి గురయ్యేటట్లు చేయకూడదు. గ్రామల్లో అప్పులివ్వడం అనేది సాంప్రదాయంగా వస్తున్నది. మనం ఈనాడు కోఆపరేటివ్ సొసైటీలద్వారా గాని, బ్యాంకుల ద్వారా గాని పేద రైతులకు ఆర్థిక సహాయం చేసే పరిస్థితుల్లో లేము .బ్యాంకులు కూడ బ్యాంకులకే అప్పులిచ్చుకుంటున్నాయి కాని పేద ప్రజలను పట్టించుకోవడం లేదు. అలాంటి పరిస్థితుల్లో మీరు ఇన్‌స్పెక్ట్ చేయడానికి పోలీసులకు ఈ చట్టం ద్వారా అధికారాలను ఇచ్చినట్లయితే వాళ్లు ఊర్ల మీద పడి అమాయక ప్రజలను దోచుకునే ప్రమాదం ఇందులో ఉంది . అందుచేత దయచేసి ఇందులో క్లారిటీ వచ్చేటట్లు చేయండి. ఇప్పటికే మన యంత్రాంగం అవినీతిలో మునిగిపోయిన పరిస్థితిలో ఉంది. మరొక్కసారి ఈ చట్టం ద్వారా మరి కొంత మంది డబ్బులు వసూలు చేసుకొనే ప్రోగ్రామ్‌ను ప్రోత్సహించినట్లువుతుంది. ఇందులో చాల ఇబ్బందులు ఉన్నాయి. డిపాజిట్స్ స్వీకరించకపోతే ఈ చట్ట పరిధిలోకి రారని అంటున్నారు. కాబట్టి డిపాజిట్లు స్వీకరించకుండా మనీ లెండింగ్ చేసే ప్రమాదం ఉంటుంది.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఇప్పుడు ప్రతిపాదించిన బిల్లులో సెక్షన్ 7, సబ్ క్లాజ్ 3కి అనుగుణంగా ఏ పరిస్థితుల్లో కూడా వడ్డీ అసలును మించకూడదని చెప్పడం జరిగింది. అది మంచి ప్రతిపాదన. ఆ రూల్ జాతీయ బ్యాంకుల నుండి, కోఆపరేటివ్ బ్యాంకుల నుండి, అర్బన్ బ్యాంకుల నుండి తీసుకొనే రుణాలకు కూడ వడ్డీ అసలును మించకూడదని చెప్పి మన శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం పాస్ చేసి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు పంపిస్తే బాగుంటుంది.ఎందుకంటే ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెపుతూ, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారం అమలుచేయడం జరుగుతుందని చెప్పారు. కాబట్టి నేను చెప్పినట్లుగా వడ్డీ అసలును మించకూడదనే నిబంధన అమలు చేయడం సాధ్యమవుతుందా లేదా పరిశీలించడం జరుగుతుందని చెప్పారు. కాబట్టి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు మనం తీర్మానం పాస్ చేసి రికమెండ్ చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్ .కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారిని స్పష్టంగా అడిగాను. రైతులు ఆత్మహత్య చేసుకొన్న విషయంలో మీరు ఏమైన ఇన్వెస్టిగేషన్ చేశారా ? వారు ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నారో ఇన్‌వెస్టిగేషన్ చేశారా? లేకపోతే, ఇప్పుడైన దయచేసి చేయండి. రెండవది, ప్రజలు మనీ లెండర్స్ దగ్గరకు పోకుండా చేసే దానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది? కోఆపరేటివ్ సొసైటీలను కాంక్రీట్‌గా స్ట్రెంథన్ చేసి, వాటి ద్వారా సామాన్య రైతులకు ప్రజలకు రుణాలిప్పిస్తారా? ప్రతి బ్యాంక్ మరో బ్యాంక్‌కు లెడింగ్ చేస్తున్నది కాని పేద వారికి ఇవ్వడం లేదు. మీరు కమర్షియల్ బ్యాంక్స్ వారితో మాట్లాడి, పేద వారికి లెండింగ్ ఇచ్చే పద్ధతిని మీరు తీసుకొనివస్తారా అని అడుగుతున్నాను.

సా.6.50

శ్రీ జి.ఎస్. రావు ః-(కొవ్వూరు) అధ్యక్షా, మనీ లెండర్సు, పాన్ బ్రోకర్సు చట్టం తేవడం చాలా బాగుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో పేదవర్గాలను ఎక్స్‌ప్లాయిట్ చేసే విధంగా ఉందని మనం మాట్లాడుకుంటున్నాం గాని, వారికి చాలా అత్యవసరమైన పరిస్థితులలో ప్రాణాల మీదకు వచ్చినపుడు డబ్బు అవసరమైతే, రూరల్ ఏరియాస్‌లోను, టౌన్సులోనూ ఒక ఫినామినాగా ఉంటోంది. హెరాస్‌మెంటు నుంచి తప్పించడానికి మనం యాక్టు చేస్తున్నాం. కాని ప్రభుత్వం ఇమీడియెట్‌గా ఆల్టర్‌నేటివ్‌గా వారికి డబ్బు సదుపాయం కలిగేటట్లు, లోన్ దొరికేటట్లు ఏర్పాటు చేయకుండా, స్టాట్యుటరీగా రెగ్యులేషను చేసి, యాక్టు ప్రకారం వారికి అవసరమైనపుడు డబ్బు దొరకని పరిస్థితి కల్పిస్తే వాళ్ల ఎకనమిక్ కండిషన్సు దెబ్బతింటాయి. అవసరమైనపుడు దొరకకపోతే వారు అనాథలవుతారు. ఆల్టర్‌నేటివ్ ఎరేంజ్‌మెంట్సు చేసినపుడు యాక్టు చేస్తే ఒక ప్రయోజనం ఉంటుంది. యాక్టు చేసి పోలీసులకు లైసెన్సు యిస్తే, పూర్ ప్రజానీకం మీద హెరాస్‌మెంటు ఎక్కువైపోతుంది. దీని వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువవుతాయి. కాబట్టి దీనిని నివారించడానికి స్టాట్యుటరీగా ప్రయత్నించాలి.

SRI PREMSINGH RATHODE: As desired by the Hon'ble Minister I will give him a copy of the Tamil Nadu Money Lenders' Act. At the same time, there is a difference between a big borrower and a poor borrower. పూర్ పీపుల్ అవసరం కోసం తీసుకుంటే, బిగ్ బారోయర్సు మరింత సంపాదన కోసం తీసుకుంటారు. కాబట్టి దీనికి రూ.10 వేలో, లేక 20 వేలో ఒక లిమిట్ పెట్టండి.

శ్రీ వై. రామకృష్ణుడు ః- అధ్యక్షా, నేను ఆల్‌రెడీ రిప్లయిలో చాలా పాయింట్సు చెప్పాను. మిగతా కొత్త పాయింట్సు విషయానికొస్తే ...

శ్రీ నోముల నరసింహయ్య ః- అధ్యక్షా, క్లాజు 13 సబ్‌క్లాజు 4 గురించి నేను చెప్పాను.'For any period beyond the time as if the poor borrowed the amount at the same rate at which he allowed the amount to the borrower. నెక్స్ట్ ఇంకొకటి ఏమిటంటే Any pawn broker shall insure the articles for the double amounts licensed to the borrower. As far as my study of this Bill is concerned it is not fine. అందుకని, ఇంత కంటే అవసరం లేదు. ఇది లేదు కాబట్టి చేర్చమని చెబుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు ః- ఇంద్రసేనారెడ్డి గారు అర్బన్ ఏరియాస్ గురించి చెబుతూ తమిళనాడులో చట్టం చేయబడిందన్నారు. అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో మనీ లెండింగ్ బిజినెస్ ద్వారా ఎక్స్‌ప్లాయిటేషను బాగా జరుగుతోందని మనకు తెలుసు. అందుచేత మొత్తం రాష్ట్రానికంతటికీ అప్లికబిలిటీ ఉంటే, మొత్తం రాష్ట్రంలో మనీ లెండింగ్ బిజినెస్ కంట్రోల్ చేయడానికి ఈ చట్టం ఉపయోగిస్తుంది. ఒక పార్టు కంటూ చట్టాన్ని వర్తింపజేయడానికి వీలుండదు. అర్బన్ ఏరియాలకు, రూరల్ ఏరియాలకు వేరే చట్టాలు సాధ్యం కాదు. మొత్తం రాష్ట్రానికి ఒకే చట్టం ఉండాలి.

ప్రేమ్‌సింగ్ రాథోడ్ గారు తమిళనాడు బిల్లు పరిశీలించమని ఇచ్చారు. ఆ ప్రావిజను బాగుందనుకుంటే భవిష్యత్తులో ఎమెండుమెంటు చేసుకోడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః- రూల్సు ఫ్రేం చేయండి. భవిష్యత్తులో మళ్లీ చట్టం తెస్తామంటున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు :– అధ్యక్షా, రూల్సులో పెట్టడానికి, డెలిగేటెడ్ పవర్సు కొన్నిటికి రూల్సు పెట్టుకోగలము గానీ, అన్నింటికీ పెట్టుకోలేము. ప్రజలకు ఉపయోగపడతాయనుకుంటే రూల్సు తీసుకురావచ్చును. జీవన్‌రెడ్డి గారు చెప్పింది, ప్రిన్సిపల్ ఎమౌంటు కంటే ఇంట్రస్టు ఎక్కువగా ఉండకుండా చట్టంలో పెట్టుకున్నది, బ్యాంక్సుకి కూడా అప్లయి చేస్తే బాగుంటుందన్నారు. అది మన చేతుల్లో లేదు. అది మనకు సంబంధించిన ఇష్యూ కాదు. అది సెపరేట్‌గా పరిశీలిస్తే బాగుంటుంది.

శ్రీ టి . జీవన్‌రెడ్డి :– అధ్యక్షా, వడ్డీ కంటే అసలు మించరాదని చెప్పింది మంచి ఆలోచన. దానిని వారు కూడా అంగీకరిస్తున్నారు. రాష్ట్రంలో పేద రైతాంగం జాతీయ బ్యాంకుల ద్వారా, సహకార బ్యాంకుల ద్వారా, అర్బన్ బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు తీర్చలేకుండా, వడ్డీ అసలు కంటే మించిపోయి ఉన్నందున, వారి ఆస్తులను జప్తు చేస్తున్నారు. కాబట్టి మనం ఏకగ్రీవంగా రిజర్వు బ్యాంకుకు ఒక సూచన చేస్తే, దాని ద్వారా మేలు చేయడానికి అవకాశం ఉంటుంది.

SRI Y. RAMAKRISHNUDU: Sir, the point raised by the Hon'ble Member is a valid point. అందుచేత దీనికి సంబంధించినంత వరకూ పెట్టుకున్నాము. All the nationalised banks are run by the stipulations and regulations put by the Reserve Bank of India. ఆ విధంగా, వారు చెప్పిన సూచన తీసుకోవడం జరుగుతుంది. అవసరమైతే ఆర్.బి.ఐ.కి వ్రాయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :– అవసరమనుకోవడం లేదా?

SRI Y. RAMAKRISHNUDU: We have to verify how far we can do it. Yes. I already said that we would get it examined. We will try to represent to the RBI and Govt. of India. అధ్యక్షా, అదే విధంగా ధర్మాన ప్రసాదరావు గారు చెప్పారు, దీనిలో హెరాస్‌మెంటు జరగడానికి అవకాశం ఉందంటున్నారు. హెరాస్‌మెంటు, ఎక్స్‌ప్లాయిటేషను లేకుండా ఉండాలని చేస్తున్నాము. ఒకవేళ ఎంపవర్ చేసిన ఆఫీసర్సు హెరాస్‌మెంటు చేస్తే, వాళ్ల మీద తగిన చర్యలు తీసుకోడానికి అవకాశం ఉంటుంది. చట్టానికి అనుగుణంగా రూల్సు చేయడం జరుగుతుంది. కాబట్టి, ధర్మాన ప్రసాదరావు గారు, రాజశేఖరరెడ్డి గారు, దివాకరరెడ్డి గారు చెప్పిన పాయింట్సును కూడా పరిగణనలోకి తీసుకుంటామని, ఆ విధంగా రూల్సు ఫ్రేం చేస్తామని తెలియజేస్తున్నాను. కిరణ్‌కుమార్ గారు చెప్పారు, ఇందాకనే ఆన్సర్ చెప్పాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, దయచేసి ఇది చాలా ముఖ్యమైన సమస్య. చాలా తక్కువగా అంచనా వేస్తున్నారు. ఇప్పటికీ ప్రతి గ్రామంలో ఒకరో ఇద్దరో ముగ్గురో నలుగురో సర్‌ప్లస్‌గా ఉన్న రైతులు, బ్యాంకులలో ఋణాలు పుట్టనపుడో, లేక అంతకు ముందు తీసుకున్నది తీర్చలేనపుడో, బ్యాంకులు ఇవ్వకపోతేనో, వెయ్యో పదివేలో ఇచ్చే అలవాటుంది. మొత్తం గ్రామీణ వ్యవస్థ దీని పైననే జరుగుతోంది. నాకు తెలుసు పర్సనల్‌గా, బ్యాంకులు 16 శాతం ఛార్జి చేస్తూ వుంటే, పెద్ద మనసుతో కొందరు 12 శాతానికి ఇస్తున్నారు. పంట చేతికి వచ్చినపుడే వెనక్కు తీసుకుంటున్నారు తప్ప మధ్యలో ఇవ్వమని కూడా అడగటం కూడా లేదు. అటువంటి పెద్ద మనుషులున్నారు. గ్రామీణ వ్యవస్థ వారిపై నడుస్తోంది. మీరు చేసే చట్టంలోని మనీలెండర్సు డెఫినిషన్‌లోకి వీరు వస్తున్నారు. 100 శాతం మనీ లెండర్సు డెఫినిషనులోకి వీరు వస్తున్నారు. Money lender means a peron whose main business or subsidiary business of advancing and releasing loans. ముగ్గురు నలుగురికి

అప్పులిస్తే వారిని మనీ లెండర్సు అనవచ్చు. You are not eligible to lend money. ఎవరైనా పొరబాటుగా ఇస్తే ఇచ్చినవాళ్లకు తీసుకున్న వాళ్లు తిరిగి ఇవ్వరు. కోర్టుకు పొండి అంటారు. So,please do not take it very lightly.

రా .7.00

ఇదే కాకుండా పోలీసులు, మళ్లీ అధికారులు వెళ్లి వారిని హెరాస్ చేయడానికి అవకాశం ఉంటుంది . ఇది చాలా ప్రాబ్లమ్యాటిక్ సమస్య . మీరు దీనికి లిమిట్ పెట్టండి గ్రామాలలో అప్పులు ఇచ్చేవారు మాక్సిమమ్ 1,2 లక్షల కంటే ఎక్కువ ఇవ్వవద్దు, అంతకంటే ఎక్కువయితే మనీ లెండింగ్ క్రిందకు వస్తుంది, తక్కువయితే రాదని పెట్టండి లేకపోతే రైతులు చాలా ఇబ్బంది పడతారు . తరువాత జీవన్‌రెడ్డిగారు చెప్పారు, రిజర్వుబ్యాంకుపైన భారతప్రభుత్వానికి అధికారం ఉంది గానీ, కోపరేటివ్ రికవరీల పైన, లోకల్ బ్యాంకులపైన కూడా అధికారం ఉండేవిధంగా మనమంతా రిజల్యూషన్ పాస్‌చేసి భారతప్రభుత్వానికి పంపుదాము . వారు ఏమిచేస్తారో చేయనివ్వండి ఇవన్నీ కూడా సీరియస్‌గా ఆలోచించండి .

శ్రీ వై . రామకృష్ణుడు : ఇప్పటికి ఈ చట్టం తెలంగాణా ఏరియాలలో కొన్ని సంవత్సరాల నుండి అమలులో వుంది . ఎటువంటి సమస్య రాలేదు . వారు స్పెక్యులేట్ చేస్తున్న సమస్య రాలేదు అయినా, సమస్య రెయిజ్ చేశారు కాబట్టి పరిశీలించుదాము ఇందులో అప్పులు ఇచ్చి హెరాస్‌మెంట్‌కు గురయ్యే పరిస్థితి లేదు . ఏదయినా 1, 2 జన్యుయన్ కేసులు తీసుకొని కొంత ఎగ్జంప్షన్ ఇస్తే ఈ చట్టం స్పిరిట్ పోతుంది . రాజశేఖర రెడ్డిగారు చెప్పింది తప్పకుండా దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది . ముఖ్యంగా ఈ చట్టం తేవడానికి కారణమయిన తెలంగాణా ఏరియాలలో ఇప్పటివరకు ఈ సమస్య రాలేదు . దీనివలన ఎక్స్‌ప్లాయ్‌టేషన్ జరుగుతోంది . దానివలన పేదవాడు దోచుకోబడి ఫ్యూడలిజం పెరుగుతుంది . దానిని అరికట్టాలంటే వీకర్‌సెక్షన్స్ ఎకనామిక్ కండిషన్ ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లు తేవడం జరిగింది . గౌరవసభ్యులు ఇచ్చిన ప్రిజన్షన్స్ అన్నీ దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది . ఎటువంటి హెరాస్‌మెంట్‌కు గురి కాని పద్ధతులు అవలంబిస్తాము . Hon'ble Members also said about the Reserve Bank of India or the Government of India with regard to bringing a resolution before the House. దాని విషయంలో లీడర్ ఆఫ్ ద హౌస్‌తో కన్సల్ట్ చేయవలసి ఉంది .I will consult him and if necessary, we will bring a resolution before the House. మిగతా బ్యాంకు రెగ్యులేషన్స్‌కు సంబంధించి మన పరిధిలో ఉన్న అవకాశాలను పరిశీలించుదాము . మీ రెండు ఎమెండ్‌మెంట్స్ విత్‌డ్రా చేసుకోవాలని నర్సింహయ్య గారిని కోరుతున్నాను . అదేవిధంగా బిల్ పాస్ చేయాలని సభ్యులందరినీ కోరుతున్నాను .

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Money Lenders Bill, 2000 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES**

CHAIRMAN: The question is:

"That Clauses 2 to 22 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 22 were added to the Bill.

SRI Y. RAMAKRISHNUDU: Sir, I beg to move:

"That in Clause 23 after the words 'Whoever carries on' the word 'Without' be added."

CHAIRMAN: Amendment moved. The question is:

"That in Clause 23 after the words 'Whoever carries on ' the word 'Without' be added."

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN: The question is:

"That Clause 23, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 23, as amended, was added to the Bill.

CHAIRMAN: The question is:

"That Clauses 24 to 36, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 24 to 36, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI Y. RAMAKRISHNUDU: Sir, I beg to move:

"That the Andhra Pradesh Money Lenders Bill, 2000 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Money Lenders Bill, 2000 be passed."

The motion was adopted and the Bill was Passed.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Pawn Brokers Bill, 2000 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES**

CHAIRMAN: The question is:

"That Clauses 2 to 12 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 12 were added to the Bill.

CLAUSE 13

SRI N. NARASIMHAIAH: Sir, I beg to move:

"That add the following at the end of sub-clause (4) of Clause 13.
'along with interest for any period beyond, as if the Pawn Broker borrowed the amount at the same rate at which he lent the amount to the Pawner'."

CHAIRMAN:Amendment moved. The question is:

"That add the following at the end of sub-clause (4) of Clause 13.
'along with interest for any period beyond, as if the Pawn Broker borrowed the amount at the same rate at which he lent the amount to the Pawner'."

(Pause)

The Motion was negatived and the amendment was lost.

CHAIRMAN: The question is:

"That Clause 13 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 13 was added to the Bill.

CLAUSE 14

SRI N. NARASIMHAIAH: Sir, I beg to move:

"That for sub-clause (2) of Clause 14 substitute the following.
'A Pawn Broker shall insure the articles pawned for the total amount licenced to Pawn'."

CHAIRMAN: Amendment moved. The question is:

"That for sub-clause (2) of Clause 14 substitute the following.
'A Pawn Broker shall insure the articles pawned for the

total amount licenced to Pawn'."

(Pause)

The Motion was negatived and the amendment was lost.

CHAIRMAN: The question is:

"That Clause 14 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 14 was added to the Bill.

CHAIRMAN: The question is:

"That Clauses 15 to 37, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 15 to 37, Clause 1, Enacting Formula and ong Title were added to the Bill.

SRI Y. RAMAKRISHNUDU: Sir, I beg to move:

"That the Andhra Pradesh Pawn Brokers Bill, 2000 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Pawn Brokers Bill, 2000 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 4. 2000, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ల (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 31/2000)

SRI N.Md. FAROOK: Sir, I beg to move:

"That the Hyderabad Municipal Corporations(Amendment) Bill,2000 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Now, discussion.

శ్రీ ఎన్ . ఎం డి . ఫరూఖ్ : అధ్యక్షా, ఇది చాలా సింపుల్ బిల్ . హైదరాబాదు నగర పాలక సంస్థకు ఎన్నికలు జరిగినచో, హైదరాబాదు నగర పాలక సంస్థ (70 జి ) ప్రకారం స్పెషల్ ఆఫీసర్‌ను నియమించవలసి ఉన్నది స్పెషల్ ఆఫీసర్ మునిసిపల్ కౌన్సిల్ మరియు స్టాండింగ్ కౌన్సిల్ బాధ్యతలు నిర్వహించే వారు ప్రస్తుతం ఉన్న చట్టరీత్యా స్పెషల్ ఆఫీసర్ నియామకం 7 సంవత్సరములు మించరాదు నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ నియామక కాలం ఏడున్నర సంవత్సరాలు ముగిసింది గ్రేటర్ హైదరాబాద్ సంస్థానం నగర పరిసరాల 9 మునిసిపాలిటీలలో గడ్డి అన్నారం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రతిపాదన ఉన్నందున నగర పాలక సంస్థ ఎన్నికలు నిర్వహించుట లేదు గ్రేటర్ హైదరాబాదు తరఫున నోటిఫికేషన్ ఏప్రిల్ 99 న ఇవ్వడం జరిగింది ఈ నోటిఫికేషన్ పై గౌరవ హైకోర్టు స్టే ఇవ్వడం జరిగింది .
రా.7.10

నగరం పరిసర మునిసిపాలిటీల ఎన్నికలు నిర్వహించేటపుడు ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ సంస్థాపన నోటిఫికేషన్ రద్దు చేసిన పిదప నగర పరిసర 9 మునిసిపాలిటీల ఎన్నికలను నిర్వహించడం జరిగింది. నగరపాలక సంస్థ ఎన్నికలను నిర్వహించుటకు రాష్ట్ర హైకోర్టు వార్డుల పునర్విభజన చేపట్టడం జరిగింది. ఈ ప్రక్రియ ప్రస్తుతం జరుగుచున్నది. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత నగర పాలక సంస్థ ఎన్నికలు జరపడం జరుగుతుంది. ప్రస్తుతం వున్న స్పెషల్ ఆఫీసర్ పదవీ కాలం సంస్థాపన పరిరక్షణ అవసరమైంది కనుక పదవీ కాలం ఏడున్నర సంవత్సరాల నుంచి తొమ్మిదిన్నర సంవత్సరాలకు పొడిగించేందుకు ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. దయచేసి ఈ బిల్లు చిన్న బిల్లు కాబట్టి ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.నాగేందర్ : అధ్యక్షా, ఈ బిల్ నెం .31 ఆఫ్ 2000, హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, యాక్ట్ నెం .55 ను మంత్రిగారు చదివారా? నేను చాలా డిటెయిల్డ్‌గా మాట్లాడాలని నా ఉద్దేశ్యం . దయచేసి నేను మాట్లాడక ముందే మీరు బెల్ కొట్టి 'నాగేందర్ గారూ, నాగేందర్ గారూ' అని అంటే, I cannot express my opinion.
అధ్యక్షా, మంత్రిగారు మాకు ఇచ్చిన ఈ బిల్ కాపీని వారు చదివారా లేదా అని అడుగుతున్నాను.

(తెలుగుదేశం శాసన సభ్యులచే తీవ్ర అంతరాయం )

వినండయ్యా మీరు, మీకు అంత కామన్‌సెన్స్ వుంటే ఇట్లా ఎందుకు వుంటారు? ఈ బిల్ తీసుకు రాకముందు 15-2-2000 నాడు 'ఎ.పి. ఆర్డినెన్స్, 6 ఆఫ్ 2000' ను తీసుకురావడం జరిగింది. ఈ ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చిన తరువాత 6 మాసాలలోపల బిల్ పాస్ చేసుకునే బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉంది. ఎందుకంటే అశోక్ గజపతిరాజుగారు ఊరికే 'కౌల్ అండ్ షగ్దర్' కోట్ చేస్తుంటారు కాబట్టి, I want to quote from Practice and Procedure of Parliament by Kaul Shakdar Page 523 - Para 2. This is original edition, for your kind information, Ashok Gajapathi Raju garu.'An Ordinance so poromulgated by the President has the same

force and effect as an Act of Parliament, but every such Ordinance has to be laid before both the Houses of Parliament and it ceases to operate at the expiration of six weeks from the reassembly of Parliament, or if before the expiration of that period resolutions disapproving it are passed by both Houses, then upon the passisng of the second of those resolutions. It can also be withdrawn at any time by the President.' అని చెప్పడం జరిగింది. అధ్యక్షా, 6 మాసాల లోపల దీనిని పాస్ చేసుకోలేకపోతే, అది ఆటోమేటిక్‌గా 'నల్ అండ్ వాయిడ్' అయిపోతుంది. ఈ చచ్చిపోయిన బిల్లును మీరు మళ్లీ పుట్టిస్తున్నారా? దీనిని మీరు ఏ రకంగా పాస్ చేసుకోదలచుకున్నారు? 6 నెలల లోపల ఈ బిల్లును పాస్ చేసుకోలేకపోతే దీనిని రీ-ఇష్యూ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంటుంది. అలా చేయలేదు ఈ ప్రభుత్వం . ఒక సందర్భంలో ఈ ఉదయం మాట్లాడుతున్నపుడు మేము చెప్పాము, మీరు ఏదైతే ఈ నాడు ప్రజల మీద భారం వేస్తున్నారో, దాని మీద ప్రజల యొక్క అభిప్రాయాన్ని తీసుకుంటామని పదే పదే చెబుతున్నారు, మీ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి, దమ్ము, ధైర్యం వుంటే, మీరు మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎలక్షన్స్ పెట్టండి, జంట నగరాల ప్రజలు తీర్పు ఇచ్చి చూపిస్తారని. నేను చెప్పేది ఏమిటంటే, ...........

(తెలుగుదేశం శాసన సభ్యులచే తీవ్ర అంతరాయం)

మీ తెలుగుదేశం ట్రైనింగ్ క్లాసెస్‌లో అరవడం కంటె ఇంకేమి నేర్పిస్తారు? 15-2-2000 నాడు ఈ ఆర్డినెన్స్ వచ్చిన తరువాత, 15-3-2000 నుండి 4-4-2000 వరకు శాసన సభ సమావేశాలు జరిగాయి. అప్పుడు కూడా ఈ బిల్లును వారు పాస్ చేసుకోలేదు. ఆటోమేటిక్‌గా ఈ బిల్లు లాప్స్ అయిపోయింది. 4-4-2000 నుండి ఈ నాటి వరకు ఒకసారి చూస్తే రీజన్ లేకుండా హైదరాబాదులో ఎం.సి.హెచ్. స్పెషల్ ఆఫీసర్ కంటిన్యూ అయ్యారు. ఏ రూల్ ప్రకారం అయ్యారు, ఏ యాక్ట్ ప్రకారం అయ్యారో చెప్పమని తమద్వారా మునిసిపల్ మంత్రిగారిని అడుగుతున్నాను.

మీరు దీనివల్ల కాన్‌స్టిట్యూషన్‌ను బ్రేక్ డౌన్ చేసారా లేదా అనేది ఆత్మ పరిశీలన చేసుకుంటే తెలుస్తుంది. కేవలం కాలయాపన చేయడానికే మీరు ఇలా చేస్తున్నారు. మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు పెట్టాలి, పెట్టాలి అని ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ ఎనీ పార్టీ మేము అడుగుతున్నాము. మీరు అది పట్టించుకోకుండా 30-9-1998 నుండి మళ్లీ ఈ రోజుకు బిల్లును పెడుతున్నారు. ఈ బిల్లు కాల పరిమితి చూసినట్లయితే, మీరే ఒకసారి ఆలోచించండి. ఒకటిన్నర సంవత్సరాల కాలపరిమితిని మేము పెంచుతున్నామని మీరు అన్నారు. ఒకవేళ మీరు ఈ బిల్లును ఈ రోజు పాస్ చేసుకుంటే, స్పెషల్ ఆఫీసర్ కాల పరిమితి కేవలం 15 రోజులకు మాత్రమే. అది మాకు అర్థం కావడం లేదు. ఇంత పెద్ద శాసన సభలో లక్షలాది రూపాయలు ప్రజల డబ్బును మనం వాడుతున్నాము. ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడానికి ఇక్కడ కూర్చున్నాము.

ఈ 15 రోజుల గురించి ఈ బిల్లును ఎందుకు తెస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. కాబట్టి అశోక్ గజపతిరాజు గారికి నేను 'కౌల్ అండ్ షక్దర్' కోట్ చేసి చెబుతున్నాను. వారి సభ్యులకు కనీసం ఇప్పుడైనా ' మనం చేసే ఈ బిల్‌ను కాన్‌స్టిట్యూషన్ పర్మిట్ చేయదని' చెబుతారేమోనని చెబుతున్నాను. ఈ విధంగా చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు చేస్తున్నారు, ప్రజా వ్యతిరేకమైన విధానాలకు పాల్పడుతున్నారు, ఇప్పటికైనా ఆలోచించుకోవలసిన గురుతరమైన బాధ్యత ఈ ప్రభుత్వం పైన వుంది. ఇప్పటికే చాలా కాలయాపన అయింది. సుమారు ఏడున్నర సంవత్సరాలు పెంచారు, మళ్లీ ఇప్పుడు ఒకటిన్నర సంవత్సరాలు పెంచుతున్నారు, ఇప్పుడు ఈ బిల్లును

తీసుకువస్తున్నారు. ఇందులో 15 రోజులు మాత్రమే వుంది. నిజంగా 15 రోజుల తరువాత మీరు ఎలక్షన్స్ పెడతామంటే అంతలోనే ఎలక్షన్స్ గైడ్‌లైన్స్ ఇస్తారా? ఎప్పుడు ఎలక్షన్స్ పెట్టబోతున్నారు, ఎలక్షన్ల డేట్స్ అనౌన్స్ చేయబోతున్నారా? మీరు ఎలక్షన్ కమిషన్ నుంచి పర్మిషన్ తీసుకున్నారా లేదా? లేకపోతే 15 రోజుల వరకే ఎందుకు తీసుకుంటున్నారు?

మీకు చిత్తశుద్ధి లేకపోతే మీరు క్యాటగారికల్‌గా చెప్పండి, 'మాకు చిత్తశుద్ధి లేదు, మాకు చాతకాదు, నీవు చూపి పారిపోతాము' అని చెప్పండి. జంట నగరాల ప్రజలు ఈ రోజు సిద్ధంగా వున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల మీద వేస్తున్న ఆర్థిక భారానికి, అవకాశం వచ్చినపుడు ఓటు అనే ఆయుధం ద్వారా బుద్ధి చెప్పాలని ఎదురు చూస్తున్నారు. నేను ఎక్కువ సమయం తీసుకోకుండా ముగిస్తాను. మీరు గత 9 సంవత్సరాల నుంచీ స్పెషల్ ఆఫీసర్ పదవీ కాలాన్ని పెంచుతూ పోతున్నారు, ఏ కారణం లేకుండానే. ఇంతకు ముందు జంట నగరాలలో వుండే, ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో వున్న 9 మునిసిపాలిటీల ఎన్నికల గురించి ఆలోచిస్తున్నాము, అన్నిటికీ కలిపి ఒకేసారి ఎలక్షన్లు నిర్వహిస్తామని గత ఎన్నో సంవత్సరాల నుంచి మీరు చెబుతున్నారు. కాని ఒకసారి మీరే ఆలోచించండి. మేము సభ లోపలా, సభ బయటా చెప్పాము, జంట నగరాల ప్రజలంతా కూడా మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు కావాలనుకుంటున్నారని చెప్పాము. కొంత మంది అధికారుల పేర్లు ఈ సభలో కరప్షన్ గురించి చర్చకు వచ్చినపుడు ప్రస్తావనకు వచ్చాయి. ఆ సందర్భంలో అట్టి అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మనం మాట్లాడడం జరిగింది కాబట్టి వారి అధికారాన్ని ఎప్పటికప్పుడు స్ట్రీమ్ లైన్ చేయడానికి కార్పొరేషన్లకు ఎన్నికలను నిర్వహించినట్లయితే వారి మీద ఒక చెక్ వుంటుంది. ఒక ప్రజా ప్రతినిధి ఉన్నట్లయితే, ఈ జంటనగరాల అభివృద్ధిని మనం సాధించడానికి అవకాశం వుంటుంది.
రా.7.20

జంటనగరాలను ముఖ్యమైన టూరిస్ట్ సెంటర్‌గా తయారుచేస్తామని మంత్రిగారు చెపుతూ ఉంటారు. జంటనగరాలలో సివిక్ అమెనిటీస్ లేవు, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీలు లేవు, రోడ్లు లేవు, రెండు మూడు రోజులు వర్షాలు వస్తే, జంటనగరాల రోడ్లు అస్తవ్యస్థముగా తయారౌతున్నాయి. ఈ పరిస్థితులు ఉంటే టూరిస్ట్ సెంటర్‌గా ఎట్లా తయారు చేస్తారని అడుగుతున్నాను. ఈ అధికారులను (స్పెషల్ ఆఫీసర్లను) మీరు పెట్టి మీ గొయ్యి మీరే త్రవ్వుకొంటున్నారని మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా కాలయాపన చేయకుండా మునిసిపల్ కార్పోరేషన్‌కి ఎన్నికలు జరపాలని కోరుకుంటున్నాను. ప్రజాభిప్రాయం సేకరించే నిమిత్తం ప్రొద్దున మా పార్టీవారు చెప్పినట్లుగా చేయండి. తెలుస్తుంది. పోలీసు స్టేషన్స్‌లో బాక్స్‌లు పెట్టి, ప్రజాభిప్రాయం సేకరించండి. పోలీసు శాఖ వారు ఖాకీ బట్టల కంటే పచ్చ చొక్కాలు ఎక్కువగా వేసుకొని తిరుగుతున్నారు.

(అంతరాయం)

శ్రీ కాగిత వెంకటరావు :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ డి. నాగేందర్ :- పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటి ? అసలు పాయింటే లేకపోతె.

శ్రీ కాగిత వెంకటరావు :- ఆయన వేరే సబ్జక్టులోకి వెళితే ఎట్లా ? మేము బిల్లు తీసుకువచ్చాము. దాని విషయమ్మై మాట్లాడమనండి. పోలీస్ స్టేషన్‌లో బాక్సులు పెట్టి ప్రజాభిప్రాయం ఆ విషయాలు ఇప్పుడెందుకు.

ఛైర్మన్ :- నాగేందర్ గారు, సబ్జక్టు పై మాట్లాడండి.

SRI D. NAGENDER: Under which rule? There is no rule. For Treasury Benches there is no rule. They can quote any rule. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇదే సబ్జక్టుపై చెప్పారు. ప్రజాభిప్రాయానికి వెళదామని, ప్రజలపై వదిలేద్దామని అన్నారు. నేను అది చెపుదామని అంటున్నాను. ప్రజాభిప్రాయమంటే Do you believe people's mandate? చీఫ్‌విప్‌కి రూల్స్ తెలియవు. మా నాయకులు ప్రజాభిప్రాయం సేకరించే విషయమై స్పష్టముగా చెప్పడం జరిగింది. ప్రస్థతం ఎన్నికలు లెవు కదా. నాలుగు సంవత్సరాల వరకు మీ ఇష్టా రాజ్యంగా చేసుకోవచ్చు. పొలము మీదే, నాగలీ మీదే . మీ ఇష్టము వచ్చినట్లు ఎంత దున్నుకొంటారో దున్నుకోండి. మీరు వరి పంట వేస్తే దాంట్లో నుండి ఏమి వస్తుందో మీకే తెలుస్తుంది. సమయం వచ్చినప్పుడు ప్రజలు ఏ రకంగా చెప్పాలో ఆ రకంగానే చెపుతారు. ఈ రోజు అధికారం ఉంది కదా అని ఇష్ట ం వచ్చినట్లు అధికారం చలాయిస్తామంటే జంటనగరాలలోని ప్రజలు they will not tolerate any more అని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

జంటనగరాలలో మొన్న వచ్చిన భారీ వర్షాల వల్ల అనేక రకాలైన ఇబ్బందులకు గురైనారు. అయినా మునిసిపల్ మంత్రిగారి అడ్రసే లేదు. నంద్యాల వెళ్లారుట. You are not only an MLA for Nandyal Constituency, but you are Municipal Administration Minister for the entire State of Andhra Pradesh. గుర్తుంచుకోవాలి. నా నియోజకవర్గానికి నేను వెళతానంటే you should not have taken up the Ministry.

CHAIRMAN:Please.

శ్రీ ఎన్.ఎమ్.డి. ఫరూఖ్ :- దయచేసి మీరు తెలుసుకొని మాట్లాడండి. హైదరాబాద్ కంటే ముందే నంద్యాలలో వరదలు వచ్చాయి. అక్కడ జనజీవనం అతలాకుతలం అయ్యింది. స్పీకర్ మరియు ముఖ్యమంత్రి గార్ల పర్మిషన్ తీసుకొని నేను అక్కడికి వెళ్లడం జరిగింది. నాకు ప్రజలు ఓటు వేశారు. నేనూ తిరగాల్సి ఉంది. హై దరాబాద్‌లో కుడా నాకు తిరగాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు, సహచర మంత్రులు తిరిగారు. కేవలం నన్ను బ్లేమ్ చేయడం మంచిది కాదని తెలియజేస్తున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, my submission is that his remark is uncharitable. Nandyal was under water. 50 cm of rain was received in 48 hours. To go there itself, was difficult. The Minister for Municipal Administration is also MLA for Nandyal and it was badly affected. He went there with lot of difficulty. Besides that in Hyderabad the CM and I went round to supervise the relief work and a large number of colleagues and officers were stationed in different places. We all worked as a team. It is rather uncharitable for Nagender to make such comments.

CHAIRMAN: Mr. Nagender, please do not deviate.

SRI D. NAGENDER: Firstly, he is a representative of Nandyal. I too agree. Before he went to Nandyal he should have entrusted some responsibility to some of his Officers. అశోకగజపతిరాజు గారు, ముఖ్యమంత్రి గారు తిరిగారు. ఈ రోజు వరకు రిలీఫ్ మెజర్స్ తీసుకొంటున్నారు. అయినా ఇంకా న్యాయం జరగలేదు. ఈ

విషయమై ఛాలెంజ్ చేస్తున్నాను. నేను ప్రూవ్ చేస్తాను. మీరు రెడీగా ఉన్నారా ? మీరు (అశోకగజపతిరాజు) రెవిన్యూ మంత్రిగా ఉన్నారు కదా.

CHAIRMAN: Mr. Nagender please do not deviate.

SRI D. NAGENDER: I have every right to deviate.

CHAIRMAN: It is an amendment Bill.

SRI D. NAGENDER: I am coming to that. ఈ మునిసిపల్ కార్పోరేషన్‌కి సంబంధించిన ఇష్యూపై మాట్లాడుతుంటే వారు డైవర్ట్ చేస్తే ఎట్లా ? మాకు ప్రజాభిప్రాయం పైన విశ్వాసం, నమ్మకం ఉంది. మా సిటీకి సంబంధించిన మంత్రి శ్రీ కృష్ణయాదవ్ గారు ఉన్నారు. ఎన్ని ప్రాబ్లమ్స్ అరైజ్ అవుతున్నాయో ఆయనకీ తెలుసు. లోకల్‌గా ఉండే చిన్న,చిన్న సమస్యలు మీట్ కాలేకపోతున్నాము. కేవలం స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పోరేషన్, చంద్రాయణ గుట్ట, చార్మినార్‌నా నియోజకవర్గం అన్ని తిరగగల్గుతాడా. ఈయన అలగ్జాండరా. At a time, can he go anywhere? మీకు ప్రజాభిప్రాయం పైన నమ్మకం, విశ్వాసం ఉంటే ప్రజస్వామ్యంపై నమ్మకం ఉంటే మీరు మునిసిపల్ కార్పోరేషన్‌కి ఎన్నికలు పెట్టండి. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మెజారిటీ వస్తే, మాకు వాయిస్ ఉండదు. మీరు ఘనకార్యాలు చేస్తున్నారు, మీరు చేసే ప్రతి పనిని ప్రజలు సమర్థిస్తున్నారని మేము స్పెక్టేటర్ల మాదిరిగా కూర్చొంటాము. అసెంబ్లీకి వచ్చి సంతకాలు పెట్టి బయటకు వెళ్లిపోతాము.

CHAIRMAN: Because you have no majority ..

SRI D. NAGENDER: I beg your pardon.

CHAIRMAN: As it is, because elections have given result TDP is in majority. You know it.

SRI D. NAGENDER: Still, the CM wants the people's opinion.

CHAIRMAN: No. Please listen to me.

SRI D. NAGENDER: This is very unfortunate. ముఖ్యమంత్రి గారు ఇదే మాట చెప్పారు. ప్రొద్దున మీరు ముఖ్యమంత్రి గార్కి ఇదే మాట చెప్పినట్టుంటే బాగుండేది. అందుకనే నేను ఇప్పుడు చెపుతున్నాను. మీరు ఈ మునిసిపల్ ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారు. ముగ్గురు నలుగురు మంత్రులు ఈ శాఖను నిర్వహించి మారారు. ఒకాయన (బండారు సత్యనారాయణ మూర్తి) మా వెనుకకు వచ్చి కూర్చొన్నారు. సీతారామ్ , మోహనరెడ్డి గార్లు అక్కడక్కడ కుర్చుంటున్నారు.

(అంతరాయం)

బండారు సత్యనారాయణ మూర్తి గారు అప్పుడు ఎన్నికలు త్వరలో జరిపిస్తామని చెప్పారు. మోహన్‌రెడ్డి గారు జంటనగరాలకు కృష్ణా జలాలు అందించకపోతే చెప్పు పట్టుకోమని అన్నారు. సీతారాం గారు ఏకపాత్రాభినయం చేస్తారు. ఏమిచేయాలి.

హైదరాబాద్ ప్రజలమైన మేము ఏ పాపం చేశాము? ప్రతి వాడు వచ్చి జంటనగరాల్లో షెల్టర్ తీసుకొంటాడు. శాసనసభ్యులు, మంత్రులు, పైరవీ కారులు ఇక్కడకి వచ్చి షల్టర్ తీసుకొంటుంటారు.

(అంతరాయం)

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి:- ఈ ఆర్డినెన్స్ చాలా కాలం నుండి వస్తోంది. ఆర్డినెన్స్‌ని రెగ్యులరైజ్ చేయడమే తప్ప క్రొత్త విధానం కాదు. ఈ బిల్లుని తెచ్చిన మంత్రులందరూ వెనుకకు పోతున్నారని అన్నారు. ఈ బిల్‌ని మొదట తెచ్చిన మంత్రులు శ్రీ బి.వి. మోహనరెడ్డి, శ్రీ సీతారామ్ గార్లు మంత్రులుగానే ఉన్నారు. ఈ బిల్లుని నేను ఇంట్రొడ్యూస్ చేసినప్పుడు మాట్లాడిన కాంగ్రెస్ శాసనసభ్యులిద్దర్ని ప్రజలు ఇంటికి పంపించేశారు. నాగేందర్, నీవు మాట్లాడకు, నీకూ అదే ప్రాప్తం వచ్చే ప్రమాదం ఉంది.
రా. 7.30

ఆయనకు తెలియదు. ఆ రోజు నేను కూడా మాట్లాడాను. మంత్రిగారు ఏమి చెప్పారంటే, ఇతర మంత్రులు కూడా అక్కడ వున్నారు. నేను తప్పు చెప్పలేదు. మంత్రిగారు బిల్లు తెచ్చారు. ఈ మంత్రిగారు కూడా చెప్పారు. వాళ్లు మాట మీద నిలబడలేదు. ప్రపంచంలో ఎక్కడా స్థలం లేకపోయినా మేము మాట మీద నిలబడతాము. మీరు దేని మీద నిలబడతారో చెప్పండి. జంటనగరాలలో చాలా ఇబ్బంది వుంది. This is a serious issue, Sir. ఇది చాలా సీరియస్‌గా ఆలోచించవలసిన విషయం . How long it wll continue like this?

CHAIRMAN: Have all the seriousness.

(అంతరాయం)

శ్రీ డి.నాగేందర్ :-★★[**]. నా రిక్వెస్టు ఏమంటే, జంట నగర వాసులు చాలా ఆవేదనతో వున్నారు. వారికి కావలసిన ఎమినిటీస్ ఏవీ ప్రాపర్‌గా వారికి ప్రొవైడ్ చేయబడటం లేదు. అందువల్ల వారు చాలా ఆవేదనగా వున్నారు. అందువల్ల మంత్రిగారిని కోరేది ఏమంటే, మంత్రి గారికి కొన్ని లిమిట్స్ వుండి He is unable to suceed in certain things. అందువల్ల మంత్రిగారిని కోరుతున్నాను. మేము ఈ రకంగా మాట్లాడితే ఆయనకు సహాయం చేసినట్లవుతుంది. ఎందుకంటే ప్రజా ప్రతినిధులుగా వుండటం ద్వారా మీరు సమస్యను పరిష్కరించే అవకాశం వుంటుంది. స్పెషల్ ఆఫీసరును పెంచుతూ, పెంచుతూ వుంటే, అదే పాములా మారి, పడగ విప్పి చివరకు మిమ్ములనే కాటువేస్తుంది. కనుక, మేము ఎందుకు చెపుతున్నామంటే, జంటనగరాల వాసులు చాలా ఆవేదన చెందుతున్నారు. వారి ఆవేదనను అర్థం చేసుకోండి. ఈ విధంగా చేసినట్లయితే ఈ బిల్లు కేవలం 15 రోజులకు పరిమితం అవుతుంది. ఎలా అంటే, నాలుగు సంవత్సరాలకు ఒకసారే బిల్లు తెచ్చినట్లయితే బాగుంటుంది. కార్పొరేషనుకు ఎలక్షన్స్ పెట్టండి. ప్రజలు తీర్పు ఏవిధంగా యిస్తారో చూద్దాము. తప్పకుండా మునిసిపల్ కార్పొరేషనుకు ఎన్నికలు పెట్టమని మా కాంగ్రెసు పార్టీ తరఫున మేము డిమాండు చేస్తున్నాము.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, నాగేందర్ గారు మాట్లాడుతూ, మాటల ధోరణిలో ఏ సంతలో కెళ్లి పట్టుకు వచ్చారన్నారు. అది కొంచెం అన్-పార్లమెంటరీగా వుంది. కనుక ఆ మాటలను విత్ డ్రా చేసుకోమనండి.

[**] Expunged as ordered by the Chair.

{Interruptions from Sri D.Nagender}

CHAIRMAN; Nagender, don't give any explanation.

శ్రీ డి.నాగేందర్ః- మీరంటే నాకు హయ్యెస్ట్ రిగార్డ్స్ వున్నాయి. మీరు అన్ పార్లమెంటరీ అని అనుకుంటే వాటిని విత్ డ్రా చేయండి.

CHAIRMAN: That derogatory remarks should be removed from the records.

డా. కె.లక్ష్మణ్ః- అధ్యక్షా, ఈ బిల్లును చూసిన తరువాత ఇది ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసేదిగా వుందని స్పష్టమవుతోంది. మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ స్పెషలాఫీసరుకు అదనపు ప్రతిపత్తిని ఇస్తూ, దానిని పెంచుతూ, పెంచుతూ వుండటం వల్ల , ఈ పరిపాలనా విధానాన్ని హైదరాబాదులో కొనసాగించడం వల్ల అనేకమయినటువంటి ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. 1986 వ సంవత్సరంలో హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు చివరిగా జరిగాయి. 1991లో దాని గడువు ముగిసిన తరువాత ఇప్పటి వరకూ , ఏదో ఒక నెపంతో ఈ ఎన్నికలను పోస్టుపోన్ చేస్తున్నారు. ప్రతి ఏటా కూడా ఆర్డినెన్స్ తీసుకు రావడం, చట్టాన్ని సవరణ చేయడం, స్పెషల్ ఆఫీసరును అధికారంలో కొనసాగించడం అన్నది ప్రజాస్వామ్య పరిపాలనకు విరుద్ధంగా అడ్డం పడుతున్నది. కేంద్రప్రభుత్వం చేసిన 73-74 వ రాజ్యాంగ సవరణలలో ప్రధానంగా స్థానిక సంస్థల.......

(అంతరాయం)

ఈ సవరణ ముఖ్యోద్దేశం, స్థానిక సంస్థలను పటిష్టం చేయడమూ, స్వావలంబన, స్వపరిపాలన, ప్రజల చేత, ప్రజల కొరకు పాలనను కొనసాగించాలన్నదే. ప్రజలను కూడా అందులో భాగస్వాములను చేయాలన్న ఉద్దేశ్యంతో ఇది చేయబడింది. అంతేకాకుండా ఈ సమాజంలో వున్నటువంటి ఏ వర్గాలయితే పరిపాలనకు దూరంగా వున్నాయో, ఆ వర్గాలకు కూడా భాగస్వామ్యం కల్పించాలన్న వుద్దేశ్యంతో, ఎస్.సి, ఎస్.టి, బి.సి.,లకు మహిళలకు కూడా తగు విధాల ప్రాతినిధ్యం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈ సవరణ తీసుకు రావడం జరిగింది. మీరు చేసినటువంటి బిల్లు ఈ చట్టాన్ని నీరుగార్చే పరిస్థితి ఉందని స్పష్టం చేస్తోంది. వాస్తవంగా దాదాపు 26 మైనారిటీ బాడీస్‌కు దీనిని బదలాయింపు చేయవలసి ఉంది. అయినప్పటికీ హైదరాబాదులో ఈ పరిస్థితికి భిన్నంగా విరుద్ధంగా ఇది కనిపిస్తోంది. ప్రత్యేక అధికారం స్పెషల్ ఆఫీసర్లకు అప్పగించడం, అధికార్ల మీద ఆధారపడి పరిపాలన సాగించడం అనేది ఎంతమాత్రం భావ్యం కాదు. గ్రేటర్ హైదరాబాదుగా మార్చడానికి నగర శివార్లలోని 9 మునిసిపాలిటీలను హైదరాబాదులో కలపడం అవసరమని, వాటికి ఎన్నికలు లేకుండా దాట వేయడం జరిగింది. ఆ తర్వాత మరేవో కారణాలు చెబుతూ, గ్రేటర్ హైదరాబాదును చేయడం ఉపసంహరించుకున్నారు. అందువల్ల ఆ 9 మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించబడలేదు. గతంలో గడ్డిఅన్నారం మునిసిపాలిటీని హైదరాబాదులో కలుపుతామని చెప్పడం జరిగింది. ఇప్పుడు అది చేయకపోవడం మూలంగా గడ్డిఅన్నారానికి ఎన్నికలు నిర్వహించకుండా చేశారు. ఈ 9 మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహిస్తారా? లేక హైదరాబాదును స్పెషలాఫీసరుతోనే కొనసాగిస్తారా?

రా.7.40

కేవలం 9 మున్సిపాలిటీస్‌లో మాత్రమే ఎన్నికలు నిర్వహించి మున్సిపల్ కార్పొరేషన్ హైద్రాబాదుకు మాత్రం యధావిధిగా స్పెషల్ ఆఫీసర్ నేతృత్వంలో పరిపాలన కొనసాగుతోంది ఆ నాడు సికింద్రాబాదు విలీనం అయినప్పుడు కొన్ని షరతులు విధించడం జరిగింది. హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో 100 డివిజన్సులో ఖచ్చితంగా 20 డివిజన్సు సికింద్రాబాద్, సనత్‌నగర్

పరిమితం చేయాలని చెప్పి ఈ షరుతులతో విలీనం చేయడం జరిగింది. మిగతా అన్నీ అసెంబ్లీ లు కలసి 80 డివిజన్నును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మధ్య కాలంలో జనాభాకు అనుగుణంగా డివిజన్ను ప్రపోర్షనేట్ కాలేదని ఆ డివిజన్ను అన్నీ డిలిమిటేషన్ చేసి జనాభాకు అనుగుణంగా డివిజన్ను అన్నీ కూడా మళ్లీ ఏర్పాటు చేసిన తరువాత ఎన్నికలు నిర్వహించడం కోసం కొంతమంది కోర్టును ఆశ్రయిస్తే కోర్టు వెంటనే డివిజన్ను అన్నీ కూడా డిలిమిటేషన్ చేసి ఎన్నికలు వెంటనే నిర్వహించాలని చెప్పింది. జనాభాకు అనుగుణంగా డివిజన్ను ఏర్పాటు చేయాలని తరువాత ఎన్నికలు నిర్వహించాలని కోర్టు తీర్పు ఇచ్చిన తరువాత కూడా ఎన్నికలు నిర్వహించకుండా స్పెషల్ ఆఫీసర్ నేతృత్వంలోనే హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కొనసాగుతోంది. ఇది అనేక అనర్దాలకు దారితీస్తుంది. ఈ సభలో అవినీతి గురించి, అక్రమాల గురించి , అక్రమ నిర్మాణాల గురించి సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. దానికి స్థానికంగా ప్రజాపరిపాలన లేకపోవడమే ప్రధాన కారణం అని నేను స్పష్టంగా చెప్పదల్చుకొన్నాను. ప్రజాప్రతినిధులు లేకపోవడంవల్ల అధికారుల మీదనే పూర్తిగా ఆధారపడి హైద్రాబాదును వారికి హస్తగతం చేయడంవల్ల వాళ్లను క్వొశ్చన్ చేసేటటువంటి స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంవల్ల ఇష్టారాజ్యంగా చెలామణి అవుతున్నారు. ఈ టౌన్ ప్లానింగ్‌లో, ఇంజనీరింగ్ డివిజన్, హెల్తు సెక్షన్ను , ఈ కార్పొరేషన్స్‌లో ఏ వింగ్ చూసినా అక్రమాలు, అవినీతి, అనేక పర్యాయాలు వెలుగులోకి వచ్చాయి. కొంతమందిని సస్పెండు చేశామని, కొంతమంది విచారణ కొనసాగుతుందని ఈ విధంగా ఏ డివిజన్ చూసినా తప్పుదారులు కొనసాగుతున్నాయి. కాంట్రాక్టర్లను పెంచిపోషించే పరిస్థితి ఈ రోజు హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో కొనసాగుతోంది. హైద్రాబాదులో ఒక నానుడి ఉన్నది, బల్దియా అంటే ఖాయా, పియా,చల్దియా అని, హైద్రాబాదులో వర్షాల మూలంగా ఈ వరద తాకిడికి వేలాదిమంది నిరాశ్రయులు కావడం , ఇళ్లు నేల మట్టం కావడం, ఇవి అన్నీ కూడా అధికారుల యొక్క తప్పుడు ఆలోచనలు, అవకతవకలు, అవసరానికి మించి అనుమతులు ఇవ్వడంవల్ల జరిగింది. టౌన్ ప్లానింగ్‌లో చీఫ్ టౌన్ ప్లానరుగా వుండి హుస్సేన్‌సాగర్ నాలాకు ఆనుకొని ఉన్నటువంటి ఎన్‌క్రోచ్‌మెంట్సు,ట్యాంక్‌బెడ్స్, రిక్రియేషన్సు జోన్ ,సర్‌ప్లస్ ల్యాండ్ అని చెప్పినప్పటికి కూడా పర్మిషన్ ఇచ్చి బహుళ అంతస్తులు నిర్మాణం కావడంవల్ల అది కూడా ఒక ప్రధాన విషయం అని మనం విస్మరించలేము. ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్‌లో నియమనిబంధనలను అతిక్రమించి భవనాలు నిర్మాణం చేశారు. దానిని రెగ్యులరైజ్ చేసుకోవడం కోసం ఒక జి.ఓ. జారీ చేశారు. బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ప్రవేశపెట్టారు . దాదాపు 2 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారు, వాళ్లకి చేతి నిండా డబ్బులు సంపాదించే రీతిలో ఈ స్కీమ్ ప్రవేశ పెట్టడం జరిగింది. హైద్రాబాదులో కేవలం 26,366 అప్లికేషన్సు దాఖలు చేసుకోవడం జరిగింది. అందరు కూడా రెగ్యులరైజ్ చేసుకోవడం కోసం 20 శాతం పెనాల్టీ కట్టి ఎ ఫారమ్ సబ్‌మిట్ చేస్తే అందులో 22,476 బి ఫారమ్ సబ్‌మిట్ చేసి పూర్తిగా పెనాల్టీ అంతా కట్టిన తరువాత కేవలం 1500 మందికి మాత్రమే రెగ్యులరైజేషన్ పర్మిట్సు ఇవ్వడం జరిగింది. ఈ రోజు డబ్బులు ఇస్తే కాని మిగతా వాటికి పర్మిట్ ఇచ్చే దుస్థితి మున్సిపల్ కార్పొరేషన్‌లో కొనసాగుతోంది. ఈ రోజు బి ఆర్.ఎస్ .స్కీమ్ ప్రవేశపెట్టిన తరువాత దాని ముసుగులో అవినీతి, అక్రమాలు కొనసాగుతున్నాయి. నియమనిబంధనలు అతిక్రమించి ఇన్ని వేల సంఖ్యలో గృహ నిర్మాణం చేయగలిగారు అంటే ప్రజాప్రతినిధులు లేకపోవడంవలన టౌన్ ప్లానింగ్ అధికారులు ఇష్టారాజ్యంగా చేయడంవల్ల ఈ దుస్థితికి వచ్చిన విషయాన్ని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇప్పుడు ఉన్న స్పెషల్ ఆఫీసర్ డా. మహంతి మంచి వ్యక్తి కావచ్చు, క్లీన్ అండ్ గ్రీన్ అవార్డు రెండు సార్లు పొంది ఉండవచ్చు. అంతమాత్రాన ఒక వ్యక్తి మీద ఆధారపడి మొత్తం హైద్రాబాదు కార్పొరేషన్ నడిపిస్తామని అంటే ఏమాత్రం సమంజసం కాదు. 1991 నుంచి హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు నిర్వహించకుండా ఏదో నెపం మీద వాయిదా వేస్తూ వస్తున్నారు. ఈ రోజు ఒక సంత్సరానికి బదులుగా రెండు సంవత్సరాలకు స్పెషల్ ఆఫీసర్ గడువు పొడిగించే దానికి ఈ బిల్లు తెస్తున్నామని చెప్పారు. గతంలో 7 1/2 సంవత్సరాలు కాల పరిమితి కాకుండా 9 1/2 సంవత్సరాలకు కూడా అవకాశం కల్పించే రీతిలో ఈ బిల్లుని ఎమెండుమెంటు చేసుకుంటు పోతున్నాము. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నాము దానికి అర్ధం కల్పించాలంటే వెంటనే హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు నిర్వహించ వలసిన అవసరం ఉన్నది స్పెషల్ ఆఫీసర్ గడువు పొడిగించే దానికి స్వస్థి పలకాలని నేను స్పష్టంగా చెబుతున్నాను. హైద్రాబాదులో మంచి నీటి సమస్య , వరదలు, వర్షాలకు గురైన బాధితులను ఆదుకోడానికి ప్రజాప్రతినిధులు లేకపోవడంవల్ల సరైనటువంటి న్యాయం జరగలేదు ఇది వాస్తవ విషయం .రిలీఫ్ క్యాంప్సు ఒకటో

అరో మెయిన్‌టైన్ చేయడంవల్ల వాళ్ల సమస్య పరిష్కారం కావడం లేదు. హుస్సేన్‌సాగర్ నాలాకు దాదాపు 8 కిలోమీటర్ల, పొడుగునా బాధితులు ఉన్నారు, వారికి ప్రభుత్వం పర్మినెంటు హౌసింగ్ స్కీమ్ ఏర్పాటు చేస్తామని అధికారుల ద్వారా ఒక కమిటీని ఏర్పాటు చేశారు. స్థానికి కార్పొరేటర్సు ఉన్నట్లయితే వాళ్లు ఈ కమిటిలో ఉంటే ప్రజలయొక్క సమస్యలు, అవసరాలు తెలుసుకొనే అవకాశం ఉండేది. జీవనోపాధికోసం పొట్టచేతపట్టుకొని గ్రామాల నుంచి హైద్రాబాదుకు వలస వస్తే వాళ్లయొక్క జీవనోపాధికి భంగం వాటిల్లే రీతిలో హౌసింగ్ నిర్మాణం చేపట్టపోతున్నారని ఆందోళన చెందుతున్నారు. వాళ్లకు అక్కడ స్థానికంగా హౌసింగ్ స్కీమ్స్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. ఎస్.సి., ఎస్.టి., బి .సి., స్త్రీలకు రిజర్వేషన్ పెట్టిన తరువాత హైద్రాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌కు ఇంతవరకు ఎన్నికలు జరగకపోవడం చాలా శోచనీయం, విచారకరమైన విషయం . ముఖ్యంగా మహిళలకు 33 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించిన తరువాత వాళ్లు చేసుకొన్న పాపం ఏమిటో మిగతా మున్సిపాలటీస్‌లో అవకాశం వచ్చింది కాని హైద్రాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌లో ఇంతవరకు అవకాశం కల్పించలేదు. దయచేసి మంత్రిగారు పునరాలోచన చేసి ఎన్నికలు నిర్వహించడానకి ముందుకు రావలసిన అవసరం ఉన్నది . ఇప్పుడు చేయదల్చుకొన్న ఎమెండుమెంటు మీద మంత్రిగారు పునరాలోచన చేయాలని నేను కోరుతున్నాను.

రా. 7.50

SRI ASADUDDIN OWAISI : Mr. Speaker Sir, in the last 6 years of the tenure of this Government, this one Bill has a dubious distinction of coming in every session in a year. Sir, it is a unique record which goes to the credit of this Telugu Desam Government.

Sir, this Bill has seen first Mr. Mohan Reddy, then it was again dealt with by Sri T. Sita Ram, thirdly by Sri Satyanarayana and now by Mr. Farooq. But still I do not know when the elections be held to the Municipal Corporation of Hyderabad. Sir, not only this Government but also the Congress Government also has to be blamed for not having been conducted elections when they were in power in the year 1991, when the tenure of elected municipal councillors had expired. Even they have also issued three Ordinances. Now, Sir, from 1994 onwards to the year 2000, for every six months chain of ordinances were issued.

Sir, I what I want to know from this Government through is, is this the way that they believe in democracy ? Is this the way that they want this grossroots democracy to become more stronger ? Sir, day in and day out, we hear the Ministers talking about democratic practices, quoting them from various books. Is this how the Government practices democracy ? Sir, more than 9 years have lapsed and people are being denied their rightful right of having their locally elected representataives. Sir, this is the way that the Government is functioning here. Sir, their mode of governance is through issuance of

ordinances. Sir, I personally feel that the amendment being carried out to Hyderabad Municipal Act 1955 is absured.

Sir, for two years from 1998 September, the term of Special Officer for the Municipal Corporation of Hyderabad has been expired. Now, by introducing this Bill , the Hon'ble Minister wants to extend the period of Special Officer for a further period of two years, because on 30th of September, once again, the term expires. Sir, here it is pertinent to ask whether the Government is going to issue ordinances in the coming years, without conducting the elections to the Municipal Corporation of Hyderabad ? Is this the way that the Government is going to function ? Sir, the whole world knows that the Chief Minister wants to develop Hyderabad but is not interested in real democracy. He talks about high-tech, but what about local representatives ? What about the leaders coming from the grossroots ? Let they belong to Telugu Desam Party or Congress Party or MIM Party or BJP Party, it is the duty of the Government to conduct elections to the Municipal Corporation of Hyderabad, without waiting for such a long time.

Sir, the 13 MLAs of the twin cities of Hyderabad and Secunderabad are doing the work of councillors. Is this the respect that the Government gives for the MLAs ? Sir, the Constitution has given the people to have their locally elected representatives. Sir, the 73rd amendment of the Constitution is very clear on this count. It says that the elections to the Municipal Corporations should be held, but under one guise or the other this Government is abusing that Constitutional Provision.

Mr. Speaker Sir, these elections, for one reason or the other, were not being held for the past 9 years. In the meanwhile, unplanned growth has taken place throughout the twin cities. Colonies have erupted. No planning was there. The people do not have the right to decide what they want in their colonies. Because of not having locally elected representatives, we had seen what happened on the 24th and 25th of this month. No Concillor was over there. For example, at Rasoolpura, Varasiguda and for that matter my good friend Mr. Laxman's constituency, have faced lot of difficulties due to not having locally elected representatives at that troubled time. If councillors would have been there, they would have provided relief much earlier. They would have been able to avoid the deaths which have taken place over there. They would have been able to get the emergency squad much earlier.

Sir, this Government talks about Vision – 2020. Sir, through you, I want to bring to the notice of the Government an incident. Recently, I met a retired lecturer of Osmania University. He told me .... " Mr. Owaisi, your Chief Minister talks about Vision – 2020, but please come to my house, you yourself can witness what this vision actually meant to people like me". Sir, I went to his house. I painfully observed that all the household articles were washed away. His son's degree certificates were washed away. Total utensils were washed away. Nothing was left. Sir, what he told me was "

See Mr. Owaisi, this is your Chief Minister's vision. The vision has come, destroyed everything and gone away. " Sir, this is the vision....

CHAIRMAN : He has probably misunderstood the entire thing.

SRI ASADUDDIN OWAISI : Sir, I say this with heavy heart. Sir, you are at hair. There should not be an iota of doubt in the minds of the MLAs that the Chair is siding with any political party.

( Interruptions from Treasury Benches)

CHAIRMAN : No, No, it was not my intention.

SRI ASADUDDIN OWAISI : Sir, whether it is right or wrong, my request is, you have to leave it to the House.

CHAIRMAN : I am leaving it to you also.

SRI K. SRI HARI : Mr. Owaisi, you have to remember the fact that the Chair is vested with the responsibility of regulating the business of the House.

SRI ASADUDDIN OWAISI : You are absolutely right Mr. Sri Hari. The Chair is the only authority which can regulate the business of the House. There is no doubt about it.

( Interruptions from Treasury Benches)

శ్రీ కడియం శ్రీహరి :– గౌరవ సభ్యులు అసదుద్దీన్ ఒవైసి గారు బిల్లుపై మాట్లాడుతున్నారు. ఆ బిల్‌కి కన్‌ఫైనై మాట్లాడడం లో మాకభ్యంతరం లేదు. మేము మధ్యలో ఇంటర్‌ఫియర్ కాము. ఎలక్షన్స్ గురించి, విజన్ 2020 గురించి మాట్లాడుతున్నారు. విజన్ 2020 గురించి మాట్లాడుతూ, Sir, I do not know how the floods are related to Vision – 2020. ఏదో ఒకతను చెప్పిన విషయాన్ని పట్టుకు వచ్చి ఈ సభలో దానిపైన సర్కాస్టిక్‌గా మాట్లాడడానికి ప్రయత్నం యడం, ముఖ్యమంత్రి గార్ని తప్పు పట్టడం, ప్రభుత్వాన్ని తప్పుపట్టడం I do not think that it is correct. అంతే కాకుండా స్పీకర్, మాట్లాడుతున్న విషయాన్ని రెగ్యులేట్ చేస్తే, .. he told that the Chair is not supposed to take sides. అని స్పీకర్‌ని అనడం, .. I think these are all not correct things. I, therefore, request my Hon'ble Friend to rectify himself and only confine to the discussion on the Bill. We are expecting much from my Hon'ble Friend. Sir, I am not expecting anything from others, but I am expecting much from my Hon'ble Friend.

SRI ASADUDDIN OWAISI : Sir, since the Assembly has started, you are getting good things from me. What I mean to say that since the session was started you are getting so many good things from me. In a way, I have gone beyond your expectation and I will assure you Sir, I will continue to go beyond your expectations in the days to come.

CHAIRMAN : We will wish you to go like that.

SRI ASADUDDIN OWAISI : Thank you Sir. Sir, what I had said was a retired lecturer of Osmania University had said like that. You have said that he may be wrong. I have said that there should not be an iota of doubt in the minds of MLAs that the Chair is siding with one political party. Sir, what the Hon'ble Minister had stated is absolutely right. I totally agree with him. There are no two things about that matter. I totally agree that the Chair is the only authority which can regulate the business of the House, but not the Minister or the book of Kaul and Shakdhar. It is the Chair which has to regulate the business.

Sir, the Minister says that the Vision – 2020 is not connected to this particular matter. Sir, if one can read the vision document , he can very well know what it says about Hyderabad. One can know what grandeur announcements were made about Hyderabad. One can know what sort of pleasant things were shown.

Mr. Speaker Sir, there is a proverb in Urdu which says "Hatheli me Jannat Dikhana"

Sir, Vision-2020 is like that. Anyhow, I do not want to go into the details of Vision-2020. My point over here is that the people of Hyderabad have a Constitutional right to have their own elected local representatives. I want to know from this Government as to why they are avoiding elections since 1995. They got 8 MLAs on their side, 5 belonging to their party and 3 from their allies. So, they are 8 and we are only four and the Congress got only one. Therefore, I would request the Government to hold elections. I will promise you that MIM will sweep the elections.

( Interruptions from Treasury Benches)

Sir, I too know that this Government got a mandate. I will stand by that. But it is only a Statistical Wonder.

CHAIRMAN : Are you sure that it would not reoccur again ?

SRI ASADUDDIN OWAISI : Sir, I am not an astrologer. You please pose this question to Mr. Mohan Reddy. He can answer it .

( Laughter in the House)

Sir, I believe only in facts and ground realities. As of now, the ground realities tell me that there is a tremendous tide in favour of opposition parties. Of course, that will come out when this Government will held panchayat elections. Now, I will only confine to the subject.

Mr. Speaker Sir, the Hyderabad and Secunderabad cities always face the drinking water problem. In fact, the Chief Minister had called a meeting. Sir, myself and my good friend Mr. Nagender have been shouting every now and then that by the year 2000, the Bachawat Award would lapse.

( Laughter in the House)

Yes Sir, Mr. Nagender got his own vociferous way of expressing things. He got his own individuality in this august House. We both used to raise the drinking water problem in this august House with a hope to find a solution in the near future. The Hon'ble Chief Minister had called meeting in the mid-summer. Sir, there used to be a meeting during every summer. Sir, whenever the summer comes, it is a worst period for the city of Hyderabad. Sir, the people are talking about high-tech computers, but here the problem is that computers do not quench my thirst. Sir, still the drinking water problem was not solved, inspite of the fact that the CM had called a meeting, Mr. Devender Goud had called a meeting. Sir, Mr. Vijaya Rama Rao was also there. They used to say that we will get the water from Singur or we will get it from Nalgonda area. Sir, whatever it is, the Government should not materialise it because we are not having local representatives to look after these things.

Sir, with regard to upgrading of drainage system, there are no funds available with Metro Politan Water Supply and Sewerage Board. Sir, we want to know the fact that where the funds meant for this organisation were being diverted ? Sir, this is totally unconstitutional. Sir, finally my request to the Government is, atleast now, let them conduct elections to the Municipal Corporation of Hyderabad. Let the people decide what they want. They have got the right to elect their own representatives. Sir, we have a plethora of civic problems in the city of Hyderabad. Just by having Necklace Road or a Lumbini Park, one can not say that we have developed Hyderabad. Sir, we want democracy. We want the Constitution to used but not abused. Sir, we expect the Government to abide by the 73rd Constitutional Amendment, which they have conveniently ignored.

Sir, the Chief Minister had visited Old City 14 times. Did it bring any progress, if so, what development had taken place. It is simply nothing. The Quli Qutub Shah Development Authority had

not left with a single paisa to take up any development work in the old city. Sir, no works are going on over there. The people are falling sick because of pollution in water lines. The existing drainage lines are very old and are in a bad condition. No new drainage lines are laid over there.

Sir, the Chief Minister always tells that " I am the State." That is fine in a monarchial set up. But in a democratic set up it never works and it is never going to work also. Sir, the people have the right to elect their local representatives. Therefore, I strongly oppose this Bill.

Sir, finally I hope this is the last ordinance to be presented by any Municipal Administration Minister because I do not want to see that any Municipal Administration Minister coming before this House again for issuance of another ordinance for extending the term of Special Officer for a further period of six months. Sir, let the Government conduct the elections to the Municipal Corporation of Hyderabad and I can confidently say that MIM will sweep those elections. Sir, the people are being tired with this Government . They have been tired by this talk of high-tech. Sir, they want basic amenities. By not holding elections, the Government have denied them to have basic amenities. Therefore, Sir, I fully oppose this bill.

Sir, I once again thank you for giving me this opportunity.

రా.8.00

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను, అయిదు నిమిషాల్లో ముగిస్తాను. మున్సిపల్ కార్పోరేషన్‌కు సంబంధించి స్పెషల్ ఆఫీసర్స్‌ను కంటిన్యూ చేయడం కోసం ఉద్దేశించిన బిల్లు ఇది . ఇది ఏరకంగానైనా సరే అధికార పార్టీ సభ్యులకు గాని, ఇటు ప్రతిపక్షంలో వున్న మాకు గాని ప్రజాస్వామికమనిపించదని నేను భావిస్తున్నాను. నగరం చుట్టూ వున్న 9 మున్సిపాలిటీలను కలిపి గ్రేటర్ హైదరాబాదు చేయాలని అంటున్నారు. ఆ పేరుతో కొంత కాలం, కోర్టు ఆర్డర్ వుందని చెబుతూ ఆ కలర్‌లో కొంతకాలం ఈవిధంగా ఇప్పటివరకు 9 సంవత్సరాల కాలం అయిపోయింది. 14 సంవత్సరాలు అధికారంలో వున్న కాంగ్రెస్ వాళ్లు ఏమీ చేయలేదని మీరు ఒక వేలితో చూపిస్తున్నారు, ఒక వేలు అటు చూపితే మిగతా నాలుగు వేళ్లు మనల్ని చూపిస్తున్నాయనే విషయాన్ని మరచిపోకూడదు. ప్రజాస్వామ్యం గురించి చెబుతున్నారు ప్రతిరోజూ, అయితే ఈ బిల్లు చాలా అప్రజాస్వామికం . ఇదెలా వుందంటే " మా ఇంటిపేరు కస్తూరి, మా ఇళ్లు చూస్తే గబ్బిలాల వాసన" అన్నట్లుగా వుంది హైదరాబాదు నగరంలో . 9 సంవత్సరాలనుంచి స్థానికంగా ప్రజాప్రతినిధులు లేకుండా ఎవరో చెబితే సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అంటున్నారు, ప్రజాప్రతినిధులు లేకుండా సమస్యలు పరిష్కారం కావు . స్పెషల్ ఆఫీసర్స్ పరిపాలన అంటే మాకెటువంటి కోపం లేదు. అథారిటేరియన్ రూల్, బ్యూరోక్రాటిక్ రూల్ లేదని రోజూ చెబుతున్నారు. స్థానిక సంస్థలకు సంబంధించిన ప్రజాప్రతినిధులను మనం గౌరవించి ఎన్నికలు జరపవలసిన అవసరం వుంది. ఈ విషయం గురించి ప్రతి సందర్భంలో చెప్పాం, ఇప్పుడు కూడా చెబుతున్నాం . మరొక విషయం ఏమంటే హైదరాబాదు నగరం రాష్ట్ర రాజధానిగా వుంది, అంతేగాకుండా మన ముఖ్యమంత్రిగారు, మంత్రులు అందరూ కూడా ఇక్కడే వుంటారు కాబట్టి మున్సిపల్ కార్పోరేషన్‌కు మేయర్‌గాని, డెప్యూటీ మేయర్‌గాని వుండడం వారికి ఇష్టం లేదేమోననిపిస్తోంది. ఇక్కడ ఒక సామెత చెప్పదలుచుకున్నాను, ఒక పెద్ద మర్రి చెట్టు కింద ఏచెట్టు పెరగదు, వృద్ధి కాదనే నానుడి వుంది. కాబట్టి ప్రభుత్వానికి లోకల్‌గా మరొకరు రావడం ఇష్టం లేదేమోనని ప్రజలు అనుకుంటారు. కావున పరిస్థితిని గమనించి స్థానికంగా వున్న అవసరాలు తీరాలంటే స్థానిక సంస్థలకు

ఎన్నికలు నిర్వహించినపుడే ప్రభుత్వానికి స్థానిక సంస్థల మీద నమ్మకముందని ప్రజలు భావిస్తారు. స్పెషల్ ఆఫీసర్స్‌యొక్క కాలపరిమితిని మళ్లీ ఎక్స్‌టెండ్ చేయడానికి ఉద్దేశించి పెట్టిన ఈ బిల్లు అప్రజాస్వామికమని చెబుతూ, దీన్ని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము.

శ్రీ జి.సాయన్న:- అధ్యక్షా, మేము ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాం .14 సంవత్సరాల క్రితం 1986లో స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు మున్సిపాలిటీలకు ఎన్నికలు పెట్టడం జరిగింది. 1991లో కార్పోరేషన్ సమయం అయిపోయిన తర్వాత అధికారంలో ఎవరున్నారు? చెప్పడానికి ఈజీగానే వుంటుంది, ఆరోజు కాంగ్రెస్ అధికారంలో వుంది. గతంలో కూడా వారు ఎన్నికలు పెట్టలేదు, దానికేమంటారు? 1986 తర్వాత 103 మున్సిపాలిటీలకు, 5 కార్పోరేషన్లకు ఎన్నికలు జరిపిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది . దాని గురించి మాట్లాడరు, కేవలం హైదరాబాదును పట్టుకునే అడుగుతున్నారు. హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌కు ఎన్నికలు పెట్టకపోవడానికి కారణమేమిటో అందరికీ తెలుసు. హైదరాబాదు చుట్టూ వున్న 9 మున్సిపాలిటీలను, గడ్డి అన్నారంను కలుపుకుని గ్రేటర్ హైదరాబాదుగా చేయాలని ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు, దానికి సంబంధించి ఒక జీ.ఓ . కూడా జారీ చేయడం జరిగింది.

రా.8.10

హైకోర్టు లో స్టే రావడం వల్ల ఆగిపోయింది . ప్రభుత్వ ఉత్తర్వును కూడా విత్‌డ్రా చేసుకోవడం జరిగింది . గ్రేటర్ హైదరాబాదు చేయాలని వున్నది . హైదరాబదు చుట్టుప్రక్కల కొన్ని కొన్ని డివిజన్లలో 6 వేల ఓటర్సు నుంచి 60 వేల ఓటర్సు వరకు వున్నారు . ప్రజాస్వామ్యం మీద నమ్మకం వుంది . మునిసిపాలిటిలకు ఎన్నికలు పెట్టడం జరిగింది . ఈరోజు చాలా గొప్పగా ఆంధ్రరాష్ట్రంలో అంతటా మునిసిపల్ ఎలక్షన్స్‌లో ఎక్కువ మెజారిటి రావడం జరిగింది . మేము గెలిచాము – కాదంటా రా ఇది . ఈరోజు ప్రజాస్వామ్యం హైదరాబాదుకు సంబంధించి లేదు అంటున్నారు . చిన్నచిన్నవారు ఏమాత్రం కూడా రాజకీయం తెలియనివారు కూడా బాగా గెలిచారు . కాంగ్రెసు ముఖ్యమంత్రి తెరిగినట్లు లేదు కాని చంద్రబాబునాయుడుగారు ఎంతో తిరుగుతున్నారు . క్లీన్ సిటీగా రెండుసార్లు బహుమతులు గెల్చుకుంది . ఈ రోజు హైదరాబాదు ప్రపంచపటంలో వుంది . ఇలాంటి మంచిని వదిలేసి మాట్లాడవద్దు . ఏమి వస్తుంది? నగర మునిసిపల్ కార్పొరేషనద్‌లో ఎంత మంది – నలుగురు అయిదుగురు కాంగ్రెసు వారు మాత్రమే ప్రస్తుతం వున్నారు . ఈసారి ఎన్నికలు పెడితే కాంగ్రెసువారు ఒక్కరు కూడా మిగలరు . ముఖ్యమంత్రిగారు అభివృద్ధిచేస్తారని తప్పకుండా ఈసారి కుడా ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కడతారు . ఇందులో ఎలాంటి అనుమానం లేదు . ఎన్నికలు జరిపే సత్తా తెలుగుదేశం పార్టీకి వుంది . ఓటర్సు డిలిమిటేషన్ కావాలి . ఒటర్సు జహునుమా లాంటి ప్రాంతంలో 70 వేలు వున్నారు . చిలుకలగూడలో ఒక రకంగావుంది అందువల్ల ఓటర్ల సంఖ్యను సమానం చేయాలి . గౌరవ సభ్యులు శ్రీ అసదుద్దిన్ ఓవైసిగారు మాట్లాడుతూ, రసూల్‌పురాలో కౌన్సిలర్ లేడు అన్నారు . ఇంకా కొన్ని ప్రాంతాలలో కౌన్సిలర్స్ లేరన్నారు .

(అంతరాయం )

కంటోన్‌మెంటు బోర్డు సభ్యులు హసన్‌గఫూర్ వున్నారు . 30 వేల మంది వున్నా ఎలాంటి ఇబ్బంధిలేకుండా చూసుకోవడం జరిగింది . గౌరవ ముఖ్యమంత్రిగారు వరదలు వస్తే 1౦ గంటలలోనే వెంటనే స్పందించి ప్రతి కాన్స్‌టిట్యూయెన్సికి ఒక మినిస్టరును, ఒక ఐఎఎస్ ఆఫీసర్‌ను పంపించారు . గతంలో ఎన్నడూ లేనివిధంగా రిహబిలిటేషన్ వర్క్సు చేయించారు . వాటినన్నింటిని మర్చిపోయి, పాడిందేపాడరా పాచిపండ్లదాసరి అన్నట్లు, ఏమి

లేదు -- ఏమి లేదు -- అంటె ఏమి బాగుంటుంది అధ్యక్షా. నర్సింహయ్యగారు సిటి గురించి మాట్లాడారు. ఈరోజుల ఓల్డు సిటీ గురించి మాట్లాడారు. రిక్షా, సైకిల్‌కూడా పోలేని స్థితిలోవుంటె వాటిని వెడల్పు చేయడం జరిగింది. జంటనగరాలలో డెవలప్‌చేయడం జరిగింది. కోట్లాదిరూపాయలు ఎంసిహెచ్ వారు ఖర్చుచేశారు. మీరు చూడవచ్చు. మంచిదానిని మంచిగా చూడాలి -- మంచిని చెడుగా చూడవద్దు. ఒకే దృష్టితో చూడవద్దు.
నేను కూడా కోరుతున్నాను.-- ఎన్నికలు జరపడం చాలా ఉత్తమం. డిలిమిటెషన్ వార్డువైజ్ విభజన కరెక్టుగా వుండేటట్లు చేసి, రిజర్వేషన్ కూడా సమానంగా చూసి, ఎలక్షన్స్ పెట్టాలని కోరుతున్నాను. అలాగే ఈ బిల్లును పూర్తిగా బలపరుస్తున్నాను.

శ్రీ ఎన్.ఎం.డి. ఫరూఖ్ :- గౌరవసభ్యులు డి. నాగేందర్, లక్ష్మన్, ఓవైసి, నర్సయ్య, సాయన్న గారు తదితరులు ఈ బిల్లుమీద చాలా సుధీర్ఘంగా మాట్లాడారు. ప్రజాస్వామ్యం గురించి ఓవైసిగారు చాలా చక్కగా మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం వుంది. హైదరాబాదు నగరానికి ఎన్నికలు జరపాలని అనుకున్నాము కాని, గ్రేటర్ హైదరాబాదు 9 మునిసిపాలిటిలను విభజన చేసిన తరువాత ఎన్నికలు జరుపాలని అనుకున్నాము. హైదరాబదులో ఓటర్సు డివిజన్స్ చేయాలి. సంపూర్ణంగా అయిన తరువాత జరుపాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దాని ప్రకారం వార్డుల విభజన – పునర్విభజన జరుగుతోంది. అది పూర్తి అయిన తరువాత, జరపాలని చెపుతున్నాము. వార్డు డివిజన్ జరుగుతూ వుంది. చాలామంది గౌరవసభ్యులు చాలా విషయాలు చెప్పడం జరిగింది. టౌను ప్లానింగుకు సంబంధించి చాలా విషయాలు చెప్పారు. ఈ బిల్లుకు సంబంధం లేని విషయాలు చాలా చెప్పారు. ప్రజాస్వామ్యంలో లోకల్ రిప్రజెంటేటివ్స్ అవసరం చాలా వుంది. నేను ఏకీభవిస్తున్నాను. మొట్టమొదటిసారిగా ఎన్నికలు జరిపిన వారు ఎవరు అంటె కీ.శే. శ్రీ ఎన్‌టి. రామరావుగారు జరపడం జరిగింది. మీరు జరుపలేదు. గ్రేటర్ హైదరాబాదుకు మౌలిక రూపం తీసుకురావాలని, రూపకల్పన చేసి ఎన్నికలు జరుపాలని అనుకున్నాము. 9 మునిసిపాలిటీలను విభజనచేసి మార్చిలో ఎన్నికలు జరపాలని ఏర్పాటు చేసుకున్నాము. 9 మునిసిపాలిటీలను విభజించి, ప్రజాస్వామికంగా ఎన్నికలు జరపాలని తెలియచేస్తున్నాను. 53 మునిసిపాలిటిలలో ఎన్నికలు జరిపాము. అందులో తెలుగుదేశంకు 35 వచ్చాయి. 11 మంది గౌరవ ఛైర్మన్లుగా రావడం జరిగింది. హైదరాబాదులో జరుగలేదు -- అధికారులున్నారు మీకు తెలుసు. అధికారులు పెత్తనం చెలాయిస్తున్నారు అంటున్నారు. గతంలో డ్రౌట్ వుంది. వరదలు వచ్చాయి. మునిసపాలిటివారు మానిటరింగు చేస్తున్నారు. ఆ ప్రాంతంలో మంచినీరు సరఫరా లేదు. రాత్రింబవళ్లు ట్రాన్సుపోర్టు ద్వారా మంచినీరు సప్లయిచేయడం జరుగుతున్నది. మానిటరుచేస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారు మంత్రులకు ఒక్కొక్క ప్రాంతాన్ని కేటాయించి, వారు కూడా స్వయంగా తిరిగి మానిటర్ చేయడం జరిగింది. ఇటువంటి కార్యక్రమం చేస్తున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు జరపాలి. రెండుసంవత్సరాల టైమ్ పరిమితమైంది. స్పెషల్ ఆఫీసర్స్ ను పెట్టి నేడు కార్యక్రమం చేయాల్సి వుంది. వార్డు డివిజన్ చేయాలి – కాబట్టి, ఈ బిల్లును ఆమోధించవలసిందిగా కోరుకుంటున్నాను. శ్రీ నాగేందర్‌గారు నాతోపాటు ఇంతకు ముందు సభలో లేరు. కొత్తగా వచ్చారు లాస్ట్ ఇయర్. మీరు హై దరాబాదులో వరదలు వస్తే మునిసిపల్ మంత్రిగారు పారిపోయారు అన్నారు. ఇది మంచిది కాదు. స్వంత నియోజకవర్గంలో 8 మంది
చనిపోయారు. నంద్యాల ప్రాంతం నీటి మధ్య వుంది. ఎంతో దూరం వుంది. ఉదయం పోతే చేరుకోలేని పరిస్థితి వుంది. శ్రీ మోహన్‌రెడ్డిగారు, నేను, హెలికాప్టరుతో నీటిలో వున్నవారిని పైకి తీసుకొచ్చాము. ఈ పరిస్థితుల్లో ఈరకంగా మాట్లాడడం సమంజసం కాదని తెలియచేస్తూ, ఈ బిల్లును ఆమోధించవలసిందిగా కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

(గౌరవ స్పీకరుగారు అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోడ్:-బిఆర్ఎస్ స్కీమ్ కింద హైదరాబాదు నుంచి సుమారు 22 – 24 వేల అప్లికేషన్స్ వచ్చాయి . రెండు సంవత్సరాలు అయింది . ప్రజలకు అప్పుడు చెప్పారు . ఇల్లీ గల్గా పర్మిషన్ లేకుండా ఇళ్లు కట్టుకున్నావారు దానికి ఈరకంగా పర్మిషన్స్ తీసుకొండి, దాని కింద పైసలు తీసుకున్నప్పుడు డేట్స్ ఇచ్చారు . ప్లానుకాపీలు తీసుకున్నారు . లాస్టుడేటు పెడుతూ, రెండు,మూడు నెలలు ఇచ్చారు . రెండు సంవత్సరాలు అయిపోయింది . దాని గురించి ఎందుకు తెలియచేయలేదు . అయితే, పాపం కొందరు చట్టానికి భయపడి, పైసలు కట్టకపోతే మా ఇళ్లు కూలకొడతారని పైసలు కట్టారు . కట్టనివారి గురించి ఏమి చర్య తీసుకున్నారు? సెల్ఫ్ ఎసెస్మెంటు టాక్సు కింద మీరు ఒక స్కీమ్ పెట్టారు . దానికి ఫారమ్స్లో డిక్లేర్ చేశారు . న్యాయంగా సెల్ఫ్ ఎసెస్మెంటు చేయాలి . ఎవరు కట్టరో వారిమీద ఏమి చర్య తీసుకుంటున్నారు .

శ్రీ వై . రామకృష్ణుడు :- ఆల్రెడి గం .8 .30 గంటలు అయింది . ఇంకో బిల్లు వస్తుంది . డిమాండ్సు మీద మాట్లాడవచ్చు . అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడవచ్చు . బిల్లుకు సంబంధించిన క్లారిఫికేషన్ అడుగవచ్చు . పాస్చేయవలసిందిగా కోరుచున్నాను .

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోడ్ :- నేను ఒక్క నిముషం కూడా మాట్లాడలేదు . ఒక పద్ధతిగా మాట్లాడుతున్నాను . న్యాయం లేదు. దయచేసి, – ప్రజల సమస్య గురించి మాట్లాడుతున్నాను . సెల్ఫ్ ఎసెస్మెంటుపై ఏమి చర్య తీసుకుంటున్నారు? ఎప్పుడు తీసుకుంటున్నారు . ఆ డేట్స్ గురించి అడుగుచున్నాను . క్లీన్ అని మీరు అంటున్నారు . మెయిన్ రోడ్సు మాత్రమే క్లీన్ చేస్తున్నారు . ఎక్కడ అయినా స్లమ్ ఏరియాలో, మురికివాడల్లో , టాక్సు కడుతున్నవారి ఏరియాలలో క్లీన్చేయడం లేదు . ఇంతకుముందు ఒక వారము అంతా పెడతాము అన్నారు . క్లీన్ చేస్తామన్నారు . న్యాయం చేయండి? మునిసిపల్ కౌన్సిలర్స్ ఎలక్షన్స్ జరుగకపోవడం వల్ల చాలా భారం ఎంఎల్ఏల మీద పడుతున్నది . ప్రతిదానికి ఎంఎల్ఏ దగ్గరికి వస్తున్నారు . చిన్న చిన్న విషాయాల గురించి కూడా వస్తున్నారు . The Government has decided to form the Greater Hyderabad by merging nine surrounding municipalities. Ultimately, a court stay came on that proposal. At the same time, the Government thought to withdraw its proposal to form Greater Hyderabad. I want to know on what date the Government has decided to withdraw its proposal. Secondly, on 2-2-2000 the Government has issued one G.O.Ms.No.67. I would like to inform to the House that the House was in session upto 6th of February. One more clarification. I would like to know whether Water Works and Drainage system would come within the purview of the Municipal Corporation? If the Municipal Elections are held in time, all the problems would be automatically solved. I demand the Government to hold elections to the Muncipal Corporation of Hyderabad immediately.

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, ఈ బిల్లు ఆర్డర్లో లేదని చెప్పాము . అందుకని మేము మంత్రిగారితో చెప్పాము . మంత్రిగారు అపార్థము చేసుకున్నారు . Being the local representative of that area, he has got his

responsibility. ఆయన అపార్థం చేసుకున్నారు. ఓ బాధ్యతగల మంత్రిగా , వరదలు సడెన్‌గా వచ్చాయి కాబట్టి, రెస్పాన్సిబుల్ ఆఫీసర్స్‌ను పెట్టి వెళ్లలేదు అన్నాను. కాని, వేరే ఉద్దేశ్యం కాదు. మీరు ఒకాసారి చూస్తే, the Bill itself is not in order. కేవలం 24 రోజులకే హడావిడి చేస్తున్నారు. ట్రెజరి బెంచెస్ ఏమో ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారు. హైదరాబాదు నగరం గురించి మీరు మాట్లాడుతుంటె, దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వుంది. నేను వాటి డీటేల్స్‌లోకి పోవడం లేదు. కేవలం జంటనగరాలలో వున్న ప్రజలు పడుతున్న ఇబ్బంధుల మీద ప్రభుత్వం యొక్క దృష్టిని కేంద్రీకరించాల్సిన సమయం ఆసన్నం అయింది. కాబట్టి దయచేసి, మంత్రిగారిని కోరుచున్నాను. శ్రీ సి. కృష్ణయాదవ్‌గారు ఇర్రెస్పాన్సిబుల్‌గా మాట్లాడుతున్నారు. ఆయన బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. జంటనగరాల్లో వుండె ప్రజలు ఎన్నుకోబడిన శాసనసభ్యుల మీద భారం ఎక్కువ పడుతున్నది. ప్రజలయొక్క సమస్యలు, సివిక్ ఎమెనిటిస్ ప్రొవైడ్ చేయలేకపోతున్నాము. అందుకని లోకల్ బాడీస్‌యొక్క ఎలక్షన్స్ – కార్పొరేషన్‌యొక్క ఎలక్షన్స్ వస్తే వారి యొక్క డివిజన్‌లో కార్పొరేటర్స్ వస్తే వారి సమస్యలు వెంటనే పరిష్కరించేటటువంటి ఆశాభావంతో ప్రజలున్నారు. కాబట్టి, మంత్రిగారిని కోరుచున్నాను – మీరు ఇంకా ఎంతకాలం ఈ అధికారుల మీద డిపెండు అవుతారు. వారు చేసే పొరపాట్లు అన్ని మీమీద రిఫ్లెక్టు అవుతున్నాయని తెలియచేస్తున్నాను. జంటనగరాల ప్రజలయొక్క ఆవేదనను చెప్పుతున్నాను. ఇప్పుడు రోడ్లు అన్ని అస్తవ్యస్తంగా వున్నాయి. ముఖ్యమంత్రిగారు ఎలక్షన్స్ పెట్టిస్తే కాంగ్రెసు పార్టీ తప్పకుండా ఈ జంటనగరాలలో స్వీప్ చేసి తీరుతుంది. ఆ తీర్పు మీకు చూపిస్తుందని మనవి చేస్తున్నాను. దయచేసి, అర్థంచేసుకోండని మంత్రిగారిని కోరుతున్నాను. ప్రజలు పడుతున్న ఇబ్బంధులను గమనించాలి. ఈ సంస్థను స్ట్రీమ్‌లైన్ చేయవలసిన సమయం ఆసన్నమైంది. కాబట్టి వెంటనే కార్పొరేషన్‌కు ఎలక్షన్స్ పెట్టాలని డిమాండుచేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the clarification which I would like to seek through you from the Minister is that with the introduction of this Bill, the democratic right of the people of Hyderabad is taken away. It is also a fact that by not having local elected municipal councellors the whole Kundan Bagh area was flooded. Is it not a fact? Because of that even Mr.N.Md.Farook and other Ministers have to vacate their homes. Atleast, for their safety, I request the Government to hold elections so that they can remain in Hyderabad.

Next time if we have 24 cms. of rain they need not leave their homes. We want them to be in the City of Hyderabad. Kindly hold elections to Hyderabad Municipal Corporation. I believe that my Hon'ble good friend Mr.P.Ashok Gajapathi Raju is the authority of Legislative affairs. Madam Speaker, this Bill will expire on 30th September, 2000. In February we will have Assembly Session. Can you introduce one more Ordinance thereby extending the tenure of the Special Officer? Will that be constitutional or unconstitutional or in the interregnum you are going to hold elections? Kindly, let the Minister answer specificially on this because right now you are in a fix. Are you going to hold elections or not? You have the choice. Respectfully, you hold the elections. Mr. Farook said that in 1986 when late Sri N.T. Rama Rao was the Chief Minister they held elections to the MCH. I would like remind this august House that even those elections were held because the Congress Members have gone to the High

Court. They have got specific orders for the elections to be held. That was why, elections were held. Yes. You can verify.

(Interruptions)

Fine. They have also to be blamed. I am not exonerating them. We are suffering for the mistakes committed by both of you.

Madam Speaker, in 1995 we have gone to the Court praying the Court to order for enumeration of population in the municipal wards of Hyderabad and Secunderabad at the proportionate levels. We have shown the example of Riyasadnagar where one municipal ward has 50,000 population and in another area in the same South Zone another municipal ward has 10,000 population. We have gone to the High Court and the High Court gave direction in 1995. Why have you taken five years to delimit the constituencies? As far as my knowledge goes they have not done this thing. I would request the Hon,ble Minister to kindly withdraw this Bill.You hold elections to the MCH. Do not deny the democratic right to the people of the twin cities. They want their municipal councillors. If elections are not held I can say definitely that the whole municipal infrastructure will collapse. Very recently, for just one inch rainfall the whole municipal infrastructure in the City has collapsed. You have seen what sort of relief is provided. I request the Hon'ble Minister to consider this aspect.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, 1-2 క్లారిఫికేషన్స్ -- ఇప్పుడున్న మునిసిపల్ కార్పొరేషన్స్ స్పెషల్ ఆఫీసర్‌కు పవర్స్ లేవు. ఇది వాస్తవమా? స్పెషల్ ఆఫీసర్ పవర్స్ లేకుండా పనులు చేస్తున్నారు. ఈ బిల్లు తరువాత రెట్రాస్పెక్టివ్ గా వారికి పవర్స్ ఇస్తారా? రెండవది -- ఈ హైదరాబాదు సిటియొక్క ఎలక్షన్స్ లేకపోవడం వల్ల పాలసీస్ విషయంలో ఆఫీసర్స్ కలుగచేసుకోరు. ఆఫీసర్స్ వస్తుంటారు - పోతుంటారు. వచ్చిన ఆఫీసర్స్ హైదరాబాదు సిటిని అర్థం చేసుకునేలోపల బదిలీ చేస్తారు. మొన్న దీనిని బాగా డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో అబ్రాడ్‌లో ట్రయినింగు కొరకు పోయారు - వారు తిరిగి జాయిన్ కాకుండానే ట్రాన్స్‌ఫర్ చేశారు. అక్కడ ఈ ప్రాబ్లమ్స్ వున్నాయి. ఏరకంగా టాకిల్ చేయాలని అనుకుంటున్నారు? స్థానికంగా వుండేవారు ప్రముఖంగా వుండేవారు ప్రజాప్రతినిధులు తప్ప ఆఫీసర్స్ కాదు. అందుకని ఈరకమైన సమస్యలు ఎదురు అవుతున్నాయి. ఇంకో అన్యాయమైన విషయం - అధ్యక్షా, ఫ్యాన్సి ఐటెమ్స్, లో ఒక ఆఫీసర్ ఒక ఆలోచన తీసుకుంటె, ఇంకో ఆఫీసర్ ఇంకో ఆలోచన చేస్తారు. లైవ్ ఎగ్జాంపుల్ ఏమిటంటె, మూసినదిలో ఎవరో ఒకరికి ఆలోచన వచ్చింది. నందనవనం చేయాలి - అక్కడ వున్న నీరు పరచుకొని పోకుండా ఒక దగ్గర తీసుకెళ్లి పోవాలనే ఆలోచనతో కాలువ కట్టారు. ఆ కాలువలకు నీరు పోదు. ఆ రకంగా మధ్యలో కట్టలు కట్టారు. ఈ కట్టలు కట్టడానికి ఎన్ని డబ్బులు ఖర్చు చేశారని అడుగుతున్నాను. నీరు పోవడానికి అని ప్రక్కన మట్టి పోశారు. మీరు చెప్పింది కరెక్టు

కాదు. మీరు మాట్లాడింది రికార్డులోకి పోతుంది. మేము మాట్లాది మాత్రం పోదు అంటె ఎట్లా, ఆఫీసర్స్‌కు కొన్ని ఫ్యాన్సి ఐటెమ్స్ వస్తాయి. వాటిని ఇంప్లిమెంటు చేయడానికి చూస్తారు. దాని వల్ల కోట్లాదిరూపాయలు వృధా పోతున్నాయి. అదే, ప్రజాప్రతినిధులు వుంటె, ఆరకమైన వృధా ఖర్చుకాకుండా చూస్తారు. ఏది అయితే అవసరమో ఆ మాత్రమే చేస్తారు. అందుకని ప్రజాప్రతినిధులు కావాలి. ఎప్పుడు ఎలక్షన్స్ పెడతారో చెప్పండి? ప్రజాప్రతినిధులు

లేకుంటె, ఆఫీసర్సు వారి ఇష్టం వచ్చినట్లు చేస్తారు. కరప్షన్ రోజురోజుకు పెరుగుతున్నది. ఫైళ్ల గల్లంతు అయ్యాయని చెప్పాను. వాటిని అరికట్టాలంటె ఎలక్షన్స్ అవసరం. ఎప్పుడు పెడతారు? డేట్ చెబితే బాగుంటుంది.

శ్రీ జక్కంపూడి రామ్‌మోహన్‌రావు :- రాజమండ్రి పరిస్థితి కూడా ఇలాగే వుంది. రకరకాల ఇబ్బందులతో అక్కడ కూడా బాధలు పడుతున్నారు. మునిసిపల్ మంత్రిగారు ఎన్నికలు ఎప్పుడు పెడతారు? దయచేసి చెపితే చాలు. అంతకన్నా ఏమి కావాలి? 10 సంవత్సరాల నుంచి ప్రజాప్రతినిధులు లేక బాధపడుతున్నారు.

డా.కె. లక్ష్మన్ :- వార్డ్సు విభజన వర్కు స్టార్టు చేశారని చెపుతున్నారు. దాదాపు వార్డ్సు డిలిమిటేషన్ వర్కు మొదలు అయి 5 సంవత్సరాలు అయింది. ఎంతకాలంలో పూర్తి చేస్తారు? ఆరోజు సికింద్రాబాదు ఎంసిహెచ్‌లో మెర్జ్ అయిన షరతులకు లోబడి వార్డ్సు డిలిమిటేషన్ జరుగుతుందా, లేదా? వాస్తవం చెప్పాలంటె, డిలిమిటేషన్ పని పూర్తి ఎప్పుడో అయిపోయింది. రెండు సంవత్సరాల నుండి కేవలం దాటవేయడం జరుగుతున్నది. వేరే ఆలోచన లేదు. ఇంతకుముందు చెప్పినట్లు హైదరాబాదులో ఎంత ఇల్‌ప్లానింగు జరుగుతుంది అంటె, ఈరోజు హైదరాబాదులో ప్రజాధనం ఏవిధంగా దుర్వినియోగం అవుతున్నదో చూడండి? 12 ఫ్లై ఓవర్స్ కడుతున్నారు హైదరాబాదులో.. ఎక్కడ అవసరం వుందో అక్కడ కట్టడం లేదు. సెక్రటేరియట్ ముందు వున్న ది ఎక్కడ స్టార్టుచేయాలో, ఎక్కడ ఎండు చేయాలో తెలియడం లేదు.నారాయణగూడాలో అర్ధంతరంగా ఆగిపోయింది. సంవత్సరాలతరబడి జరుగుతున్నాయి.

మేడమ్ స్పీకర్ :- మీరు క్లారిఫికేషన్ అడగండి? ..

శ్రీ ఎన్. ఎం.డి. ఫరూఖ్ :- డిమాండ్సు మీద మాట్లాడండి? .

హైదరాబాదు ఎలక్షన్సు విషయం హైకోర్టు ఆదేశాల ప్రకారం వార్డ్ డివిజన్స్ చేయడం జరుగుతోంది. ఆ ప్రక్రియ సంపూర్ణంగా పూర్తి అయిన తరువాత తప్పకుండా ఎలక్షన్సు జరపాలనే కృతనిశ్చయంతో ఈ ప్రభుత్వం ఉందని తెలియజేస్తున్నాను. అదే విధంగా రాథోడ్ గారు కొన్ని విషయాలు చెప్పారు. బి.ఆర్ ఎస్ కానీ, సెల్ఫ్ అసిస్టెన్స్ కానీ వారు డిమాండ్స్‌లో మాట్లాడితే చెబుతాను. వారు నన్ను వారి వార్డులకు రమ్మని కోరినప్పుడు నేను వెళ్లడం, అక్కడ చూడడం జరిగింది. అక్కడ అధికారులు పని చేయకపోతే వారిని సస్పెండ్ చేయడం కూడా జరిగింది అని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మీ దృష్టిలో ఇంకా అలాటివి ఏమైనా ఉంటే మీరు నాతో మాట్లాడవచ్చు. దయచేసి మీరు ఈ బిల్లు పాస్ చేయండి అని కోరుతున్నా ను.

శ్రీ డి. నాగేందర్:- మేడమ్, మేము ప్రొటెస్ట్ కూడా తెలియజేయ వద్దా?

మేడమ్ స్పీకర్:- ప్రొటెస్టా? అది చెబితే నేను అవకాశం ఇచ్చేదానిని కదా?

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్:- గౌరవ సభ్యులు చాలా విషయాలు అడిగారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వాస్తవంగా పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ ఉండవలసిన అవసరం ఉంది. మేము కూడా చెబుతున్నాము. తెలుగు దేశం పార్టీ తరఫున శాయన్న గారు కూడా అడిగారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం 6 నెలల క్రితం 9 మునిసిపాలిటీలను కలిపి గ్రేటర్ హైదరాబాదుగా ఎలక్షన్సు జరుపుదాము

అనుకున్నాము. కానీ మధ్యలో కోర్టు విత్‌డ్రా అయిన తరువాత 9 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరిపిన తరువాత హైదరాబాదు ఎన్నికలు జరపాలని, హైకోర్టు ఆదేశం ప్రకారం వార్డ్ డివిజన్ జరుగుతోంది కాబట్టి , పాప్యులేషన్ పెరిగింది కాబట్టి ఆ ప్రక్రియ అయిన తరువాత తప్పకుండా ఎలక్షన్సు జరుపుతామని చెబుతున్నాను. దయచేసి ఈ బిల్ పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను. చిన్న బిల్లు. రెండు సంవత్సరాలకు స్పెషల్ ఆఫీసర్స్‌కు ఎక్స్‌టెన్షన్ కాబట్టి పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్:– మంత్రిగారిదృష్టిలో ఇది చిన్న బిల్లుగా కనిపించవచ్చు.

మేడమ్ స్పీకర్:– మళ్లీ క్లారిఫికేషన్ అడుగుతున్నారా?

శ్రీ డి. నాగేందర్:– మేము చెప్పే అభిప్రాయం మేము చెప్పాలి కదా?

మేడమ్ స్పీకర్:– మీ అభిప్రాయం మీరు చెప్పారు. మళ్లీ ఎందుకు?

శ్రీ డి. నాగేందర్:– మేము ఎందుకు చెబుతున్నామంటే – మంత్రి గారిదృష్టిలో ఇది చిన్న బిల్లుగా అనిపించవచ్చు. జంట నగరాలలో విషయం ఇప్పుడే ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పారు. ఎన్నిసార్లు ఈ బిల్లు వస్తే అంతమంది స్పెషల్ ఆఫీసర్స్ మారారు. ఒక్కొక్క స్పెషల్ ఆఫీసర్ వచ్చినప్పుడు వారి బుర్రలో వచ్చిన ఆలోచనలను, మాటలను కాగితాల మీద పెడుతున్నారు. జంటనగరాలలోని ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. మేము కూడా మంత్రి గారిని కోరుతున్నాము. దయచేసి జంటనగరాల ప్రజల తరఫున మీరు ఎన్నికలు పెట్టండి. మీ పని సులభం అవుతుంది. ప్రజలకు అనుకూలంగా ఉంటుంది కాబట్టి దయచేసి అర్థం చేసుకోమని కోరుతున్నాను. జంట నగరాల ప్రజల ఆవేదన, వారు పడుతున్న బాధలు, ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని ఎప్పుడు ఎన్నికలు పెడతారో చెప్పండి. అయ్యా నమస్కారం . చెప్పండి బాబూ – చెప్పండి బాబూ – చెప్పండి బాబూ అని కోరుతున్నాము.

శ్రీ జక్కంపూడి రామ్‌మోహన్ రావు:– రాజమండ్రి ఎలక్షన్స్ గురించి చెప్పండి.

శ్రీ ఎన్ఎమ్‌డి. ఫరూక్:– రాజమండ్రి ఎలక్షన్స్ గురించి రామ్‌మోహన్ రావు గారు అడుగుతున్నారు. మనం ఇప్పుడు హైదరాబాదు గురించి మాట్లాడుతున్నాము. రాజమండ్రి ఎలక్షన్స్ జరపాలంటే రాజమండ్రిలో 7 పంచాయితీలు కలపాలి అనుకున్నాము. పంచాయతీ ఎలక్షన్స్‌కు నిన్ననే నోటిఫికేషన్ ఇవ్వడం కూడా జరిగింది. ఆ పంచాయతీలు రాజమండ్రి కార్పొరేషన్‌లో కలిపిన తరువాత ఎలక్షన్స్ జరపాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిలో సరౌండింగ్ విలేజెస్‌ను కలపాలని ఆలోచన ఉంది. హిందూపురం, తిరుపతి హైకోర్టులో ఉన్నాయి. సబ్‌జుడీస్ కాబట్టి చెప్పడం బాగుండదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– నేను ఒక్కటే అడుగుతున్నాను.Is this House competent to do an unconstitutional law? 73 ఎమెండుమెంటు ప్రకారం ఎట్టి పరిస్థితిలో 5 సంవత్సరాలకు ఎన్నికలు జరపవలసి ఉంది. కానీ ఇష్టం వచ్చినట్లు ఎక్స్‌టెండ్ చేసుకుంటూ పోవడం పూర్తిగా అన్‌కాన్‌స్టిట్యూషనల్. రాజ్యాంగానికి వ్యతిరేకం. ఈ హౌస్ ఈ చట్టసభ ఏ చట్టం చేసినా కూడా మంచిది కాదు. చాలా చెడ్డ సంప్రదాయాన్ని ముందుకు తీసుకు పోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. మేము

ఇందులో భాగస్వాములం కాదలచుకోలేదు. తప్పనిసరిగా ఎట్ ది ఎర్లియస్ట్ హైదరాబాదు సిటీకి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్నాము. మా పార్టీ దీనికి నిరశన తెలయజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, passing of this Bill will deny the people of Hyderabad and Secunderabad their rightful right to have their democratically elected representatives. The passing of this Bill will deny the people to have their grassroots elected representatives. As a result, our Party is registering our protest. Because of non-denial of democratic right we are staging walk out.

(At this juncture, the Hon'ble Members belonging to MIM staged walk-out from the House.)

శ్రీ నోముల నర్సింహయ్య:- రాజ్యాంగ విలువలు, నైతిక విలువలు అని చెబుతున్నదీ ప్రభుత్వం.పెట్టిన బిల్లు కానీ, ఆర్డినెన్స్ కానీ అనేక మార్లు రిపీటెడ్‌గా పెట్టడం, హౌస్ నడుస్తున్నా కనీసం హౌస్ ముందుకు తీసుకు రాకుండా వారి అవసరం వచ్చినప్పుడు మాత్రమే వాడుతున్నారు. అన్ని రకాలుగా రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు. అందువల్ల ఈ బిల్లుకు నిరశన తెలియజేస్తూ సి.పి.ఐ (ఎమ్) పక్షంగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ (ఎమ్) శాసన సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, ఇంతకు ముందు 1987 లో ఎన్నికలు జరిగిన తరువాత 1991-92 లో ఆ యొక్క టర్మ్ ఎక్స్‌పైర్ అయినప్పటికీ కాంగ్రెస్ వారు అప్పుడు అధికారంలో ఉన్నారు. వారు ఎలక్షన్స్ పెట్టలేదు. ఏదో ఒక కారణంతో పొడిగించారు. (తెలుగు దేశం శాసన సభ్యుల నుంచీ షేమ్ షేమ్ అన్న మాటలు) దానిని ఆసరాగా తీసుకుని అదే బాగుంది అనే పద్ధతిలో అదే సంప్రదాయం మీరు తీసుకు రావడం బాగోలేదు. కాబట్టి వారికి భిన్నంగా ఉందాము అనే పద్ధతిలో మీరు ఒక వెంటనే ఒక డేట్ ప్రకటించి ఈ ఎన్నికలు పెట్టి ఈ యొక్క మునిసిపల్ కార్పొరేషన్‌లో ఉండే కరప్షన్‌ను, అవినీతిని, అక్రమాలను అరికట్టాలని ఆశిస్తున్నా ను. కనీసం మంత్రి గారు పాజిటివ్‌గా స్పందిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్:- చాలా సార్లు చెప్పాను. ప్రజాస్వామ్య వాదులు బయటకు వెళ్లిపోయారు. ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్న వారు ఇక్కడ లేరు. మేము ప్రజాస్వామ్య పద్ధతిలో బిల్లు తీసుకు వచ్చి పెట్టాము. అయ్యా, చిన్న బిల్లు - పాస్ చేయండి అని చెప్పాను. ప్రజాస్వామ్య పద్ధతి కాదా? మెజారిటీ మెంబర్స్ మేము అంతా ఈ బిల్లు పెట్టడం జరిగింది. పద్ధెనిమిదిన్నర సంవత్సరాలు ఎన్నికలు జరపలేదుం కాంగ్రెస్ వారు. మళ్లీ 1991 నుంచి 1996 వరకు అధికారంలో ఉన్నారు. మే ము గ్రేటర్ హైదరాబాద్ చేస్తాము - 9 మునిసిపాలిటీలకు ఎలక్షన్స్ పెడతాము అని చెప్పడం జరిగింది. ఎన్నికలు జరపాలి అనుకున్నాము. కానీ చాలా మంది గ్రేటర్ హైదరాబాదు వద్దు - 9 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరపండి అంటే ముఖ్యమంత్రి గారు 9 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరిగిన తరువాత హైదరాబాదు సిటీకి జరుపుదాము అంటే 6 నెలల క్రితం హైకోర్టు ఆదేశం ఇచ్చింది. వార్డు డివిజన్ చేయమని చెప్పింది. వార్డ్ డివిజన్ చేయడం కంప్లీట్ కాలేదు. హైకోరు ఆదేశం ప్రకారం వార్డు డివిజన్ అయిన తరువాత ఎన్నికలు జరుపుతాము అని చెబుతున్నాము. అందువల్ల ఈ స్పెషల్ ఆఫీసర్స్ యొక్క టైం రెండు సంవత్సరాలు పొడిగించమని అడుగుతున్నాము. గౌరవ సభ్యులు ఇక్కడ ఉన్నారు. మరొకసారి ఈ బిల్లును పాస్ చేయమని అభ్యర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM SPEAKER:The question is:

'That the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill,2000 be taken into consideration.'

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MADAM SPEAKER: The question is:

'That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.'

(Pause)

The motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI N.MD. FAROOK: Madam Speaker, I beg to move:

'That the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2000 be passed.'

MADAM SPEAKER: Motion Moved. The question is:

'That the Andhra Pradesh Municipals Laws (Third Amendment) Bill, 2000 be passed.'

(Pause)

The motion was adopted and the Bill was passed.

రా. 8.50

శ్రీ డి. నాగేందర్:- మేము బయటకు వెడుతూనే బిల్స్ అన్నీ పాసైపోతున్నాయి మేడమ్.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, as the Bill which is proposes to be introduced now, needs an idepth study, I request you to kindly take-it up on the next along with other Bills. In fact, Sri P. Ashokgajapathi Raju always says that శాసన సభ అంటే శాసనాలు చేయడానికి అనే మాట చెబుతూ వుంటారు. ఈ రోజు శాసన సభలో చూస్తే ఇప్పటికే సుమారు రాత్రి గం. 9-00 కాబోతున్నది. You kindly take-up this bill on the next day.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, ఇంకా మూడు రోజులు ఈవినింగ్ సెషన్ వున్నది. బిల్స్ తక్కువగానే వున్నాయి కాబట్టి రేపు ఉదయం ఈ బిల్లు తీసుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I reiterate what Mr. K.R. Suresh Reddy has said jus now, you kindly take-up this Bill on the next day. As this is a very important Bill, you please postpone it so that we can also give our valuable suggestions to the Government.

శ్రీ నోముల నరసింహయ్య:- అధ్యక్షా, మంత్రిగారు తొందరపడుతున్నారు. దయచేసి తొందరపడవద్దని మనవిచేస్తున్నాను. ఇప్పుడు సమయం గం. 9-00లు కావస్తున్నది. దయచేసి ఈ బిల్లును ఇప్పుడు వాయిదా వేసి మరొక రోజు తీసుకుంటే బాగుంటుందని కోరుతున్నాను.

SRI P. ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, this is basically anti theft legislation. To curb theft and to put our good friends who are thieves in the right place, it is necessary to pass this Bill now.

SRI ASADUDDIN OWAISI: So, are these thieves your good friends?

SRI P.ASHOKGAJAPATHI RAJU: All Indian citizens are my good friends. My request to you is that in the interests of arresting the power thieves, by burning the mid-night oil, we have to take-up this Bill now.

SRI ASADUDDIN OWAISI: Candles are burning on both sides.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, మా రెవిన్యూ మంత్రి ఆల్‌రడీ చెప్పారు. చాలా ముఖ్యమైన బిల్లు కాబట్టి ఇప్పుడే పాస్ చేస్తే బాగుంటుంది. ఇంకా ప్రభుత్వం వైపు నుంచి బిల్స్ పాస్ చేసుకోవలసిన అవసరం వున్నది. బిల్స్ పాస్ చేసుకున్నట్లయితే చాలా ఎఫెక్టివ్‌గా వుంటుంది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, as it is an important bill which pertains to the public at large, you please come to our rescue and postpone it for the next day.

SRI Y. RAMAKRISHNUDU: If the Hon'ble Members are patient enough to sit for another one hour, we can pass this Bill. Therefore, kindly co-operate with us.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు ఉదయం 5 గంటలకు పైన కూర్చున్నాము. సాయంత్రం సమావేశం మొదలై ఇప్పటికి 4 గంటలు అయింది. మామూలుగా మాన్యువల్ లేబర్ పని చేసే వాళ్లు కూడా ఇంత కంటే ఎక్కువ సేపు కూర్చోరు. మేము మాన్యువల్ లేబర్ అనుకున్నా ఫరవాలేదు. రెండు రోజుల లోపల బిల్స్‌కు ఇబ్బంది లేదు. If this Bill is not

taken-up now, heavens will not fall down within two days. ఈ బిల్లు రేపు చర్చకు తీసుకోవడానికి దయచేసి మంత్రిగారు ఒప్పుకోవాలి.

శ్రీ వై. రామకృష్ణుడు:- ప్రతిపక్ష నాయకుడి అభిప్రాయాన్ని మేము ఎప్పుడు గౌరవిస్తాము. ఇప్పుడు కూడా ప్రతిపక్ష నాయకుడు చెప్పిన దానిని గౌరవిస్తున్నాము.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow .

(The House then adjourned at 8.55 pm. to meet again at 8.30 a.m. on Thursday, the 07th September, 2000.)

****